ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : ఇరవైయ్యవ రోజు)

బుధవారము, 16 మార్చి, 1994.

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో నున్నారు)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

POCHAMPAD AS TOURIST CENTRE

164-

*9406-Q-Sri K.R. Suresh Reddy (Balakonda):- Will the Minister for Culture and Tourism be pleased to state:

(a) whether it is a fact that 'Pochampad' had been identified as a major tourist centre in North Telangana Region;

(b) whether it is also a fact that Major Tourism Development activities are being launched in this area; and

(c) if so, the details thereto?

Minister for Tourism and Culture (Dr. (Mrs.) J. Geetha Reddy:- (a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

Sri K.R. Suresh Reddy:- Mr. Speaker, Sir, for whatever I asked she said: 'No Sir' and 'Does not arise'. As I said earlier

---

*An asterisk before the name indicates confirmation by the Member.

the Minister for Tourism is not only a charming lady but also an able administrator. She had earlier given an assurance on this floor that.......

(Interruptions)

Sir, I reiterate what I have said just now. The Hon'ble Minister for Tourism is not only a charming lady but also an able administrator. The Hon'ble Minister had given an assurance that Pochampad will included in one of the packages regarding the tourism development. What I would like to know is that what are the guidelines for an area to be identified as a tourist centre. Compared to other States - if you see Tamil Nadu and Haryana - Andhra Pradesh totally lacks the infrastructure. Keeping in view the budget allocation of other States like Tamil Nadu and Haryana is there any proposal with the Government to increase the budgetary allocation so that such important centres like Pochampad can be included in these packages.

Dr. (Mrs.) J. Geetha Reddy:- Mr. Speaker, Sir, I, first of all, thank the Member for the compliments paid. He says that he had been assured by me sometime back. I have got the reply here. I will submit the details that are likely to be put by the Government regarding the tourist worthiness of Pochampad. We are thinking about it and if anything concrete develops I will keep the Member informed. మన సురేష్‌రెడ్డిగారు ఒక లెటర్ వ్రాసిన తరువాత పోచంపాడులో ఒక మోడల్ కట్టడానికి ఎమినిటీస్ ప్రొవైడ్ చేయాలని చెప్పిన తరువాత మేము కలెక్టర్‌కు ఒక లెటర్ వ్రాయడం జరిగింది. సర్వే చేయించి, ల్యాండ్ ఐడెంటిఫై చేయమని చెప్పాము. వారు రెండు సర్వే నెంబర్లలో ల్యాండ్ ఐడెంటిఫికేషన్ చేయించి పంపారు. కాని మాకు కొన్ని నార్మ్స్ ఉన్నాయి. అంతే ల్యాండ్ ఎవైలబిలిటీయే కాకుండా అక్కడకు టూరిస్టులు ఎంతమంది వస్తారు, టూరిస్టు డిపార్టు మెంటుకు రెవిన్యూ జనరేషన్ ఉందా? టూరిస్టు వర్థినెస్ ఉందా? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా, ఎలక్ట్రిసిటీ, వాటర్ - ఇవి అన్నీ చూసి, సర్వే చేయాలి. అది సర్వే చేయడానికి మా ఎం.డి.గారు. అల్‌రెడీ ఆదేశాలు ఇచ్చారు. మా టూరిస్టు ఇన్‌స్పెక్టర్‌గారు, లోకల్ ఏరియా ఇ.ఇ. పంచాయతీరాజ్‌గారు వెళ్లి, అక్కడ చెకప్ చేసి, ఇన్‌ఫర్మేషన్ తెప్పించినాక, నేను తప్పకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాసి, వారి కోసం ఆన్సర్ వచ్చేలా చేస్తాను.

Sri K.R. Suresh Reddy:- What are the norms to identify tourist centres? లెటర్ వ్రాసిన తరువాత ఇన్ఫర్మేషన్ తెప్పిస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు. గవర్నమెంట్ నార్మ్స్ ఏమిటి? ఆ నార్మ్స్‌లో పోచంపాడు ఫిట్ అవుతుందా? We want a very clear assurance from the Minister.

డాక్టర్ జె. గీతారెడ్డి:- నార్మ్స్ ఏమిటంటే, టూరిజంలో మా మాస్టర్ ప్లాన్ ఏమిటంటే we have divided tourism areas into three categories viz., heritage tourism, holiday resorts and pilgrim tourism. టూరిజం ఈ మూడు క్యాటగిరీలలోకి రావాలి. ఆ విషయం నేను సురేష్‌రెడ్డిగారితో మాట్లాడి నప్పుడు వారు అక్కడ రామా టెంపుల్, శివా టెంపుల్ ఉన్నాయని అన్నారు. మాకు ప్రయారిటీ ఏమిటంటే, ఆల్‌రెడీ టూరిస్ట్స్ వస్తున్న చోటునే మేము డెవలప్ చేసుకోవాలి. ఎందుకంటే, మా నిధులు తక్కువ కాబట్టి, మా బడ్జెట్ అలోకేషన్ అడిగారు. 1993-94 వరకు నేను చెబుతాను, ఒక కోటి రూపాయలు· వచ్చే బడ్జెట్‌లో - I have not yet moved the tourism demand and I cannot tell now what it is going to be next time. ఉన్న డబ్బులో, టూరిస్టు వర్దెనెస్ ఎక్కడ ఉందో అదే మేము తీసుకొంటున్నాము కాని రాని చోటుకి ఇప్పటి నుంచి పెట్టి లాభం లేదు·

మిస్టర్ స్పీకర్:- గైడ్ లైన్స్‌లో మీరు తీసుకున్న మూడు క్యాటగిరీలు చెప్పారు కదా? మీరు తీసుకున్న చోట ఈ గైడ్ లైన్స్ వస్తాయా? గైడ్‌లైన్స్ ఉంటే, ఫిట్ అవుతుందా?

డాక్టర్ జె. గీతారెడ్డి:- ఇప్పుడు మేము సర్వే చేసేది అదే.

شری بیجے ہیرشاکر راؤ:۔ شریمتی گیتا ریڈی صاحبہ ہمارے ڈسٹرکٹ کی انچارج بھی ہیں. دھرم پوری میں ایک بلڈنگ ہے
اس میں ......

అధ్యక్షా, టూరిజం మంత్రిగారికి సంబంధించిన ఒక గెస్ట్ హౌస్ మా ధర్మపురిలో ఉంది. ఒకటిన్నర సంవత్సరాల క్రితం మంత్రిగారికి వ్రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది· అక్కడ నల్లాలు లేవు, రూమ్స్ బాగోలేవు, ఫర్నిచర్ లేదు, నేను వ్రాతపూర్వకంగా వాటి గురించి మంత్రిగారికి ఇవ్వడం జరిగింది. మంత్రిగారు దయతో అంగీకరించి డైరెక్టర్‌గారితో నా ముందే చెప్పారు. ఒకటిన్నర సంవత్సరాలు అయిపోయింది, ఇంతవరకు ఒక్క పైసా ఇవ్వ లేదు. ఉన్న వాటినైనా బాగుచేద్దామనే మాట మంత్రిగారు చెప్పారు కాబట్టి, ఇప్పటికైనా సహృదయంతో, ప్రేమతో వారు ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికైనా దయతో ఎస్టాబ్లిష్ చేయండి టూరిస్టు సెంటర్‌ను.

డాక్టర్ జె. గీతారెడ్డి:- క్వశ్చన్ వేరే కాని, వారు చెప్పింది తప్పకుండా చూస్తాము·

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో, నిజాం పట్నం మండలంలో ఫిషరీస్ హార్బర్ ఉంది. అక్కడ సముద్రపు ఒడ్డున విశ్రాంతి తీసుకోవ డానికి అనువైన స్థలం ఉంది. చాలా మంది అక్కడకు వస్తూ వుంటారు. మీరు అక్కడ టూరిజంకు అవసరమైన ఏర్పాటు చేస్తారా?

Mr. Speaker.- This does not pertain to the question.

డాక్టర్ జె. గీతారెడ్డి:- ఈ క్వశ్చన్‌కు సంబంధం లేదు కదా? ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే చెబుతాను.

మిస్టర్ స్పీకర్.- సంబంధం లేకుండా పిటిషన్ వస్తే పరిశీలించండి

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- ఈ క్వశ్చన్‌కు సంబంధం లేకున్నా, మీరు సూచనలు ఇస్తారా?

మిస్టర్ స్పీకర్ -- మీరు అప్లికేషను పంపండి. వాటి మీద పరిశీలిస్తారు.

Sri K.R. Suresh Reddy:- One importance aspect is regarding the total tourism department. It is not only Pochampad. The present tourism system compared to other States like Tamil Nadu and Haryana.... ఈ రోజు టూరిజంను పోచంపాడులోనే కాక మన ఆంధ్రరాష్ట్రంలోని టూరిజంను ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, హర్యానాలతో పోల్చి చూస్తే there is absolutely no comparison. దానిని బెటర్ చెయ్యించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్:- వేరే చోట ఉన్న టూరిజం సెంటర్స్‌కు ఫిక్స్ అయిన గైడ్‌లైన్స్ ఏమైతే ఉన్నాయో ... హర్యానాలో ఉంది, ఢిల్లీ ప్రాంతంలో ఉంది అని ...

Sri K.R. Suresh Reddy:- Tourism has almost become an industry.

Dr. (Mrs.) J. Geetha Reddy:- Sir, we have also been trying our best, under the able guidance of our Chief Minister, to improve tourism in Andhra Pradesh and I am quite sure that everybody realises that there is improvement in Andhra Pradesh. But, I do not say that the improvement of tourism is very encouraging. The Chief Minister has very kindly allocated double the funds last year. రు. 50 లక్షలు ఉండేది ఇప్పుడు రూ. 1-00 కోటి ఉంది. ఒక కోటి రూపాయలతో మేము ఏమి చేయగలము?

మెంబర్స్ ఆలోచించగలరు. అయినా కాని, టొర్రాకేష్న్ విద్యుదీకరణ చేశాము. We have also started lighting. We increased boating.ఎందుకంటే, టూరిజం అంటే, అక్కడకు పోయిన చోట మాత్రమే కాకుండా, పోయే అప్రోచ్ రోడ్లు ఉండాలి. అక్కడ టూరిస్టు కాంప్లెక్సస్ బాగా నడవాలి; ఇవి అన్నీ ఉన్నాయి కాబట్టి, మయ్ ఆర్ట్ స్ట్రయింగ్ అవర్ బెస్టు అని చెప్పగలను. We are trying to involve all the departments.

Mr. Speaker:- The income source has to be identified.

Sri K.R. Suresh Reddy:- Sir, I would like to know whether there is any proposal to privatise the tourism industry?

డాక్టర్ జె. గీతారెడ్డి:- అది కూడా మాకు అభ్యంతరం లేదు. ముఖ్యంగా The Hon'ble Chief Minister has gone on record saying that the private entrepreneurs should not only invest money but do something for the tourism.

రాష్ట్రంలో పశువైద్య విశ్వవిద్యాలయం

165-

*9400-సర్వశ్రీ సింహాద్రి సత్యనారాయణరావు (అవనిగడ్డ), చిక్కాల రామచంద్ర రావు (తాళ్ళరేవు):- పశుసంవర్ధక, పాడి పరిశ్రమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తమిళనాడులోవలె మన రాష్ట్రంలో పశువైద విశ్వవిద్యాలయాన్ని నెల కొల్పుటకు ఏదైనా ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, దానిని ఎప్పటికి నెలకొల్పు అవకాశమున్నది; ఎప్పట నెలకొల్పుతారు?

పశుసంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి):- (అ) అవునండి. ఒక ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

(ఆ) సదరు పరిశీలన ప్రాథమిక స్థాయిలో వున్నందున ఈ ప్రశ్నకు ఇప్పుడే సమాధానం ఇవ్వడం సాధ్యంకాదు.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు:- అధ్యక్షా, ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి 8.40 ప్రభుత్వానికి ఎంత కాలంపడ్తుంది. ఎప్పుడు పెడ్తారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, నా సమాధానంలో చెప్పాను. ఇంకా అది ప్రాథమిక పరిశీలనలో ఉంది. దానికి సమాధానం ఇవ్వడం ఇప్పుడే సాధ్యం కాదు.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- మన రాష్ట్రంలో ప్రతిభగల శాస్త్రవేత్తలు ఉన్నా పశు సంవర్థక కార్యక్రమాలు కుంటుపడడం వాస్తవమేనా? అనేక మంది వెటర్నరీ శాస్త్రజ్ఞులు మన రాష్ట్రంలో వెటర్నరీ యూనివర్సిటీ కావాలని అనేక తీర్మానాలు ప్రభుత్వానికి పంపించారా? ఆ తరువాత విద్యార్థుల సంఘాలు ఈ శాస్త్రజ్ఞులు ఆందోళన చేస్తున్న మాట వాస్తవమా? ఈ రాష్ట్రంలో పశుసంపద తగ్గిపోతున్న మాట వాస్తవమా? పశుసంపద మీద మేరిచ్చే బడ్జెట్ తరిగిపోవడం వాస్తవమా? మద్రాస్‌లో ఉండే వెటర్నరీ యూనివర్సిటీ చాలా బాగా నడుస్తున్నదని మంత్రిగారు డైరెక్టర్ యోగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ రంగాచారి మద్రాస్‌కి వెళ్లి సందర్శించిన మాట వాస్తవమా? ఆ రిపోర్ట్ వివరాలు ఎప్పుడు పెడ్తారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఉన్న విభాగం చాలా దారుణమయిన పరిస్థితిలో ఉంది. దానిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దీనికి ఆర్థికపర మయిన ఇబ్బందులు లేవు అనుకుంటాను అయినా ఏమయినా ఉన్నాయా? ఐ.సి.ఎ.ఆర్ గ్రాంట్‌ని ఎందుకు ఉపయోగించుకోవడం లేదని మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- దాదాపు 10 ఉప ప్రశ్నలు వేశారు. గౌరవ సభ్యులకు చాలా ఆసక్తి ఉంది. వాటికి సమాధానం చెప్పవలసిన అవశ్యకత ఉంది, చాలా మంది గౌరవ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, విద్యార్థి సంఘ నాయకులు, ఇప్పుడు డిపార్ట్‌మెంట్‌లో ఉన్న వెటర్నరీ వారు, యూనివర్సిటీలో ఉన్న ప్రొఫెసర్స్, రిటైర్డ్ అయినవారూ, రైతులూ, వైద్య శాఖలో అనేక మంది అనేక రిప్రజెంటేషన్స్ ఇస్తున్నారు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం కావాలని. ఒకప్పుడు 19 శాతం జాతీయ స్థూలాదాయం అగ్రికల్చర్ సెక్టార్‌లో ఉంటే ఈనాడు 35 శాతానికి పెరిగింది. ఇంకా పెరిగే అవకాశం ఉంది. అందులోనూ ఫిషరీస్, ప్రాన్‌కల్చర్‌లో చాలా పెద్ద ఎత్తున జరుగుతోంది కాబట్టి దీనికి ప్రత్యేకించి ఒక యూనివర్సిటీ కావాలని పెద్ద పెద్ద రిప్రజెంటేషన్స్ చేస్తున్నారు. దానికి సంబంధించిన అధికారులతో చాలా సందర్భాలలో మూడు, నాలుగు సార్లు సమావేశాలు ఏర్పాటుచేసి యూనివర్సిటీ అధికారులతో, డిపార్ట్‌మెంట్ అధికారులతో మాట్లాడడం జరిగింది. మద్రాసులోని యూనివర్సిటీకి వెళ్లి రావడం జరిగింది. అక్కడ పరిస్థితులు చూసిన తర్వాత ఇది నిజంగా అవసరమని మేము నమ్మాము. ఈ రోజు వీరు ప్రశ్న వేశారు. పశు సంతతి తగ్గుతోందని అన్నారు. అది వాస్తవం కాదు. ఇది పెరుగు తోంది. రాష్ట్రంలో గొర్రెల సంఖ్య మాత్రమే గణనీయంగా తగ్గింది, మిగిలిన వాటి సంఖ్య తగ్గలేదు. పెరుగుతున్నాయి. ప్రత్యేకమయిన యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా రాబోయే రోజులలో రైతులను ఆదుకోవడానికి, రీసర్చ్ ఎక్కువ చేయడానికి రోజు రోజూ క్రొత్తగా వస్తున్న వ్యాధులను నివారించడానికి ఇది ఉపయోగపడుందనే భావనతో మేము ఏకీభవిస్తున్నాము. దీనిని చాలా వివరంగా ఆలోచిస్తున్నాము, పరిశీలిస్తున్నాము. ముఖ్య మంత్రిగారితో ఒకటి రెండు సందర్భాలలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తగు సమయంలో సరయిన నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):- అధ్యక్షా, దీని యొక్క ప్రాధాన్యత గురించి మంత్రిగారు చాలా వివరించారు. మనుష్యులు ఎంత మంది ఉన్నారో దానికన్నా ఎక్కువగా పశువులు అంటే గొర్రెలు, కోళ్ళు అన్నీ కలిపితే ఎక్కువగానే ఉన్నాయి. భవిష్యత్తులో కూడా ఒక వైపున వ్యవసాయానికి పశుసంపద, ఆహారానికి పశుమాంసం, కోడి, గొర్రె, మేకలు ఇవన్నీ అవసరం ఉన్నాయి. మానవుని యొక్క అస్తిత్వానికి, వ్యవసాయ అభివృద్ధికి పశుపోషణ ఎంత ముఖ్యమో అవన్నీ కూడా దృష్టిలో వుంచుకొని ఒక అగ్రికల్చర్ యూనివర్సిటీ మనకుంది. అందులో వెటర్నరీ సైన్స్ ఒక స్థాయికి ఎదిగి ఉంది. దీనిని పూర్తిస్థాయిలో ఎదగనివ్వడానికి వెటర్నరీ యూనివర్సిటీని స్థాపించడానికి ఈ శాసనసభ సమావేశం ముగిసేలోగా నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:- సమయం చెప్పలేను గానీ, చాలా సానుకూలంగా దీనిని పరిశీలిస్తున్నాము. ముఖ్యమంత్రిగారూ చాలా సానుకూలంగా ప్రతిస్పందించారు. అంతకు మించి చెప్పడానికి సాధ్యం కాదు.

శ్రీ కె.పి. కొండారెడ్డి (మార్కాపూర్):- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో వెటర్నరీ యూనివర్సిటీ ప్రాథమిక సర్వేలో ఉందని అన్నారు. ఈ రాష్ట్రంలో వెటర్నరీ యూనివర్సిటీ పెట్టే ప్రతిపాదనప్పై పూర్తి సర్వే చేసి 1994-95 లో పెడ్తారా, పెట్టరా?

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, మళ్ళీ, మళ్ళీ రిపీట్ చేయవలసి వస్తోంది. దీనికి కావలసిన సమాచారాన్ని అంతా సేకరిస్తున్నాము. దానికి సాంకేతికపరమయిన ఇబ్బందులు, ఆర్థికపరమైన ఇబ్బందులు చూడవలసిన అవసరం ఉంది. దీనిని ప్రత్యేకంగా పరిశీలించి సరయిన నిర్ణయం తీసుకుంటాము.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, Veterinary University is a requirement. But, there has to be a proper infrastructure built up. Andhra Pradesh consists of three regions. The coastal region does not have even one veterinary college. In order to restore the regional balances from the imbalances will this Government, as a prelude, have the third veterinary college in the coastal belt and build up the infrastructure in which the University can be taken up?

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, దీనికి ప్రత్యేకమయిన ప్రశ్న వేస్తే బాగుంటుంది. ఏది ఏమయినా ఇది రీజినల్ ఇమ్‌బ్యాలెన్స్ అనేది కేవలం ఒక శాఖలో కాదు, అనేక శాఖలతో ముడిపడి ఉన్నాయి. అన్ని రంగాలలో కూడా బ్యాలెన్స్ తీసుకురావడానికి ఈ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, ఈ వెటర్నరీ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం వల్ల ఎంత ఖర్చు అవుతుంది? అదనంగా ఇప్పుడున్న కాలేజీలకన్నా యూనివర్సిటీగా మార్చడంవల ఖర్చు అదనంగా ఎంత అవుతుంది? దీనిలో కేంద్రప్రభుత్వం ఎంత భరిస్తుంది? అలాంటిది ఏమయిన చెప్పగలుగుతారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- పెద్దలు రాఘవరెడ్డిగారు చాలా మంచి ప్రశ్న వేశారు,
8-50 ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంత ఖర్చు వస్తున్నది ఇంకా అధికారులు ఎస్టిమేట్
ఉ. చేస్తున్నారు. ఏదేమైనా మద్రాసు యూనివర్సిటీని చూసిన తరువాత ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేదానికంటే చాలా రెట్లు ఐ.సి.ఎ.ఆర్. నుంచి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ నుంచి మరి ప్రయివేటు సంస్థల నుండి డయిరీ నుంచి ఇతర చోట్ల నుంచి ఎక్కువ డబ్బులు సమకూర్చుకోవడానికి అవకాశం ఉంది. అది మేము గమనించాము. దానిని తీవ్రంగా ఆలోచిస్తున్నాము.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):- మంత్రిగారు లెంగ్తీగా ఆన్సర్ చేశారు. మద్రాసులో చూశాము బాగా ఉంది అన్నారు, ఆ యూనివర్సిటీని ఇక్కడ పెడతామన్నారు.

అధ్యక్షా, ఇప్పుడు అశోకగజపతిరాజుగారు అడిగినట్లు అసలు బేసిక్‌గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోతే యూనివర్సిటీకి పోలేరు, ఇప్పుడు రీజనల్‌గా వెటర్నరీ కాలేజీ కావలసిన జిల్లాలు 7 ఉంటే జిల్లాలలో ఒక కాలేజీ లేదు, రాష్ట్ర మొత్తములో రెండు వెటర్నరీ కాలేజీలే ఉన్నాయి, ఇంకా అయిదు, ఆరు కాలేజీలు పెట్టిన తరువాత then you think of Agriculture University or Veterinary University. అప్పుడు ఐ.సి.ఆర్.ను అడిగితే డబ్బు ఇస్తారు, ఐ.సి.ఏ.ఆర్. వారు డబ్బు పోగు చేసుకొని అక్కడ కూర్చోలేదు, అక్కడ ఉన్న మొత్తం రాష్ట్రములకు, యూనివర్సిటీలకు పంచవలసిన అవసరం ఉంది. ఢిల్లీ ఇచ్చేది, ఇంకొకరు ఇచ్చేది కాదు ముందు వెటర్నరీ కాలేజీ పెట్టడానికి ఏమైనా ఒక ప్లాన్ తీసుకొని ఏవరైనా ముందుకు వస్తే ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాని, మేధావులతో పెద్దలతో చర్చిస్తాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):- మంత్రిగారి సమాధానంలో పశు సంపద ఏమీ తగ్గడం లేదన్నారు. కానీ ఈ రోజు మన జనాభా పెరుగుతున్నది. అదే నిష్పత్తిలో పశువుల జనాభా పెరగవలసిన అవసరం ఉంది. ఈ రోజు గొర్రెల సంపద తగ్గుతోందని మంత్రిగారు చెప్పారు, దానికి కారణం ఏమిటి? అదే విధంగా గ్రామాలలో పశువైద్యశాలలు కావాలని చాలా డిమాండ్ ఉంది. చాలామంది ఎం.ఎల్.ఏ.లం అప్లికేషన్స్ పెట్టుకొన్నాం, పశు వైద్య శాలలు ఎన్ని కావాలని డిమాండ్ ఉంది? ఈ సంవత్సరంలో గ్రామీణ-పశువైద్యశాలల్ని ఎన్ని ఇవ్వబోతున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఈ ప్రశ్న చూశారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– దానికి అనుబంధంగా అడుగుతున్నాను. యూనివర్సిటీల గురించి సమాధానం చెప్పారు. ఆ పశు వైద్యశాలల గురించి అంటే మంత్రిగారి సమాధానంలో ఏమన్నారంటే పశువులు తగ్గడం లేదని అన్నారు కాబట్టి

మిస్టర్ స్పీకర్:– పశువుల గురించి అడగండి వ్రాసి పంపిస్తారు.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– మిత్రులు అశోకగజపతిరాజు, పి. వెంకట రావుగారు అడిగినట్లు వెటర్నరీ యూనివర్సిటీ కావాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావాలి. గతంలో రాయలసీమ, తెలంగాణాలలో రెండు వెటర్నరీ కాలేజీలు ఉన్నాయి. మూడవ కాలేజీ కూడా మళ్ళీ రాయలసీమలోని కర్నూల్ జిల్లాలో ప్రారంభిస్తామని చెప్పారు. 1993–94లో ఒక కోటి రూపాయలు డైవర్ట్ చేయడం జరిగింది. ఆ సందర్భంగా కోస్తా జిల్లాలలో కూడా సిక్సు పాయింట్ ఫార్ములా అనండి, మీరు ఏ విధంగా తీసుకొన్నా కూడా, కోస్తా ఆంధ్రలో అవసరమని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే ఆనాడు రోశయ్యగారు ముఖ్య మంత్రిగారి తరఫున జవాబు చెపుతూ కోస్తా ఆంధ్రలో వెటర్నరీ కాలేజీలను ప్రారంభిస్తామని హామీ ఇన్నారు, కానీ ఈ సంవత్సరం బడ్జెటులో ఆ పరిస్థితి లేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా వెటర్నరీ యూనివర్సిటీ కావాలంటే కనీసం కొన్ని అయినా కాలేజీలు కావాలి. కోస్తా ఆంధ్రాలోని 7 జిల్లాలలో ఇప్పుడు కాలేజీలు లేకుండా చేయడం ఎంతవరకు సమంజసం. విద్యార్థులు కూడా స్ట్రైక్ చేశారు. రాజేంద్రనగర్‌లో కూడా ఆందోళన చేయడం జరిగింది. ప్రభుత్వం అది వేరే క్వశ్చన్ అని దాటవేయకుండా It is pertaining to the Veterinary University. The college is part and Parcel of the University. దాని పైన మీరు ఇచ్చిన హామీ ఉంది. దానిపైన మంత్రిగారు, లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రిగారు ఇక్కడ ఉన్నారు కాబట్టి దయచేసి సమాధానం చెప్పాలి. ప్రజల మనస్సులో ఉన్న అనుమానాలు తొలగించాలి. కేవలం వాగ్దానాలు ఇచ్చి కాలం గడపడం సమంజసంగా లేదు. ఈ సంవత్సరం కర్నూలులో కాలేజీకి ఫండ్స్ క్రియేట్ చేశారు. ఫండ్స్‌ను బడ్జెట్‌లో చూపించారు, అదే కోస్తా ఆంధ్రలో మీరు అనౌన్స్ చేశారు, కానీ, కేటాయించలేదు, దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలి. రోశయ్యగారు కూడా చెపితే అనుమానాలు తీరుతాయి.

మిస్టర్ స్పీకర్:– సిక్సు పాయింటు ఫార్ములా ప్రకారం తెలంగాణాలో ఏర్పాటు కావాలి. మీకు 1! మీకు 2 అంటే ఈ ప్రాంతంలో లేకుండా ఉంటే ...

Sri K. Vidyadhara Rao:– There is not even a single Veterinary college in the coastal belt. The technical committee also has suggested that there should be one Veterinary College.

Sri P. Ashoka Gajapathi Raju:- There has been no Vetarinary College in the coastal belt.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ వి. వెంకటరావు, అశోక గజపతిరాజుగారు, ఎవరడిగినా సరే, మన ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్యగారినీ కలుపుతున్నాను. కోస్తా జిల్లాలో మేము స్ట్రైక్ చేస్తున్నాము. ఇంతకు ముందు విద్యార్థులు స్ట్రైక్ చేశారు. కోస్తా జిల్లాలకు సంబంధించిన వెటర్నరీ కాలేజీ కోసం గత నాలుగు సంవత్సరాల నుంచి అన్ని స్థాయిలలో మేము, విద్యార్థులతో సహా ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇస్తే ఆయన కన్సిడర్ చేస్తామన్నారు. ఈ బడ్జెటులో లేదు. వెటర్నరీ శాఖమంత్రిగారు అనౌన్స్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- చాలు, లెక్చర్స్ అక్కరలేదు. మీకు సమయం ఇస్తే ....

శ్రీ కె. ఎర్రన్నాయుడు.- ఆల్‌రెడీ అనౌన్స్ చేశారు. మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ బడ్జెటులో మంత్రిగారు అనౌన్స్ చేయకపోతే విద్యార్థులు మా శాసనసభ్యులందరం కూడా వారి ఇంటి ముందు ధర్నా చేస్తామని చెపుతున్నాను. నెల్లూరు నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు శాసనసభ్యులందరూ సంతకాలు పెట్టాము, అవసరం లేదంటే చెప్పండి. మీరు యువకులు ...

మిస్టర్ స్పీకర్:- మీరు డిమాండ్ పైన మాట్లాడితే బాగుంటుంది, ఎందుకంటే మీరు అడిగినదంతా వస్తుంది, మీరు ఇక్కడ చెప్పిన దానిని ...

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- మా అవసరాన్ని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:- గౌరవసభ్యులు ఎంతో ఆందోళనతో ఈ విషయాన్ని ప్రస్తావించారు, కానీ వారి దృష్టికి ఒక విషయం తెస్తాను. బహుశా ఈ దేశచరిత్రలోనే ఒక క్రొత్త పంథాలో ఒక నూతన విధానంతో వెటర్నరీ విద్యార్థులు చేస్తున్న ఎజిటేషన్ చూస్తూ ఉంటే ఈ రోజు మనందరం వారిని అభినందించక తప్పదు. ఈ రోజు యూనివర్సిటీ కావాలని వారు బస్సుల అద్దాలు పగులకొట్టడం లేదు, ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు చేయలేదు, వాళ్ళ నిరసన ఏ విధంగా వ్యక్తం చేస్తున్నారంటే మొన్ననే ఎస్.ఎస్.ఎస్ క్యాంపు క్రింద కొన్ని నిర్మాణాత్మకమైన పనులు చేశారు, వారు నిరసన తెలుపుతూ 15,000 పశువులకు వ్యాక్సినేషన్ చేశారు, వంద మంది రక్తదానం కూడా చేశారు, ఈ విధంగా వారి నిరసన నూతన పంథాలో వ్యక్తం చేశారు. నిజంగా వారిని మనసారా అభినందించాలి. ఆ విధంగా వారు చేస్తున్నారు ఏ విధంగా చేస్తున్నారన్నది కాదు, అతను రెచ్చగొట్టే విధంగా ధర్నాలు చేస్తామన్నారు అది సరైనటువంటిది కాదు.

ఈ ఒక్క విషయాన్ని తీసుకొని అసమానతలు అనే మాట మాట్లాడడం మంచిది కాదు. ఈ రిప్రజెంటేషన్ క్లోజ్ కాలేదు. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. కాకపోతే ఒకటి అధ్యక్షా, అది వస్తేనే యూనివర్సిటీ అవాలంటే అదేదైనా ఉంటే అధికారులతో మాట్లాడతాం. మద్రాసులో రెండు కాలేజీలు ఉన్నాయి. అక్కడా అదే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సాటిస్‌ఫై అయినారు. స్రపంచదేశాలలోని యూనివర్సిటీలలో ఎక్కడ జరిగినా కానీ వి.సి. అప్రిషియేట్ చేశారు. వారి టెక్నికల్ నో హౌ తెలుసుకొంటున్నారు. మూడవది కాలేజి వస్తేనే యూనివర్సిటీ అనేటువంటి నిబంధనలతో ఏదైనా అడ్డం వస్తే అధికారులతో మాట్లాడడం జరుగుతుంది. నాకు తెలిసినంత వరకు అది అడ్డము రాదు. ఆ ఇష్యూ క్లోజ్ కాలేదు. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- 6 సూత్రాల ఫార్ములా క్రింద మీరు అడిగిన ప్రశ్న నాకు అర్థం 9.00 అయింది. ఇక మీరు లేవడం ఎందుకు? ఇక లాభం లేదు. మరి ప్యానల్ స్పీకర్‌గా ఎలా ఉ. కంట్రోలు చేశారో నాకు అనుమానంగా వుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఎవరైనా ధర్నాచేస్తానని ప్రతి ప్రశ్నకూ అనిపిస్తే సరిపోతుంది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- మంత్రిగారన్నారు. రెచ్చగొట్టే విధానం కాదు. విద్యార్థులు......

మిస్టర్ స్పీకర్:- అది మీ పార్టీ వ్యవహారం. మీ ఇండిపెండెంట్లది.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇప్పుడు రెండు కాలేజీలు వుంటే యూనివర్సిటీ సరిపోతుంది. నేను దానితో విభేదించడం లేదు. కానీ ఈ హౌస్‌లో మీరిచ్చిన హామీ ఏమౌతుంది? అసలు మీరు హామీలు యిస్తారు గానీ అమలు చేసే ఉద్దేశ్యం వుందా? కేవలం స్వార్థంతో ముఖ్యమంత్రిగారి జిల్లా అని కర్నూలులో మరొక కాలేజీ యిచ్చారు రాయలసీమలో రెండు ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టుకొని, అక్కడ ఇది పెట్టడం అన్యాయం. కోస్తా ప్రాంతాన్ని అన్యాయం, నిర్లక్ష్యం చేయడమే కదా! మరి యిది ఎంతవరకు సబబు? ఆ విషయం ఈనాడు మీలో వున్న అనేక మంది మంత్రులు కుడిపూడి ప్రభాకర రావుగారు గానీ, ధర్మారావుగారు గానీ, రోశయ్యగారుగానీ మేమంతా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే కాలేజీ యిస్తాం అన్నారు. తరువాత శాసనసభలో రోశయ్యగారు అనౌన్స్ చేశారు. ఇక్కడ ముఖ్యమంత్రిగారు చెప్పారు తప్పకుండా కాలేజి ప్రారంభిస్తామని. మరి మీరిచ్చిన హామీ గూర్చి ఏ మాత్రం తలవంచకుండా కప్పదాటు దాటుకుంటూ, సమాధానం చెప్పకుండా పోతే యిదివరకు చేసిన హామీ మాటేమిటి? ఇది ఎంతవరకు

సమావేశంలో విద్యార్థులు ఎర్రన్నాయుడు అన్నట్లు, మంత్రిగారు అన్నట్లు నిర్మాణాత్మకంగా విద్యార్థులు పక్కగా, శాంతియుతంగా వాళ్ళ నిరసన తెలియజేస్తున్నారు. కాబట్టి వాళ్ళ యొక్క భావాలను అర్థం చేసుకుని వాళ్ళు వేరే మార్గాన పడిపోకుండా చెయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద వుంది. అంతేకాని యిలాంటి *** అపలంభిస్తే ఎలాగని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్.- డిమాండు మీద ఈ సబ్జెక్టు రాదు. ఎక్స్పెంష్ట్ డీప్ వర్డ్స్.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రశ్న ఎందుకండి? మీరు వెంటనే చర్య తీసుకుంటారా లేదా అసలు మీరు హామీ యిచ్చినది వాస్తవమా కాదా? దానికి సమాధానం చెప్పండి. నాకు సమాధానం వస్తే నేను ఉపన్యాసం చెప్పే అవసరమే లేదు. Speaker, Sir, you are not pulling up the Ministers. They gave assurances but those assurances have not been fulfilled. Both the regions should have one Veterinary College. The third Veterinary College will be opened in the coastal area.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సిక్స్ పాయింట్ ఫార్ములా గూర్చి అడగమంటే మీరు లేచి వేరే దాని గూర్చి మాట్లాడుతూ ఎవరికీ వినరాకుండా, మైకు యివ్వండి అంటే ఎందుకు యివ్వాలి?

Sri K. Vidyadhara Rao:- Regional imbalances will be set right and the third Veterinary College will be opened up in the coastal area. Both the regions should have one Veterinary College అని ఆ రోజు ధర్మారావుగారు అన్నారు. రోశయ్యగారూ, కుడిపూడి ప్రభాకర రావుగారూ మాతో అన్నారు. అదీ, మేమంతా ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు అన్నారు. తరువాత రోశయ్యగారు వచ్చి ఈ హౌస్‌లో హామీ యిచ్చారు.

మిస్టర్ స్పీకర్:- ఏమీ లాభం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- లాభం లేదంటే, శాంతియుతంగా అడగడం లాభం లేదనా? శాంతియుతంగా నిరసన తెలియచేయడం లాభం లేదా విద్యార్థులను రెచ్చగొట్టాలా?

మిస్టర్ స్పీకర్:- అవును. మీరు కూర్చోండి. 20 ప్రశ్నలు రావు.

*** Expunged as ordered by the Chair.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- సమస్యపై రకరకాల అభిప్రాయాలు వచ్చాయి. మిగిలిన ప్రాంతాలకు సంబంధించిన శాసనసభ్యుల అభిప్రాయాలను తీసుకోవడానికి మీరు ఎందుకు అనుమానిస్తున్నారు. ఈ సిక్స్ పాయింట్ ఫార్ములా మూలంగా ***

మిస్టర్ స్పీకర్:- ఇవి ఏవీ కూడా రికార్డులలోకి పోవు.

Sri T. Rajeswara Rao:- No, No.

Mr. Speaker:- I am not allowing. మీకు మైకు వుందని మేమే తెలంగాణా అది యిది అని అంటే ఎట్లా? మరి నేను అడుగుతున్నాను. ఇక్కడ ప్రాంతీయత రాదా? మీరు కూర్చోండి. నేను రికార్డులలోకి పోనివ్వను. సిక్స్ పాయింట్ ఫార్ములా కోస్తా ప్రాంతం మీద ఎస్టాబ్లిష్ కొరకే వారడిగింది కూడా. వాళ్ళ ప్రాంతంలో ప్రామిస్ వాళ్ళడిగారు తెలంగాణాలో ప్రామిస్ మీరడిగారు. ప్రాంతీయతత్వం మాకు లేదు.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- మాకూ ప్రాంతీయతత్వం లేదు. మా ప్రామిస్ గూర్చి మేమడిగాము.

మిస్టర్ స్పీకర్:- మీ భావన మాకు అర్థం అయింది. మీరు కూర్చోండి. మినిష్టరుగారికి చెపుతాను. ఏ ప్రివిలేజ్ యిచ్చినా, ఏ మోషన్ యిచ్చినా బయటి వాళ్ళు, వాళ్ళు ఫాలో కారు. మీకు ఏదిచ్చినా మీరు పాటించరు. ఇంక మీరు కూర్చోండి. You have only to draw the attention of the Chair.

Sri K. Vidyadhara Rao:- I have been misquoted. I want to correct it. అధ్యక్షా, నేను ప్రాంతీయతత్వం గూర్చి మాట్లాడడం లేదు. కేవలం కొన్ని ప్రాంతాల గూర్చి దానిని తీసుకురావడం గూర్చి, అడుగుతున్నాను. నాలుగు మూలలా సమగ్ర అభివృద్ధి తీసుకురావాలన్నది మా అభిప్రాయం. అది ఆయన అపోహ. హౌస్‌లో చేసిన వాగ్దానం అమలు చేయండని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఫ్లోర్ లీడర్స్ కూడా నిలబడితే నేనేమి చెపుతాను. It is not proper. విషయం నాకు కూడా అర్థం అవుతుంది. సిక్స్‌పాయింట్ ఫార్ములా ప్రకారం కొన్ని ఎస్టాబ్లిష్‌మెంట్స్ 1:2 తీసుకుంటే తెలంగాణా ప్రాంతంలో కొంత రావాలన్న భావన వచ్చింది. ప్రాంతీయత కాదు కోస్తా ప్రాంతంలో ప్రామిస్ చేసిన దానిని గూర్చి మంత్రిగారికి చెప్పాను. రోశయ్యగారు అక్కడ వున్నారు. దానిని గూర్చి ఏమిటి?

*** Expunged as ordered by the Chair.

ఎస్టాబ్లిష్మెంట్ ప్రామిస్ చేసి తీసుకుంటారా? ఆ విధంగా 1:2 యివ్వకుండా తెలంగాణా ప్రాంతంలో యిస్తున్నారా? ఈ విషయాలు చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, యిది ముఖ్యమైన విషయం. దీనికి అనుబంధంగా అనేకమైనవి వస్తున్నాయి. నేను తమరి ద్వారా సమాధానం చెపుతాను తమరి ద్వారా నా మనవి ఏమంటే, ఈ ప్రాంతీయ అసమానతలూ, లేకపోతే ఒకరు ఏదో ఒరగబెడతారు, మరొక ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది అన్న భావన బయటకు రాకూడదు. అందులో శాసనసభలో రావడం చాలా బాధాకరం. ఈ విధమైన ధోరణి ఎవరికీ రాకుండా వుండాలి. ఒకమాట. కోస్తా ప్రాంతంలో కాలేజీ అవసరం వుందని చాలా కాలంగా డిమాండు ఉన్నది ముఖ్యమంత్రిగారు కూడా ఇన్ప్రిన్సిపల్గా యాక్సెప్ట్ చేశారు. అయితే దానిపై నిర్ణయం ప్రభుత్వం ఊరికే ప్రామిస్ చేయడం కాకుండా ప్రజల అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని స్థూలంగా ఒక అభిప్రాయానికి వచ్చిన తరువాత అమలు జరపడం వేరు. అలాగే కోస్తాలో ఒక వెటర్నరీ కాలేజీని పెట్టడానికి ఇదివరలో ముఖ్యమంత్రిగారు ఆమోదించారు. దానిపై ప్రభుత్వం తప్పనిసరిగా చర్య తీసుకుంటుంది. విశ్వవిద్యాలయం స్థాపన వేరు. ఈ రకమైన యిన్ ఫీలింగ్ ఏ ప్రాంతంలో కూడా రాకూడదు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ ముఖ్యమంత్రిగారు ఈ సందర్భంలోనే కాదు, అనేక సందర్భాలలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధియే నా లక్ష్యం అన్నారు. కనుక ఈ రకమైన అపోహలు కలగకుండా చేయాలన్నదే ఆయన ధ్యేయంగా చెప్పారు. కనుక వేరే ప్రశ్నలోకి పోదాం.

మిస్టర్ స్పీకర్:- ఇక ప్రామిస్ సంగతి తేలిపోయింది.

శ్రీ కె. విద్యాధరరావు:- వారు పక్కాగా చెప్పారు. సంతోషం. కనీసం ప్రామిస్ యిచ్చారని అంగీకరించారు. ఈనాడు తిరుపతిలో కాలేజి వుండగా, మళ్లీ కర్నూలులో కాలేజీ శాంక్షను చేసి ఒక కోటి రూపాయలు we can verify. How they have diverted one crore rupees to the Veterinary College at Kurnool?

శ్రీ కె. రోశయ్య:- విద్యాధరరావుగారూ ఈ రకమైన భావనకు రావద్దు. నేననేది ఏమిటంటె కాలేజి అక్కడ పెట్టారు, యిక్కడ పెట్టారని కాదు. ఆంధ్రలో మనకు కాలేజీ కావాలి. కోస్తా ప్రాంతాంలో కూడా కావాలని స్పెషల్ చేసి అందరూ చెప్పారు. That has been accepted by the Government in principle. అక్కడ ఎందుకు పెట్టారన్నది న్యాయం కాదు. కొన్ని కొన్ని సౌకర్యాలు, కొన్ని ప్రాంతాలలో వుంటాయి. మరి ప్రతిదీ కూడా ఈ సౌకర్యం యిక్కడ ఎందుకు వచ్చింది? అక్కడ లేదు అంటే ఎలా? రాయలసీమ వారు కృష్ణాజలాలు అడుగుతున్నారు తెలంగాణా ప్రాంతంలో కూడా కృష్ణాజలాలు అడుగుతున్నారు. సర్ప్లస్ రీజన్స్ వల్ల యింకో ప్రాంతంలో ఆ జలాలు ఉపయోగపడుతూ వున్నాయి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కాలేజీ గురించి మాకు 9.10 హామీ ఇచ్చినారు. స్పైటు సెలక్షన్ కోసం టెక్నికల్ కమిటీ వేశామని ఆ రిపోర్టు రాగానే ఉ. చర్య తీసుకొంటామని చెప్పినారు. టెక్నికల్ రిపోర్టు వచ్చింది విశాఖపట్టణంలో అన్నట్లుగా. కొంతమంది పశ్చిమ గోదావరి జిల్లా అన్నారు, కొంతమంది కృష్ణా జిల్లా అన్నారు. చివరికి ఒప్పుకొన్నాము. ఎక్కడైతే మీరు కాలేజీ పెట్టాలని అనుకొన్నారో అక్కడ పెట్టండి కోస్తా జిల్లాల విద్యార్థుల కోసం ఏదో కాలేజీలో సీట్లు కేటాయిస్తామన్నారు ఎంత వరకు సమంజసం. ఆ ప్రాంత విద్యార్థులకు వెటర్నరీ డిగ్రీ ఏ మాత్రం అవకాశం లేకుండా పోతుంది. జాబ్ రిజర్వేషన్ అవకాశాలు లేకుండా పోతుంది ఎంతవరకు సమంజసం అని నేను అడుగుతున్నాను. ప్రభుత్వం వారు హామీ ఇచ్చి సంవత్సరం అయినది. కనీసం ఇనీషియేటు చెసి ప్రాజెక్టు క్లియర్ చేసి మీరు నామ మాత్రంగా దానికి ఎలకేషన్ చేస్తే ఈ ప్రభుత్వం అన్నమాట నిలబడిపోతుంది. హామీ ఇచ్చారు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా కర్నూలు ముఖ్యమంత్రిగారి నియోజకవర్గం అని చెప్పి కోట్లాది రూపాయలు కేటాయిస్తూ పోతూ ఉంటే ఏమి న్యాయం చేసినారని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మరొకసారి మనవిచేస్తున్నాను. ఎక్కడో ఒకటి వస్తే ఎందుకు వచ్చింది ప్రశ్న కాదు. కోస్తా ప్రాంతంలో ఒక వెటర్నరీ కాలేజీ పెట్టాలని అందరం అనుకొన్నాము. ప్రభుత్వం ఇన్ ప్రిన్సిపుల్ యాక్సెప్టెడ్. దానికి తగిన చర్య తీసుకొంటాము. తిరిగి మరల ఉపప్రశ్న వేసేటప్పుడు కూడా అక్కడ ఎందుకు వచ్చింది అని ఎవరినో ఆపాదించడం న్యాయం కాదు. అది కరెక్టు అయినటువంటి ఉపప్రశ్న కాదు.

(Sri K. Vidyadhara Rao tried to speak)

Mr. Speaker:- No, no .. they want to establish ... They have accepted in principle also ... మీరు అపోజిషనలో డెప్యూటీ లీడరు అని 10 సార్లు తీసుకోవడం అంత భావ్యం కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, దీనిని ప్రారంభించడానికి నిధులు కేటాయించ కుండా కర్నూలులో దానికి కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నపుడు దీనికి ఎందుకు ఇవ్వరని నేను అడుగుతున్నాను. అంతే కాని అక్కడ ఎందుకు శాంక్షన్ చేశారు అని కాదు. కాని ఒకటి ఇక్కడ నుంచి విద్యార్థులు అక్కడకు పోయి చదువుకోమంటే తప్పకుండా బాధకర మైన విషయం. ఇక్కడ కాలేజీకి ప్రామిస్ చేసి ఇది ప్రారంభించకుండా సీట్లు కేటా యిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, శ్రీ విద్యాధరరావు ఆంధ్రలో వెటర్నరీ విశ్వవిద్యాలయము కావాలని అడుగుతున్నారు బాగానే ఉంది. నాకు అభ్యంతరం లేదు. ఇతరులకు రావలసినవి ఉంటాయి కృష్ణా జిలాలు ఇవి అన్నీ పంచుకోనేవి. ప్రాంతీయ అసమానతల గురించి మాట్లాడడం బాగాలేదు. ఎవరూ మాట్లాడడం బాగాలేదు అని చెబు తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, శ్రీ రోశయ్యగారు అన్నట్లు ప్రాంతీయ దురాభిమానం రావడానికి వీలులేదు. రాష్ట్రం యొక్క సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆలోచించవలసిన విషయాలు. ఆంధ్రలో వెటర్నరీ కాలేజీ పెట్టాలని ప్రామిస్ చేస్తే అమలు జరపండి. ఇటువంటివి చర్చించాలని అవసరం అనుకుంటే మీ ఛాంబర్సులోకి సభ్యులను పిలిపించండి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఉంది కాని రీజినల్ అసెంబ్లీలు లేవు. రీజినల్ ఫీలింగ్స్‌కు నోచ్చకు లేకుండా ఏ ప్రాంతానికి అన్యాయం జరగకుండా అన్ని జరిపి మీ ఛాంబర్సులో కూర్చోని చర్చిద్దాము. ఇచ్చిన ప్రామిస్ అమలు జరపండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, తెలంగాణా ఛాంపియన్‌లు, రాయలసీమ ఛాంపియన్‌లు, ఆంధ్ర ఛాంపియన్‌లు అనే పద్ధతులు ...

మిస్టర్ స్పీకర్:– నేను మళ్ళీ చెబుతున్నాను హామీ ఇచ్చిన దాని మీద.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, దయచేసి నా విజ్ఞప్తి ఏమిటంటే ప్రతిపాదన ఏమైనా ఉందా అంటే చర్చ ప్రక్కకు పోయింది. అలు లేగు మూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నాడట. శ్రీ నాగేశ్వరరావు చెప్పినట్లు దేవు వచ్చిన తరువాత మాట్లాడదాము.

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, సాధానమైనటువంటి ప్రశ్న యూనివర్సిటీ గురించి – ఉపాసనర్సిటీ స్థాపించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ప్రత్యేకమైనటువంటి ప్రశ్నకు అగ్రికల్చర్ శాఖామాత్యులు చాలా కరెక్టుగా చెప్పారు. ఇంతటితో దీనిని స్టాపు చేస్తే బాగుంటుంది.

కృష్ణాజిల్లా, ముదినేపల్లి వద్ద పోల్‌రాజ్ కాలువపై వంతెన

166–

*9277–శ్రీ పి. వెంకటేశ్వరరావు (ముదినేపల్లి):– రహదారులు, భవనములశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణాజిల్లా, ముదినేపల్లి వద్ద పోల్‌రాజ్ కాలువపై రహదారి వంతెన నిర్మాణం చేపట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) స్తంభాలు వేసిన తరువాత సదురు వంతెన నిర్మాణాన్ని నిలిపివేసిన విషయం కూడ వాస్తవమేనా

(ఇ) అయినచో, అందుకుగల కారణము లెవ్వి;

(ఈ) సదరు వంతెన నిర్మాణం ఎప్పటి లోగా పూర్తికాగలదు?

గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖామాత్యులు (శ్రీ టి. పురుషోత్తమరావు):– (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) కాంట్రాక్టరు ఈ పనిని నిలిపివేసినందున, 1991లో ఆయన కాంట్రాక్టును రద్దు చేయడమయింది.

(ఈ) మిగిలిన పనికోసం ఏజెన్సీని నిర్ణయించిన తర్వాత 12 నెలల లోపున పూర్తి కాగలదు

నకిలీ మందుల స్వాధీనం

167–

*9139–సర్వశ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి), సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్), కె. టిక్కం (బూర్గంపహాడ్), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట్):– ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 30–7–1993న ఔషధ నియంత్రణ శాఖ వారు, రాష్ట్రంలోని వివిద ప్రదేశాలలో, లక్షలాది రూపాయలు విలువచేసే నకిలీమందులను స్వాధీనం చేసికొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వారిపై తీసికొన్న చర్యఏమి?

గౌరవనీయులైన ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు (శ్రీ కె. రోశయ్య):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, మంత్రిగారిని నేను పత్రికలో వచ్చిన వార్తను బట్టి తేదీ అడిగినాను. నేను వేసిన తేదీకి ముందు కాని తరువాత కాని ఈనాటి వరకు ఎన్ని కల్తీ మందులు పట్టినారు. మందులు పట్టుకొనడమే కాకుండా ఏమి చర్య తీసుకొన్నారు? ఇప్పుడు కూడా హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ, కరీంనగర్ ఇటువంటి ప్రాంతాల్లో కూడా నకిలీ మందులు సరఫరా అవుతున్నాయి. ఇప్పుడు అన్ ది స్పాటు వెళ్లితే అనేక చోట్ల దొరుకుతాయి. దాని మీద నిఘావేసి నకిలీ మందులు అమ్మకుండా ఈ రాష్ట్రంలో తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటారా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు అడిగినటువంటి ఉపప్రశ్నకు 1993 మార్చి నుంచి సెప్టెంబరు వరకు జరిగినటువంటి దాడులలో 3,49,490 రూపాయలు విలువ చేసేటటువంటి మందులను సీజ్ చేయడం జరిగింది. వీటిలో రకరకాలు ఉన్నాయి. స్టాండర్డ్సు సరిగాలేని మందులు కొన్ని ఉన్నాయి ఆసుపత్రిలో ఫిజిషియన్‌కు ఇచ్చిన శాంపుల్సు తెచ్చేటటువంటివి కొన్ని ఉంటాయి. పిరియడ్ కాకుండా కంటిన్యువస్ డ్రైవ్ జరుగుతుంది. రాష్ట్రంలో 55 మంది డ్రగు ఇన్స్పెక్టర్సు ఉన్నారు. ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నారు గవర్నమెంటు ఆఫ్ ఇండియా టాస్క్ ఫోర్సు స్టాండర్డ్సు ప్రకారం కనీసం 220 డ్రగ్ ఇన్స్పెక్టర్సు ఉండాలి ఎఫెక్టివ్‌గా పనిచేయడానికి. నిధుల కొరత వల్ల అందరిని వెంటనే అపాయింటుమెంటు చేయలేకపోతున్నాము. మొత్తం మీద ప్రభుత్వం నెట్‌వర్కు పెంచుకొంటూ నెట్ వర్కు స్ట్రెంన్‌దన్ చేస్తున్నాటువంటి బెడద తప్పడం లేదు.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ఎంతమంది మీద ఎన్ని కేసులు పెట్టినారు?

(సమాధానం లేదు)

9.20 ఉ. శ్రీ జి. యాదగిరిరెడ్డి:- అధ్యక్షా, గ్రామాలలో సహితం చిన్న చిన్న వ్యాపారులు సర్టిఫికేట్ లేకుండా ఈ కల్తీ మందులు అమ్ముతున్న మాట ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఇన్స్పెక్టర్సు కూడా వారితో కొల్యూడ్ అయి ఈ వ్యాపారాన్ని సాగించడం జరుగుతున్నది. నా గన్‌మాన్ దగ్గు, సర్దికి గోలీ కావాలని తెచ్చుకుంటే వెంటనే శరీరమంతా దద్దుర్లు వచ్చాయి. అతనిని వెంటనే ఉస్మానియా హాస్పిటల్‌కు తీసుకొని పోవడం జరిగింది. ఈ రకంగా ప్రజలు అనారోగ్యవంతులై మరణించడం కూడా జరుగుతున్నది. కనుక డ్రగ్ ఇన్స్పెక్టర్సు పోస్టుల సంఖ్య పెంచి సరైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. రోశయ్య:- సరైన మందు వాడకపోతే కొన్నిసార్లు రియాక్షను వస్తుంది. లేకపోతే అది శరీరానికి సరిపడకపోతే కూడా రియాక్షన్సు వస్తాయి. ఏమైనా మీరు ఒక జనరల్ ప్రశ్న వేసారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు కొల్యూడ్ అయినారని మీరు ఆరోపణ చేసే దానికి అవకాశం ఉంటే ఉండవచ్చు కాని ప్రభుత్వానికి స్పెసిఫిక్‌గా ఫలానాచోట ఇలాగ అక్రమంగా సాగుతున్నది, లైసెన్సు లేకుండా చిల్లర దుకాణాలవారు ఇటువంటి మందులు తీసుకొని వచ్చి అమ్ముతున్నారనే సమాచారం వస్తే తప్పకుండా చర్యలు తీసుకొనడానికి ఆస్కారం ఉంది.

శ్రీ డి. రాజగోపాల్ (ఆవంచ):- ఈ నకిలీ మందుల విషయంలో గతంలో ఒక హౌసు కమిటీని వేసారు. ఆ కమిటీకి మంత్రిగారు ఛైర్మన్. ఆ కమిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టును ఇంప్లిమెంటు చేస్తారా? ఈ డ్రగ్ ఇన్స్పెక్టర్సు కొరతవల్ల ఈ నకిలీ మందులను అరికట్టడంలో విఫలం అయినట్లు అర్థం అవుతున్నది. ఈ రాష్ట్రంలో ఎంతమంది డ్రగ్ ఇన్స్పెక్టర్సు ఉన్నారు? భవిష్యత్తులో ఈ డ్రగ్ ఇన్స్పెక్టర్సును పెంచ డానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. రోశయ్య:– మన రాష్ట్రంలో 19,662 సేల్ కన్‌సరన్సు ఉన్నాయి. గవర్నమెంటు ఆఫ్ ఇండియా టాస్క్ ఫోర్స్ స్టాండర్డ్సు ప్రకారంగా 220 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్సు కావాలి. మన రాష్ట్రంలో సేల్ పాయింట్సు కాకుండా 1768 మాన్యుఫాక్చరింగు కన్‌సరన్సు కూడా ఉన్నాయి. బల్క్ డ్రగ్స్‌లో We are No.1 in the country. వీటిని మాన్యుఫాక్చరింగు పాయింట్సులోను, సేల్సు పాయింట్సులోను చెక్ చేయడానికి 220 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్సు కావాలి. ఈవేళ ఉన్నది 55 మంది. ఈ 55 సంఖ్యను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారు చెప్పినట్లుగా నేను అధ్యక్షుడిగా ఉండి సబ్‌మిట్ చేసినటువంటి హౌసు కమిటీ రిపోర్టు గవర్నమెంటు పరిశీలనలో ఉంది. అది కూడా దృష్టిలో ఉంచుకొని డ్రగ్ ఇన్‌స్పెక్టర్సు పోస్టులను ఫండ్సు ఎవైలబిలిటీ చూసుకొని పెంచాలని, విజయవాడలో, ఇక్కడ ఉన్న లేబొరేటరీస్‌ను కూడా ఫర్దర్‌గా స్ట్రెంగ్తెన్‌చేసి ఇంకా ఎక్కువ ఎనాలసిస్ చేసేదానికి అవకాశం కల్పించాలని కూడా ఆలోచన చేస్తున్నాము.

శ్రీ పి. వెంకటరావు:– అధ్యక్షా, 55 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్సు ఉన్నారు. వీరు ఎఫెక్టివ్‌గా చేస్తే రాష్ట్రంలో అందరికీ ఆరోగ్యం బాగుపడుతుంది. అందులో అనుమానం ఏమీ లేదు. ఇప్పుడు అప్ టు ది మార్కు లేదనేది అందరికి అనుభవంతో ఉన్న నగ్న సత్యం. మనం డ్రగ్ ఇనస్పెక్టర్సును ప్రజలకు అకౌంటబిలిటీ చేయడం లేదు. వారి ఇష్టం వచ్చినట్లు షాప్స్‌కు వెళ్లి వెరిఫై చేసుకొని కేసులు పెట్టారు తప్ప ప్రజలకు వీరు అక్కౌంటబిలిటీ ఎక్కడా లేదు. వీరిని పీపుల్సు రిప్రజంటేటివ్స్ చేతులలోకి కాని కన్‌జ్యూమర్సు చేతులలోకి కాని – ఎక్కడైనా మీరు కమిటీల ద్వారా తీసుకొని వచ్చేట్లు ఉంటే ఆ షాప్స్‌లో జరిగినటువంటి విషయాలను అక్కడే చర్చించడానికి కాని అక్కడే పట్టుకోనడానికి కాని తేలికగా ఉంటుంది. ఈ 55 మందిని పెంచి 100 మందిని చేసినందువల్ల ఫలితం లేదు. ఈ 55 మంది ఎఫెక్టివ్‌గా చేయడానికి – కంజ్యూమర్సుకు అక్కౌంటబిలిటీ చేయడానికి మీరు మార్గాలు ఏమైనా ఆలోచిస్తే దానివల్ల ప్రయోజనం ఉంటుంది. అది ఆలోచిస్తారా?

శ్రీ కె. రోశయ్య:– ఎంతమంది ఉన్నప్పటికీ, ఉన్నటువంటివారు విజిలెంటుగా ఉండి అక్రమాలకు అవకాశం లేకుండా చేయవలసిన విధి వారిది. వారి విధి నిర్వహణ ఇంకా మెరుగు కావాలనేది గౌరవసభ్యుల ఆకాంక్ష అయితే నేను వారితో ఏకీభవిస్తున్నాను. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా ఇన్సిడెంటు వస్తే దాని మీద వారు చర్య తీసుకోవలసి ఉంటుంది. అక్కౌంటబిలిటీ అంటే వారి విధి నిర్వహణ ఒక క్రమమైన పద్ధతిలో ఉండాలనే మాట ఉంది. ఏమైనా శ్రీ వెంకట్రావుగారు ఈ సందర్భంలో వారిని ఇంకా ఎక్కువ ఎఫెక్టివ్‌గా ఎట్లాగ యూజ్ చేయాలనే విషయంలో ఏమైనా సలహాలు ఇస్తే తప్పకుండా పరిశీలన చేయిస్తాము.

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Sir, on the spurious drugs one House Committee was constituted earlier and I was one of the Members of that Committee and Sri K. Rosaiah Hon'ble Minister was its Chairman. A number of recommendations were made by that Committee in its report which was submitted

to the Government. I would like to know whether any of the recommendations of the House Committee has been implemented by the Government or not. That is one thing. The second thing is that spurious drugs are being manufactured in houses in slum areas and duplicate medicines are being supplied to medical shops. We have seen a number of cases wherein patients after taking spurious drugs such as injections, glucose or medicines, died. Sir, the issue of spurious drugs is a very important matter. Regular inspections by the drug inspectors have to be conducted. Sir, I want to know from the Hon'ble Minister whether there is sufficient strength of the Inspectors to raid the medical shops. The information I got is that the Government has not increased the Drug Inspectors strength. All duplicate medicines are being made and supplied to the hospital and medical shops. I want to know what the Government is doing in this matter.

Sri K. Rosaiah:- Sir, the question is in English. I hope Sri N. Raghava Reddy may not object for my replying in English. It is only to enable Sri Mohd. Virasat Rasool Khan to understand the reply I am trying to answer it in English.

Sir, about the decisions taken on the recommendations of the House Committee, I need a notice. I will let him know about the steps taken by the Government so far on the recommendations separately. Sir, with regard to the manufacturing of medicines in unhygienic localities without proper licence, I cannot say anything about it. The hospitals are purchasing the medicines based on the rate-contract from established concerned. They are not purchasing medicines in open market. So, the question of medicines prepared here and there without proper licence and supply of spurious drugs to hospitals does not arise. About the medical shops the Department of Drug Control Administration is effectively dealing with it. Sir, the Hon'ble member wanted to know as to how many Drug Inspectors are there. At present there are 55 Drug Inspectors. There is need for increasing the number. We are trying to do our best looking into the provision of the funds.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, గవర్నమెంటు హాస్పిటల్సుకు, ప్రయిమరీ హెల్త్ సెంటర్సుకు రేటు కాంట్రాక్టుల్లోన ఎవరైతే సప్లయి చేస్తున్నారో వారు ఈ నకిలీ మందులను తక్కువ ధరకు కాని సప్లయి చేస్తున్నట్లు సమాచారం ఉంది. ముఖ్యంగా ప్రయిమరీ హెల్త్ సెంటర్సులో ఈ సమాచారం చాలా ఉంది. ఆ విషయం 9.30 ప్రభుత్వం దృష్టికి ఏమైనా వచ్చిందా? వస్తే ఏమి యాక్షను తీసుకున్నారు? కాకపోతే, ఉ. విచారణ జరిపించి, ఈ విషయం నిజమా, అబద్ధమా కనుక్కుంటారా?

శ్రీ కె. రోశయ్య:- నా దగ్గర సమాచారం లేదండి. స్పెసిఫిక్ ఇన్సిడెంట్ వుంటే, దయచేసి మీరు పంపితే లేదా ఎక్కడనుండి నా దృష్టికి వచ్చినా నేను యాక్షను తీసుకుంటాను.

ద్రోణాచలంలో 30 పడకల ఆసుపత్రి

168-

*9337-సర్వశ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రేకల్), బి. వెంకటేశ్వరరావు (మధిర), పి రామయ్య (నిడుమోలు), కె. రాములు (ఇబ్రహీంపట్నం):- ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వైద్యులు, సిబ్బంది, పరికరాలు లేక కర్నూలు జిల్లా, ద్రోణాచలంవద్ద నున్న 30 పడకల ఆసుపత్రి భవనం అనేక సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు ఆసుపత్రి పనిచేయుటకు తీసుకున్న చర్యఏమి?

వైద్య ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):- (అ) కాదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- రెండు మాటలతో మంత్రిగారు సింపుల్గా చెప్పారండి. "కాదండి, ఈ ప్రశ్నకు తావు లేదండి" అని అన్నారు. డోన్లో 30 పడకల ఆసుపత్రి వున్న మాట వాస్తవమా లేక అవాస్తవమా? డాక్టర్లను ప్రభుత్వము నియమించకపోవడం అవాస్తవమా నాకు అర్థం కావడం లేదు. మూడున్నర సంవత్సరాల క్రిందట ద్రోణాచలంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించారు. ఆ ఆసుపత్రిలో, 1 1/2 లక్షల జనాభా వున్న పట్టణములో లేడీ డాక్టరులేక నానా అవస్థలుపడుతూ, కర్నూలు ఆసుపత్రికి వెళ్ళుతున్నారు అక్కడ ఆ 30 పడకల ఆసుపత్రిలోనే పందులు, గొడ్లు దొర్లడానికి ఉపయోగపడుతున్నదన్న మాట అవాస్తవమా? ప్రభుత్వము అక్కడ 30 పడకల ఆసుపత్రిని ప్రారంభించని మాట అవాస్తవమా?

శ్రీ కె. రోశయ్య:- అక్కడ ఆసుపత్రి బిల్డింగును కట్టడానికి 1987లో డబ్బు మంజూరు చేసినా, అది కంప్లీట్ అయి, ఆసుపత్రిని స్వాధీనము చేసుకొని, 30 బెడ్స్ ఆసుపత్రిగా జి.ఓ. ఇచ్చి, అప్‌గ్రేడ్ చేసింది 31.3.92. దాని తరువాత, ఇప్పుడు అక్కడ వున్న డాక్టర్లు, ఇంకా ఇతర పోస్టులు వివరాలు చదివి వినిపిస్తాను.

సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ ఒకాయన వుండాలి. అది ఇంకా భర్తీ కాలేదు. ఇప్పుడు రిక్రూట్‌మెంట్ జరుగుచున్నది. త్వరలోనే భర్తీ చేస్తాము. మెడికల్ ఆఫీసరు ఒకరు వుండాలి. 1993 అక్టోబర్ నుండి పనిచేస్తున్నాడు. హెడ్ నర్స్ ఒకామె వుండాలి. డిసెంబరు '93 నుండి ఆమె పని చేస్తున్నది. స్టాఫ్ నర్సెస్ నలుగురికి ఇద్దరు మాత్రమే వున్నారు. రెండు పోస్టులు ఖాళీగా వున్నాయి. మరికొన్ని పోస్టులు ఖాళీగా వున్నాయి. నర్సింగ్ ఆర్డర్లీ ఒకటి వుంది. భర్తీ చేయలేదు. స్వీపర్స్ రెండు వున్నాయి. భర్తీ చేశాము. వాచ్‌మెన్, మాలీ పోస్టులు ఖాళీగా వున్నాయి. సాధ్యమైనంత త్వరలో భర్తీ చేసి, ప్రత్యేకించి, డాక్టర్లకు సంబంధించినంతవరకు, ఇప్పుడు రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో వుంది. కాన్సిక్వెన్షియల్ ప్రమోషన్స్ వస్తాయి. సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ సాధ్యమైనంత త్వరలో పోస్ట్ చేస్తాము అని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మొట్టమొదటనే వారు ఈ విషయాన్ని చెప్పివుంటే, ఇంత దూరం వచ్చేది కాదు. ఆసుపత్రి నిరుపయోగంగా వున్న మాట నిజమేనా అని అంటే కాదండని అన్నారు. కాదని అంటే ఏది కాదో నాకు అర్థం కాని విషయం. అక్కడ లేడీ డాక్టరు లేరు. నా నియోజకవర్గములో బనిగెండ్లపాడు గ్రామం, పరిపాలెం మండలంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించి, 8 సంవత్సరాలయింది. ఒక డాక్టరూ పని చేయడం లేదు. మధ్య మధ్యలో ఇంచార్జి డాక్టర్లు పోయి వస్తూ వుంటారు. ఎప్పుడు ప్రారంభం చేస్తారని అంటే వెంటనే ప్రారంభం చేస్తామని 3 సంవత్సరాల నాడు రోశయ్యగారే చెప్పారు. ఇటువంటి ఆసుపత్రులు ఎన్ని వున్నాయి? ఎందుకు లక్షల రూపాయలు ఖర్చు చేసి, నిరుప యోగంగా వుంచుతున్నారు? వెంటనే అక్కడ డాక్టర్లను పోస్టు చేసి, ఆసుపత్రులను ప్రారంభం చేస్తారా లేదా అని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- వారి నియోజకవర్గంలోని ఆసుపత్రి గురించి సమాచారము నా దగ్గర లేదు. ఎందుకంటే ఇది డోన్ ఆసుపత్రికి సంబంధించిన ప్రశ్న. ప్రశ్న చూడండి -, వైద్యులు, సిబ్బంది, పరికరాలు లేక కర్నూలు జిల్లా ద్రోణాచలంలో వున్న 30 పడకల ఆసుపత్రి భవనము అనేక సంవత్సరాల నుండి నిరుపయోగంగా వున్న మాట వాస్తవమేనా? అంటే కాదండి, వాస్తవము కాదు, నిరుపయోగంగా లేదు, ఉపయోగంగా వుంది అన్న భావనతో కాదండి, అని అన్నాను. అయితే సదరు ఆసుపత్రి పనిచేయడానికి తీసుకొన్న చర్యలు ఏమి అని అంటే, ఈ ప్రశ్నకు తావు లేదని టెక్నికల్ సమాధానం ఇచ్చాను. దానితో తృప్తి కలుగకపోతే క్షమించండి. జనరల్‌గా వున్న ఆసుపత్రులలో పోస్టులు భర్తీ చేయ డానికి ప్రయత్నము చేస్తున్నాము. ఇటీవల 190 మంది డాక్టర్లను నియమించాము. ఇంతేకాకుండా, మరికొన్ని ఖాళీలను అడ్వర్‌టైజ్‌మెంట్ చేసి, ఇప్పుడు ప్రాసెస్ ఆఫ్

రిక్రూట్‌మెంట్ కమ్మెన్స్ అయింది. ఇవి కూడా భర్తీ అయితే, ఇంకా ఎక్కడెక్కడయితే ఖాళీలున్నాయో, వాటన్నింటిని భర్తీ చేయటానికి ప్రయత్నము చేస్తాము.

బోగస్ రేషను కార్డులు

169-

*9447-సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), వి. జయపాల్ (పరకాల్), ఆర్. రవీంద్రనాధ్‌రెడ్డి (అలంపూర్), ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్), చిక్కాల రామచంద్రరావు (తాళ్ళరేవు), శ్రీమతి వి. రత్న కుమారి (విజయవాడ తూర్పు), శ్రీ టి. వెంకయ్య (తాడికొండ), శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజేరి), శ్రీమతి పి. శమంతకమణి (సింగనమల):- పౌరసరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో, అనేక మంది బోగస్ రేషన్ కార్డుదారులున్న విషయం వాస్తవమేనా;

(ఆ) రేషన్‌షాపు డీలర్లలో ఎవర్కైనా బోగస్ కార్డులు కల్గి ఉన్నారా;

(ఇ) సదరు కార్డుదారులను ఏరివేయడానికి ఏదైనా చర్యను తీసికొంటున్నారా; ఇంతవరకు కనుగొన్న బోగస్ కార్డులెన్ని;

(ఈ) అట్టి బోగస్ కార్డుదారులపైన, డీలర్లపైనా అభియోగచర్యలు ఆరంభించ బడ్డాయా?

పౌరసరఫరాల శాఖామంత్రి (శ్రీ పి. జనార్ధనరెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) అవునండి. ఇప్పటివరకు 3 లక్షల, 75 వేల 228 బోగస్ కార్డులను ఏరి వేయడం జరిగింది.

(ఈ) అవునండి.

శ్రీమతి వి. రత్నకుమారి:- ఇప్పటి వరకు 3,75,298 బోగస్ కార్డులను గుర్తించామని అన్నారు. ఈ బోగస్ కార్డుల స్థానములో మరల కార్డులు ఇచ్చే ఉద్దేశ ముందా? బోగస్ కార్డులు ఐడెంటిటీ చేయకముందు ఎంత రైస్ క్వాంటిటీ ప్రొక్యూర్ చేశారు? ఐడెండిటీ చేసిన తర్వాత ఎంత ప్రొక్యూర్ చేశారు?

శ్రీ పి. జనార్థనరెడ్డి (ఖైరతాబాద్):- బోగస్ కార్డులను పట్టించాలి, కొత్త కార్డులను ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చాము. అందులో ఇప్పటివరకు బోగస్ కార్డు పట్టుకున్నవి రిప్లేస్ చేయడం జరిగింది. కార్డు లేని వారికి తెల్లకార్డు 41,398, గులాబీ కార్డు 42,120 మొత్తం 83,518 కార్డు ఇవ్వడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నో సప్లిమెంటరీస్. దయచేసి వారి వారి సీట్లలో కూర్చోండి. రేపు మీరు ఈ డిమాండుపైన మాట్లాడవచ్చు. సప్లిమెంటరీ ఇవ్వకూడదు. రూల్సు వున్నాయి. అందువల్లనే యింకో షేప్‌లో రండని అంటున్నాను.

(ఇంటరప్షన్స్)

ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సులకు భత్యములు

170-

*9372-సర్వశ్రీ ఎన్. ప్రసన్న కుమార్‌రెడ్డి (కావూర్), ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):- ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సులకు చెల్లిస్తున్న భత్యముల (మూలవేతనం కాకుండా) వివరాలేవి;

(ఆ) సదరు భత్యముల పెంపుదల కోరుతూ ఏదైనా విజ్ఞప్తి అందినదా;

(ఇ) అయినచో, అందుపై ప్రభుత్వం తీసుకున్న చర్యఏమి?

వైద్య ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కే. రోశయ్య):- (అ) ప్రభుత్వ ఆసుపత్రులలో **పనిచేస్తున్న నర్సులకు మూలవేతనంతోపాటుగా** ఈ క్రింద అలవెన్సులను చెల్లిస్తున్నారు:

1. కరువు భత్యం.
2. ఇంటి అద్దె అలవెన్సు + అదనపు ఇంటి అద్దె అలవెన్సు
3. యూనిఫారం అలవెన్సు
4. రేషన్ అలవెన్సు
5. వైట్ డ్యూటీ అలవెన్సు
6. రిస్క్ అలవెన్సు
7. వాషింగ్ అలవెన్సు

(ఆ) అవునండీ.

(ఇ) ఈ అలవెన్సులను పెంచుతూ ఉత్తరువులు జారీ చేయడమయింది.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):- మంత్రిగారు తెలివిగా సమాధానము చెప్పారు. అన్ని అలవెన్సులు ఇస్తున్నారని కరువు భత్యము, ఇంటి అద్దె అలవెన్స్ ఎంతెంతనో ప్రకటించలేదు. నైట్ డ్యూటీ అలవెన్స్ రు.2 లు ఇస్తున్నారు. నైట్, అలవెన్స్, ఎంత ఇస్తున్నారు? యూనిఫారం అలవెన్స్ రు. 300 లు ఇస్తున్నారు. అదే కేరళలో, మద్రాసులో అయితే వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. ఈ రు.300 లు, రు.2లు ఎప్పుడో నిర్ణయించినటువంటివి. దీన్ని పెంచాలని గతములో ఎన్నో రెప్రజెంటేషన్స్ ఇచ్చాము. ఉత్తరువులు ఇచ్చారని అన్నారు. ఎంతెంత ఇచ్చారో స్పెసిఫిక్‌గా చెప్పాలి. వేరే స్టేట్స్‌తో కంపేర్ చేసుకొని, ఇప్పుడున్న అలవెన్స్‌లను పెంచే ఉద్దేశము ఈ ప్రభుత్వానికి వుందా?

Sri K. Rosaiah:-

1. D.A. - as in the case of any other Government Servant, వారి పే స్కేల్స్‌ను బట్టి వుంటుంది.

2. Normal HRA, depending upon the place of duty, plus additional HRA of 10%, not exceeding Rs. 150/- per month, to t ose not provided with quarters.

3. Uniform Allowance was being paid at Rs. 300/- per annum. Now the Government have enhanced this amount to Rs.450/- per annum, vide G.O.Ms.No.242, Fin. & Plng. Dept., dt.8.6.1993, with monitary benefit from 1-4-1993.

4. Ration Allowance of Rs. 75/- per month was being paid earlier. The Government have enhanced this to Rs. 100/- per month vide G.O.Ms.No.365, Fin. & Plg. Dept., dt. 29.10-93.

5. Night Duty Allowance of Rs. 2/- per day was enhanced by the Government vide G.O.Ms.No.306, Fin. & Plg. Department, dt. 12.8.1993, with monitary benefit from 1.4.93.

6. Risk Allowance at Rs. 15/- per month was being paid earlier. This has been enhanced to Rs. 40/- per month vide G.O.Ms.No. 326, Fin. & Plg. Department, dt. 1.9.1993 with monetary benefit from 1-4-1993.

7. Washing Allowance of Rs. 10/- per month was paid earlier. This has been enhanced to Rs. 15/- per month vide G.O.Ms.No. 38, Fin. & Plg. Department, dt.4-2.94.

డిగ్రీస్థాయి సంగీత కళాశాలలు

171–

*8344–సర్వశ్రీ సి. నర్సిరెడ్డి, (మక్తల్), డి. కిరణ్ కుమార్ (అచ్చంపేట), వి. మోహన్‌గౌడ్ (నాగర్‌కర్నూల్) :– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో డిగ్రీస్థాయి సంగీత కళాశాలలు ఏవైనా ఉన్నవా, ఉన్నచో, సదరు కళాశాలల్లోని పాఠ్యప్రణాళిక యేమి

(ఆ) ప్రభుత్వ సర్వీసులలో నియామకం విషయంలో, సంగీతంలో ఇచ్చే విశ్వవిద్యాలయాలు ఇచ్చే ఇతర డిగ్రీలకు సమానమేనా?

ముఖ్యమంత్రి తరఫున ప్రైమరీ, సెకండరీ విద్యాశాఖ మంత్రి (డాక్టర్ వి. వి. రంగారావు) :- (అ) అవునండీ. రాష్ట్రంలో రెండు డిగ్రీస్థాయి సంగీత కళాశాలలు వున్నాయి. హైదరాబాదు (లలిత కళాక్షేత్రం) లోని తెలుగు విశ్వవిద్యాలయంలో ఒకటి వుంది. మరొకటి తిరుపతిలో వుంది. తిరుపతిలో వున్న కళాశాల తిరుమల తిరుపతి దేవస్థానం వారి నిర్వహణలో వుంది. ఈ కళాశాల తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధికార పరిధిక్రిందికి వస్తుంది. తెలుగు విశ్వవిద్యాలయం నిర్ణయించిన పాఠ్య ప్రణాళిక క్రింది విధంగా వుంది:

I పార్టు I	–(ఎ)	ఇంగ్లీషు
	(బి)	సెకండ్ ల్యాంగ్వేజి
	(సి)	ఇండియన్ హెరిటేజి, కల్చర్, సైన్సు అండ్ సివిలైజేషన్
	(డి)	అవశ్య సంస్కృతం
II పార్టు II	–	థియరీ పేపర్లు, ప్రాక్టికల్స్ } 12 పేపర్లు

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్ణయించిన పాఠ్య ప్రణాళిక క్రింది విధంగా వుంది:–

I పార్టు I	–(ఎ)	ఇంగ్లీషు
	–(బి)	సెకండ్ ల్యాంగ్వేజి
	(సి)	ఇండియన్ హెరిటేజి, కల్చర్, సైన్సు అండ్ సివిలైజేషన్
II పార్టు II		4 థియరీ పేపర్లు
		6 ప్రాక్టికల్స్

(ఆ) అవునండీ.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇప్పుడు ఈ సంగీత కళాశాలలో విద్యార్థులకు అవసరం ఉండే 9·40
టువంటి సదుపాయాలు లేవని తెలిసింది. అది వాస్తవమేనా? ఒకవేళ వాస్తవమైతే ఎప్పటికి ఉ·
ఆ సదుపాయాలు సమకూరుస్తారు? ఈ కళాశాలలో చేరడానికి ఎంతమంది విద్యార్థులు అడ్మిషన్‌కు అప్లికేషన్స్ పెట్టుకున్నారు, ఎంతమందికి అడ్మిషన్స్ ఇచ్చారు? ఒత్తిడి చాలా ఎక్కువ ఉన్నట్లు తెలిసినది. ఇంకా ఈ కళాశాలలు అవసరం ఉన్నట్లు గమనించబడింది. అది ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

డాక్టర్ పి.వి. రంగారావు (హన్మకొండ):- మొదటి ప్రశ్నకు సమాధానం - విద్యార్థులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డం జరిగింది. ఇంకా ఏమైనా సౌకర్యాలు కావలిస్తే వివరాలు పంపించమని చెప్పండి. వారి అవసరాల మేరకు పరిమిత నిధులను దృష్టిలో ఉంచుకొని వీలైనంత ఎక్కువగా సౌకర్యాలు కల్పించడానికి విశ్వవిద్యాలయం ఎప్పుడూ ప్రయత్నం చేస్తూనే ఉంటుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నాకు పూర్తిగా సమాధానం రాలేదు.

ప్రకటన

పట్టు పరిశ్రమాభివృద్ధి, ఉద్యానవనాల శాఖామంత్రి (శ్రీ పి. జగన్నాయక్):- అధ్యక్షా, జాతీయ పామ్ ఆయిల్ రీసెర్చి స్టేషన్ గురించి 11వ తేదీన గౌరవనీయులు శ్రీ కె. విద్యాధరరావుగారు రెయిజ్ చేసి ఉండిరి. నేను అతి త్వరలో స్టేట్‌మెంట్ చేస్తానని ఆ రోజు చెప్పడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యంత్రాంగ శాఖలోని నూనెగింజల టెక్నాలజీ మిషను రూపొందించిన ఆయిలు పాం ప్రాంత విస్తరణ కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో ఆయిల్ పాం సాగును పెద్ద ఎత్తున చేపడుతున్న విషయం గౌరవసభ్యులకు తెలుసు. అవసరమయిన పరిశోధనాపరమైన మద్దతును అందజేయడానికి గాను ఐ.సి.ఎ.ఆర్. క్రింద ఆయిల్ పాం పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. తదనుసారంగా, జాతీయ ఆయిలు పాం పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పే నిమిత్తం స్థలాన్ని ఎంపిక చేయటానికి 10-10-92న పశ్చిమగోదావరి జిల్లా, పెదవేగి గ్రామంలోని మొత్తం 155.75 ఎకరాలకు సంబంధించిన సర్వే నెం. 543, 549, 550 మొదలైన భూములను కేంద్ర ప్రభుత్వ సాంకేతిక సంఘం సందర్శించింది. సాంకేతిక సంఘం సందర్శించి వెళ్లిన తరువాత, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వంతో వ్యక్తిగతంగా సంప్రదించారు. ఈ విషయం గురించి 10-12-92న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగారికి లేఖ వ్రాసారు. రాష్ట్రంలో ఆయిలు పాం సాగుకు అనువైనదిగా గుర్తించిన ప్రాంతంలో నడిబొడ్డున 'పెదవేగి' వున్నందున అక్కడ జాతీయ ఆయిలు పాం పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పాలని వారు ఆ లేఖలో కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగారు స్వయంగా కలగజేసుకున్నందువల్ల, మన రాష్ట్రంలోని పెదవేగి వద్ద జాతీయ ఆయిలు పాం పరిశోధనా కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే, రెండవ ప్రపంచ యుద్ధ

కాలంలో విమానాలు దిగటానికిగాను కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ ఈ భూములను స్వాధీనం చేసుకుంది. ఆ విధంగా ఈ భూములు రక్షణ మంత్రిత్వ శాఖకు చెందివున్నాయి. అందువల్ల, సదరు భూములను ఐ.సి.ఎ.ఆర్.కు బదిలీ చేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపు ప్రారంభించింది. జాతీయ ఆయిలు పాం పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పే నిమిత్తం సదరు భూమిని ఐ.సి.ఏ.ఆర్. పేరిట బదిలీ చేయవలసిందిగా కోరుతూ 15-11-93న మన ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యదర్శి రక్షణ మంత్రిత్వ శాఖ కార్యదర్శికి లేఖ వ్రాశారు. తరువాయిగా, ఇదే పద్ధతిని అనుసరిస్తూ, పెదవేగిలో జాతీయ పాం ఆయిల్ పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పడ కోసం సదరు భూమిని ఐ.సి.ఏ.ఆర్. పేరిట బదిలీచేసే నిమిత్తం మన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు 2-12-1993 తేదీన కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ కార్యదర్శికి మరొక లేఖ వ్రాసారు. అంతేగాకుండా, ఈ భూమిని ఐ.సి.ఏ.ఆర్.కు బదిలీ చేసేటందుకై ఈ విషయాన్ని రక్షణ శాఖలో సంప్రదించ వలసిందిగా కోరుతూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగారికి 2-12-1993 తేదీన గౌరవ నీయులైన మన ముఖ్యమంత్రిగారు కూడ ఒక లేఖ వ్రాసారు. ఆంధ్రప్రదేశ్ భవన్‌లోని ప్రాజెక్టుల కమీషనరు ఈ విషయాన్ని గురించి తీవ్రంగా కృషి చేశారు. చిట్టచివరకు గౌరవ నీయులైన మన ముఖ్యమంత్రిగారి కృషి ఫలితంగా, ఈ సమస్య పరిష్కారమయింది. 155.75 ఎకరాల విస్తీర్ణం గల రక్షణ శాఖ భూమిని ఎకరానికి ఒక్కింటికి 22,228/- చొప్పున మొత్తం రూ. 34,62,011/- ఖరీదుకు కొత్త ఢిల్లీలోని ఐ.సి.ఏ.ఆర్. సంస్థకు బదిలీ చేయడానికి 9-3-1994 తేదీన రక్షణ శాఖ తుదిగా అంగీకరించింది. ఈ విషయాన్ని ఐ.సి.ఏ.ఆర్. సంస్థ డైరెక్టరు జనరలుకు తెలియజేయడం గూడా అయింది. చెక్కుం చెల్లించి, భూమిని స్వాధీనపరచుకుని, జాతీయ ఆయిల్ పామ్ పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పడం కోసం సదరు భూమిని ఐ.సి.ఏ.ఆర్ సంస్థకు అప్పగింపేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ కేంద్రం మన రాష్ట్రంలోని ఆయిల్ పామ్ రైతులకు ఎంతగానో ఉపయోగపడగలదు. 8వ ప్రణాళిక కాలంలో, మన రాష్ట్రంలో 50,000 హెక్టార్ల విస్తీర్ణాన్ని ఆయిల్ పామ్ సాగు క్రిందకు తెచ్చేందుకై ప్రణాళికను రూపొందించడమయింది. మన రాష్ట్రంలో ఆయిల్ పామ్‌ను సాగుచేయడానికి ఈ పరిశోధనా కేంద్రం కూడా అవసరమైన పరిశోధనా మద్ధతును తప్పకుండా సమకూర్చుస్తుంది. డాక్టరు రత్నం సహాయ సంచాలకులు జనరలు ఐ.సి.ఏ.ఆర్. వారితో ఆంధ్రప్రదేశ్ ఉద్యానశాఖ సంచాలకులు మాట్లాడిన పిమ్మట ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో సుమారుగా రెండు కోట్ల రూపాయలు కేటాయించబడినట్లు తెలియజేసినారు.

సభా కార్యక్రమము

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, దురదృష్టవశాత్తు నిన్న - ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వములో ప్రజాస్వామ్యం నాలుగు పాదాల నడవాలని కోరుకుంటూ ఉంటాము. అందులో, మా ధర్మారావుగారు హోమ్ శాఖామాత్యులుగా ఉన్నారు. వారంటే నాకు
9.50 అత్యంత గౌరవం. మన అసెంబ్లీ సమావేశాలు జరుగుతూ ఉంటే మిమ్మల్ని, మమ్మల్ని
ఉ. కలవడానికి 150 మంది అంధ వికలాంగులు ఊరేగింపుగా వస్తున్నారు. సర్, వారు

పర్మిషన్ తీసుకొని టెంట్ వేసుకున్నారు. మనలను కలవడానికి వచ్చిన అందరు వికలాంగుల మీద అమానుషమైన లాఠీఛార్జి జరిగింది. కొంత మందిని తీసుకువెళ్ళారు. అరెస్టు చేయబడిన వారు ఎక్కడ ఉన్నారో ఇంతవరకూ తెలియదు. వికలాంగుల మీద, అందులోనూ వికలాంగుల అంతర్జాతీయ సంవత్సరంలో ఇలాంటి దౌర్జన్యం జరగడం ఆశ్చర్యంగా కనిపిస్తోంది. నిన్నకూడా ఈ విషయమై మిత్రులు ప్రస్తావించారు. అరెస్టు చేసిన వారు ఎక్కడ ఉన్నారో వారిని వెంటనే వదలిపెట్టి, వారి కోర్కెలు ఏమైనా ఉంటే వారిని పిలిపించి మాట్లాడమని కోరుతున్నాను. దయచేసి ఇలాంటి దౌర్జన్యాలు భవిష్యత్తులో జరగకుండా చూడండి. వికలాంగులపై, అందులోనూ అంధులపై లాఠీఛార్జి జరిపితే ఎటు పారిపోవాలో వారికి తెలియదుకదా, ఏ బస్సు క్రిందో పడి చనిపోతే ఇబ్బంది అయ్యేది. అందులోనూ అసెంబ్లీకి వస్తామని మనందరినీ అడిగి మిమ్మల్ని, మమ్మల్ని కలవడానికి వస్తున్నారు. అందువల్ల దయచేసి ఇలాంటివి భవిష్యత్తులో రిపీట్ కాకుండా చూసి, ఇప్పుడు జరిగిన దానికి ఏమైనా చర్య తీసుకొని, వారిని పిలిపించి మాట్లాడి, ఎవరైనా దెబ్బలు తగిలినవారు ఉంటే వారిని హాస్పిటల్‌కు పంపించమని ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ధర్మారావుగారిని కోరుతున్నాను. అట్లాగే టెంట్‌కు 18వ తారీఖువరకూ పోలీసు కమీషనర్ పర్మిషన్ ఉంది. కాని వారి శిబిరాన్ని కూడా పీకివేశారట. వికలాంగుల శిబిరాన్ని పీకివేయడం అన్యాయంగా కనిపిస్తోంది. అందువల్ల ఈ విషయాన్ని ధర్మారావుగారి దృష్టికి తెస్తున్నాను. I think he will take necessary action on this.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, నోట్ చేసుకొన్నాను, వెంటనే విచారించి తగిన చర్య తీసుకొంటాము. తమ ఉత్తర్వుల మేరకే పోలీసులు యాక్టు చేయాలి తప్ప అంతకుమించి చేయకూడదు.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం విద్యాశాఖ మాత్యులైన పి.వి. రంగారావుగారికి సంబంధించింది. కాని వారు సభలో లేరు. ఈనాడు రాష్ట్రంలోని కొన్ని హైస్కూల్స్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల విద్యార్థులలో శ్రమశిక్షణ అలవడటం, అలాగే వారికి సేవా కార్యక్రమాల పట్ల శ్రద్ధ ఏర్పడుతుంది. కాని రాష్ట్రంలోని అన్ని హైస్కూల్స్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను ఏర్పాటు చేయలేదు. అంతేకాక స్కౌట్స్ అండ్ గైడ్స్ వున్నచోట కూడా వారికి ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. మాదిరిగా సౌకర్యాలు లేవు. ఇక స్కౌట్స్ అండ్ గైడ్స్ టీచర్సుకు నెలకు కేవలం 30 రూపాయలే ఇవ్వడంవల్ల వాళ్ళు ఆందోళనచెందుతున్నారు. అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ శాఖను ఏర్పాటు చేసి ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. వారికి ఎలాంటి సదుపాయాలు ఉన్నాయో వీరికి కూడా ఇలాంటి సదుపాయాలు ఏర్పాటుచేయాలి. అంతే ఎన్.సి.సి. వారికి రిజర్వేషన్స్ కల్పిస్తున్నారు. ఇలాంటి సౌకర్యాలను స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను కూడా వర్తింపజేస్తే సమర్థవంతంగా వుండే వీలుంటుంది. అదేవిధంగా ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. టీచర్స్‌కు ఇచ్చినట్లుగానే స్కౌట్స్ అండ్ గైడ్స్ టీచర్స్‌కూ కూడా నెలకు 200 రూపాయలు ఇచ్చేటట్లు చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. ధర్మారావు:- నోట్ చేసుకొన్నాను, I will pass it on to the Education Minister.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం మేజర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించింది. ముఖ్యమంత్రిగారు సభలోలేరు. మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించి జవాబు ఇచ్చే మంత్రివర్యులు కుడుపూడి ప్రభాకర్‌రావుగారు సమాధానం చెపితే బాగుంటుంది. కె.సి. కెనాల్ మోడర్నైజేషన్ చేయాలనే ఉద్దేశంతో 54 కోట్ల రూపాయలు కేటాయించి, ఈ సంవత్సరం రబీ పంటకు నీరు ఆపి, మోడర్నైజేషన్ టేకప్ చేశారు. సుమారుగా పది రీచ్‌లు తీసుకోవడం జరిగింది, 65 కిలోమీటర్లు మోడర్నైజేషన్ చేయాలని పది రీచ్‌లు తీసుకున్నారు. దాని క్రింద ఆరుగురు కాంట్రాక్టర్లు పని చేస్తున్నారు. మనం మార్చి నెలలో ఉన్నాం, అయితే అక్కడ ఇప్పటివరకు జరగవలసిన పనిలో పదవ వంతు పని కూడా జరగలేదు. కాని జూన్ 15 వరకు కాంట్రాక్టర్లు పని పూర్తిచేసి డిపార్ట్‌మెంట్‌కు హేండోవర్ చేయాలని ఒక కండిషన్‌పెట్టి పనులు ఇచ్చారు. జూలై ఒకటినాడు కెనాల్‌కు వాటర్‌ను రిలీజ్ చేయవలసివుందన్నారు. కాని ఇదే నడకతో పనులు కొనసాగిస్తే ఈ సంవత్సరం జూలై ఫస్టునాటికి కాదు కదా, వచ్చే సంవత్సరం నాటికి కూడా వాటర్ రిలీజ్ కాదేమోనని రైతులు, కాంట్రాక్టరు ఆందోళన చెందుతున్నారు. కాంట్రాక్టర్లు ఎక్విప్‌మెంట్స్ మొదలైన వాటిని పగలగొట్టి రీకనస్ట్రక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కాని జూన్ 15 లోపల పూర్తిచేసే అవకాశాలు లేవని వారు స్పష్టంగా చెపుతున్నారు. అందువల్ల ఇలాంటి పరిస్థితులలో మీరు రైతాంగానికి ఒక హామీ ఇవ్వవలసి ఉంది. ఆల్‌రెడీ 250 కోట్ల రూపాయల మేరకు పంట నష్టం జరిగింది. రెండు లక్షల ఎకరాలలో వారు రెండవ పంట వేసుకోవలసింది, కాని వారు ఆ పంటను కోల్పోయారు గనక 250 కోట్ల రూపాయల మేరకు పంట నష్టపోయారు కనుక వారికి ఖరీఫ్ సీజన్‌లో నీరు ఇస్తామని హామీ ఇవ్వవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా కాంట్రాక్టర్లకు బిల్స్ పేమెంట్ కానందున వారు ఆందోళన చెందుతున్నారు, మొబిలైజేషన్ పేమెంట్ అని ఒక 5 పర్సెంట్ మాత్రం ఇవ్వడం జరిగింది. వారు పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్‌కు ఇది ఏ మాత్రం సరిపోవడం లేదు. కనుక మాకు పేమెంట్స్ జరగకపోతే మేము పూర్తి చేయమని వారు ఆందోళన చేస్తున్నారు. మీరు జూన్ 30వ తేదీ వరకు పనులు పూర్తి చేసి జూలై మొదటివారంలో నీటిని విడుదల చేస్తామని కె.సి. కెనాల్ క్రింద వున్న రైతాంగానికి హామీ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- అధ్యక్షా, నోట్ చేసుకొన్నాను. వారు ఎంతసేపూ కాంట్రాక్టర్ పేమెంట్, కాంట్రాక్టర్ పేమెంట్ అంటున్నారు. క్వాలిటీ ఆఫ్ వర్క్స్ గురించి మాట్లాడడం లేదు. కాంట్రాక్టర్స్ పేమెంట్ ఎందుకండీ? ......

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- నేను రెండవ పార్టు గురించి కూడా మాట్లాడాను. రైతులు 250 కోట్ల రూపాయల విలువైన పంట కోల్పోయారు. మీరు ఖరీఫ్ సీజన్‌లో నీరు ఇచ్చే పరిస్థితి లేదు, అందువల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు.

అందువల్ల ఖరీఫ్ పంటకు జూలై ఫస్ట్ వీక్‌లో వాటర్ రిలీజ్ చేస్తారా అని అడిగాను. ఈ విషయం మీరు మర్చిపోయారా ఏమిటి? ఇక కాంట్రాక్టర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్ల గురించి మేము మాట్లాడనేకూడదా? ఒక్కొక్క కాంట్రాక్టరు 40 లక్షలు, 50 లక్షలు, కోటి రూపాయల మేరకు కూడా ఇన్వెస్టిమెంట్ చేశామంటున్నారు. డబ్బు ఇన్వెస్టిమెంట్ చేసినవారు ఆందోళనపడరా? మీరు ఆరు నెలల్లో పనులు పూర్తి చేయాలన్నారు. వారు కోట్లాది రూపాయలు ఇన్వెస్టిమెంట్ చేస్తే వారికి పేమెంట్ జరగకుండా వుంటే ఎట్లా ఉంటుంది?

شری سید سجاد :۔ جناب اسپیکر صاحب وزیر برقی مجھے نظر نہیں آرہے ہیں۔ میں مسٹر روشیا صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں۔ اولڈ سٹی کے اندر پوری لائٹ کی حالت بہت ہی خراب ہے۔ اولڈ سٹی میں چار چار گھنٹے تک اندھیرا رہتا ہے۔ سب سے اہم مسئلہ یہ ہے کہ اولڈ سٹی کے اندر جو بھی ٹرانسفارمر خراب ہوتے ہیں وہ بالکل ناکارہ حالت میں ہیں۔ نئی سٹی سے جو بھی ٹرانسفارمر خراب ہوتے ہیں اسکو اولڈ سٹی میں لاکر ڈال دیا جاتا ہے۔ اسکی وجہ سے وہ برابر کام نہیں کرنیکی وجہ سے گھنٹوں لائٹ بند رہتی ہے۔ ڈبیر پورہ دروازہ کے پاس ایک ٹرانسفارمر پھٹ گیا تھا جسکی وجہ سے تین چار دو کانات جل گئی ہیں۔ ٹرانسفارمر میں جو آئیل ہوتا ہے وہ پھیل کر تین چار دو کانات کو جلا دیا ہے۔ جتنے بھی نئی سٹی میں ٹرانسفارمر ناکارہ ہوجاتے ہیں وہ ٹرانسفارمر کو اولڈ سٹی میں لاکر لگا دیا جاتا ہے۔ جسکی وجہ سے اولڈ سٹی میں اندھیرا ہی اندھیرا رہتا ہے۔ بچوں کے امتحانات بالکل قریب آگئے ہیں۔ لائیٹ گھنٹوں بند ہونیکی وجہ سے ان کی تعلیم پر اثر پڑ رہا ہے۔ جو بھی ٹرانسفارمر خراب ہوجاتا ہے اسے بدلنے کیلئے چار پانچ روز لگا رہے ہیں۔ ہر جگہ لائیٹ کی یہی حالت ہے۔ کیوں اولڈ سٹی میں نئے ٹرانسفارمر نہیں ڈال رہے ہیں۔ کیا ہمیں جینے کا حق حاصل نہیں ہے۔ اسٹریٹ لائیٹ تقریباً ۸۰ فیصد اولڈ سٹی میں بند رہتے ہیں۔ ہم لوگ روز فون کرتے ہیں تو کہا جاتا ہے کہ ٹیوب لائیٹ نہیں ہیں۔ اولڈ سٹی میں ۱۰، ۲۰ نئے ٹرانسفارمر لگانے جائیں۔ میں وزیر برقی سے مطالبہ کرتا ہوں کہ وہ اولڈ سٹی کا دورہ کریں اور دیکھیں یہاں پر کتنے گھنٹے لائیٹ بند رہتی ہے۔

شری ایس چندر شیکھر :۔ ہم لوگ ملکر ایک مرتبہ جائینگے۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ ہمارے پاس کچھ بھی کام نہیں ہورہا ہے۔ بلدیہ کا کام بھی نہیں ہورہا ہے۔ ہماری بدقسمتی یہ ہے کہ اولڈ سٹی میں ایک بھی منسٹر نہیں رہتا۔ سارے منسٹرس نئی سٹی میں رہتے ہیں۔

مسٹر اسپیکر :۔ میں آپکی توجہ چاہتا ہوں۔ آپ اومکار صاحب کو موقع دیں۔

شری ایم۔ نرسمہا ریڈی :۔ آپ کے اویسی صاحب بھی نئی سٹی میں رہتے ہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ میں منسٹرس اور چیف منسٹر سے مطالبہ کرتا ہوں کہ وہ اولڈ سٹی میں رہیں یہاں پر فلک نما پیالیس خالی پڑا ہوا ہے۔ اولڈ سٹی میں کوئی منسٹر اور چیف منسٹر صاحب رہنے سے اولڈ سٹی کی حالت تو ٹھیک ہوجائیگی یہاں کی سڑکیں چوڑی بھی ہوجائینگی۔ کم سے کم روشیا صاحب بھی اولڈ سٹی میں آکر رہیں تو اولڈ سٹی کی سڑکیں اچھی ہوجائینگی۔ این ٹی راما راؤ، ڈاکٹر ایم چنا ریڈی، این جناردھن ریڈی اور خود وجئے بھاسکر ریڈی اولڈ سٹی میں رہیں تو یہاں کی سڑکیں اچھی ہوجائینگی۔

شری سید سجاد :۔ روشیا صاحب ہم دعوت دیتے ہیں وہ اولڈ سٹی میں آکر رہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ اسپیکر صاحب روشیا صاحب جواب دینے کیلئے کھڑے ہوگئے تھے۔

శ్రీ కె. రోశయ్య:- జవాబుచెప్పడానికి కాదు; రిక్వెస్టు చేయడానికి నిలబడ్డాను. ఓల్డు సిటీ నుంచి మా ఎం.ఎల్.ఏను, వచ్చే ఎన్నికల్లో గెలిపించి పంపిస్తే మేము ఏద్యైనా మంత్రిగా పెట్టడానికి ఆలోచిస్తాము.

جناب ابراہیم بن عبداللہ مسقطی: - آپکی متعصب ذہنیت اب کھلکر آگئی۔ کانگریس کے ایم ایل اے کو اولڈ سٹی سے کامیاب بناتے تو کام کرتے تھے۔ اس سے آپ کی ذہنیت کا اندازہ ہوگیا۔

10.00 ఉ. శ్రీ కె. రోశయ్య:- మస్కతిగారికి అర్థం కాక అపార్థము చెసుకున్నారు. నేను అన్నది ఏమిటంటే, ఓల్డు సిటీలో కాంగ్రెసేతర ఎం.ఎల్.ఏలు వుంటె పనిచేయము అన్నమాట కాదు. మీరు ఒక మంత్రిని పెడితే యిబ్బంది వుండదు అన్నట్లుగా నాకు అర్థం అయితే - మీరు కాంగ్రెసు వారిని గెలిపిస్తే మంత్రిని చేయడానికి వీలు వుంటుందని అన్నాను. కాంగ్రెసు వారితో కాదు, అంతకంటె కూడా ప్రజాప్రతినిధులుగా గౌరవిస్తాము - మీరు చెప్పిన యిబ్బందులన్నీ కూడా చూస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:- రోడ్లు భవనాల శాఖ మంత్రిగారికి సంబంధించినది. 1993 జూన్ నెలలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు రోడ్లు భవనాలశాఖకు 21 మందిని యిచ్చారు. 21 వెకెన్సీస్ వుంటే, వాటిని సర్వీసు కమిషన్‌వారికి పంపితే వారు వారి అభ్యర్థన మేరకు 21 మందిని పంపడం జరిగింది. యీ రోజు వరకు కూడా పోస్టింగ్సు యివ్వలేదు. పైగా యీ విషయం ప్రభుత్వం దగ్గర పెండింగులో వున్నదని అంటున్నారు. ఎందుకు పెండింగులో ఉన్నదో తెలియదు. పంపబడ్డ 21 మంది భవిష్యత్తు కొట్టు మిట్టాడుతున్నది. వారు ఏమి చేయాలో తోచడం లేదు. దయచేసి, యీ అరిష్ట పరిస్థితిని తొలగించి వారికి ఉద్యోగాలలో పోస్టింగ్సు యిప్పించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరు తున్నాను. మంత్రిగారు యిక్కడే వున్నారు. దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ పురుషోత్తమరావుగారు సరె అన్నట్లు తలవూపారు.)

శ్రీ కె. యర్రన్నాయుడు:- పశ్చిమ గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం బుట్టాయ గూడెంలో ప్రాజెక్టు ఆఫీసులో, ఐటిడిఎ ప్రాజెక్టులో పనిచేస్తున్నటువంటి 22 మంది ఎన్.ఎం.ఆర్‌లను ది. 15.2.94న తొలగించారు. ట్రైబల్ వెల్‌ఫేర్ మినిష్టరుగారికి సంబం, ధించింది. రోశయ్యగారు ఏమి చెప్పుతున్నారు అంటె, ఎన్.ఎం.ఆర్‌లను తొలగించారు, లెజిస్లేషన్ చేశాము, ప్రాస్పెక్టివ్ ఎఫెక్టు గాని, రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుగా వుండదని గౌరవ మంత్రిగారు చెప్పారు. తరువాత, చీఫ్ సెక్రటరిగారు కూడా ఒక స్టేట్‌మెంటు యిచ్చారు; రాష్ట్రంలో 50 వేల ఎన్.ఎం.ఆర్‌లు, తాత్కాలిక ఉద్యోగులు, దినసరి వేతనంపై పనిచేసేవారు, డేలీ వెజెస్‌పైన పనిచేయుచున్న డాక్టర్లు ఇతర ఉద్యోగులను వారి సర్వీసు క్రమబద్ధీకరణ చేసే విషయం మార్చి 31 లోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది అని చెప్పారు. లెజిస్లేచర్ అఫైర్స్ మినిష్టరుగారు, రోశయ్యగారు ప్రాస్పెక్టివ్ ఎఫెక్టు వుంటుందని, రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు వుండదని శాసనసభలో ప్రకటించారు. దీనికి విరుద్ధంగా 15.2.94 తేదీన అక్కడ ఏగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు ఐటిడిఎ ప్రాజెక్టులో 10-11 సంవత్సరాల

నుంచి పని చేస్తున్న 22 మందిని తొలిగించారు. కాబట్టి నేను మనవిచేసేది ఏమిటంటే, నోటు చేసుకుని వెంటనే ఆదేశాలు యిచ్చి, ఏది అయితే స్టేట్‌మెంట్ చీఫ్ సెక్రటరీగారు ఇచ్చారో, ఏ విధంగా క్రమబద్ధం చేయాలో తరువాత ఆలోచించండి? వారిని తొలగించకుండా ఉత్తర్వులు యివ్వవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- నోటు చేసుకున్నాను. అసలు నేచర్ ఆఫ్ ఎప్పాయింటుమెంటు ఏమిటో నాకు తెలియదు. వారు చెప్పిన సమాచారము తీసుకుని I will take appropriate action.

శ్రీ కె. విద్యాధరరావు:- నేచర్ ఆఫ్ ఎప్పాయింటుమెంటు అంటే, ఎన్ఎంఆర్‌లుగా అప్పాయింటు అయ్యారు. మంత్రిగారు - రోశయ్యగారు వినాలి 10 ఏళ్ళ నుండి పని చేస్తున్నారు. in view of the Legislation they have been removed.

శ్రీ కె. రోశయ్య:- దాంట్లో ఇన్ వ్యూ ఆఫ్ లెజిస్లేషన్ అని వుందా? ...

శ్రీ కె. విద్యాధరరావు:- నేను ఇచ్చిందే అది - ఎన్ఎంఆర్‌లను ప్రస్తుతం తీసేశారో...

శ్రీ కె. రోశయ్య:- అటిరప్పంగా నేను ఏమీ చెప్పలేను. I will take action.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, మెదక్ జిల్లాలో పటాన్‌చెరువు 10.10 అనే పారిశ్రామిక ప్రాంతంలో వందల పరిశ్రమలు వున్నాయి. అందులో ప్రతాప్ స్టీల్స్ ఉ. కంపెనీలో 430 మంది కార్మికులు వున్నారు. వాళ్ళను లే ఆఫ్ పేరుతో 4-5-93 నుంచి ఆ మేనేజిమెంట్ బయటకు పంపించింది. ఆ తరువాత 163 మంది కార్మికులను ఒక కలం పోటుతో తొలగించింది. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి ఆ రకంగా తొలగించడం అన్యాయం అని చెప్పింది. కార్మికులు అందరు బయట వుండి 10 మాసాలు పూర్తి అయి పోయింది. ఈ విషయం లేబర్ మంత్రిగారికి మరియు హోమ్ మినిష్టర్‌గారికి సంబంధించినది. 10 మాసాల నుంచి కార్మికులు బయట ఆకలి మంటలతో మల, మల మాడి వుంటే లోపల కొంత మంది పోటీ కార్మికుల చేత ఆ యజమాన్యం పని చెయించుకుంటున్నది. ఇందుకు పోలీసు డిపార్ట్‌మెంట్ అన్ని రకాలుగా సహకరిస్తున్నది. ఒక వైపు ప్రభుత్వం ఏమో ఆ మేనేజిమెంట్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేసింది. కానీ లోపల పోటీ కార్మికుల చేత ఆ యాజమాన్యం పని చేయించుకుంటూ వుంటే పోలీసులు వాళ్ళకు రక్షణగా వుండి పని చేయిస్తున్నది. ఇది చాలా అన్యాయం. నేను హోమ్ మంత్రిగారికి మరియు లేబర్ మంత్రిగారికి అనేక పర్యాయాలు రిప్రజెంట్ చేశాను. హోమ్ మంత్రిగారు వెంటనే స్పందించి అక్కడ పోలీసులను విత్‌డ్రా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి - నోటు చేసుకున్నాను.

శ్రీ పి. కృష్ణమూర్తి (బందరు):- దయచేసి ఈ సబ్జక్టును సావధానంగా విని తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. 112 మున్సిపాలిటిలలో ఎవ్వరయినా మున్సిపల్ ఎంప్లాయర్ చనిపోతే వాళ్ళ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం యివ్వాలని జి.ఓ. వున్నది. అదె ప్రకారం చాలా సంవత్సరాలలో చాలా మున్సిపాలిటీలలో అదె పరిపాటి మీద ఒక కుటుంబంలోని వ్యక్తి చనిపోతే ఆ కుటుంబంలోని వారిలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఎన్.ఎం.ఆర్.లుగా రిక్రూట్ చేయడం జరుగుతున్నది. ఇటీవల కాలంలో తెనాలి, బాపట్ల, రేపల్లె, మచిలీపట్టణం ఇలా దాదాపు 20 మున్సిపాలిటీలలో ఎన్.ఎం.ఆర్.లను అందరినీ తీసి వేయడం జరిగింది. 4 లేక 4 సంవత్సరాల నుంచి వాళ్ళకు జీత, భత్యాలు లేవు. వాళ్ళు రోడ్డు మీద పడడం జరుగుతున్నది. వాళ్ళు ఎన్.ఎం.ఆర్. సర్వర్స్ కానే కాదు కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలనే జీ.ఓ. ప్రకారం ఇచ్చిన ఉద్యోగస్థుల ఫ్లైట్ మున్సిపాలిటి వారు ప్రభుత్వానికి పంపించారు. ఇది న్యాయబద్ధమైన అప్పాయింట్‌మెంట్స్ అని, వాళ్ళను తీసివేయడం ధర్మం కాదని కమీషనర్స్ చెప్పినా కొన్ని, కొన్ని మున్సిపాల్టీలలో కలెక్టరో, జాయింట్ కలెక్టరో, ఆర్.డి.ఓ.లో స్పెషల్ ఆఫీసర్లుగా వుండి నిర్దాక్షిణ్యంగా తీసివేయడం జరిగింది. యాక్ట్ రాకమునుపే దాదాపు 10 సంవత్సరాల నుంచి కూడా ఎన్.ఎం.ఆర్.లుగా పనిచేస్తున్న వాళ్ళను రెగ్యులర్ చెయడనలసిన పరిస్థితి వున్నది. రెగ్యులర్‌గా చేయకుండా తీసివేసిన పరిస్థితి వుంది. అన్ని మున్సిపాలిటీలలో గందరగోళ పరిస్థితి వున్నది. వెంటనే మున్సిపల్ మంత్రిగారు దీనిమీద రియాక్ట్ అయి అకేషనల్‌గా రెయిజ్ అవ్వాలని ప్రార్థిస్తున్నాను. దీనికి తోడు దాదాపు అన్ని చోట్ల వాటర్ వర్క్సులో ఉద్యోగాలు భర్తీ చేయలేదు. ఎన్.ఎం.ఆర్.లను వేసుకోడానికి వీలులేదని పోస్టులు భర్తీచెయకపోవడం వలన ప్రతి పట్టణంలో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ సమ్మర్‌లో నీటి ఎద్దడి వున్నది. చాలా ఇబ్బంది పడే పరిస్థితి వున్నది. మున్సిపల్ మంత్రిగారు ఈ పరిస్థితులను సావకాశంగా ఆలోచించాలి. లోయస్ట్ పోస్టులు స్వీపర్స్, స్కావెంజర్స్ వాళ్ళ పిల్లలను తీసివేసి వాళ్ళ కుటుంబాలను దిక్కులేని పరిస్థితి చేశారు. ఇంటి యజమాని చనిపోవడమే కాకుండా వాళ్ళ పిల్లలను ఉద్యోగము నుంచి తీసివేసారు. వాళ్ళకు ఉద్యోగాలు యివ్వాలని, 10 సంవత్సరాల నుంచి ఎన్.ఎం.ఆర్.లగా పనిచేస్తున్న వారికి రెగ్యులర్ చేయాలని మంత్రిగారికి చెబుతున్నాను. ఈ విషయాలన్ని వారికి తెలుసు. వారు సమాధానం చెబితే సంతోషిస్తాను. నోటు చేసుకుంటే అంతకంటే సంతోషిస్తాను. అధికారు లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే ఆకాశమంత హిమాలయపర్వతాలంత సంతోషం కూడా వెలిబుచ్చుతానని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri M. Narasimha Reddy:- I assure the Hon'bel Member that appointments made on compassionate grounds will not be taken away. Whatever appointments are made / on the compassionate grounds, they will be regularised. If the appointment is made as N.M.R., he will be regularised and regarding other issues also, I have noted. Wherever the essential services are required, we definitely regularise them.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఇది లా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినది. అడ్వకేట్ జనరల్‌గారు .

(అంతరాయం)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్. 10.20 ఉ.

Sri A. Dharma Rao:- Point of order sir. A notice should be given before he wants to speak about a member of the House.

Mr. Speaker:- May I tell you (Sri G. Muddukrishnam Naidu) one thing? He is an ex-officio member of the House. Until you give a notice, as per the rules, you cannot speak.

Sri A. Dharma Rao:- He is a member of this House. It cannot go on record Sir. Let them give proper notice.

Sri G Muddukrishnam Naidu:-

(Interruptions)

Mr. Speaker:- There should be a procedure. There should be a notice. Exactly, there shall be a notice.

Sri A. Dharma Rao:- I am prepared to reply to any type of notice. But, it is not the way as to how the matter should be raised. It should not go on record - without the notice to the Speaker and to the member concerned. It should not go into the record. It has become the practice of the TDP opposition members to throw the mud.

శ్రీ కె. విద్యాధరరావు:- వారి అభిప్రాయం విని మీరు రూలింగ్ ఇవ్వకండి. వారం రోజుల క్రితం ఒక ప్రిసిడెన్స్ ఉంది. He has taken an objection that it should not go on record. తమరు లేనప్పుడు, ప్యానెల్ స్పీకర్, డెప్యూటీ స్పీకర్ కూర్చున్నప్పుడు ఇదే విధంగా ఆరోపణ చేస్తుంటే మేము లేచి స్పష్టంగా చెప్పాము. నోటీస్ లేకుండా ఆరోపణ చేస్తున్నారు. అన్నాము అపోజిషన్ లీడర్, వారి కుటుంబ సభ్యుల మీద వేస్తే, మాకు అభ్యంతరం లేదు కానీ నోటీసు ఇవ్వకుండా చేస్తున్నారు అని అంటే, You can go on making allegations. When I asked, 'are you allowing it', he said he has allowed it. Whoever makes a

ruling from that Chair, he makes it as a Speaker of the House. The Hon'ble Minister was very much present in the House. Here is a case where he is quoting Government orders. He is not making any vague allegations. It is not against high personalities like the Prime Minister or the President of India. Then, a notice should be given. It is very clear under Rules 280 and 281. ***

Sri K. Vidyadhara Rao:- Let democracy not be made a mockery. ***

Mr. Speaker:- You must follow the rules.

Sri K. Vidyadhara Rao:- ***

Mr. Speaker:- You cannot raise until notice is given. నేను ఎప్పుడు ఉన్నా, ప్రిసిడెన్స్‌గానే ఇచ్చాను.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు లేనప్పుడు, ప్యానెల్ స్పీకర్ కూర్చున్నప్పుడు, మా మీద ఎలిగేషన్స్ చేస్తుంటే, మేము అభ్యంతరం చెప్పాము. అవన్నీ రికార్డుకు పోతాయా అని నేను అడిగితే, No, they will go into the record, they said. I had no objection. I took it sportively. ***

Sri A. Dharma Rao:- ***

Sri K. Vidyadhara Rao:- ***

Sri A. Dharma Rao:- It is derogatory to the dignity of the House. Please expunge them in the dignity of the House. When you have really information, when you have material, come up with a notice. We are ready to reply.

Sri K. Vidyadhara Rao:- ***

Sri A. Dharma Rao:- ***

Mr. Speaker:- We have the Constitution. We have the Kaul and Shekdar procedure also. Unless and until a notice is issued to the ex-officio member....

*** Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఒక విషయం ...

మిస్టర్ స్పీకర్:- ఏ సజెషన్ ఇచ్చినా, ఒక రూల్ ఉంది... గర్వ్నర్ కథ్ ఫ్స్ వా సక్తీ·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- దయచేసి వినండి· గతంలో చీఫ్ జస్టిస్ మీద ఎలిగేషన్స్ వచ్చినా, అడ్వకేట్ జనరల్ మీద వచ్చినా రికార్డుకు పోవడమే కాదు, సరిదిద్దిన సందర్భాలు ఉన్నాయి· రాష్ట్ర శాసనసభలో రిటెన్ ఆన్సర్స్ కూడా ఇచ్చారు· ప్రిసిడెన్స్ ఉన్నాయి· రికార్డు చూడండి· చీఫ్ జస్టిస్ మీద వచ్చాయి·

మిస్టర్ స్పీకర్:- ఎక్స్ అఫిషియో మెంబర్స్ ...

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ***

మిస్టర్ స్పీకర్:- రూల్ తప్పుదామా? రూల్ ప్రకారం నోటీసివ్వాలి· రూల్ ఎందుకు తప్పాలి? నోటీసివ్వండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ప్రిసిడెన్స్ ఉన్నాయి· నోటీసు ఇవ్వాలంటే ఎట్లా? లేవంటారా చెప్పండి?

మిస్టర్ స్పీకర్:- లేవు· జీరో అవర్‌కి ఇచ్చిన టైం యూటిలైజ్ చెయ్యకుండా ...

శ్రీ కె· విద్యాధరరావు:- జీరో అవర్‌లోనే మా పార్టీ నాయకుల మీద ఆరోపణ చేసినప్పుడు ప్యానెల్ స్పీకర్ రికార్డులోకి అనుమతించారు· మేము అబ్జెక్షన్ చేస్తే the panel speakers have allowed it to go on record. I immediately objected to it. They allowed it to go on record. రికార్డు చూడండి· ఏడు రోజులు కూడా కాలేదు· ప్రజాస్వామ్య పద్ధతిలో నడపండి·

మిస్టర్ స్పీకర్:- ప్రజాస్వామ్య పద్ధతిలో నడుపుతుంటేనే ఇట్లా ఉంది· లేకపోతే ఎవరూ నడవనివ్వరు· ఒక్కమాట వినండి· ఎవరయినా ఒకరు సూత్రం తప్పకుండా ఉంటే నడుస్తుంది·

శ్రీ కె· విద్యాధరరావు:- ***

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మేము మాట్లాడే అవకాశం లేదు. తెలుగుదేశం వారినే మాట్లాడనివ్వండి. మేము కూర్చుంటాము.

శ్రీ కె. విద్యాధరరావు:- చెబుతున్నాను. రోశయ్యగారికి కాస్త సందు దొరికితే తప్పు.

శ్రీ కె. రోశయ్య:- మీ ఇష్టం. ఈ సమస్య మొదలయినప్పటి నుండి ఎన్నిసార్లు విద్యాధరరావుగారు మాట్లాడారు చెప్పండి. రికార్డు చూడండి. మేము మెదలకుండా కూర్చున్నాము. సమరసింహారెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని మీ అటెన్షన్ డ్రా చేసే ప్రయత్నం చేస్తున్నారు. అవకాశం లేకుండా పోతోంది. వారు ఎన్నిసార్లు కావాలంటే అన్నిసార్లు మాట్లాడుతున్నారు. మేము సమాధానం చెప్పడానికి లేదు. ఇదెక్కడి పద్ధతండి? నేను కూడా పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- సమరసింహారెడ్డిగారిదన్నారు.

శ్రీ కె. రోశయ్య:- సరే.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- శాసనసభలో మన సమస్యలను ప్రస్తావిస్తామని అన్నప్పుడు గౌరవ సభ్యులతో చాలా సార్లు మనవిచేశాను. The dignity of the House as well as the Speaker must also be kept in mind. Sir, one thing what Mr. Vidyadhara Rao said was that in the name of democracy we reducing it to a mockery. The same thing I am submitting to this House through you to the Hon'ble member who has quoted it, don't reduce yourself as well as democracy to a mockery. ***

(Interruptions)

They do not know the legal procedure and practice.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- (ప్రతిపక్ష సభ్యులతో) తాము మాట్లాడనివ్వరు అనే పదాన్ని సరిగ్గా వాడుతున్నారు. ఈ విధంగా మీరు ఇంటరప్ట్ చెయ్యకూడదు. అది కూడా తెలియకుండా మాట్లాడనివ్వమంటే ఎట్లా? చెప్పనివ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇదేం మర్యాదండీ?

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

నన్ను పూర్తిచెయ్యనివ్వండి. I am on my legs with the Speaker's permission.

Sri Muddu Krishnama Naidu:- You read out that Article. 10 30 ఉ.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- శాసనసభలో మన గౌరవానికి తగినట్లుగా, ఇన్స్టిట్యూషన్ గౌరవానికి తగినట్లుగా ఈ యొక్క శాసనసభ ప్రతిష్టను, గౌరవాన్ని ఇనుమడింపే పద్ధతిలో చర్చించుకుందామని మనవిచేస్తున్నాను కాని వేరే అభిప్రాయం కాదు. ***

(తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు నిలబడి అభ్యంతరం తెలుపుతూ మాట్లాడేందుకు ప్రయత్నించసాగారు)

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, ఏదేమిటండి? ...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ***

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు అభ్యంతరం తెలుపసాగారు)

Mr. Speaker:- No personal abuses please. This way House cannot be run.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మీతో యిప్పుడే చెప్పాను. నేను మీకు మనవి చేసేది ఒకటి ఉంది. ***

మిస్టర్ స్పీకర్:- మాట్లాడనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ***

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ***

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ...

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- మీరు ఏదయినా మాట్లాడవచ్చు కానీ ఎవరూ మాట్లాడరాదంటే బాగాలేదు. వారిని మాట్లాడనివ్వండి.

Sri D.K. Samarasimha Reddy:- My point of order may be allowed - it is very simple.

శ్రీ కె. విద్యాధరరావు:- వారు ఈ విధంగా మాట్లాడుతుంటే ...

మిస్టర్ స్పీకర్:- వారిని మాట్లాడనివ్వండి. అంటే మీరు మాట్లాడుతారు.

శ్రీ కె. విద్యాధరరావు:- దూషించడానికి వారికి మైక్ ఇచ్చారా?

మిస్టర్ స్పీకర్:- పర్సనల్ అబ్యూసెస్ రికార్డుకు పోవు. అబ్యూసెస్ చేసుకుని, హౌస్ డిగ్నిటీకి తక్కువ చెయ్యకండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను ఎవరిని దూషించలేదు. సభలో లేని వ్యక్తిని ఇక్కడ సభలో సభ్యుడిగా ఉన్న వ్యక్తిని పార్లమెంటరీ ప్రాక్టీస్, రాజ్యాంగం ప్రకారం, ఇక్కడ చర్చించరాని అంశాలను తెచ్చి, ఇక్కడ ప్రస్తావించరాదని మనవిచేస్తున్నాను. సభ ప్రతిష్టను, గౌరవాన్ని కించపరచే విధంగా వ్యవహరించరాదు. అటువంటిది రికార్డులోకి పోనివ్వరాదని మనవిచేస్తున్నాను. రూల్ 280 క్రింద ...

శ్రీ కె. విద్యాధరరావు:- చెప్పండి రూల్.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- చెబుతున్నాను. ఓపిక లేదేమిటి? మీకు ఓపిక ఉండాలి.

మిస్టర్ స్పీకర్:- (సభ్యులతో) కాన్స్టిట్యూషన్‌లో పేజి తెరిచి చూస్తే తెలుస్తుంది ఏ విషయం మాట్లాడాలో అన్నది.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I may quote Rule 280., 280 A member while speaking shall not ... Sir, here sub-rule (i) is not applicable or little applicable.

"A member while speaking shall not -

(i) refer to any matter of fact on which a judicial decision is pending?

(ii) make a personal charge against any member;

(iii) use offensive expression about the conduct of proceedings of the Parliament of any State Legislature.

(iv) reflect on any determination of the House except on a motion for rescinding it;

(v) reflect upon the conduct of persons in high authority unless the discussion is based on a substantive motion drawn in proper terms;

(vi) use the Governor's or President's name for the purpose of influencing the debate;

(vii) utter reasonable, seditious or defamatory words; and

(viii) use his right of speech for the purpose of obstructing the, business of the House.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- నో, నో· పొరపాటు పడుతున్నారు· దీని మీద కోర్టు జడ్జిమెంట్ కూడా వచ్చాయి· చెప్పనివ్వండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ***

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఈ విధంగా అయితే మూడు 304 నోటీసులు పోతాయి·

Sri K. Vidyadhar Rao:- ***

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ***

Sri P. Ashoka Gajapathi Raju (Vijayanagaram):- ***

(Interruption)

Mr. Speaker:- You are again creating pandemonium. ఎక్స్-అఫిషియో మెంబర్ అని చెప్పినప్పుడు ఓపికగా వినాలి· ఆయనను మాట్లాడనివ్వరు· ఏదయినా ఉంటే ఆయన చెప్పిన తరువాత అడగవచ్చు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్?

మిస్టర్ స్పీకర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని ఎవరూ ఛాన్స్ తీసుకోకుండా, వారిని చెప్పనివ్వండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ కంప్లీట్ కాలేదు·

*** Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- గారిని చూసి ...

మిస్టర్ స్పీకర్:-- జీరో అవర్ తీసుకుని మిగతావి ఎప్పుడూ చెప్పడం లేదు. పోస్ట్‌పోన్ అవుతాయి. ఏం చేయాలి? పోస్ట్ పోన్ కావాలంటే ఏమి చెయ్యలేదు.

Sri D. K. Samarasimha Reddy:- I derive my inspiration from sub-clause (v) of 280.

'reflection upon the conduct of a person in high authority unless the discussion is based on a substantive motion drawn in proper terms' ***

To use 'unreasonable, seditious, or defamatory words are totally contrary to the Rules as well as the parliamentary
10-40 practice. అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన దానిలో తాము డిఫమేటరీ వర్డ్స్
ఉ. లేవని అనుకుంటున్నారా? అవి రికార్డులోకి పోవడానికి తమరు అనుమతించారా? జాగ్రత్తగా పరిశీలన చేయవలసిందిగా తమరికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ రూల్స్‌ను వయొలేట్ చేసే విధంగా గౌరవసభ్యులు ముద్దుకృష్ణమనాయుడు చెప్పిందంతా totally contrary to Rules as well as Parliamentary practice. కాబట్టి నేను తమరి ద్వారా మనవిచేసేది ఏమంటే, వారు మాట్లాడినదంతా రికార్డు నుంచి తొలగించవలసి వున్నది. If they want to come by a substantial motion, you please examine the rules, and kindly look into Consitutional provisions and parliamentary practices and decide whether such a thing can be discussed here or not. Till then nobody may be allowed. Kindly, give your Ruling.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

Mr. Speaker:- One second.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను తమకు మనవిచేసేది ఒక్కటే.

శ్రీ కె. విద్యాధరరావు:- ***

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, జీరో అవర్‌లో గౌరవసభ్యులు ముద్దుకృష్ణమనాయుడు ఒక యిష్యూ రెయిజ్ చేయడానికి ప్రయత్నం చేశారు. అనేకసార్లు, జీరో అవర్‌లో ఏది మెన్షన్ చేయాలో, ఏది చేయకూడదో తెలిసినప్పటికి, అది చర్చకు తెచ్చిన వారి విజ్ఞతను బట్టి ఆధారపడి వుంటుంది. దాన్ని నేను క్వశ్చన్ చేయడం లేదు. ***

*** Expunged as ordered by the Chair.

Sri Ch. Vidyasagar Rao:- Sir, kindly allow.

Mr. Speaker:- Let us hear, Mr. Rosiah

Sri K. Rosaiah:- Sir, I may be allowed to quote Art. 77 here. అలాంటి సందర్భంలో, అనేక సందర్భాలలో గౌరవనీయులైన సభ్యులు ఎవరయినా ఒక స్పెసిఫిక్ ఆరోపణ చేయడానికి ప్రయత్నం చేసే ముందు స్పీకర్‌కు నోటీసు యిచ్చి చేయాలనేది వెల్ సెటిల్డ్, కన్వెన్షన్ మాత్రమే కాదు. మనకున్న రూల్స్ ప్రకారం కూడా అలాగే వుంది· వారు మా గురించి ఎలిగేషన్స్ చేయకూడదనేది కాదు· చేయవచ్చు· మాటల మధ్యలో దొర్లడం వేరు, స్పెసిఫిక్ ఎలిగేషన్ చేయాలన్నప్పుడు నోటీసు యిచ్చి తీరవలసింది·
***

(ఇంటరప్షన్స్)

సభా కార్యక్రమాలకు అడ్డు తగిలి యిష్టం వచ్చినట్లు సహోర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తే మేము అంగీకరించేది లేదు· రోజూ చూస్తున్నాము· ప్రతిరోజూ యిదే జరగడం అవుతోంది· వారికి శాసనసభలో నియమనిబంధనలు అక్కరలేదు· అజండా అక్కరలేదు· ప్రజాసమస్యలు అక్కరలేదు· ఏదో ఒకటి పెట్టుకొని వారు ఈ రకం వాతావరణం సృష్టిస్తున్నారు· తమకు అప్పీలు చేసేది ఏమంటే హౌస్ ఆర్డరులో నడిపించడానికి ప్రయత్నం చేయండి· అందుకు కావలసిన చర్యలు తీసుకోండి· ఎవరయితే అడ్డు వస్తున్నారో ఆ అడ్డు తొలగించడానికి, సభ సజావుగా, ప్రశాంతంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నడపడానికి ప్రయత్నించండని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను *** నోటీసు యివ్వమనండి· తమరు ఎగ్జామిన్ చేయండి· ఎగ్జామిన్ చేసి సబబు అనుకున్నప్పుడు చర్చ పెట్టండి· నోటీసు యివ్వకుండా, చర్చించడానికి వీలులేదు·

Mr. Speaker:- We have already lost half an hour.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్·

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో యింత టైమ్ తీసుకుంటే 304 చర్చకు రాదు·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, వారు యిష్టం వచ్చినట్లు మాట్లాడితే అంగీకరిస్తారా? సంతకం పెట్టి వెళ్ళిపోతున్నారనే ప్రస్తావన యిప్పుడు ఎందుకు?

మిస్టర్ స్పీకర్:- వారు రూల్ చెప్పారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, రోశయ్యగారు ఉచ్చ స్వరంతో మాట్లాడారు·

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్నలు వచ్చినట్లు టైమ్ తీసుకొని ఫ్లోర్ లీడర్ కాబట్టి మీ ఈ ప్రకారము అంటే ఏమి చేయాలి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు – వేటలు ఎత్తి మాట్లాడుతున్నాను. దయతో అంగీకరించండి. మధ్యలో మీరు యింటరప్టు చేస్తే సీక్వెన్సు పోతుంది.

మిస్టర్ స్పీకర్:- యింటరప్టు కావలసిన అవసరం మీరే సృష్టిస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నోటీసు యిచ్చి చర్చకు రావాలనేది, ఒకటి రెండు రోజులలో చర్చకు రావదు. ***

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మీరు కూడా రెరక్స్ ఎడ్వకేట్ ***

Sri Ch Vidyasagar Rao:- ***

మిస్టర్ స్పీకర్:- పబ్లిక్ యింపార్టెన్సు వున్న యిస్యూలు వొదిలిపెట్టి, యితరత్రా డిస్కసి చేస్తున్నామనేది ప్రజలకు తెలుస్తుంది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రజలకు తెలియాలి. అందుకే అన్నీ రికార్డులో వుండాలని అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- మీతో.. రూలింగ్ యిస్తే ఒక తంటా. యివ్వకపోతే ఒక తంటా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ***

Mr. Speaker:- How to overcome this?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, This is a matter of public importance. ***

మిస్టర్ స్పీకర్:- మీరు ఈ విధంగా టైమ్ వేస్టు చేసుకోవద్దు. నోటీసు యిచ్చి మాట్లాడవలసిన అవసరం వుంది. మీకూ తెలుసు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నోటీసు యివ్వవలసిన అవసరం లేదని మొత్తు కుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- తెలియని వారు మాట్లాడితే వేరు, మీరు తెలిసికూడా యిలా మాట్లాడితే ఎలా?

*** Expunged as ordered by the Chair.

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, అవసరానికి మించి చర్చ జరుగుతూ వుంది· మాలాంటి వారం చాలా చాలా సేపటి నుండి కూర్చొని వింటున్నాము· ఒక పబ్లిక్ ఇంపార్టెన్సు వున్న సబ్జెక్టు రెయిజ్ చేయడంలో తప్పు లేదు· *** - --- -

మిస్టర్ స్పీకర్:- నోటీసు యివ్వకుండా చర్చలు జరగవు·

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారి మీద వేశారు·
శ్రీ కె· రోశయ్య:- ***
Mr. Speaker:- Leave out all those things. 10·50 ఉ·

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:- ఐ డ్రా ది అటెన్షన్ ...

మిస్టర్ స్పీకర్:- అటెన్షన్ దీని మీద కాదు· పబ్లిక్ ఇంపార్టెన్స్ మీద నాకు కావాలి·

శ్రీ పి· నాగేశ్వరరావు:- ***

(Interruptions)

శ్రీ పి· నాగేశ్వరరావు:- ***

Mr. Speaker:- I have no objection but ... బ్లే నేమ్డ్ మెంబర్ అన్న తరువాత రూల్ 194(4) కూడ ఒకసారి చూడండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:- ***

మిస్టర్ స్పీకర్:- ఒక మెంబర్‌కు ఏవయితే రైట్స్ ఉన్నాయో, అవి అన్నీ ఏ·జీ·కి వర్తిస్తాయని ఉన్నది· మనం ఒక సీటు ఇక్కడ పెట్టామంటే అతను మెంబరే· అందుకోసం, దానిని అంతవరకూ తీసుకొనిపోకండి·

శ్రీ ఎ· ధర్మారావు:- ***

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఆ చర్చ చేద్దామండి· ***

Mr. Speaker:- I have said that all the privileges are enjoyed by the Members and he has the right also.

*** Expunged as ordered by the Chair.

శ్రీ పి· నాగేశ్వరరావు:- ***

Mr. Speaker:- Please hear me first.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మీరు రూలింగ్ ఇస్తే కూర్చొంటాం సార్·

శ్రీ కె· రోశయ్య:- సార్ ... స్పీకర్ సార్ ... సార్·

శ్రీ పి· నాగేశ్వరరావు:- వారిది విన్నారు, మాది విన్నారు· మీరు రూలింగ్ ఇవ్వండి మేమంతా కూర్చొంటాం·

శ్రీ కె· రోశయ్య:- సార్ ... స్పీకర్ సార్ ...

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ***

శ్రీ కె· రోశయ్య:- ***

Sri P. Nageswara Rao:- We will abide by your ruling.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా ... అధ్యక్షా...

శ్రీ పి· నాగేశ్వరరావు:- దిస్ ఈజ్ టు మచ్ ... మేము అంగీకరిస్తామని చెప్పు తున్నామండి·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా ... నేను మరల చెపుతున్నాను· శాసనసభ ఎవరి ప్రయివేటు ప్రాపర్టీ కాదు· *** సభలో నిబంధనల ప్రకారం నడవాలి·

Mr. Speaker:- Anything which is not pertaining to the subject shall not go into the record.

శ్రీ పి· నాగేశ్వరరావు:- మీరు రూలింగ్ ఇవ్వండి మేము అబైడ్ అవుతాము·

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి చెప్పుతాను·

Sri P. Ashokagajapathi Raju:- I want to bring to your notice.

మిస్టర్ స్పీకర్:- నేను రూలింగ్ ఇస్తే కూర్చొంటాం అన్న దానికి ఐ అప్రిసియేట్, అప్రిసియేట్ అన్న దానికన్నా ఇంకా ఎక్కువ ఏముంటుంది?

*** Expunged as ordered by the Chair.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- ప్లీజ్ అలౌ మి సార్ .. ఐ యామ్ బ్రైయింగ్ ...

మిస్టర్ స్పీకర్:- మీ మాట మీరే దాటితే ఎట్లా? నాట్ నెససరీ. ఐ నో ఇట్. మీరు ఈవేళ నాకు చాల మంచి మాట చెప్పారు. నా రూలింగ్ విని అంతా కూర్చొంటామని.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇది అంతా రికార్డులోకి పోతుందా?

మిస్టర్ స్పీకర్:- మధ్యన ఇప్పుడు మీరంతా మాట్లాడింది రికార్డులోకి పోదు. ఇట్ డజంట్ గో టు ది రికార్డు. నేను విద్యాధరరావుని మాట్లాడమన్నాను. విద్యాధర రావును మాట్లాడమంటే చంద్రబాబు లేచాడు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు రూలింగ్ ఇవ్వండి. ఇంకా డిస్కషన్ ఎందుకు?

మిస్టర్ స్పీకర్:- యాజ్ పర్ ది... నేను వ్రాసింది కాదు .. ఆర్టికల్ 177లో ఉంది....

శ్రీ పి. అశోకగజపతిరాజు:- ఐ విల్ మేక్ సబ్మిషన్ ...

Mr. Speaker:- Again you are saying ... మీరు రూలింగ్ ఇవ్వండి కూర్చొంటాం అంటే నేను సంతోషపడ్డాను. మరి మీరు వినేది ఎప్పుడు? ఆర్టికల్ 177 ప్రకారం గాని, రూల్ 194(4) ప్రకారం గాని ఏ.జి. ఏ ప్రివిలేజ్స్ పొందుతాడు అనే భావనలో, కౌల్ అండ్ షక్దర్ ప్రాక్టీస్ ప్రకారం, ఆయనను పిలిస్తేనే రావాలి. ఇక్కడ సీటు కేటాయించబడినందు వల్ల మెంబర్గా ఆయన్ని కూర్చోబెట్టడం అయింది. The position of the Attorney-General is, he can attend the House on his own. He can come and sit in the House and whatever privileges the Member is entitled, he can also enjoy. ఇటువంటివి నోటీసు ఇచ్చి, డిస్కస్ చేయడానికి అభ్యంతరం లేదు. ఏ రూల్ క్రిందన్నైనా మీరు ఇచ్చేది ఉంటే, ఏ ప్రొవిజన్ క్రింద అలా చేయాలో చూస్తానని చెప్పి మనవిచేస్తున్నాను. కాబట్టి నోటీసు లేకుండా ఇటువంటివి మాట్లాడవద్దని చెప్తున్నాను. Nothing would go into the record including the abuses which are raised. కాని వారు రేయిజ్ చేసి, మాట్లాడి, అన్నీ పోగొట్టి, మిగతా వాటిని కూడ పోగొట్టవద్దు. మీరు ఎత్తిన దానికి నోటీసు ఇవ్వాలని నేను డైరెక్షన్ ఇచ్చాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఏది రికార్డులోకి పోతుంది, ఏది రికార్డులోకి పోదు సార్?

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడే చెప్పాను. when he raised regarding the Advocate-General... ఏ.జి. గురించి రెయిజ్ చేసిన విషయంలో నోటీసు లేకుండా మాట్లాడవద్దని చెప్పిన నా రూలింగ్, మీరు మాట్లాడింది ఒకటి తప్ప మిగతాది ఏది రికార్డులోనికి పోదు. లీవ్ అవుట్ ఆల్ దిజ్. సెక్షన్ 304 ...

(ఇంతలో శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు మాట్లాడటానికి ప్రయత్నించగా)

Mr. Speaker:- On which point you want to raise.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ సబ్జెక్టు కాదు వేరే సబ్జెక్టు మీద.

మిస్టర్ స్పీకర్:- ఒక మాట వినండి. ఏ.జి. విషయంలో జీరో అవర్‌లో మాట్లాడింది రికార్డులోనికి పోదని చెప్పాను. కనుక మీరు మళ్లీ జీరో అవర్‌లో లేపే ప్రశ్న లేదు. రెండవది, రేపు టైమ్ ఉంది. ఇంకొక రూపంలో లేపండి. నౌ ... 304 ఎవరు?

11.00 శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను చాలా ఇంపార్టెంటు అయిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాను అధ్యక్షా. శాసనసభ జరుగుతున్నపుడు మంత్రులు గాని, అధికారులు గాని రాష్ట్ర ఖజానా మీద భారం పడే విధానపరమైన నిర్ణయాలు బయట తీసుకోవడానికి వీలు లేదు. ఒకవేళ తీసుకుంటే అది మీ దృష్టికి తెస్తే ఆ సంబంధిత మంత్రిని గాని, అధికారిని గాని మీరు మందలించే బాధ్యత మీ మీద వుంది. కాని అధ్యక్షా, దేవాదాయ శాఖామంత్రిగారు శాసనసభ జరుగుతున్నప్పుడు ...

మిస్టర్ స్పీకర్:- మిమ్మల్ని అనుమతిస్తే వేరే వాళ్లకు కూడా యివ్వాలి. Do not take such things.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మన అసెంబ్లీ ఫంక్షనింగుకి సంబంధించిన విషయం అధ్యక్షా. దీని మీద రూలింగు యివ్వండి. దేవాదాయ శాఖామంత్రిగారు బయట ఒక విధానపరమైన ప్రకటన చేశారు. ప్రకటన చక్కగా వుంది, దానిని మేము వ్యతిరేకించడం లేదు. పింఛను యిస్తామని ప్రకటించారు. అంటే దేవాలయాలకు ఆస్తులు యిచ్చిన కొంతమంది దాతలు తరువాత దివాళా తీస్తే, వారికా ఆ పింఛను? అది స్పష్టంగా లేదు. చాలామంది మాకు దరఖాస్తులు పంపుతున్నారు. వీరి వుద్దేశం ఏమిటి? వారి విధానపరమైన నిర్ణయం ఏమిటి? ఎవరికి మీరు పెన్షన్లు యిస్తున్నారు? ముక్కోటి దేవతలు మనకున్నారు. వారిలో కొంతమంది దేవతలను సెలక్టు చేసుకుని వారికి పెన్షన్లు మంజూరు చేస్తున్నారా? వారి ప్రకటన ఏమిటి?

మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, బయట వారు చేసిన ప్రకటనను శాసనసభలో ఒక విధానపరమైన ప్రకటనగా చేసి, వివరణ యివ్వాలని.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మొట్టమొదటిసారిగా మీరు ఇచ్చిన రూలింగు పట్ల ఈనాడు జరిగిన విధానం చాలా దురదృష్టకరమైనది.

మిస్టర్ స్పీకర్:- రూలింగ్ మీద మాట్లాడవద్దని చెప్పాను. ఉన్న దానిని. కోట్ అండి షగ్గర్ కానిస్టిట్యూషను పాయింటు, ప్రివిలేజెస్ మెన్షన్ ఆన్ ఎ మెంబర్ చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు:- రూలింగు ప్రశ్నను చెయ్యడం లేదు. కాని మా నిరసన తెలియజేస్తున్నాను. I am very clear about it. రోశయ్యగారు మాట్లాడుతూ స్పష్టంగా చెప్పారు. శాసనసభకు రాకుండా సంతకాలు పెట్టిన వాళ్ళ గురించి మాట్లాడవచ్చు అన్నారు. సంతకాలు పెట్టినవాళ్ళు లేకుండా వుంటే వారి గురించి ప్రస్తావించవచ్చు అన్నారు.

Mr. Speaker:- I have not allowed that one also. I made it very clear. ఏది రికార్డులోకి పోదని చెప్పాను. మీరు అడిగిన ప్రశ్న తప్ప ఏదీ రికార్డులోకి పోదు.

శ్రీ కె. విద్యాధరరావు:- స్పెసిఫిక్‌గా ఎలిగేషన్సు చేస్తే తప్పు గాని, మాటలలో ఎలిగేషన్సు పెడితే తప్పు లేదని వారన్నారు. ఇదే ఛైయిర్‌లో కూర్చుని యిక్కడ రూలింగు యివ్వడం జరిగింది. Inspite of my objection that allegation is allowed against the Member. ***

మిస్టర్ స్పీకర్:- రూల్ ప్రకారం పోదామని అంటున్నాను. స్పీకరు తన రూలు ప్రకారం పోతే స్పీకరు చెప్పిన దాని మీద నిరశన చేసే అలవాటు పెట్టుకోకండి. I am going on the same. నిరశనలూ ఏవీ రికార్డులోకి పోవే. I never allow anything. రూలింగు మీద ఏదీ అనుమతించను. రికార్డులోకి పోదు.

శ్రీ కె. రోశయ్య:- మా వైపు చూడనివ్వకుండా రామకృష్ణుడుగారు, చంద్రబాబు నాయుడుగారు మిమ్ములను ...

మిస్టర్ స్పీకర్:- నేను ఈ బాధ పడలేక వెళ్ళిపోతాను రోశయ్యగారు. మిమ్ములను చూడలేదని మీరు, వారినే చూస్తున్నాని మాట్లాడిస్తున్నానని అంటే ఈ సభలో సభ్యులెందుకు?

శ్రీ కె. రోశయ్య:- ఆయన వచ్చి మిమ్ములను డిస్టర్బు చేస్తున్నాడని అన్నానే గాని మీరు చూడలేదని అనలేదు అధ్యక్షా, మీరు రూలింగు యిచ్చేక ....

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టుకు రాకుండా మీరంతా మాట్లాడి, మీరు మా దృష్టికి రావడం లేదంటే ఎట్లా? నేనెక్కడికి పోవాలి? మీరంటే మీరని కాదు.

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. రోశయ్య:- ఐయాం సారీ అధ్యక్షా. మీకు కష్టం కలిగించేలా నేను మాట్లాడలేదు. మీరు వినకపోయారు, మిమ్మలను రామకృష్ణుడుగారు వచ్చి డిస్కషన్ చేస్తున్నారని గాని, మేము కూడా ఏమి కాదు మీరు మమ్మల్ని బాగానే చూస్తున్నారు. నాకు అభ్యంతరాలు లేవు స్పష్టంగా తమరు ఒక రూలింగు యిచ్చేక ఆ రూలింగు మీద ఈ రకమైన కామెంట్లు యివ్వడం సరి కాదు.

Mr. Speaker:- I have already said that it will not go into the record. I never allowed.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు.- ఈ అల్లర్ల వల్ల మా ప్రశ్నలు తప్పిపోతున్నాయి సార్. విధానపరమైన అభ్యంతరం గౌరవసభ్యులుగారిని వినిపించుకోనండి. పాయింటాఫ్ ఆర్డర్ సార్.

Mr. Speaker: I don't allow anybody to speak on my ruling. నా అంత తెలియనివాళ్ళు లేరని అనుకుంటే, మిగతా మెంబర్లకు యిబ్బంది. మేము చెప్పే రూలింగు పరిస్థితి ఎందుకు వస్తుంది? మీరు ఏ అధికారం ప్రకారం జీరో అవర్ తర్వాత, నేను 304 అంటే, లేచి మాట్లాడే అవసరం ఎందుకు వస్తుంది? This is my point. రెండవది, నేను మాట్లాడింది సత్యమని అనుకుంటే ఎట్లా? వాళ్ళకొక రూలు యింకొకరి రూలునా? మీరు నేరె రూపంలో రండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- నేను 304ను డిస్కర్షన్ చేయడానికి కాదు సార్ నిబంధన ప్రకారం శాసనసభ నడుస్తున్నప్పుడు బయట, ప్రభుత్వ ఖజానా మీద భారం పడేలా విధాన నిర్ణయాలు ప్రకటించడం చేయకూడదు. అలా ప్రకటించడం జరిగింది లెజిస్లేటివ్ మంత్రిగారు వివరణ యిస్తారా? ఎండోమెంట్సు మినిస్టరుగారు పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దాతలు దివాళా తీస్తే వారిని ఆదుకోవడానికి యిస్తున్నారా? పెన్షన్లు ఎవరికి యిస్తున్నారో కన్ఫ్యూజన్‌గా వుంది. మంత్రిగారు క్లియర్ చేస్తారా? విధానపరమైన నిర్ణయం చేయడం పొరబాటు కాదా? రోశయ్యగారు స్పందించి వివరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- బహుశా వారు పేపర్లలో ఒక బిట్టు చూసి దాని మీద స్పందించి వుండవచ్చు. మినిష్టరుగారు రేపు డిమాండ్ల మీద మాట్లాడినప్పుడు He will make it very clear. గవర్నమెంటులో అటువంటి నిర్ణయాలు తీసుకోలేదు. అయినా, ఎవరో దాతలు 'ఏమండి మేము ఆస్తులు యిచ్చాం, మాకేదైనా భృతి యివ్వరా' అని అడిగితే చూద్దాం అని అంటే అని వుండవచ్చును. పేపర్లలో వచ్చింది కరెక్టు కాదు. ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుని మంత్రిగారు ఆ ప్రకటన చేయలేదు.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితిని గూర్చి, ఎక్స్‌రే యంత్రాలు, స్కానింగ్ యంత్రాలు, మందుల అలభ్యతను గురించి

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ మెరుగు పరచడానికి 304 నిబంధన క్రింద నోటీసు ఇవ్వడం, దానిని అనుమతించడం చాలా సంతోషం. చాలా దురదృష్టం ఏమిటంటే ఈ 304 క్రింద ఇచ్చిన నోటీసు యిప్పటికి దాదాపు 4 సార్లు వాయిదా పడింది. ఈ వాయిదా పడటానికి ప్రధానంగా ప్రతిపక్షం అయిన తెలుగుదేశం పార్టీ అనవసరమైన సమస్యలను తీసి సభలో తెచ్చినపుడు యిటువంటి ప్రధానమైన సమస్యలు చర్చకు రాకుండా, పేదల ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన విషయం కూడా వాయిదా పడటం జరిగింది. ఏది ఏమయినా చివరకు ఈ రోజు ఈ అవకాశాన్ని కలిగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఒక మనవి. మాట్లాడటానికి మా పార్టీకి సంబంధించిన వారు చాలా మంది వున్నారు. ఒకవేళ పార్టీకి ఒక్కరు చొప్పున యివ్వాలంటే ఆ అవకాశం శ్రీ జానాగారికి వదలిపెడతాను. అధ్యక్షా, తమరు చెప్పాలి.

Mr. Speaker:- The thing is - if I don't follow the 11·10
Rules, you have to suffer. Therefore, do you want me to make it clear? మీకెదయినా క్లియర్ చేయందే అర్థం కాదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- దీనిమీద చాలా మంది సభ్యులు పేర్లు ఇచ్చారు. మిగతా శాసనసభ్యులకు పార్టీకి ఒకరు అంటే మిగిలిన వాళ్లకు అవకాశం దొరకదు కాబట్టి దానికి అవకాశం ఇస్తాను అంటే నేను మాట్లాడుతాను లేకపోతే నా అభిప్రాయాలను వదులుకొని నా సోదరుడు జానీకి అవకాశం ఇస్తాను.

(ఉప సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఇందులో చాలా పేర్లు ఉన్నాయి. అధ్యక్షా, కనీసం ఇద్దరికి అవకాశం ఇవ్వండి. నేను ప్రధానమయిన సమస్యలను మీ దృష్టికి తెస్తాను. ప్రత్యేకంగా హైదరాబాదు సిటీలో ఉన్న గాంధీ హాస్పిటల్ గానీ, ఉస్మానియా హాస్పిటల్ గానీ లేకపోతే మెటర్నిటీ హాస్పిటల్ గానీ, క్యాన్సర్ హాస్పిటల్, నీలోఫర్ హాస్పిటల్, సరోజినీదేవి కంటి హాస్పిటల్, ఛెస్ట్ హాస్పిటల్, మెంటల్ హాస్పిటల్స్‌లో పేదప్రజలకు, మధ్య తరగతి కుటుంబాలకు వైద్యానికి తగిన శ్రద్ధ గానీ, సదుపాయాలు గానీ లేక ఇబ్బంది పడుతున్నారు, అనేమాట చాలా సందర్భాలలో సభదృష్టికి తేవడం జరిగింది. నేను ప్రత్యేకంగా, ఈ సందర్భంగా మనవిచేసేది ఏమిటంటే, గాంధీ హాస్పిటల్‌లో గానీ, ఉస్మానియా హాస్పిటల్స్‌లో గానీ, పేదప్రజలు వెళ్లినప్పుడు ఏదయినా పరీక్ష చేసుకోవాలి అంటే అది అక్కడ జరగడంలేదు. దానికి గాను ప్రజలు మళ్లీ బయటకు వెళ్లి ఏ ప్రైవేటు హాస్పిటల్లోనో ఎక్కువ రుసుము చెల్లించి పరీక్షలు చేసుకొని

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చిన విషయం : ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితిని గూర్చి, ఎక్స్‌రే యంత్రాల, స్కానింగ్ యంత్రాల మందుల అలభ్యతను గురించి.

మళ్ళీ తిరిగి హాస్పిటల్‌కు వచ్చి ఆ రిపోర్టులు డాక్టరుకు ఇవ్వడం జరుగుతోంది. ఈ సమస్య గతంలో కూడా గౌరవనీయులైన మంత్రి రోశయ్యగారి దృష్టికి చాలా సందర్భాలలో తేవడం జరిగింది. ఈ విషయంలో నేను పలు సందర్భాలలో మంత్రిగారిని కోరాను. ఈ హాస్పిటల్స్ నిర్వహణ సరిగా జరగడంలేదు. ఏదయినా యాక్సిడెంట్ జరిగి, దెబ్బలు తగిలి ఏదయినా పరీక్షలు చేసుకోవాలి అంటే తగిన సదుపాయాలు లేవు. దాని వలన బయటకు వెళ్ళి పరీక్షలు చేసుకొంటుంటే వందల రూపాయలు ఖర్చు అవుతోంది. ప్రభుత్వ. హాస్పిటల్స్‌లో ఉచిత సదుపాయాలున్నప్పటికీ అవి వారికి లభ్యం కావడంలేదు. బయటకు వెళితే, బయట ఉన్న హాస్పిటల్స్‌లో ఫైవ్‌స్టార్ హోటల్స్‌కంటే ఎక్కువ చార్జీలు ప్రజల నుండి రాబడుతున్నారు. ప్రజలు వీటిని భరించలేకపోతున్నారు. హాస్పిటల్స్‌లో వసతులు సరిగా లేవు. లెట్రిన్స్ సరిగా లేవు. నీటి వసతి లేదు. ఉస్మానియా హాస్పిటల్‌లో మార్చురీ చాలా చిన్న రూము. అందులో నెలల తరబడి శవాలు ఉండిపోతాయి. మార్చురీ భవనాన్ని కట్టమనీ, అక్కడ మంచి వాతావరణం ఉండేట్లుగా చూడాలని, శవాలు శవపరీక్ష గురించి తీసుకురాబడతాయి. కాబట్టి వెంటనే శవపరీక్ష చేయడానికి తగిన సదుపాయాలు కల్పించ డానికి ఎన్నిసార్లు ఈ సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. ఇంతవరకు తగిన చర్యలు తీసుకోలేదు. త్రాగడానికి నీరు కూడా ఉండడం లేదు. లెట్రిన్స్ సరిగా లేవు. మార్చురీ రూములు సరిగా లేవు.

అదేవిధంగా గ్రామప్రాంతాలకు పోతే ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లలో, నేను మచ్చుకు ఒకటి చెబుతాను. ఈ విషయం కూడా ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. యాచారం మండలం ఇక్కడి నుండి సుమారు 45 కిలోమీటర్ల దూరాన నాగార్జునసాగర్ రూట్‌లో ఒక పిహెచ్‌సి ఉంది. అక్కడి హాస్పిటల్ పరిస్థితి చూస్తే చాలా భయంకరంగా ఉంటుంది. ఒక్క బెడ్ లేదు. కరంటు లేదు. మైనంవత్తి దీపాలు పెట్టుకొని రాత్రిపూట డాక్టరు కాలం గడుపుతారు. డ్రైవర్ లేదు, వ్యాన్ లేదు. డాక్టర్లు లేరు. హైదరాబాద్‌కు 45 కిలోమీటర్ల దూరంలో వున్న హాస్పిటల్ పరిస్థితే ఆ విధంగా ఉంటే మారుమూల ప్రాంతాల గురించి ఇక ఆలోచించండి. ఇప్పుడు గ్రామాలలో గానీ, పట్టణాలలో గానీ ప్రభుత్వ హాస్పిటల్స్ నిర్వహణ లోపభూయిష్టంగా వుంది. మందులు సక్రమంగా దొరకవు. యంత్రాంగం సరిగా పని చేయడంలేదు. డాక్టర్లు కూడా తమ విధులు సక్రమంగా నిర్వర్తించడంలేదు. కాబట్టి ప్రభుత్వం దీనికి తీసుకొని ఈ ప్రభుత్వ హాస్పిటల్స్ సక్రమంగా పనిచేయడానికి సలహా సంఘాలను వేయవలసిందిగా గతంలో మంత్రిగారికి మనవిచేశాను. సభలో ఒప్పుకున్నారు. గత సంవత్సరం ఉస్మానియా హాస్పిటల్‌కు 155 లక్షల రూపాయలు కేటాయించినట్లుగా లెక్కలు ఉన్నాయి. ఇది ఒక్క హాస్పిటల్ సంగతి. ఆ డబ్బు సక్రమంగా సద్వినియోగం చేశారా అనేమాట చెప్పడానికి, ఏదయినా హాస్పిటల్స్ సక్రమంగా సరైన పద్ధతిలో మందులు ఇవ్వడంగానీ, పేదలకు పరీక్ష చేయడానికి అన్ని సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా అనేదానికి చెక్ లేదు. అందువలన తమలో మనవిచేసేది ప్రభుత్వ హాస్పిటల్స్ నిర్వహణ సక్రమంగా జరపడానికి హైదరాబాద్ సిటీలో గానీ, గ్రామప్రాంతాలలో గానీ వెంటనే

చొరవతీసుకొని, అనుభవజ్ఞులైన మంత్రి రోశయ్యగారు సలహా సంఘాలను వేసి హాస్పిటల్స్ సక్రమంగా జరిగేవిధంగా ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా తమ ద్వారా మనవి చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-1):- ఆంధ్రరాష్ట్రంలో ప్రధానమయిన హాస్పిటల్స్ గత 40, 50 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించడంలో పేరు ప్రఖ్యాతులు గాంచిన హాస్పిటల్స్ మనకు ఉన్నాయి. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్, విశాఖపట్టణంలో కె.జి. హాస్పిటల్, గుంటూరులో గవర్నమెంట్ హాస్పిటల్, కర్నూలులో వున్న హాస్పిటల్స్. ఈ ప్రధానమయిన హాస్పిటల్స్‌లో ఈ రోజు ఛెస్ట్ ఎక్స్‌రే తీయాలంటే సదుపాయాలు లేని పరిస్థితిగా దిగజారి వున్నాయనే మాట ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాను. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ 11.20
క్షుణ్ణంగా చదివాను. ఇందులో ఉస్మానియా ఆసుపత్రిలో కొన్ని వసతులు కల్పించడానికి, ఉ.
కొన్ని మందుల కొనుగోలుకు కొన్ని కేటాయింపులు, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి కొన్ని కేటాయింపులు, తరువాత రాబోయే బడ్జెట్‌లో కూడా ఈ ఆసుపత్రులను మెరుగుపరచడానికి కొన్ని కేటాయింపులు చేశారు. అది మంచిదే. అయితే ప్రభుత్వం తీసుకోవలసిన కొన్ని చర్యల గురించి నేను తమ ద్వారా చెప్పదలచుకున్నాను. ప్రధానంగా గుండెకు సంబంధించిన జబ్బులు ఈ మధ్య ఎక్కువగా మన ఆసుపత్రులలో కనపడుతున్నాయి. ఇది చాలా ప్రధానమైన సమస్య. హృద్రోగంతో బాధపడుతున్న ఒక సామాన్యుడు, రాష్ట్రంలో నలుమూలల్లో ఉన్న సామాన్యులు 'నిమ్స్' ఆసుపత్రి వరకూ రాలేరు. లేకపోతే మద్రాసులో ఉన్న అపోలో ఆసుపత్రికి కాని, హైదరాబాదులో ఉన్న అపోలో ఆసుపత్రికి కాని, మెడ్‌విన్, మెడినోవా ఆసుపత్రులకు కాని వచ్చే పరిస్థితిలో సామాన్యుడు లేడని ప్రభుత్వం గ్రహించాలి. అక్కడకు ఒకవేళ వచ్చినప్పటికీ, వారు వేసిన బిల్లులు భరించే స్థితిలో సామాన్యుడు లేడు. మనకు ఉన్న ఈ ఐదారు ప్రిస్టేజియస్ ఆసుపత్రులను మెరుగు పరచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. యూరాలజీ, నెఫ్రాలజీ, హైడ్రాలజీ, న్యూరాలజీ, ఛెస్ట్ సమస్యలకు సంబంధించిన ఎక్విప్‌మెంట్‌ను, స్కానింగ్‌ను ఈ ఆసుపత్రులలో పెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. గతంలో పేదవారిని ఆదుకోవడానికి మన పెద్దలు అనేక కోట్ల రూపాయలు ఈ ఆసుపత్రులకు కేటాయించి, వెచ్చించి సదుపాయాలు కల్పించారు. తిరిగి వాటి యొక్క ఔన్నత్యాన్ని పునరుద్ధరించవలసిందిగా ఆరోగ్య శాఖామంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నాలుగైదు జిల్లాలకు కేంద్రంగా ఉండి, ఏ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళనక్కర లేకుండా, అక్కడ వైద్య సదుపాయం దొరికేది. కాని, ఈనాడు అది చాలా హీనమైన పరిస్థితిలో ఉంది. ఎక్స్‌రే సదుపాయాలు, కార్డియాలజీకి సంబంధించిన త్రెస్ట్ వీల్ సదుపాయం, అక్కడ లేవు కాబట్టి తక్షణమే వాటిని అక్కడ కల్పించి, పేదవారికి అనుకూలంగా

ఈ కార్యక్రమాలు తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుంచి ఋణంగా పొందిన రు. 250 కోట్లు ఆసుపత్రులను బాగుచేయడం కోసం ఖర్చు పెడుతున్నారు. ఇది చాలా ఆనందదాయకమైన విషయం. అయితే అవి నాన్ టీచింగ్ ఆసుపత్రులకే పోతున్నాయి. టీచింగ్ ఆసుపత్రులకు ఈ సదుపాయాలు రావడానికి ఏమైనా వీలు ఉందేమో ఆలోచన చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే, ఈ ఆసుపత్రులకు ఇందాక కోదండరెడ్డిగారు చెప్పినట్లు, ఇంతకు ముందు సలహా సంఘాలు ఉన్నాయి. సలహా సంఘాలు ఇప్పుడు లేవు. సలహా సంఘాలను తిరిగి ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల అక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు కాని, లేకపోతే వైద్య రంగంలో అనుభవం కలిగిన వారిని కాని ఇందులో ఉంచినట్లయితే వారు ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వగలరు, ఆసుపత్రులు అన్నీ బాగా పని చేయడానికి వీలవుతుంది అని తమ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ముఖ్యంగా పేదవారిని దృష్టిలో పెట్టుకుని, తిరిగి, అక్కడ పేద వారికి వైద్య సౌకర్యం చేకూరే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు ఆసుపత్రులలో మందులు ప్రిస్క్రైబ్ చేసి బయట నుంచి తీసుకొని రమ్మంటున్నారు. రెండు రోజుల క్రితం రంజాన్ పండుగకు ముందు రోజు నేను ఒక పేషంటును నా ఉత్తరం ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది. అడ్మిట్ చేసుకున్నారు. మందులకు చీటీ వ్రాసి బయటకు పంపించడం జరిగింది. పేషంట్ తాలూకు మనిషి మా ఇంటికి వచ్చి 'నువు అడ్మిట్ చేసుకోమని చెబితే అడ్మిట్ చేసుకున్నారు కాని మందులు వారు ఇవ్వడం లేదు' అంటే డబ్బులు నా జేబులోంచి ఇచ్చి, మందులు కొనుక్కోమని చెప్పి సలహా ఇచ్చే పరిస్థితి ఉన్నది. ఈ పరిస్థితి నుంచి ఈ ఆసుపత్రులను కాపాడవలసిందిగా కోరుతున్నాను. వైద్యాన్ని ప్రజాపరం చేయండి. ఇంత కంటె ప్రధానమైన సమస్య, సంక్షేమ కార్యక్రమం ఇంకొకటి ఏది రాష్ట్రంలో లేదని, దీనిమీద కేంద్రీకృతం చేయమని కోరుతున్నాను. మెడికల్ కాలేజీల నుంచి పట్టభద్రులను తయారు చేస్తున్నాను. అలాగే, తగిన సౌకర్యాలు ఇచ్చి, ఆసుపత్రులను మెరుగుపరచవలసిన బాధ్యత మనపై ఉన్నదని, ఈ మేరకు మంత్రిగారు కార్యక్రమాలు తీసుకోవలసిందిగా కోరుతూ, తీసుకుంటారనే సంపూర్ణమైన విశ్వాసంతో మీ దృష్టికి తీసుకువస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట) :- అధ్యక్షా, కొద్ది రోజుల క్రితం జరిగిన ఒక సంఘటనను రోశయ్యగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఒక మహిళ ప్రసూతి కొరకు చంద్రకాంతయ్య మెమోరియల్ మెటర్నిటీ ఆసుపత్రికి వెళ్ళగా వారు 'మేము కలర్స్ వేస్తున్నాము, మేము ఇప్పుడు ఇక్కడ మెడికల్ కేర్ తీసుకునే అవకాశం లేదని చెప్పి, హనుకొండలోని ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రికి వెళ్ళమని చెప్పడం జరిగింది. ఆమె అతి కష్టం మీద ఒక రిక్షా తీసుకుని వరంగల్ నుంచి 7 కిలో మీటర్ల దూరంలో ఉన్న హనుమకొండ వరకు ప్రయాణం చేసి ప్రసూతి ఆసుపత్రిని చేరుకున్నది. అక్కడ ఆసుపత్రి

వారు మేము అనస్థీషియా ఇచ్చే పరిస్థితులలో లేము, ఇక్కడ సిజర్స్ చేసే అవకాశం లేదు, గాజెస్ లేవు, మళ్లీ మీరు వచ్చిన చోటుకే వెళ్లమని వెనుకకు పంపించారు· మళ్లీ ఆమె జి·కె·ఎం· ఆసుపత్రికి వెళుతూ ఉండగా మధ్యలోనే యుటరస్ రప్చర్ అయిపోయింది· ఆమె మధ్యలోనే చనిపోయే పరిస్థితి ఏర్పడింది· అది ఒక సంఘటన· వరంగల్‌లోని ఎం·జి·ఎం· ఆసుపత్రిలో ఫ్రాక్చర్స్ అయిన వారికి ఎక్స్‌రేలు తీసుకోవడానికి ఎక్స్‌రే మెషిన్సు సరిగా పనిచేయడం లేదు కాబట్టి, ఎక్స్‌రేలు మీరు బయట తీసుకోమని చెప్పిన సంఘటనలు ఉన్నాయి· డెలివరీ అయిన తరువాత బ్లీడింగ్ ఆపడానికి ఇచ్చే ఇంజెక్షన్స్ లేవు కాబట్టి, అవి బయట కొనుక్కోమని చెప్పిన సందర్భాలు ఉన్నాయి· కనీసం స్పిరిట్ కూడా లేకుండా డ్రెస్సింగ్ చేసిన సందర్భాలు అనేకం· మన ప్రభుత్వ ఆసుపత్రులు – టీచింగ్ ఆసుపత్రులు కానివ్వండి, లేక ఇంటర్మీడియట్ స్థాయిలోని ఆసుపత్రులు కాని, పి·హెచ్·సి·లు కాని – పి·హెచ్·సి·లలో ఒక పెన్సిలిన్ ఇంజక్షన్ ముగ్గురికి, నలుగురికి ఇచ్చే పరిస్థితులు ఉన్నాయి. అని గౌరవనీయ మంత్రిగారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను· అదే విధంగా ఒక టెర్రామైసిన్ ఇంజక్షన్ కానీ, ఇతర ఇంజక్షన్స్ కాని, ఏ డోసు ఇవ్వాలో ఆ డోసు ఇవ్వకుండా ఒకే ఇంజక్షన్ ఇద్దరికి ముగ్గురికీ ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి· ఇది నేను ఏదో నిరాధారంగా చెప్పడం లేదు· మన ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య ఎంత, వారికి ట్రీట్‌మెంట్ ఇచ్చిన చీటీలు ఎన్ని ఉన్నాయి, వారికి సరఫరా చేసిన మందులు ఎన్ని ఉన్నాయి అనే విషయాలు కూలంకుషంగా వెరిఫై చేస్తే, ఇవి అన్నీ నేను నిరూపించ డానికి సిద్ధంగా ఉన్నానని గౌరవనీయ మంత్రిగారికి మనవిచేస్తున్నాను· హైదరాబాదులో ఉన్న హాస్పిటల్స్‌లో సుమారు ఒక కోటి రూపాయల ఖర్చుతో ఒక బిల్డింగు కట్టారు· దానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా వచ్చేసింది· దానిని ఓపెన్ చేయడం లేదు· ఎందుకంటే, ఇంకా ఏదో చిన్న చిన్న వసతులు లేక ఓపెన్ చేయడం లేదని అంటున్నారు· అందువల్ల అనేక వేల మంది రోగులు దానిని ఉపయోగించుకోలేక ప్రైవేటు ఆసుపత్రులకు పోతున్నారు· అనేక ఆసుపత్రులలో ఎ·పి·సి·, పారాసిటమాల్, బి–కాంప్లెక్స్ వంటి మందులుతోనే, ఈ రెండు మూడు రకాల మందులతోనే చిట్కా వైద్యం క్రింద ఏ రోగానికైనా ఇవ్వడం జరుగుతోంది కాని, మిగతా మందులు ఏవీ కూడా అవైలబుల్‌గా లేవని గౌరవనీయ మంత్రిగారికి తమ ద్వారా మనవిచేస్తున్నాను· యాంటీ బయాటిక్స్, అత్యవసర మందులు కూడా లేని అనేక
ద్వారా మనవిచేస్తున్నాను· యాంటీ బయాటిక్స్, అత్యవసర మందులు కూడా లేని అనేక
పి·హెచ్·సి·లు ఉండగా మనం ఆరోగ్యం మీద కనీసం 2000 సంవత్సరం నాటికి అందరికీ ఆరోగ్యం అని సూత్రప్రాయంగా అంగీకరించినప్పటికీ, ఈనాడు దినదినానికీ మన పరిస్థితి దిగజారిపోతోందని మనవిచేస్తున్నాను· అవసరమైన ప్రాథమిక వైద్యం ఇచ్చే పరిస్థితులలో లేము· అవసరమైన మందులు కాని, ఇంప్రూవ్డ్ మెడికల్ ఫెసిలిటీస్ అయిన న్యూరో· సర్జరీ, న్యూరాలజీ, యూరాలజీ, బ్రెయిన్ సర్జరీ వంటి సదుపాయాలు కల్పించే పరిస్థితు లలో మనం లేము· నిమ్స్‌ను డెవలప్ చేస్తాము అని అంటున్నాము కాని నిమ్స్‌లో ఉన్న సదుపాయాలు ఎంతమందికి అందుబాటులో ఉన్నాయి? కేవలం కొన్ని రకాల రోగాలకు 11·30
మాత్రమే అక్కడ పేద రోగులకు వైద్య అవకాశం ఉంది· ఇతర రోగులకు వైద్య ఉ·

అవకాశాలు లేవు. మొత్తం అమౌంట్ పే చేయాల్సినదే. మనకున్న నిబంధనల ప్రకారం గుండెకి సంబంధించిన కొన్ని రోగాలు, బ్రెయిన్ సర్జరీ, క్యాన్సర్‌కి సంబంధించిన కొన్ని రోగాలకు మాత్రం అక్కడ రాయితీ లభిస్తుంది తప్ప మిగిలిన రోగాలకు రాయితీ లభించే అవకాశం నిమ్స్‌లో లేదు. నిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కాబట్టి డెవలప్ అయింది. అక్కడ కూడా అవకాశం లేదు. ఇతర, బోధనా హాస్పిటల్స్‌లో రోగులకు సరిపోయే వైద్య సదుపాయాలు లభించే పరిస్థితి లేదు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం ఏ రకమయిన నిర్ణయం తీసుకుంటుంది? ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, మధ్య తరహా ఆసుపత్రులలో టీచింగ్ హాస్పిటల్స్‌లో కనీసం తెల్ల కార్డులున్నవారికి ఏ రకమైన వైద్య సదుపాయాలు కల్పించే అవకాశం ఉందనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఈనాడు చాలా మంది మంత్రులు, అధికారులు నిమ్స్ ఆసుపత్రి ఉంది కాబట్టి అక్కడకు వెళుతున్నారు. నేను మంత్రిగార్ని కోరేదేమంటే ఒక లెజిస్లేషన్ తీసుకురమ్మంటున్నాను. మనకు రీఇంబర్స్ మెంట్ అవకాశం ఉంది కాబట్టి నిమ్స్‌కి కాకుండా టీచింగ్ హాస్పిటల్స్ ప్రాంతీయ స్థాయిలో ఉన్నటువంటివి, అదే విధంగా ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు తప్పకుండా వెళ్ళే నిబంధన తీసుకురమ్మని కోరుతున్నాను. ఎందుకంటే నిమ్స్‌కి వెళుతున్నాము కాబట్టి నిమ్స్‌లో 'ఉండే ఇబ్బందులు తెలుస్తున్నాయి, అవే హైలైట్ చేస్తున్నాము, ఇతర ఆసుపత్రులు ఈ విధంగా నెగ్లెక్ట్ అవుతున్నాయి. గౌరవ రోశయ్యగారితో మనవిచేసేది మంటే, శాసనసభ్యులు కానివ్వండి, ఇతర ఉన్నతాధికారులు కానివ్వండి, డైరెక్టరేట్‌లో ఉండే అధికారులు కానివ్వండి అందరూ చికిత్స కోసం నిమ్స్‌కి కాకుండా ఉస్మానియా, గాంధీ జనరల్ హాస్పిటల్స్‌కో, లేదా ప్రాంతీయ స్థాయిలో ఉండే హాస్పిటల్స్‌లోనో తప్పకుండా అక్కడ అడ్మిట్ అయ్యేలా నిర్ణయం తీసుకుంటే అప్పుడు అక్కడ ఉండే స్టాఫ్ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుంది, అక్కడి పరిస్థితులూ అర్థమవుతాయి. దీని ద్వారా కొంత వరకయినా మెరుగయిన సేవలు పేదరోగులకు లభిస్తాయని మనవిచేస్తున్నాను రోశయ్యగారు కొంతవరకూ అన్నీ సరిచేశారు, కాదనడం లేదు. కాని క్రింది స్థాయిలో ఉండే ఉద్యోగస్తులు, వైద్య సిబ్బంది, వైద్య అధికారులు సరయిన పద్ధతిలో పని చేయకపోతే ఇబ్బందికి గురికావలసి వస్తుంది. మనకున్న సోషల్ సర్కిల్‌లో తిండి, గుడ్డ, నీరు వీటి తరువాత విద్య, వైద్యం మొదలయిన వాటికి ప్రియారిటీ ఇచ్చాము. ఈనాడు దారిద్ర్యరేఖకు దిగువ సుమారు 50 శాతం ప్రజానీకం ఉందని లెక్కలు చెబుతున్నాయి. వారికి కనీస వైద్య సౌకర్యాలు ఇచ్చే పరిస్థితి లేకుంటే అది సరయిన పద్ధతి కాదు. అభివృద్ధి చెందిన దేశాలలో ఒక తరహా వైద్య సౌకర్యాలు అందిస్తే, మనము కనీస వైద్యాన్ని కూడా అందించే పరిస్థితిలో లేకుంటే అది ఎంత దురదృష్టకరమయిన పరిస్థితో మనవచేస్తున్నాను. దీనికి కన్‌సల్టేటివ్ కమిటీ పెట్టారు. ఒక్కసారి కూడా శాసనసభ్యులతో ఇప్పటివరకూ సమావేశం కాలేదు. కన్‌సల్టేటివ్ కమిటీలో ఎం.ఎల్.ఏ.లు ఉన్నారు. ఈ విషయంలో ఆసక్తి ఉన్న వారితో సంబంధించిన ఇతర సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేయించి సమగ్రంగా చర్చించి, ఉన్నంతమేరకు సరయిన వైద్య సేవలు అందే విధంగా

చేయగలగాలి. ఉన్నంతమేరకు పరిమితమయిన నిధులు కూడా ఉండవచ్చు. అదే విధంగా వైద్య అధికారులు లీవ్ పెట్టి వెళుతున్నారు, లీవ్ వేకెన్సీ ఏర్పడుతుంది, దానిని ఫిలప్ చేసే అవకాశము ఉంది. చాలా మంది సర్వీస్‌లో ఉంటూనే విదేశాలకు వెళుతున్నారు. ఆ వేకెన్సీ అలాగే ఉంటోంది. అదే విధంగా సూపర్ స్పెషాలిటీస్‌లో న్యూరో సర్జరీ, కార్డియాలజీ, యూరాలజీకి సంబంధించి టీచింగ్ ఆఫీస్‌లో కోచింగ్ ఇస్తున్నారు, కానీ వారు జాయిన్ కావడంలేదు. వారు ఇక్కడే ఉంటున్నారు. అక్కడకు పోస్టింగ్స్ ఇచ్చినా ఆ పోస్ట్స్ అలాగే వేకెంట్‌గా ఉన్నాయి. కనీస వైద్య సౌకర్యాలు, మెరుగయిన సూపర్ స్పెశాలిటీస్ ఉన్నా ఏ విధంగా ప్రాముఖ్యత ఇవ్వగలుగుతామనేది చర్చకు ఏర్పాటు చేయడానికి సబ్ కమిటీ పెడితే, ఆ సబ్ కమిటీ నిర్ణయం మేరకు ఈ హాస్పిటల్ మెరుగుకాగలవని తమ ద్వారా కోరుతున్నాను. వీటి మీద విమర్శనా దృష్టితో కాకుండా, ఈ సమస్యను సరిగ్గా అర్థం చేసుకోవాలని రోశయ్యగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :۔ جناب اسپیکر صاحب یہ بڑا ہی اہم مسئلہ ہے۔ سارے اسٹیٹ کے اندر گورنمنٹ ہاسپٹل کی حالت بہت ہی خراب ہے۔ گورنمنٹ کی سب سے اہم ذمہ داری ہوتی ہے کہ رعایا کو طبی امداد پہنچانا چاہیئے۔ سارے اسٹیٹ کے اندر سرکاری دواخانے ٹیچنگ ہاسپٹل اور نان ٹیچنگ ہاسپٹل اور ڈسپنسریں وغیرہ کی بہت ہی خراب حالت ہے۔ غریب لوگ گورنمنٹ ہاسپٹل کو جانے کیلئے ڈرتے ہیں کیونکہ انھیں انکی جان چلے جانے کا ڈر رہتا ہے کیونکہ ان غریب لوگوں کو معلوم ہے کہ ان دواخانوں میں کوئی بھی صحتیاب نہیں ہوتا۔ اسکو ڈر و خوف پیدا ہوتا ہے۔ شہر حیدرآباد میں بہت بڑے بڑے دواخانے ہیں۔ جیسے نمس ہاسپٹل، عثمانیہ ہاسپٹل، گاندھی ہاسپٹل، نیلوفر ہاسپٹل اور فیور ہاسپٹل ہیں۔ ابھی منسٹر صاحب اپنے جواب میں لکھا ہے کہ ہم ان دواخانوں پر لاکھوں کروڑہا روپئے خرچ کر رہے ہیں۔ میری منسٹر صاحب سے درخواست ہے کہ وہ خود سرکاری دواخانوں کا معائنہ کریں۔ سرکاری ہاسپٹلس میں غریب لوگوں کو دینے کیلئے کوئی دوائی نہیں ہیں۔ ان دواخانوں میں دواؤں کی ایک چٹھی لکھ کر دوائیں لانے کیلئے لکھ کر دیتے ہیں۔ گورنمنٹ خانگی ہاسپٹلس کی ہمت افزائی کر رہی ہے۔ مثال کے طور پر گورنمنٹ عثمانیہ ہاسپٹل کے پاس ایک قلی قطب شاہ سے ایک ڈائگنوسٹک سنٹر تقریباً ۴ کروڑ روپیہ خرچ کر کے بنایا گیا ہے اسکا افتتاح نہیں ہو رہا ہے۔ یہ تقریباً بن کر ۴ سال کا عرصہ ہو گیا ہے۔ یہ کہا جا رہا ہے کہ ابھی جاپان سے ۴ کروڑ روپئے آنیوالے ہیں۔ اس لئے اسکا افتتاح نہیں ہو رہا ہے۔ لیکن ہمارے چیف منسٹر اور ہوم منسٹر صاحب نے ایک خانگی ہاسپٹل میڈون کا ڈائگنوسٹک سنٹر کا افتتاح یکم مارچ کو کئے ہیں۔ خانگی ہاسپٹلس جیسے میڈون، سی ڈی آر اور اپولو جو سرمایہ دار لوگوں کے ہیں ان لوگوں کی ہمت افزائی کی جا رہی ہے۔ غریب لوگ مجبور ہو کر خانگی دواخانوں میں اپنا علاج کروا رہے ہیں۔ غریب لوگ اپنے گھر بیچ کر اپنی زندگی بچانے کیلئے خانگی دواخانوں میں علاج کروا رہے ہیں۔ حکومت ان غریب لوگوں کے تعلق سے کوئی ہمدردی نہیں رکھ رہی ہے۔ نمس ہاسپٹل میں سفید راشن کارڈ رکھنے والوں کے لئے کچھ رعایت دیجاتی تھی۔ نمس ہاسپٹل اور اپولو ہاسپٹل میں جو غریب آدمی علاج کیلئے شریک ہوتا ہے اور دوران جب مر جاتا ہے اسکے آپریشن یا کڈنی بدلنے کے چارجس کے نام پر ۵۰ ہزار ۶۰ ہزار روپئے لئے جاتے ہیں۔ اگر ان کے رشتہ دار وہ پیسہ دینے کے موقف میں نہیں رہے تو مردہ کو روک لیا جاتا ہے۔ اولڈ سٹی میں ایک ۴ کروڑ روپیہ کے خرچ سے ایک بلڈنگ بنائی گئی ہے لیکن یہ بلڈنگ بنکر ۴ سال کا عرصہ ہو چکا آج تک اسکا افتتاح نہیں ہوا۔ دوسرے یہ کہ میرے حلقہ کے اندر ۲۲ لاکھ روپئے ......

శ్రీ కె. రోశయ్య:- వింటున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రాయణగుట్ట):- నా నియోజకవర్గంలో
బార్కస్‌లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 30 పడకల ఆసుపత్రిని కులీకుతుబ్‌షా డెవలప్
మెంట్ అథారిటీ వారు రు. 22 లక్షలతో కట్టడం జరిగింది. 1984లో ఇనాగరేషన్‌కూడా
11.40 అయింది. రంగారెడ్డిజిల్లాలోని కొత్తపేట, బాలాపూర్ మొదలగు ప్రదేశముల నుండి పేద
ఉ. వారు ఈ ఆసుపత్రికి వస్తున్నారు. ఇది ముఖ్యమైన పడకల ఆసుపత్రి దీనిని తెలుగుదేశం
హయాంలో ఇనాగరేట్ చేయడం జరిగింది. కాని ఇక్కడ డాక్టర్లు లేరు, నర్సులు లేరు,
హౌస్ సర్జన్స్ లేరు, ఎన్ని సార్లు రిప్రెజెంటేషన్ ఇచ్చినా కనీస వసతులను కూడా
కల్పించడం లేదు, మీరు వెళ్లిచూసి ఇన్స్‌పెక్ట్ చేస్తే పరిస్థితి మీకే అర్థమౌతుంది. అక్కడ
నుండి ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లాలంటే దాదాపు 50 రూపాయలు ఆటోకి పోతుంది.
అలాగే ప్రయాణ సౌకర్యాలు కూడా సరిగా లేవు. దీని వల్ల అక్కడ ప్రజలు చాలా ఇబ్బందు
లకు గురౌతున్నారు. డాక్టర్ల నియామకాలు జరగడం లేదు, దాదాపు 5 వేల డాక్టర్లు
నిరుద్యోగులుగా ఉన్నారు, మీరు డైలీ వేజెస్ డాక్టర్లకి 45 రూపాయలు ఇస్తున్నారు ఇది
చాలా అన్యాయం ఎందుకంటే కూలీ పని చేసే మేస్త్రీకి రోజుకి 60 రూపాయలు ఇస్తున్నారు
కాబట్టి పెంచాలని కోరుతున్నాను. మన దగ్గర పెద్ద పెద్ద ఆసుపత్రులు ఉన్నా అక్కడ
మందులు ఉండడం లేదు, ఉస్మానియా ఆసుపత్రికి ప్రతి రోజు 2000 మంది ఔట్
పేషన్ట్సు వస్తారు, కనీసం వారి వద్ద నుంచి అయినా రెండు లేక మూడు రూపాయలు
తీసుకొని వారిపైనే ఖర్చు చేయండి, అప్పుడు బాగుపడుతుంది. రోగులు జబ్బు నయం
చేయించుకోవడానికి పోతే వారికే జబ్బులు వచ్చే పరిస్థితులలో ఈ ఆసుపత్రులు ఉన్నాయి.
అందుచేతనే ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి యాక్సిడెంట్ అయితే ఆయన ఆ
ఆసుపత్రిలో కాక నిమ్స్‌లో జాయిన్ అయినాడు, ఇప్పుడు అక్కడే ఉన్నారు. యూరాలజీ
డిపార్ట్‌మెంట్ డా. మర్రి చెన్నారెడ్డిగారి హయాంలో మంచిగా అభివృద్ధి చేశారు, అప్పుడు
గోపాల కృష్ణ సూపరింటెండెంట్‌గా ఉన్నారు. ఆపరేషన్ థియేటర్స్‌లో తరచు కరంటు
పోవడం వల్ల ప్రాణాపాయ స్థితులు ఏర్పడుతున్నాయి. ఉస్మానియాలో ఎక్స్‌రే ప్రింటు
సరిగా రావడం లేదని డాక్టర్లే ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి తీయించుకోమని సలహాలు
ఇస్తున్నారు. అక్కడ ఎ.బి.సి. విటమిన్ మందులు తప్ప వేరే మందులు లేవని కూడా
డాక్టర్లు చెపుతున్నారు. 15 రోజుల క్రితం ఒక 60 ఏండ్ల వృద్ధురాలు కాలు ఫ్రాక్చర్
అయి ఆసుపత్రిలో జాయిన్ అయితే అక్కడ బ్లడ్ లేదని చెపుతున్నారు, అది దొరికితే
ఆపరేషన్ చేస్తామని అంటున్నారు ఈ విధంగా పరిస్థితి ఉందని తెలుపుతున్నాను. గవర్న
మెంట్ ఫీవర్ ఆసుపత్రిలో కూడా సరైన సదుపాయాలు లేవని గుర్తు చేస్తున్నాను. క్యాన్సర్
ఆసుపత్రి వారు ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోమని చెపుతున్నారు. ఈ
ఆసుపత్రులను మీరు ఇన్స్‌పెక్ట్ చేయాలని కోరుతున్నాను. ఈ ఉస్మానియా ఆసుపత్రిలో
నాలుగు సంవత్సరాల నుండి అల్ట్రాసౌండ్ లేదు. ఐ.సి.సి. యూనిట్‌లో నాలుగు అయిదు

పడకలే ఉన్నాయి. ఈ అల్ట్రా సౌండ్ మిషన్ పనిచేయడం లేదు. ఇక్కడ అధునాతనమైన యిక్విప్‌మెంట్ లేదు, మందులు లేవు. ఈ విషయాలను సీరియస్‌గా తీసుకొని అభివృద్ధి చేయడానికి ఒక అడ్వయిజరీ కమిటీని నియమించి ఆ కమిటీ సలహాలను స్వీకరించి పేద వారికి సహాయపడమని కోరుతున్నాను. తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):— రాష్ట్రంలో ఉన్న ఆసుపత్రుల పరిస్థితి, మందుల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో నా కంటె ముందు మాట్లాడిన వారు స్పష్టంగా చెప్పారు. వాటి వివరాలలోకి పోకుండా క్లుప్తంగా మనవిచేస్తాను. దురదృష్టం ఏమంటే ఏనాడో నిర్మించిన ఆసుపత్రులలో కనీసం మరమ్మత్తులకు నోచుకోకుండా కూలి పోయే పరిస్థితులు ఉన్నాయి. క్రొత్త పరికరాలు కొనడం, సభ్యుల మనోవ్యధ అర్థం చేసుకోగల్గుతానని చెప్పి ఆరోగ్యశాఖామంత్రి చెప్పారు. తగినన్ని పరికరాలు కాదు వాటి మరమ్మత్తులు కూడా సరిగా లేవు. అనేక ఆసుపత్రులలో వర్షం కరుస్తుంది, అయినా మరమ్మతులు చేసే పరిస్థితి లేదు. ఆసుపత్రులలో మరుగు దొడ్లు కట్టిస్తే ఏ రకమైన కాంపౌన్డ్ వాల్ లేకుండా పూడి పోతే మరమ్మత్తులు చేసే పరిస్థితులలో లేరు. అధ్యక్షా, మంత్రిగారు వినకపోతే నేను చెపితే ఉపయోగం తక్కువ. మరుగు దొడ్లు పూడిపోతున్నాయి నీరు లేకపోవడం వల్ల, కాంపౌన్డ్ లేకపోవడం వల్ల. ఆసుపత్రులు కట్టిస్తారు కాపౌన్డ్ వాల్ లేకుండా, మరుగు దొడ్లు కట్టిస్తారు నీటి వసతి లేకుండా ఇంత అధ్వాన్నంగా ఉన్నాయి ప్రభుత్వ ఆసుపత్రులు. మన రాష్ట్రం గర్వించతగిన విధంగా ఏనాడో నిజాం కట్టించిన ఉస్మానియా ఆసుపత్రి, లేకపోతే గాంధీ ఆసుపత్రికి వెళ్ళినట్లయితే జబ్బు నయం చేయించుకోవడానికి పోతే వేరే జబ్బులు వచ్చే పరిస్థితిలో అవి ఉన్నాయి. వారి పారిశుధ్యం విషయంలో వర్షం కురిసినా పట్టించుకొనే వాడే లేడు. అసలు పరిశుభ్రత లేదు. వాంతులు వచ్చే పరిస్థితి ఉంది. ఇక ప్రయిమరీ ఆరోగ్య కేంద్రాలకు వస్తే తాలూకాలలో ఏనాడో నిర్మించిన వాటిలో కూడా పాము కరిస్తే తగిన మందులు లేవు. వాటిని నిల్వ చేయలేక పోవడానికి కారణాలు రిఫ్రిజరేటర్స్ లేకపోవడమేనని అక్కడి డాక్టర్లు చెపుతున్నారు. అయినా వాటిని తెప్పించరు ఇంత అధ్వాన్నంగా ఆసుపత్రుల పరిస్థితి ఉంది. మన ప్రభుత్వం కేటాయింపుల విషయంలో సవతి తల్లి ప్రేమగా ఉంది. వైద్యానికి సంబంధించి నంత వరకు మన ప్రక్క రాష్ట్రాలలో కర్నాటకలో 11 శాతం కేటాయించితే, మద్రాసులో 9 శాతం కేటాయిస్తే, మహారాష్ట్రలో 7 శాతం ఇస్తే మన రాష్ట్రంలో కేవలం 2.9 శాతం మాత్రమే కేటాయించారు. అభివృద్ధి చేస్తామని చెప్పినా కేటాయింపులు లేకుండా ఎలా చేస్తారని అడుగుతున్నాను. డాక్టర్స్ లేని బాధ ఒక విధంగా ఉంటే ప్రారంభోత్సవానికి నోచు కోకుండా కొన్ని ఆసుపత్రులు పందులు పొర్లుతున్న పరిస్థితి వచ్చింది. నా నియోజక వర్గం గురించి చెప్పాను అట్లాగే ద్రోణాచలంలో ఏదో ఇందాక చెప్పారు, ఇటువంటి ఆసుపత్రులు అనేకం ఉన్నాయి. అందుకని ఈ ఆసుపత్రులను మరమ్మత్తుల విషయంలో ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉస్మానియా ఆసుపత్రిలో నీరు

లేకపోతే బయట నుంచి తెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. లక్షలాది రూపాయలు బడ్జెటు యిచ్చినా, బయట నుంచి మందులు తెచ్చే దిక్కులేదు. కారణం అడిగితే వారు మందులు యివ్వడానికి ముందు ఇచ్చిన బకాయి చెల్లించమంటున్నారు. పోయిన సంవత్సరం 80
11.50 లక్షల రూపాయలు మేం అడిగితే చెల్లిస్తాము అన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితి యిది.
ఉ. మరి మందుల పరిస్థితి, పారిశుధ్యం పరిస్థితి, నీటి పరిస్థితి కూడా అధ్వాన్నంగా వున్నాయి. ఫీవర్ హాస్పిటల్‌లో నీళ్ళు లేవు అంటే మేము నోటీసు యిచ్చిన తరువాత గౌరవనీయ ఆరోగ్యశాఖామంత్రిగారు చూసి ఒప్పుకున్నారు. ఒక బోర్ వేయించారు. అయినా ఈనాటికి కూడా ఆ హాస్పిటల్‌లో నీటి పరిస్థితి బాగా లేదు. కావాలంటే మంత్రిగారు ఎంక్వయిరీ వేయించవచ్చు. హైదరాబాదు సిటీలోనే హాస్పటల్స్ పరిస్థితి యిలా వుంటే యిక మన తాలూకా కేంద్రాల, జిల్లా కేంద్రాల పరిస్థితులు ఎలా వుంటాయో ఆలోచించండి. ఆ పరిస్థితిని చూడవలసిన పని లేదు. అంత అధ్వాన్నంగా వుంటాయి. ఉదాహరణకు అడ్వయిజరీ కమిటీ వేశారు. కానీ 8 సంవత్సరాలలో ఒక్కసారి మాత్రమే ఖమ్మం హాస్పటల్‌లో అది సమావేశం ఏర్పాటు చేసింది. యికపోతే డాక్టర్స్ ఉండటానికి క్వార్టర్స్ కట్టించారు. అయితే అందులో డాక్టర్స్ వుండరు. పందులు పొర్లుతున్నాయి. అంతే కాకుండా హాస్పటల్స్ అన్నీ రెగ్యులర్ సూపరింటెండెంట్‌తో కాకుండా ఇన్‌చార్జీలతోనే నడుస్తున్నాయి. ఈ విషయాన్ని గమనించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అయ్యా, మంత్రిగారూ ఈ రోజు హాస్పటల్స్ యింత అధ్వాన్నంగా వున్నాయి, మరుగుదొడ్ల పరిస్థితి, మంచినీటి పరిస్థితి, అధ్వాన్నంగా వుండడమే కాదు, వర్షం పడుతున్నా పట్టించుకునే నాథుడు లేడు. మందులు లేవు. మీరు యిస్తున్నాం అంటున్నారు గానీ యివ్వడం లేదు. 3 సంవత్సరాలుగా దీని మీద చర్చిస్తున్నాం. అప్పుడు వాగ్దానాలు చేస్తున్నారు. అంతే తప్ప మామూలు పరిస్థితి, మంచి పరిస్థితి నెలకొల్పడం లేదు. కనుక ప్రభుత్వం తగు శ్రద్ధ వహించి అవసరమైన నిధులు కేటాయించి, పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తూ, అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెపుతూ ముగిస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, ప్రభుత్వ తాలూకు హాస్పిటల్స్ పరిస్థితి గూర్చి ప్రతి సంవత్సరం శాసనసభలో ఏదో ఒక సందర్భంలో మనం చర్చించుకుంటూనే వున్నాం. ఈ రోజు భారత రాజ్యాంగం ఆదేశిక సూత్రాల ప్రకారం ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత. రాష్ట్రం కూడా ఆ విషయాన్ని ప్రత్యేక శ్రద్ధతో గమనించవలసి వుంది. ఈ రోజుల్లో హాస్పిటల్స్ పరిస్థితి ఏ విధంగా వున్నాయో మీకు తెలుసు. దాని గూర్చి చాలా మంది సభ్యులు చాలా అభిప్రాయాలు తెలిపారు. ఈ విషయంలో శ్రీకాకుళం జిల్లా పరిస్థితి 5 సంవత్సరాల నుంచి ఒకే విధంగా వుంది. బారువాలో 30 పడకల హాస్పటల్‌లో ఎక్స్‌రే ప్లాంట్ పని చేయడం లేదు. కొత్త వాటిని ఏర్పాటు చేయాలంటే డబ్బుతో కూడిన సమస్యలు వుంటాయి కానీ, యిలాంటి పాత వాటిని రిపేర్ చేయడానికి, వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కూడా కృషి జరగడం

లేదు. 5 సంవత్సరాలుగా ఈ పరిస్థితి యిలాగే వుందన్న విషయాన్ని తమ దృష్టికి తెస్తున్నాను. ఇంకొక విచిత్రం ఏమిటంటే సోంపేటకు కొత్త ఎక్స్‌రే ప్లాంటు పెట్టారు. అయితే ఆరు మాసాలుగా ఆ ప్లాంటు యజమానికి డబ్బులు యివ్వని కారణంగా అతను దానిని ప్రారంభించలేదు. అది పని ప్రారంభించలేదు. ఇంత డబ్బు ఖర్చుపెట్టి ఇంత శ్రమ పడి ఆ ప్లాంటు ఆపరేషన్‌లోకి రాలేదు. ఈ రోజు విశాఖపట్టణం మా ఉత్తరాది ఆంధ్ర జిల్లాలకు ఆయువు పట్టు. అందులోనూ విశాఖపట్టణంలోని కె.జి.హెచ్ హాస్పటల్ ఉత్తరాంధ్రజిల్లాలకు ఆయువుపట్టు. దీని పరిస్థితి గత సారి ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. అప్పుడు కూడా రోశయ్యగారే ఆరోగ్య శాఖామంత్రిగా వున్నారు. ఈ రోజు రాష్ట్రంలో మందుల పరిస్థితి చూస్తే, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో గానీ, కమ్యూనిటీ హాస్పటల్స్‌లో గానీ మీరు యిచ్చిన బడ్జెటు మందులకు ఏ మాత్రం సరిపోవడం లేదు. ఇప్పుడున్న ధరవరలను బట్టి, పరిస్థితులను బట్టి సి.హెచ్.సి.కి 30 వేల బడ్జెటు యిచ్చి 50 వేలు, జనాభాకు మందులు యివ్వమంటే అది ఎంతవరకూ సమంజసం? హైదరాబాదులో అత్యంత ప్రాముఖ్యత గలిగిన గాంధీ హాస్పటల్ పరిస్థితి చూసినట్లయితే ఒక వారం రోజుల నుంచీ అక్కడ ఆపరేషన్ థియేటర్ పనిచేయడం లేదు. అక్కడ వున్న రోగులకు ఇన్‌ఫెక్షన్స్ కూడా వచ్చాయి. టెటనస్ వచ్చింది. ఆపరేషన్ థియేటర్ మూత పడింది. కరీంనగర్ నుంచి వచ్చిన ఒక కిడ్నీ ట్రబుల్ పేషంట్, శ్రీ రాజారెడ్డి అనే వ్యక్తి 15 రోజుల నుంచీ ఆపరేషను లేకుండా అక్కడ పడి వుండడం జరిగింది. ఈ పరిస్థితిని గమనించవలసిందిగానూ, అక్కడ ఆపరేషన్ థియేటర్ మూత పడి వుండటాన్ని గమనించవలసిందిగా మీ దృష్టికి తెస్తున్నాను. కె.జి.హెచ్. హాస్పటలును సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా మార్చి ఆ ప్రాంతాల వారికి మంచి వైద్యాన్ని అందించవలసిందిగా కోరుతున్నాను. రాయలసీమలోని తిరుపతిలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వుంది. కోస్తాలో విశాఖపట్టణం నడిబొడ్డు కనుక సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా కె.జి.హెచ్.ను ఎప్పటిలోగా మారుస్తారు? హైదరాబాదులో నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా వుంది, తిరుపతిలో కూడా వుంది. రాయలసీమలో పెట్టారు. కనుక విశాఖ పట్టణానికి సంబంధించిన కె.జి.హెచ్.ని కూడా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా మార్చాలని అది అక్కడి వారందరికీ అందుబాటులో వుంటుందనీ కోరుతున్నాను. కె.జి.హెచ్.లో రెండు బ్లడ్ బ్యాంక్స్ వున్నాయి. అందులో ఒకదానిని తీసి వేయాలన్న ఆలోచన వున్నట్లు నా దృష్టికి వచ్చింది. కనుక అలా చేయకుండా ఎప్పటిలాగానే అక్కడ ఆ రెండు బ్లడ్ బ్యాంక్స్ కంటిన్యూ అయ్యేలా చూడవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఆ హాస్పటల్‌లో సానిటేషన్, వాటర్ ప్రాబ్లెమ్స్ వున్నాయి. ఇంత పెద్ద హాస్పటల్స్‌లో వాటర్ ప్రాబ్లం వుంటే, యిక సానిటేషన్ ప్రాబ్లం ఎంత ఎక్కువగా వుంటుందో ఆలోచించండి. కనుక ఆ పరిస్థితులను మీరు ఇంప్రూవ్ చేయడానికి పూనుకోవాలి, బ్లడ్ బ్యాంక్స్ రెండింటినీ ఎప్పటిలోగానే కొనసాగనివ్వాలిసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఒకవేళ సూపరింటెండెంట్స్‌గా హాస్పటల్స్‌లో చేరిన వారు 2, 3 నెలలలోనే రిటైర్ అయిపోతున్నారు. మరలాంటప్పుడు హాస్పిటల్స్‌ను

వారే విధంగా బాగు చేయగలుగుతారు? కనుక కనీసం రెండు సంవత్సరాలపాటు అయినా ఒక సూపరింటెండెంట్ అక్కడ వుండేలా చూడాలి· అలాంటప్పుడే హాస్పిటల్ బాగుచేశాననే పేరు ప్రతిష్ఠలకోసం అయినా అతడక్కడ పాటు పడడం జరుగుతుంది· అదే విధంగా నర్సన్నపేట హాస్పటల్ 30 పడకల గలది· దానికి 100 సంవత్సరాల చరిత్ర వుంది· దాన్ని చాలా వరకు నిధులు కేటాయించారు· పనులు ప్రారంభించారు· ఆరు మాసాల్నుంది పనులు ప్రారంభించి· 100 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా వారు ఉత్సవాలు చేయాలన్న ఆలోచనలో వున్నారు· కొంతవరకూ నిధులు మంజూరు చేయడం జరిగింది· ఓ·పి·, రోడ్స్, బిల్డింగ్ రిపేర్స్, ఎలక్ట్రిఫికేషన్ మధ్యలోనే వుండి పోయాయి· దానికి ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగం వుంది· నిధులు మంజూరు చేశారు కాబట్టి ప్రత్యేక శ్రద్ధతో దానికి ప్రత్యేక ఇంజనీర్లను పంపించి యుద్ధ ప్రాతిపదికన్ని పనులు చేయించవలసిందిగా మనవిచేస్తున్నాను· మీరు మందులు యిస్తున్నాం అంటున్నారు· యిక ఈ ఎక్స్‌రే ప్లాంట్స్ విషయంలో అవి పని చేస్తున్న చోట్ల ఆపరేటర్సుండరు· ఆపరేటర్లను పోస్టు చేసిన చోట్ల, అంటే కొన్ని చోట్ల ప్లాంట్‌లో టెక్నికల్‌గా ఏదో రిపేర్ వచ్చిందని చెప్పి ప్రభుత్వోద్యోగులే ప్రైవేటు వారికి అవకాశం కల్పించడం కోసం కావాలనే చేస్తున్నట్లుగా తెలుస్తోంది· నిజంగా యిలా జరుగుతున్నట్లు మీకు తెలిస్తే దాన్ని మీరు సీరియస్ యాక్షను తీసుకోవాలి· దానికి పాల్పడిన నేరస్తులను సివియర్‌గా శిక్షించాలని కోరుతున్నాను· నాలుగు సంవత్సరాల నుంచీ టీచింగ్ హాస్పటల్స్‌లోని మెషనరీని ప్రపంచ బ్యాంకు నిధుల సేకరణ ద్వారా ఆధునీకరణ చేస్తాం అని అంటున్నారు· మరి అది ఎప్పుడు చేస్తారు? మీరిచ్చే నిధులు మందులకు ఏ మాత్రం సరిపడడం లేదు· చాలామంది పేద ప్రజానీకం మందులు లేక చని పోతున్నారు· కనుక మీరు నిర్లక్ష్యాన్ని విడనాడి పేద ప్రజానీకానికి మందులు సరఫరా చేసి జనాలను కాపాడవలసిందిగా కోరుతున్నాను· మందులు లేక జనాలు చనిపోవడం ప్రభుత్వానికి షేమ్‌ఫుల్ థింగ్· వారి కొరకు ప్రతిపక్షాలతో ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించి సంప్రదించి మంచి నిర్ణయాన్ని చెపట్టండి· చాలా కేసులు డబ్బులు లేక మందులు దొరకక బాధపడుతున్న వారికి న్యాయం చేకూర్చండి· హాస్పటల్‌వాళ్ళు కూడా మాకిచ్చిన బడ్జెట్ అయిపోయింది, మందులు లేవు, చీట్లు రాసిస్తాం మందులు తెచ్చుకోండంటున్నారు· ఈ విషయాన్ని రోశయ్యగారికి తెలియనిదికాదు· కనుక పేద ప్రజల బాధలను తొలగించి వారికి వైద్య సదుపాయాలను కల్పించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతూ నాకే అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కూర్చుంటున్నాను·

12·00 మ· డాక్టర్ టి· వెంకయ్య (తాడికొండ):- అధ్యక్షా, ఈనాడు ఈ 304 మీద చాలా మంది సభ్యులు మాట్లాడినారు· అయితే నేను ముఖ్యంగా రిఫరల్ ఆసుపత్రుల గురించి మాట్లాడతాను· రాష్ట్రంలో జిల్లా హెడ్ క్వార్టర్సులోను, హైదరాబాదు సిటీలో కూడా ముఖ్యంగా ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, వైజాగ్

ప్రభుత్వ ఆసుపత్రి, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలలో కొన్ని సాంకేతికమైనటువంటి ఇన్స్ట్రుమెంట్సు లేకపోవడంవల్ల ప్రతి చిన్న కేసుకు హైదరాబాదు నిమ్స్‌కు పరిగెత్తాల్సి వస్తుంది. అందువల్ల నిమ్స్ మీద ఎక్కువ భారం పడుతుంది. నిమ్స్ భారం తగ్గించడం కోసం నిమ్స్‌ను రిఫరల్ ఆసుపత్రిగా ఉంచవలసిందిగా ప్రత్యేకమైనటువంటి స్థాయి నుంచి దానిని అక్కడే ఉంచినట్లైతే జిల్లాల నుంచి వచ్చే పేషంట్ల సంఖ్య తగ్గిపోతుంది. ఇక్కడ ట్రీట్‌మెంటు నీట్‌గా జరగడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల ఇప్పుడు జనరల్ ఆసుపత్రులుగా ఉన్నవాటిలో అన్ని సదుపాయలు ఏర్పాటు చేసి సామాన్యమైనటువంటి ఆపరేషన్స్ కాని ట్రీట్మెంటుగాని హైదరాబాదు పరిగెత్తకుండా చూసినట్లైతే ఇక్కడ కొంత సదుపాయాలు ఎక్కువ చేయడానికి అవకాశం ఉంది. గుంటూరులో ఉన్న ఆసుపత్రి 10, 15 సంవత్సరాల క్రితం చూసినప్పటి ఆసుపత్రికి ఇప్పటికి వ్యత్యాసం చూసినట్లైతే అక్కడ సదుపాయాలు కాని లేకపోతే పేషంట్లను చేసేటటువంటి విధానంలో కొంత శ్రద్ధ తగ్గినట్లు కనిపిస్తుంది. గవర్నమెంటును బ్లేమ్ చేయడానికి కాదు. అక్కడ హెచ్చు సదుపాయాలు ఏర్పాటు చేసి అక్కడ కావలసినటువంటి సాంకేతిక నిపుణులు ఇన్స్ట్రుమెంట్సు సొఫిస్టికేటెడ్‌గా సిటీస్కానింగు, యూరాలజీ న్యూరాలజీ ఇవి అన్నీ కావలసినటువంటి ఇన్వెస్టిగేటు మెటీరియల్ అక్కడ ఏర్పాటు చేస్తే హైదరాబాదు సిటీకి రావడం అవసరం లేకపోతుంది. ప్రభుత్వానికి ఖర్చు ఎక్కువ అవుతుంది. బ్రిటీషు వారు ఉన్నప్పుడు ఏర్పాటు చేసినటువంటి డ్యూటీషీట్సు మంత్రిగారికి తెలుసు. ఇన్‌కం 50 రూపాయలు, 60 రూపాయలు అని చెప్పి పేషంట్సును అడ్మిట్ చేసేటటువంటి పరిస్థితి ఉన్నది. దీనిని గురించి మంత్రిగారు చాలా సీరియస్‌గా ఆలోచించి రెండు కేటగిరీలుగా పేషంట్సును విభజించి 100 ఎకరాలు, 50 ఎకరాలు ఉన్నటువంటి రైతులకు ఫీజులు నిర్ణయించడం దాని వలన ఆసుపత్రి మెయిన్టైన్ చేయడం వీలు అవుతుంది. 100 ఎకరాలు ఉన్న ఆసామికి, 50 ఎకరాలు ఉన్న ఆసామికి డైటు షీట్సు తయారుచేస్తే అందరికి భోజన సదుపాయాలు కలుగ చేయడం సాధ్యం అయేది కాదు. వైట్ కార్డు ఉన్న వారికి ఒక పద్ధతి లేని వారికి ఒక పద్ధతి ఏర్పాటు చేయకపోతే ఆసుపత్రి నడపడం సాధ్యం కాదు. పాప్యులేషన్ గ్రోతు హెచ్చు అయినది వెనుకటి రోజుల్లో చూసినట్లైతే రూల్సు రెగ్యులేషన్సు ఈనాడు జరుగుతున్నటువంటి సమాజంలో జనాభాకు తగినట్లుగా ఆలోచన చేసి పంపవలసిన అవసరం ఉంది. దానికి కావలసిన బడ్జెట్లను సమకూర్చుకొని కేవలం ప్రభుత్వం దగ్గర కాకుండా ప్రజల వద్ద నుంచి ప్రైవేటు ఆర్గనైజేషన్సు నుంచి ఈ సదుపాయాలు ఏర్పాటు చేసి పేషంట్సుకు మంచి అవకాశాలు కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం వారు మంచి కృషి చేస్తున్నారు, సాయిశక్తులా కృషి చేస్తున్నారు. మెడికల్ డిపార్టుమెంటును బాగుచేసి సామాన్యమానవుడికి కావలసిన మెడికల్ ట్రీట్‌మెంట్ చేసి దానికి వరల్డు బ్యాంకు నుంచి సుమారుగా 300 కోట్ల రూపాయలు మిడిల్ టైపు ఆఫ్ ఆసుపత్రులు నిర్మాణం చేయడానికి ఏర్పాటుచేస్తున్నారు. వరల్డు బ్యాంకు యొక్క పరిధిలో ఏర్పాటు జరుగుతుంది. 30 పడకల ఆసుపత్రులు, 50 పడకల ఆసుపత్రులు ఏర్పాటుకై తప్పకుండా కృషి చేసి

శ్రీ రోశయ్యగారు తీసుకొచ్చేటట్లు కృషి చేయాలని సభాముఖంగా కోరుతున్నాను. అంతే కాకుండా ముఖ్యంగా పిహెచ్‌సిలు కొత్తగా నిర్మాణం చేసుకొంటున్నాము వాటిలో డాక్టర్సు ఉండడం లేదు క్వార్టర్సు కట్టిస్తున్నాము. డాక్టర్సు ఎక్కడైతే ఉండరో అక్కడ మనీ ఇన్‌వెస్టు చేయకుండా కొంచెము తగ్గించడం డిస్‌క్రిమినేటుగా చేస్తే బాగుంటుంది. పిహెచ్‌సి రిపేర్సు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. రిపేర్సుకు సుమారు 17 1/2 కోట్ల రూపాయలు దాని కోసం కేటాయించడం జరిగింది. అంతే కాకుండా ప్రత్యేక మైనటువంటి టీమును ఏర్పాటు చేసి ఇన్స్పెక్టుచేసి వాటి మీద ఒక రిపోర్టు తీసుకొని ఎక్కడైతే పిహెచ్‌సి రిపేర్సు తప్పకుండా చేసేటటువంటి అవసరం ఉందో చూడాలని సభాముఖంగా మనవిచేస్తున్నాను. పిహెచ్‌సిల్లో పేషంట్సుకు కావలసినటువంటి డ్రగ్సును కొనుగోలు చేసి పేషంట్సును అవసర మైనటువంటి మందులే కాకుండా అదనంగా అవసరం లేని మందులు కొనడం జరుగుతుంది సెంట్రలైజేషన్ ఆఫ్ పర్చేజ్ మెడిసిన్సు ఉండడం వల్ల ఆ ప్రాంతాల్లో అవసరమైన మెడిసిన్సు యాంటిబైటిక్సు లేకపోతే టికాంప్లెక్సు అవసరం ఆలోచన చేసి హెచ్ టికాంప్లెక్సు కాకుండా యాంటిబైయాటిక్సు కొని వాటిని ప్రజలకు అందించడం అక్కడ పేషంట్సుకు ట్రీట్‌మెంటు చూడడం. జిల్లాలో ఉన్నటువంటి ఎక్విప్‌మెంటు సఫిషియంటుగా వాటిని చేసినట్లైతే తప్పకుండా పేద ప్రజానీకం ఎక్కువ సదుపాయలు కల్పించే అవకాశం ఉంది. వీటి మీద ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది.

(సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ప్రభుత్వం వారు అన్ని చోట్ల ఒకకమిటీని వేసి ఎక్సెపర్టు కమిటీని వేసి జనరల్ ఆసుపత్రులలో జిల్లా హెడ్ క్వార్టర్సులో ఇన్స్ట్రుమెంట్సు ఫంక్షన్ చేయడానికి ఏ మాత్రం అవసరం ఉండదు కాబట్టి రిపేర్సు చేయడానికి అవకాశం ఉంటుంది లేదా ఆలోచన చేసి వాటి మీద శ్రద్ధ తీసుకోవాలని తద్వారా అన్ని విషయాలు పరిష్కారం అవుతాయని మీ ద్వారా మనవి చేస్తు సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో అందరి ఆరోగ్యం కాపాడేటటువంటి ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారు సౌకర్యాలు కల్పించాలని ఇక్కడ పట్టణ ప్రాంతాల్లో కాని గ్రామీణ ప్రాంతాల్లోకాని అందరికి అవకాశం కల్గేలా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నాము మీ అందరికి తెలుసు. ఉస్మానియా ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి మొదలైనటువంటి ప్రభుత్వం పరంగా ఏర్పాటు చేసినటువంటి ఆసుపత్రులు ఏవి అయితే ఉన్నాయో చాలా బాగా పనిచేసేవి ఒక కాలంలో. కాని దినదినంగా రోజులు గడిచే కొద్ది ఈ ఆసుపత్రుల స్థాయి తగ్గిపోయి ఇక్కడ ఉండేటటువంటి వసతులు అన్నిటిని దినదినాకి రోగులు కోల్పోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురాదల్చుకొన్నాను. ముఖ్యంగా ఉస్మానియా ఆసుపత్రి ప్రెస్టేజిస్ ఆసుపత్రి మన రాష్ట్రంలో ఉండేది. హైదాబాదు రాష్ట్రంలో ఉన్నందువల్ల ఈ ఆంధ్రలో మూల ఉన్నవాడైనా హైదాబాదులో

ఉస్మానియా మీద ఆశపెట్టుకొని మామూలు మనిషి అతి పేద వాడైనా కూడాను ఈ ఆసుపత్రికి రావడం అనేది సాధారణమైనటువంటి విషయం. అయితే ఈ రోజుల్లో దూరదూర ప్రాంతాలనుంచి ఉస్మానియాని ఆసుపత్రికి వచ్చినటువంటి రోగులు నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. నానా కష్టాలకు గురి అవుతున్నారు. వారికి ఎటువంటి 12.10 చికిత్స అందించాలో అటువంటి చికిత్స హాస్పిటల్‌లో అందించలేకపోతున్నారు. అక్కడ మ. సరిపోయే డాక్టర్లు లేరు, మందులు లేవు, ఎక్స్-రే ప్లాంట్సు లేవు, స్కానింగు ప్లాంట్సు లేవు. ఈ రోజున కార్డియాలజీ చాలా ముఖ్యమైన డిపార్టుమెంటు. ఆ కార్డియాలజీకి సంబంధించినటువంటి పరికరాలు ఈ హాస్పిటల్సులో లేకపోవడంవల్ల పేషంట్సు చాలా ఇబ్బంది పడుతున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. డబ్బు ఉన్న వారైతే ఈ హాస్పిటలుకు వెళ్లవలసిన అవసరం లేదు. డబ్బు ఉన్నవారి కోసం ఈవేళ హైదరాబాద్‌లో చాలా మంచిమంచి హాస్పిటల్సు ప్రయివేటు రంగంలో ఏర్పాటు అయినాయి. ఈవేళ భారతదేశంలో – బొంబాయిలో కాని ఢిల్లీలో కాని మద్రాసులో కాని ఉన్న హాస్పిటల్సుకు తీసిపోని హాస్పిటల్సు హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ హాస్పిటల్సుకు డబ్బు ఉన్నవారు వెళ్లి చికిత్స పొందే అవకాశం ఉంది. పేదవారికి మాత్రం దినదిన గండంగా గడుస్తున్నదనే విషయాన్ని, వారి ఆరోగ్యం చెడిపోతే వారికి చాలా పెద్ద ప్రమాదం వచ్చిందనే మాటను మనం గమనించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఉస్మానియా హాస్పిటలులో ఎటువంటి పరికరాలు లేవు, ఎక్స్-రే ప్లాంట్సు లేవు. దానికి తోడు అక్కడ డ్రయినేజీ సిస్టం పూర్తిగా పాడైపోయి ఆ డ్రయిన్సు అన్ని హాస్పిటలులో ప్రవహించి వాసన, కంపు కొడుతున్నది. ఈ విషయం ఎన్నిసార్లు ఎవరి దృష్టికి తీసుకొని వచ్చినా పట్టించుకోవడం లేదు. అక్కడికి రోగాలు వచ్చి నయం చేసుకొని, బాగు చేసుకొని పోవచ్చునని వస్తే – ఇక్కడున్నటువంటి వాతావరణ పరిస్థితులు చూస్తే బాగుండేవాడు కూడా రోగిగా తయారయ్యే అవకాశం ఈ హాస్పిటలులో ఏర్పడిందనే విషయాన్ని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. దానికితోడు బీదవారికి అవసరమైన మందులు ఈ హాస్పిటలులో లభ్యం కావడం లేదు. ఈ హాస్పిటలులో మందుల నిల్వలు లేవు. వారికి ఈ హాస్పిటలులో మందులు అందించడం లేదు, మందులు కొనుక్కోమని వ్రాసి ఇవ్వడం జరుగుతున్నది. పేదలు, డబ్బు లేనివారు మళ్లీ బైట నుంచి డబ్బు తీసుకొని రావాలంటే చాలా ఇబ్బందితో కూడిన విషయం. ఎన్నోసార్లు మందులు లేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఈ హాస్పిటలులో అనే విషయాన్ని నేను తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇదే కాకుండా ఈవేళ గ్రామీణ ప్రాంతాలలో ఉండేటటువంటి హాస్పిటల్సులో – జిల్లా స్థాయిలో, తాలూకా స్థాయిలో, గ్రామీణ స్థాయిలో ఉన్న హాస్పిటల్సు ఏవీ కూడా సక్రమంగా పని చేయడం లేదని ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. మహబూబ్‌నగర్‌లో 100 బెడెడ్ హాస్పిటలు

ఉంది. అక్కడ సరిపోయేంతమంది డాక్టర్లు లేరు. అక్కడ ఉన్నటువంటి ఎక్స్-రే ప్లాంట్లు పని చేయడం లేదు, అక్కడ నర్సింగు స్టాఫ్ పూర్తిగా లేదు, అక్కడ స్వీపర్లు లేరు. ఆ హాస్పిటల్‌లో క్లీన్‌లీనెస్ అనేది లేకుండా ఉంది. అది ఎప్పుడూ పాడుపడిన బిల్డింగుగా కని పిస్తున్నది. శ్రీ రామిరెడ్డిగారి గ్రామంనుంచి వస్తూ ఉంటే వారి గ్రామస్థునికి యాక్సిడెంటు జరిగితే ఆ పేషంటును హాస్పిటలుకు తీసుకొని వెళితే అక్కడ వారు చక్కదిద్ద లేకపోవడం వల్ల అతను చనిపోవడం జరిగిందనే విషయాన్ని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. అది ఎప్పుడో కాదు, ఒక నెల రోజుల క్రిందట జరిగిన విషయం. ప్రభుత్వం ఈ విషయాలన్నీ గమనించి తాలూకా, జిల్లా స్థాయిలలో ఉన్నటువంటి హాస్పిటల్సులో డాక్టర్సును సక్రమమైనవారిని పోస్టుచేసి అక్కడ అవసరమైన పరికరాలు అన్నీ సమకూర్చవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఉన్నటువంటివారు సక్రమంగా పని చేయడం లేదు, ఉన్నటువంటి పరికరాలు పని చేయడం లేదు. అక్కడ ఎక్స్-రే ప్లాంట్లు ఉంటే టెక్నిషియన్ లేడు. టెక్నీషియన్ లేకపోతే ఎక్స్-రే ప్లాంటు పని చేయదు. దానివల్ల ఏ పేషంటుకు లాభం కలగడం లేదని ఈ రోజున ప్రభుత్వం గమనించాలని మనవి చేస్తున్నాను. ఎక్కడైనా ఎక్స్-రే ప్లాంటు పాడైపోతే సంవత్సరాల తరబడి దానిని బాగు చేసే వారు లేరు. ఆ విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రభుత్వం గమనించాలి. ప్రయిమరీ హెల్త్ సెంటర్లు అనేవి గ్రామీణ ప్రాంతాలలో ఉండేవి. నా నియోజకవర్గంలో దాదాపు 5 ప్రయిమరీ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. అక్కడ డాక్టర్లు లేరు, మందులు లేవు ఫర్నిచరు లేదు, సిబ్బంది లేదు, పరికరాలు లేవు, పారిశుధ్యం లేదు, క్రమశిక్షణ అంత కన్నా లేదు. ఈ రోజున పెద్దపెద్ద హాస్పిటల్సులో క్రమశిక్షణ పూర్తిగా నశించింది. ఎవరూ పట్టించుకోవడం లేదు. అక్కడున్నటువంటి స్టాఫ్ ఎవరూ పట్టించుకోవడం లేదు. అక్కడున్నటువంటి క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్ ఆ హాస్పిటల్సును పరిశుభ్రంగా ఉంచవలసినటు వంటి బాధ్యత ఏదైతే ఉందో దానిని ఎవరూ స్వీకరించడం లేదు, పట్టించుకోవడం లేదు. అందువల్ల హాస్పిటల్సు అన్నీ గబ్బు పట్టిపోతున్నాయనే విషయాన్ని ప్రభుత్వం గమనించా లని మనవిచేస్తున్నాను. రాజధానిలో ఉన్న ఉస్మానియా హాస్పిటలు యొక్క పారిశుధ్య విషయానికి వస్తే బెడ్‌షీట్లు కాని బెడ్లు కాని కాట్లు కాని – ఏ ఒక్కటి సక్రమంగా లేవు, ఏ ఒక్కటి శుభ్రంగా, లేవు. దానివల్ల రోగాలు నయం అయ్యేదానికన్నా ఇంకా రోగం పెంచుకునే అవకాశం ఉందనే మాట నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. మీ దగ్గర డబ్బు లేదని అంటారు, ఇవన్నీ చేయలేమని అంటారు. కనీసం ఉన్నటువంటి పరికరాలు కాని ఉన్నటువంటి సిబ్బంది కాని ఉన్నటువంటి డాక్టర్లు కాని సక్రమంగా పని చేయాలంటే పని చేయించేటటువంటి అవశ్యం ఎంతైనా ఉందని చెబుతున్నాను. దానికి ముఖ్యంగా అడ్వయిజరీ కమిటీలు ఎప్పుడూ ఉండేవి. ఈ హాస్పిటల్సు ఎలాగ పని చేస్తున్నాయి, ఉన్నటువంటి సిబ్బంది ఎంత పని చేస్తున్నది, ఉన్నటువంటి పరికరాలు ఎలాగ పని చేస్తున్నాయి, ఉన్నటువంటి అవకాశాన్ని ఎంతవరకు మనం ఉపయోగించుకొంటున్నాము అనే మాట రెవ్యూ చేసి సలహా ఇచ్చి వాటిని సక్రమంగా నడిపించలేక పోతున్నందుకు చాలా

విచారకరమైన విషయం అని నేను ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. డబ్బు విషయానికి వస్తే మనం మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటుకు డబ్బు చాలా తక్కువ మోతాదులో కేటాయిస్తున్నాం. మన చుట్టు పక్కలనున్న రాష్ట్రాలను చూస్తే - బొంబాయి కాని మద్రాసు కాని మైసూరు కాని ఒరిస్సా కాని చూస్తే - ఆయా రాష్ట్రాలలోని ఓవర్‌ఆల్ బడ్జెటు లెక్క చూస్తే దాదాపు 7, 8 శాతం పారిశుద్ధ్యం కోసం కేటాయించడం జరుగుతున్నది. అది మన రాష్ట్రంలో 3 శాతం కన్నా తక్కువగా ఉందని చెప్పడానికి చాలా విచారంగా ఉందని మనవి చేస్తున్నాను. ఏది ఏమైనప్పటికి దీనిని అభివృద్ధిపరచవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందనే మాట మనవచేస్తున్నాను. ఈ పేద సాదలకు ఉపయోగపడే గవర్నమెంటు హాస్పిటల్సు ఏవైతే ఉన్నాయో వాటికి కావలసిన డబ్బు ఎక్కువ సమకూర్చాలి. ఈ సోషల్ సర్వీసెస్ డిపార్టుమెంటుకు చాలా ఎక్కువ మోతాదులో డబ్బు కేటాయిస్తున్నాము; అందులో కొంత భాగం అయినా ఈ మందులకోసం, పరికరాల కోసం ఇవ్వాలి. ఈ సోషల్ సర్వీసెస్ డిపార్టుమెంటునుంచి డబ్బు తీసుకొని ఈ హాస్పిటల్సును బాగుపరచే విధానాన్ని అవలంభిస్తే చాలా బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మన రాష్ట్రంలో చదువుకున్న డాక్టర్సుపైన మనం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. ఎంతో మందిని డాక్టర్సుగా ఈ రాష్ట్రం తయారు చేస్తున్నది. తయారు చేసిన తరువాత ఆ డాక్టర్సు అంతా ఎంతవరకు ఉపయోగపడుతున్నారు? ఈ రాష్ట్రంలో వారు ఎంతవరకు ప్రజలకు ఉపయోగపడుతున్నారనే మాట ఒకసారి మనం పరిశీలించక తప్పదని మనవిచేస్తున్నాను. మన దగ్గర డాక్టర్సుగా చదువుకున్నవారు ఎందరో ఈ రాష్ట్రాన్ని వదలిపెట్టి, ఈ దేశాన్ని వదలిపెట్టి ఇతర దేశాలకు పోతున్నారు. మనం ఖర్చు చేసి వారిని చదివించి డాక్టర్సుగా తయారుచేసిన తరువాత వారు మనకు ఉపయోగపడాలి, ఈ దేశానికి ఉపయోగపడాలి, ఈ రాష్ట్రానికి ఉపయోగపడాలి కాని ఆ విధంగా కాకుండా వారు విదేశాలకుపోతున్నారు. మన ద్వారా లాభం పొందినటువంటివారివల్ల మనకు ఏ ఉపయోగం అయితే కలగాలో అది విదేశాలకు కలుగుతున్నదని అంటె అది ఎంత బాధాకరంగా ఉంటుందో ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఎవరైనా డాక్టర్సు మన దగ్గర చదువుకున్న వారు, డాక్టరుగా తయారైనవారు తప్పకుండా 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు అయినా కాని ఈ రాష్ట్రంలో పని చేయాలి, ఈ రాష్ట్రంలో సర్వీసులో ఉండాలి అనే నిబంధన ప్రభుత్వం పెట్టవలసిన అవసరం ఉంది. అప్పుడే మనకు డాక్టర్సు కొరత తీరే అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి తెలియజేస్తూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఇ. విజయలక్ష్మి (విశాఖపట్నం-I):- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చి నందుకు మీకు అభివందనములు తెలియజేస్తున్నాను. గవర్నమెంటు హాస్పిటల్సు అంటే పేద ప్రజలకు సంబంధించిన హాస్పిటల్సు. గొప్పవారికి అయితే పెద్ద పెద్ద ప్రయివేటు

హాస్పిటల్సు ఉన్నాయి. అవి వారికి అందుబాటులో ఉంటాయి. ఈ గవర్నమెంటు హాస్పిటల్సు పేద ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. వీటికి మనం ఎంతచేసినా లోటు అనిపిస్తున్నది. దానికి మన ప్రభుత్వం చేయవలసిన అవసరం ఎంతో ఉంది. మా కె.జి.హెచ్. గత 7 సంవత్సరాలుగా మందులు లేకుండా ఎంతో దిగజారి పోయిన పరిస్థితులలో ఉండగా మేము చేసిన కృషివల్ల ఒక తీరుకు వచ్చింది. అయినా ఇప్పటికీ అది చాలా వెనుకబడి ఉంది. అది 3 రాష్ట్రాలకు సంబంధించినది. 4 జిల్లాలకు సంబంధించిన హాస్పిటలు అది. అక్కడ
12.20 మందుల కొరత ఎక్కువగా వుంది. అక్కడికి కోస్తా, ఆంధ్రప్రాంత జిల్లాలకు సంబంధించిన
మ. రోగులు అక్కడకు వస్తారు. అంతేకాకుండా, మధ్యప్రదేశ్, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాల నుండి కూడా రోగులు అక్కడకు వస్తారు. ట్రీట్‌మెంట్‌లో లోటుపాట్లు చాలా ఎక్కువగా వున్నాయి. రెండే స్పెషల్ రూమ్సు వుండటం, అందులో ఒకటి వి.ఐ.పీస్‌కు కేటాయించారు. దానివల్ల ఒక మెన్ స్పెషల్ యూనిట్ మాత్రమే పనిచేస్తున్నది. ఆర్థోపెడిక్‌కు సంబంధించిన రోగులు నెలల తరబడి ఆ స్పెషల్ రూమును ఆక్యుపై చేసి వుండడం జరుగుతున్నది. కె.జి.హెచ్.లో స్పెషల్ వార్డు అంటూ లేదు. ఒక విషయంలో ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకోవలసి వుంది. మూడున్నర కోట్ల రూపాయలు కేస్‌ల్యాబ్‌కు శాంక్షన్ చేయడం జరిగింది. రోశయ్యగారికి పేద ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను. అక్కడ వంద ఏండ్ల చరిత్ర వుంది. వి.జి.హెచ్. ఆసుపత్రి కూడా ఒకటి వుంది. అది మొత్తము పడిపోయే స్థితిలో వుంది. 150 మందికి సంబంధించిన పడకలు ఒకే గదిలో వుంచి నడుపుతున్నారు. ఎందుకంటే బిల్డింగ్ పడిపోయే పరిస్థితిలో వుందని భయపడి ఆ విధంగా చేస్తున్నామని అన్నారు. దానికి వెంటనే నిధులు ఇచ్చి, పాత బిల్డింగ్ మీద శ్లాబ్ వేయటానికి డబ్బు కేటాయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అన్ని ఆసుపత్రులకు 40-60 లక్షల రూపాయలు శాంక్షన్ చేస్తే, కె.జి.హెచ్.కు 30 లక్షల మాత్రం శాంక్షన్ చేయడం జరిగింది. 30 లక్షలు సరిపోదు. ఈ సంవత్సరం బడ్జెటులో 80 లక్షలయినా శాంక్షన్ చేయమని కోరుతున్నాను.

మాకు కె.జి.హెచ్.లో సిబ్బంది చాలా తక్కువగా వుంది. పెద్ద ఆసుపత్రిలో రోగులకు చాలా కష్టంగా వుంది. జనరేటర్ ఒకటే వుండడంవల్ల ఆపరేషన్‌కు కొంత అసౌకర్యము కలుగుతున్నది.

కోబాల్టు యూనిట్ పాడైపోయింది. పేద ప్రజానీకానికి ఎంతో అవసరమైనటువంటిది బయటికి పోయి వాళ్ళు టెస్ట్ చేయించుకోవాలంటే 2 వేల వరకు ఖర్చు అవుతుంది. అలాంటి కోబాల్టు యూనిట్‌ను వెంటనే బాగు చేయాలని కోరుతున్నాను.

బ్లడ్ బ్యాంక్స్ రెండే వున్నాయి. ఈ రోజుల్లో అక్కడ అవి ఏ విధంగా అవసరం లేదని ఒకటి కాన్సెల్ చేస్తున్నారు. ప్రతిచోట వున్నవి ఎక్కువ చేస్తారు కాని వున్నవి

తీసివేయరు. మాకు రెండు బ్లడ్ బ్యాంక్స్ పెట్టి నడపడం ఎంతయినా అవసరమని చెబుతూ, ఈ అవకాశమిచ్చిన స్పీకరుగారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Mr. Speaker Sir, I hope Mr. Rosaiah will give little attention to what I say. The present Hon'ble Minister for Health was earlier also Minister for Health. Sir, the condition of the hospitals is going from bad to worse. I do not want to repeat what my colleages have said, because we all know that scanning machine, ultrasonic machine x-ray machine are all faulty and medicines are not available. All these problems are common. But the most important thing is that being in opposition does not mean that I have to go on criticizing the Government but I have to give some constructive suggestions to the Government and I hope the Government would accept them and implement them. The condition of the hospitals is not worsening during the Congress rule. But earlier during the T.D.P. rule and before that also the condition was like this only. Now the financial position of the Government is very bad. So the Government has to take some drastic steps. Now the most important problem that is being faced by the Government is about the employees working in the Government hospitals. Sir, take for example Osmania General Hospital. The Class-IV employees cannot be transferred. Right from the day of appointment till the day of retirement one has to serve in the same hospital. There is need for the amendment of the relevant rules and the staff from one hospital has to be transferred to the other hospital. Sir, I know that the doctors and the House surgeons are afraid of Class-IV employees. As soon as a patient enters the portico of the hospital and he is put on the trolley he has to give tips to the Class-IV employees. As soon as that patient is taken to the operation theatre he has to give tips. After the operation when the trolley is lifted to the ward by the lift he has to pay tips. Sir, corruption is very much present in the

hospitals and no poor person can afford to approach the hospitals. The corruption is to be removed right from the doctors' level to the Class-IV staff level. Moreover, the Government does not have money to purchase huge equipment. They have to take them on lease basis. There are number of manufacturers who are ready to give costly equipment on lease basis to the Government... Sir, this is one of the very important suggestions and the Government has to note this.... Instead of purchasing the equipment the Government can take this machinery on lease basis like the private hospitals. Sir, number of private hospitals have come up in the twin cities. It is mandatory on the part of the private hospitals to treat 30% of their patients free of charge, which they are not doing. In a number of cases when the x-ray machine is not working or ultrasound machine is not working or scanning machine is not working, poor patients have been referred from Government hospitals to private hospitals becuase it is the duty of the private hospitals to treat 30% of the patients free of charge, and because the Government is giving them relaxation in Central Excise duties, sales tax etc., Sir, though it is mandatory on the part of the private hospitals to treat the patients free, they are not doing it. Further, the condition of primary health centres, dispensaries etc., is becoming worse. The Government has to come forward and spend necessary money on them. Sir, the Class-IV staff are not transferable from one hospital to another and they are involved in many corrupt practices. They are not obeying the orders of the doctors or R.M.Os because they know tht the hospital authorities cannot transfer them. The nurses are all appointed either from Kerala or from Andhra area, but not even 1% from Telangana area. They speak only Tamil, Kerala and Telugu and when a Urdu speaking patient goes to the hospital neither the doctor nor the nurse understands him. Sir, I request you at least to post nurses belonging to

Telangana in Telangana region. All the nurses are from Kerala and they are being posted in Telangana. Sir Rosaiah Garu is staring at me and that is why I am repeating this. Of course financial constraints are there on the Government and they are doing their best, by getting loans from World Bank. I hope the Government will provide more facilities to the hospitals. Thank you very much, Sir.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):- విమర్శను మాత్రము వ్యక్తిగతమైనటువంటి 12.30
విమర్శగా తీసుకోవలసిన పనిలేదు. ఉన్న వాస్తవ స్థితిని గమనించాలి. వారు ఇచ్చినటువంటి నోట్‌లో కూడా గత సంవత్సరం మేము రు. 1152 లక్షలు ఇస్తే ఈ సంవత్సరం రు. 1168 లక్షలు ఇచ్చినామని చెప్పుకున్నారు. అట్లాగే ఈ రకమైనటువంటి లెక్కలు ఈ సంవత్సరం కూడా హాస్పిటల్స్‌కి ఎంత డబ్బు కేటాయించారో చెప్పారు. మేము కోరేది ఒక్కటే. మీరు చేసేది ఏ మూలకు సరిపోదు. మందుల ఖర్చులు గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి 25 శాతం నుంచి 200 శాతం వరకు పెరిగినాయని మరచిపోకండి. స్పిరిట్ మీకు బజారులో 20 శాతం కాదు అది 400 శాతం వరకు పెరిగింది. అట్లాగే ఇంకా అనేక రకాల మందుల ధరలు కూడా పెరిగాయి. ఈ దృష్ట్యా అరకొరగా ఉన్నటువంటి హాస్పిటల్ సదుపాయాలు మీరు పెంచిన ధరతో సరిపోవు. పైగా మన హాస్పిటల్స్ అధికారయుతంగా ప్రకటించకుండా ప్రైవటైజ్ చేసినట్లుగా అగుపడుతున్నాయి. గవర్నమెంటు హాస్పిటల్స్ కూడా ప్రైవేట్ హాస్పిటల్స్ లాగానే ప్రజల దృష్టిలో వస్తున్నాయి. నా సూచన నిర్దుష్టముగా ఏమిటంటే ఏ విధంగా అయినా చేసి ఈ సంవత్సరం హాస్పిటల్స్ వసతులు మెరుగుపరచడానికి రు. 10 కోట్లు అదనముగా ఆ పద్దు నుంచి కొంత ఈ పద్దు నుంచి కొంత పెట్టి అదనముగా రు. 10 కోట్లు దీనికి కేటాయించండి. ఇప్పుడు కేటాయించినవి కాకుండా. మనము 10 శాతం బడ్జెట్ ఈ మెడికల్ అండ్ హెల్త్‌కు పోయేటట్లుగా ఓరియంటేట్ చేయండి. దానికి ఇప్పటి నుంచే ప్లాన్ వేయండి. తరువాత నిజామ్ ఆసుపత్రి, ఇతర ఆసుపత్రులలో ఇప్పుడు పేదవారికి గుండె ఆపరేషన్ కోసం రు. 30 వేల దాకా ఇస్తున్నారు. అది సరిపోదు. రు. 1.50 లక్షల నుంచి రు. 3 లక్షల వరకు ఖర్చవుతున్నది. వారు ఎవరూ భరించుకొనే స్థితిలో లేరు. వారికి ఆపరేషన్‌కు అయ్యే ఖర్చులు, దానికి కావలసిన పరికరాల కొనుగోలుకు అయ్యే ఖర్చులు గవర్నమెంటు భరించేటట్లు చూడాలి. ఇది కేవలం వైట్ కార్డ్ వారికే కాకుండా మిడిల్ క్లాస్ పీపుల్ కూడా భరించలేని స్థితిలో ఉన్నారు కాబట్టి వారిని ఆదుకొనేటట్లుగా మీరు చూడాలి. కేట్ స్కానింగ్ గురించి వచ్చేవరకు అది ఏదో అరుదుగా తీయవలసి వస్తుందని, ఖర్చు ఎక్కువ అవుతుంది కాబట్టి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో అవసరం లేదని అర్థం వచ్చేటట్లుగా మంత్రిగారు తన స్టేట్‌మెంట్‌లో చెప్పారు. మా అభ్యర్థన ఏమిటంటే అది కేట్ స్కానింగ్ ఈ రోజు దాదాపు

సామాన్యమైన అవసరంగా పరిణమించింది. దానిని మీరు తప్పకుండా ఈ ప్రభుత్వ ఆసుపత్రులలో పెట్టాలి. అల్లాగే ఇప్పుడు ఉన్నటువంటి ఎక్స్‌రే మెషీన్స్ కాని అల్ట్రా సౌండ్ మెషీన్స్ ఇవన్నీ కూడా ఏవైతే చెడిపోయాయో వాటిని అన్నిటిని అవసరమైన టెక్నిషియన్స్‌ను వారిని పెట్టుకొని పనిచేసేటట్లుగా చూడాలి. దానితోపాటు గౌరవసభ్యులు కొంతమంది వివరించినట్లుగా హాస్పిటల్స్‌లో డిసిప్లిన్ బొత్తిగా పోయింది. హైజనిక్ కండిషన్స్ బాగా దెబ్బతిన్నాయి. ఇవన్నీ దయచేసి దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. అంజనేయులు (ఎల్లారెడ్డి):- మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. రాష్ట్రం లోపల ఈవేల ఆసుపత్రుల యొక్క పరిస్థితి చూస్తే చాలా అధ్వాన్న స్థితిలో ఉండి ప్రజలకు ప్రత్యక్ష నరక కూపాలుగా తయారు అవుతున్నాయి. మేము గ్రామ ప్రాంతాల నుంచి వచ్చిన వారము. ఒకనాడు 5, 10 సంవత్సరాల క్రితం, ఒక 15 సంవత్సరాల క్రితం ఎవరైనా గ్రామ స్థాయి నుంచి ఆరోగ్యం నిమిత్తం, వైద్య పరీక్షల కోసం కాని వారు కోలుకోవడానికి గాని హైదరాబాదు వస్తే గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుపోయే ఆనవాయితి ఉండేది. ఆనాడు వారు స్వస్థత చేకూరి తిరిగి వచ్చే వారు. కాని ఈవేళ ఎవరు వచ్చినా కాని ఉస్మానియా ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి తీసుకురావడానికి వారు జంకుతున్నారు. అక్కడికి పోతే వారు తిరిగి ప్రాణాలు దక్కవనే పరిస్థితి ప్రతి ఒక్కరి నుంచి కూడా ఈ విమర్శ వస్తోందని మీ అందరికి మనవిచేస్తున్నాను. గ్రామ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, 30 పడకల ఆసుపత్రులు ఉన్నవి. తాలూకా ఆసుపత్రులు, సివిల్ హాస్పిటల్స్ జిల్లాల్లో ఉన్నా కాని చాలా ఆసుపత్రులలో డాక్టర్స్ కొరత ఉంది. నర్సుల కొరత కూడా చాలా ఉంది. మందుల కొరత అలాగే చాలా అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయి. నా నియోజకవర్గములో గాంధారిలో 30 పడకల ఆసుపత్రిలో నలుగురు డాక్టర్స్ ఉండవలసి ఉంటే, అక్కడ రు. 60 లక్షల నుంచి ఒక కోటి రూపాయల విలువైన భవనాలు ఉంటే, కేవలం అక్కడ ఒకే డాక్టర్ ఉండి, వారు కూడా సరి అయిన సమయములో, ఉన్న వారు చేస్తున్నారు కాని ముగ్గురు డాక్టర్స్ పోస్టులు ఖాళీ ఉంటే అంత పెద్ద భవనాలు కట్టి, 10 సంవత్సరాల క్రితం అది ఆదర్శప్రాయముగా ఉన్న ఆసుపత్రి, ఈవేళ అక్కడ పేషంట్స్ ఉండడానికి సాహసించడం లేదు. డాక్టర్స్‌ను వేసినా కాని జాయిన్ అయి, కంపల్సరీగా మూడు సంవత్సరాలు గ్రామ ప్రాంతాలలో ఉండాలనే కాని వారు ఉండలేక తక్షణమే పైరవీలు చేసుకొని రాజకీయ నాయకుల అండ తీసుకొని ట్రాన్స్‌ఫర్ కావడం చేత గ్రామ ప్రాంతాలలోని అన్ని ఆసుపత్రి లో కూడా ఇదే పరిస్థితి ఉంది. ఈవేళ ప్రతి ఒక్క చిన్న డెలివరీ కేసు రావాలన్నా పి.హెచ్.సి.కి లేకపోతే 30 పడకల ఆసుపత్రికి వెడితే వారు చేయలేక తాలూకా ఆసుపత్రికి, జిల్లా ఆసుపత్రికి పంపడం చేత గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు చాలా అవస్థ కలుగు తోందని మనవిచేస్తున్నాను. మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే 30 పడకల ఆసుపత్రి లోపల, తాలూకా ఆసుపత్రిల లోపల జనరేటర్ ఉన్నట్లయితే, గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఆసుపత్రులలో ఆపరేషన్స్ జరిపేటప్పుడు విద్యుత్ అంతరాయాల వల్ల వారు చాలా ఇబ్బందులు

ఎదుర్కొవలసి వస్తోంది. కాబట్టి ఆ ఆసుపత్రులలో జనరేటర్స్ ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. అలాగే 30 పడకల ఆసుపత్రులలో పోస్ట్‌మార్టమ్ సౌకర్యం కల్పించాలని మనవిచేస్తున్నాను. ఒక ఇరవై సంవత్సరములు అయినా కాని ఆసుపత్రులలో ఉన్న బెడ్స్ మార్చలేదు. ఈవేళ ఆసుపత్రులలో ఉన్న సిబ్బంది బెడ్స్‌ను బయట పెట్టి ఖాళీ కాట్స్ మీదనే పేషంట్స్‌ను పండబెట్టడం జరుగుతోంది. బెడ్స్ లోపల క్రిములు చేరి చాలా దుస్థితిలో ఉన్నాయి కాబట్టి ప్రతి హాస్పిటల్‌లో బెడ్స్ అయిదు సంవత్సరాలకు ఒకసారి కొత్త బడ్జెట్ కేటాయించి కొత్త బెడ్స్ ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. యెల్లారెడ్డి తాలూకా ఆసుపత్రి కూడా అధ్వాన్న పరిస్థితిలో ఉంది. గ్రామీణ ప్రాంతములో మారుమూలనున్న ఈ ఆసుపత్రికి ఒక ఏంబులెన్స్ సౌకర్యం కలిగించాలని మనవిచేస్తున్నాను. అవినీతి డి.ఎమ్.హెచ్.ఓ.లో చాలా జరుగుతోంది. జిల్లాలో అక్కడ ఉన్న డి.ఎమ్.హెచ్.ఓ. గౌరీ శంకర్ అవినీతి కుంభకోణాలలో ఉండి మందులు కొనకుండా ఖరీదు చేసినట్లుగా లెక్కలు చూపడం జరిగింది. వారి మీద ప్రత్యేకంగా ఎంక్వయిరీ చేయాలని మనవిచేస్తున్నాను. ఫామిలీ ప్లానింగ్ కేసులు కూడా డూప్లికేట్‌వి తయారుచేసి చేస్తున్నారు. ఆసుపత్రులలో సౌకర్యాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి. అలాగే 30 పడకల ఆసుపత్రులలో, తాలూకా ఆసుపత్రులలో జనరేటర్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఇది 304 అయినప్పటికి కూడా గౌరవనీయులు 12 మంది సభ్యులు మాట్లాడారు. బహుశా డిమాండ్ మీద డిస్కషన్ ఏ రీతిగా జరుగుతుందో ఆ రకంగా కేవలం 304కి లిమిట్ కాకుండా అనేకమైనటువంటి సలహాలు ఇచ్చారు. బడ్జెట్ మీద మరల, అంటే డిమాండ్ మీద అవకాశం వస్తుందో లేదో, అందుకనే ముందు సలహాలు చెప్పారు. వారి సలహాలకు ధన్యవాదాలు చెపుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- రోశయ్యగారు మెడికల్ కాలేజీలు డెంటల్ కాలేజీలు ఇచ్చినప్పుడు రిపోర్ట్సును కామాలు, ఫుల్‌స్టాప్‌లు చూడకుండా నేను సంతకాలు పెట్టాను అంటే స్కానింగ్ మెషిన్ అని హైకోర్టు అంది. వారు ఇచ్చిన రిపోర్ట్సును కామాలు, ఫుల్‌స్టాప్‌లు చూడకుండా చదవకుండా మంచి ఆన్సర్ చెప్పాలని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇప్పటివరకు మాట్లాడిన 12 మంది ఏ రకంగా మాట్లాడారో చూడండి, ముద్దుకృష్ణమనాయుడు ఆయనకు ఉన్నటువంటి మొద్దు బుద్ధి పోనివ్వకుండా మాట్లాడితే ఎట్లాగండి? ఎంతసేపు మాట్లాడినా వేలు పెట్టి ఊరికే కెలకడం

తప్పు సవ్యముగా ఒక్క మాట మాట్లాడడం పది మందికి సహాయం జరిపే పని, వినే యోగ్యత లేకపోతే ఎట్లాగ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మీదే వక్రబుద్ధి.

శ్రీ కె. రోశయ్య:- కనపడుతూనే ఉంది - సభ అందరికి తెలుసు. 12 మంది ఎలా మాట్లాడారో? మీ వాళ్ళు, ఆంజనేయులుగారు కూడా ఎన్ని మంచి సలహాలు చెప్పారో, వినండి.

12.40 మ. అధ్యక్షా, హాస్పిటల్స్‌లో మందుల కొరత ఉందని, ఎక్స్-రే మిషన్స్ సరిగా లేవని, మిగతా సదుపాయాలు లేవనే మాటలతో ప్రారంభించి చాలా వివరంగా చెప్పారు. Really I am grateful for all the suggestions. పరిమితంగా మాట్లాడాలని నేను చెప్పడంలేదు, నాకేమీ అభ్యంతరం లేదు. జనరల్ డిబేట్‌లో మాదిరిగా అనేక సలహాలు వచ్చాయి. అందువల్ల నేను కూడా కొన్ని జనరల్ విషయాలను గురించి మెన్షన్ చేయవలసిన అవసరం ఉంది. విరాసత్ రసూల్‌ఖాన్‌గారు ఒక మాట చెప్పారు. క్లాస్-4 ఉద్యోగులు ఒక హాస్పిటల్‌లో సర్వీసులో చేరితే రిటైర్ అయ్యేవరకూ అక్కడే పనిచేయడం వల్ల చాలా చిక్కులు కలిగిస్తున్నారు, వారికి డాక్టర్లు కూడా భయపడుతున్న సందర్భాలు ఉన్నాయని చెప్పారు. నిజమే, చాలా సందర్భాలలో ఇలాంటి సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. చాలాకాలం వారు అక్కడే ఉండిపోయి, సంఘటితంగా ఏర్పడి రోగులకు, వారు మానవతా దృక్పథంతో చేయవలసిన సేవలు సరిగా చేయడంలేదని కొన్ని కంప్లెయింట్స్ వచ్చాయి. అలాగే వారు కరప్ట్ ప్రాక్టీసెస్‌కు పాల్పడుతున్నారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. ఏమైనప్పటికి వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలంటే 6-పాయింట్ ఫార్ములా అడ్డం వస్తోందన్న సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. అయినప్పటికీ ఈ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాసి ఉన్నాం, వారి నుంచి జవాబుకోసం చూస్తున్నాం. అంతేకాదు, ఆ సంఘం నాయకులు, పెద్దలు రాజ్‌బహదూర్ గౌర్‌తో కూడా ఒకసారి మాట్లాడాను. మీరంతా సహకరించండి అని కూడా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం చేస్తుంటే ఇందులో రాజకీయాలు తీసుకురాకుండా అందరూ సహకరించండి. అందరం కలిసి హాస్పిటల్స్‌లో పరిస్థితులను మెరుగుపరచడానికి, ప్రజానీకానికి మెరుగైన సేవలు అందించడానికి ప్రయత్నం చేద్దాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి సమాధానం వచ్చాక ఆ సంఘ నాయకులతోనే కాకుండా మీతో కూడా మాట్లాడతానని మనవిచేస్తున్నాను. ఇక ప్రైమరీ హెల్త్ సెంటర్స్ గురించి కూడా గౌరవసభ్యులకు తెలుసు. ఈనాడు, 1,306 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఉంటే చాలా వాటికి భవనాలు లేకుండా ఉన్నాయి. ఉన్నటువంటి భవనాలు కూడా కాలక్రమేణా పాడైపోతున్నాయి. వాటికి రిపేర్స్ చేయవలసివస్తుంది, మెయింటెనెన్స్ చేయవలసివస్తుంది, ఇది పెద్ద ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం. అందువల్ల ఇటీవల కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి రామేశ్వర్‌ఠాకూర్ ఇక్కడికి వచ్చినప్పుడు మిత్రులు

సమరసింహారెడ్డిగారు, నేను వారిని కలవడం జరిగింది; మా అధికారులు కూడా వారిని కలిసి ఒక మాట అడగడం జరిగింది. ఈవేళ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్య క్రమం కోసం జవహర్‌రోజ్‌గార్ యోజన పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు అందిస్తోంది, అయితే దురదృష్టవశాత్తూ దీనిలో హెల్త్ ప్రోగ్రామ్స్‌కు సంబంధించిన కేటాయింపులుగాని, గైడ్‌లైన్స్ గానీ లేవు. కాబట్టి ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కొరకు భవనాలు నిర్మించుకొనడానికి మీరు కొంత సహాయం చేయండి అని వారిని అడిగాం. వారు దీనిని ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్ళాలి, గైడ్‌లైన్స్‌లో చేర్చాలి అని చెపితే నేను స్వయంగా ప్రధానమంత్రికి ఉత్తరం వ్రాశాను. ఛీఫ్ మినిస్టరుగారు కూడా ఈ రోజు గాని, నెక్స్ట్ ట్రిప్‌లోగాని ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రధానమంత్రిగారితో స్వయంగా మాట్లాడి జె.ఆర్.వై., ఐ.ఏ.వై.లో వచ్చే నిధులతో ఏ మేరకైనా గ్రామీణ ప్రాంతాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ భవన నిర్మాణానికి అవకాశం కలిగితే ఆ మేరకు కొంత డబ్బు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదా అయి, ఆ డబ్బును ఇతరత్రా కార్యక్రమాల కొరకు ఖర్చుపెట్టుకోవచ్చునని మనవి చేస్తున్నాను. ఇకపోతే ప్రధానంగా ప్రతి ఒక్కరూ లేదా కొంత మంది సభ్యులు మనవి చేసింది ఏమిటంటే మనకు మన్న హైటెక్ ఎక్విప్‌మెంట్ – ఉదాహరణకు ఎక్స్–రే తో ప్రారంభించి కోబాల్ట్ యూనిట్ వరకు అనేకమైన ఇన్‌స్ట్రుమెంట్స్ ఉన్నాయి. అయితే వాటికి ఏ చిన్న రిపేర్ వచ్చినా బాగు చేయడానికి ఏళ్ళతరబడి సమయం పడుతోంది. ఇది నిజంగా బాధాకరమైన విషయం; నేను ఏ మాత్రం అరమరికలు లేకుండా మనవిచేస్తున్నాను మనకు డెంటల్ హాస్పిటల్స్‌లో కావలసిన ఎక్విప్‌మెంట్ ఉంది. విఠల్‌రెడ్డిగారికి కూడా బాగా తెలుసు, ఇద్దరం అక్కడకి వెళ్ళి వచ్చాం. ఎక్విప్‌మెంట్‌లో ఒక చిన్న పార్ట్ రానందువల్ల సుమారు ఏడాది, రెండేళ్ళ పాటు దానిని ఉపయోగించలేకుండా పోయాం. అందువల్ల దీని గురించి ఆలోచిస్తున్నాం. ప్రస్తుతం చెడిపోయిన ఎక్విప్‌మెంట్స్‌ను బాగుచేయడానికి వైద్య విధాన పరిషత్‌లో ఒక విభాగం ఉంది. ఆ విభాగం సర్వీసెస్ వాడుకొనడానికి దానిని స్ట్రెంతెన్ చేయాలా, ఇంకా ఏం చేయాలన్నది ప్రభుత్వం ఆలోచిస్తోంది. నేను సభ్యుల సలహాతో ఏకీభవిస్తున్నాను. ఒక ఎక్స్–రే మిషన్ పాడైపోతే దానిని బాగుచేయడం సాధ్యం కాకుండా ఉంది. కొన్ని చాలా పాతవైపోయి కండమ్ చేయవలసిన పరిస్థితిలో ఉన్నాయి; కాని ఇటీవల కొన్నవి కూడా చిన్న చిన్న రిపేర్స్ చేయవలసివుంటే రిపేర్స్ చేయబడక ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం. ఇక వారు మరొకమాట కూడా చెప్పారు. తెలంగాణాలో, ప్రత్యేకంగా హైదరాబాదులో ఈ ప్రాంతానికి చెందినవారు నర్సులుగా లేరు, కేరళ నుంచో, ఆంధ్రప్రాంతంనుంచో వచ్చిన నర్సులు ఉన్నారని చెప్పారు. నిజమే. అయితే నేను మనవి చేసేది నర్సులను రిక్రూట్ చేసేటప్పుడు స్పష్టంగా ప్రభుత్వ అడ్వర్‌టైజ్‌మెంట్‌లలో కూడా పేర్కొనడం జరుగుతోంది. Those who are willing to serve in Telangana area may please apply, others need not apply .... అని పేర్కొనడం జరుగుతోంది. అయితే తెలంగాణా ప్రాంతంలోని హాస్పిటల్స్‌లో కూడా రిక్రూట్‌మెంట్స్ జరిగేటప్పుడు బయటివారు వస్తున్నారు. అయితే రిక్రూట్‌మెంట్స్ జరిగేంత

వరకూ మేము ఇక్కడే పనిచేస్తామని చెప్పి, ఆర్డర్ తీసుకొని జాయిన్ అయిన తరువాత వారం, పది రోజులు కాకముందే, 15 రోజులుంటే మహాపుణ్యం అనుకోండి – అప్పుడే మేము వెళ్ళిపోతాం, ఇక్కడ పనిచేస్తామని అంటే తప్ప ఉద్యోగం రాదని ఇక్కడ పనిచేస్తామని చెప్పాం, మేము వెళ్ళిపోతామని చెపుతున్నారు. అందువల్ల నేను మనవి చేసేది ఇక్కడ వున్నవారు నర్సులుగా ట్రయినింగ్ పొంది వారు వస్తే వారికి అవకాశం లేకుండా చేయడం కాదు. వారే ముందుకు రావడం లేదు. మీకు తెలుసు, మనం ఈనాడు చూస్తున్నాం, కేరళకు చెందినవారే ఎక్కువ మంది నర్సులుగా వస్తున్నారు. అందుకు కారణం ఏమిటో నాకు తెలియదు కాని హెచ్చుగా కేరలైట్స్ వస్తున్నారు. అందువల్ల తెలంగాణా ప్రాంతంవారు, అదేవిధంగా మైనారిటీస్ ఎవరైనా ట్రయినింగ్ పొంది, అర్హత సంపాదించుకొంటే వారిని రిక్రూట్ చేయడానికి తయారుగా ఉన్నామని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా ప్రైవేట్ సెక్టారులో వున్న కార్పొరేట్ హాస్పిటల్స్ కొన్ని లీజ్ బేసిస్ మీద తీసుకొంటున్నాయి, దాని గురించి కూడా ఆలోచించమని అన్నారు. అయితే నేను రెడీగా సమాధానం చెప్పలేను, దాని గురించి ఎగ్జామిన్ చేయాలి. ఈనాడు చర్చ రాష్ట్రం మొత్తానికి సంబంధించిందే అయినా మిత్రులు హైదరాబాదులో వున్న ఉస్మానియా హాస్పిటల్, గాంధీ హాస్పిటల్, నిమ్స్, ఇతర టీచింగ్ హాస్పిటల్స్ గురించి చెప్పారు. మిత్రులు జానీగారు గుంటూరు హాస్పిటల్ గురించి చెప్పారు. నేను అన్ని విషయాలు చెప్పలేకపోయినా కొన్ని విషయాలు మాత్రం స్థూలంగా మనవిచేస్తాను. హైదరాబాదులో ఉన్న ఉస్మానియా హాస్పిటల్ ఎప్పుడో 1876 లో కట్టారు. 1912 నుంచి అది 450 పడకలతో ఉంది. అయితే ఈనాడు పడకల సంఖ్య 1168 కి పెరిగింది. అంటే ఎగ్రిడ్ బెడ్ స్ట్రెంత్ 1167. అక్కడ డ్రయినేజ్ సిస్టం బాగాలేదు, వాటర్ సిస్టం బాగాలేదని నర్సిరెడ్డిగారు చెప్పారు, చాలా మంది చెప్పారు. అయితే మీరే ఆలోచించండి, అక్కడ 1168 బెడ్స్ ఉన్నాయి, దానితోపాడు ప్రతి పేషెంట్ వెంట ఒక్కరో, ఇద్దరో అటెండెంట్స్ ఉండడం జరుగుతోంది, అంటే ఏ సమయంలో కూడా, పగలు గానీ, రాత్రిగాని – ఏ సమయంలో నైనా సరే ఉస్మానియా హాస్పిటల్‌లో లెక్కవేస్తే రమారమి మూడు వేల నుంచి నాలుగే వేల దాకా వుండడం జరుగుతోంది. అలాంటప్పుడు ఎప్పుడో పూర్వకాలంలో ఏర్పాటు చేసిన డ్రయినేజ్ వ్యవస్థగాని, మంచినీటి వ్యవస్థగానీ, సేనిటేషన్‌గానీ చాలడం లేదు కాబట్టి వాటిని ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. నేను ఒక మాట మనవిచేస్తున్నాను, ఈ నాలుగు సంవత్సరాలలో, కరెక్ట్‌గా చెప్పాలంటే 1992-93, 1993-94 – ఈ రెండు ఏళ్ళలోనే ఉస్మానియా హాస్పిటల్‌లో నూతనంగా ఎక్విప్‌మెంట్‌ను ఖరీదు చేయడానికి గానీ, రిపేర్స్ కోసం గానీ, రెక్టిఫికేషన్ కోసం గానీ 7 కోట్ల 6 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అంతేకాదు కేత్‌లాబ్ 2 కోట్ల 78 లక్షలు అవుతుంది అనుకొంటే 3 కోట్ల 25 లక్షలు అయింది. అది వచ్చివుంది, రెండు మూడు వారాలలో దానిని ఫిక్స్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఒక పెద్ద డయగ్నిసిస్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయాలన్న ప్రయత్నం చాలా కాలంగా సాగుతుంది. అయితే అందుకు

ఆలస్యమైంది. జపనీస్ ఎయిడ్‌తో చేయాలనుకొన్నాం. మొట్టమొదట దమారమి 12, 13 కోట్లు దీనికి అవుతుందని అనుకొన్నాం, కాని ఈవేళ 20 కోట్ల వరకు కూడా ఖర్చు కావచ్చు. మేము ప్రధానమంత్రిగారికి కూడా ప్రార్థించాం, అయ్యా, మీరు హైదరాబాదు వాస్తవ్యులు మీకు ఉస్మానియా హాస్పిటల్ చరిత్ర తెలుసు కాబట్టి, దాని చరిత్ర తెలిసిన మనిషిగా మీ గుడ్‌ఆఫీసెస్‌ను ఉపయోగించి మాకు జపనీస్ ఎయిడ్ వచ్చేట్లు చూడమని వారిని ప్రాధేయపడితే వారు కూడా ఆసక్తి చూపి అందుకు ప్రయత్నిస్తున్నారని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఉస్మానియా హాస్పిటల్‌లో పరిస్థితులు బాగా ఉన్నాయని చెప్పి నన్ను నేను 12·50 మోసగించుకోలేను, అంతకంటే మిమ్మల్ని మోసగించలేను. సభను అంతకంటె మోసగించా మ. లని కాదు; వున్న పరిస్థితి బాధాకరంగా వున్నది; అయినప్పటికీ కూడా ఉస్మానియాలో ప్రజలకు అందిస్తున్న సేవలు తక్కువ ఏమీ కావని నేను మనవిచేస్తున్నాను. మనకు వున్న స్టాటిస్టిక్స్ ప్రకారంగా ఆన్ ఏవరేజ్ పర్ డే 3,000 మంది ఔట్ పేషంట్లు వస్తున్నారు. అందులో ఆన్ ఏవరేజ్ డేలీ 120 న్యూ కేసెస్, ఇన్ పేషంట్లుగా అడ్మిట్ చేసుకుంటున్నారు. గాంధీ హాస్పిటల్‌లో 2,500 నుంచి 3 వేల వరకు డేలీ ఔట్ పేషంట్లు వస్తున్నారు. వారిలో కూడా 100 నుంచి 120 ఇన్‌పేషంట్స్‌గా అడ్మిట్ చేస్తున్నాము. మేజర్ ఆపరేషన్స్ ఉస్మానియాలో 45 మందికి ఏవరేజ్‌గా చేస్తున్నాము; గాంధీ హాస్పిటల్‌లో 42 నుంచి 50 వరకు మేజర్ ఆపరేషన్స్ చేస్తున్నారు. మైనర్ ఆపరేషన్స్ ఉస్మానియాలో ఏవరేజ్‌గా 75 చేస్తున్నారు; ఎమర్జెన్సీ కేసులు 10 చేస్తున్నాము. ఎక్స్‌రే మెషిన్ చెడిపోయిన మాట నిజమే, కాదు అనను – ఉన్నటువంటి పరిస్థితులలో కూడా 240 కేసులను చేస్తున్నాము. బికాజ్ ఆఫ్ ఎక్స్‌రే ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- రోశయ్యగారు అనర్గళంగా ఉపన్యాసం యిస్తున్నారు. రాష్ట్రం మొత్తం కూడా హాస్పిటల్‌లో ఎక్కడైనాగాని చూస్తే మందులుంటే, సూదులుండవు, సూది వుంటే మందు వుండదు; రెండూ వుంటే, ఇన్‌జెక్షన్ యిచ్చే నర్సులు వుండరు ఆ పరిస్థితుల్లో హాస్పిటల్స్ రాష్ట్రంలో వుంటే, ఉపన్యాసాలు మాత్రం అనర్గళంగా యిస్తున్నారు. మీరు చెప్పినట్లు వుంటే, మాత్రం మేము మాట్లాడే పరిస్థితి లేదు. ఆ పరిస్థితుల్లో మేము చెపుతున్నాము. మాటల్లో కాకుండా మీరు ఏక్షన్‌లో, పర్ఫామెన్సులో చూపించండి? మేము కూడా అప్రిషియేట్ చేస్తాము.

శ్రీ కె. రోశయ్య:- వారు యిందాక బయటకు వెళ్లి వచ్చారు. కడుపు నింపుకుని రావడానికి వెళ్లివచ్చినట్లు వున్నది. ఇందాక జరిగిన ఉపన్యాసాలు చూడాలి. నేను చెప్పాను మీ అంజనేయులుతో. సహా. మొత్తం 12 మంది చేసినటువంటి ఉపన్యాసాలు వారు తీసుకున్నటువంటి సమయాన్ని చూస్తే నేను జవాబు చెప్పడం అనవసరం అంటారా? లేదు,

అక్కర లేదు అంటారా? చంద్రబాబునాయుడుగారు స్లిప్ మీద వ్రాసి యిస్తే అదే చదువు రోశయ్య అంటె ప్రయత్నం చేస్తాను. జవాబు కూడా మీరు చెప్పితే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్, నేను వ్రాసి యిస్తే కరెక్టుగా వస్తుంది. వారు చెప్పేది అంతా అవాస్తవాలు, తప్పుడు విషయాలు, అసత్యాలు చెప్పుతున్నారు. కాబట్టి వాస్తవం చెప్పాలని నేను వ్రాసి యివ్వాలా మీకు? ...

శ్రీ ఎం.బి. చౌహాన్:- రోశయ్యగారి ఆరోగ్యం బాగా వుంది.

శ్రీ కె. రోశయ్య:- నీవు కంప్లయింటు చేయకూడదు నా ఆరోగ్యం గురించి - మన యిద్దరి పరిస్థితి వేరు.

డాక్టర్ టి. వెంకయ్య:- ఉపన్యాసం చేయవద్దు ఏక్షన్‌లో ప్రాక్టికల్‌గా చూమ్మంటు న్నారు. ఆయనను ఏమిటి, ఆయనను ఆపరేషన్ చేయమంటారా? ఎక్స్‌రేలు తీయమంటారా నాకు అర్థం కావడం లేదు చంద్రబాబునాయుడుగారూ? ..

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఎందుకు మనవిచేస్తున్నానంటే ...

Sri P. Asoka Gajapathi Raju:- Sir, you are converting the House as Chandrababu's House.

(Interruptions)

Sri K. Rosaiah:- That is what I am complaining every day. Let him not make his private property. నార్మల్‌గా అయితే 304 కింద నేను స్టేట్‌మెంటు చదివి వినిపించడం తప్ప, ఒకటి, రెండు మాటలు చెప్పాలి, ఎలాబొరేట్‌గా మాట్లాడితే ఎలాబోరేట్‌గా చెప్పాలి అనుకున్నాను. ఎలాబొరేట్‌గా తమకు అనిపిస్తే డిటేల్డుగా వెళ్ళక్కర లేకుండా, మన్నుబువంటి పరిస్థితుల్లో ఎన్ని యిబ్బందులు వున్నా చేస్తున్నాము. చంద్రబాబునాయుడు మాట్లాడిన వారిలో లేకపోయినా ఆయన యిప్పుడు 13వ పర్సన్‌గా లేచి మాట్లాడారు. సూది వుంటే, మందు వుండదు; మందు వుంటే, సూది వుండదని, యీ రెండూ వుంటే, నర్సులు లేరని అన్నారు. నేను ఒక్క మాట మనవిచేస్తున్నాను. ఏడు సంవత్సరాలలో ప్రజానీకానికి చేసినది చూస్తే, పెట్టెలతో ఎవరినీ తీసుకెళ్ళలేదు. ఆ పరిస్థితిని మెరుగు పర్చాము తప్ప - నేను గుండె ధైర్యం, గుండె నిబ్బరంతో చెప్పుతున్నాను. మీరు పెట్టిన పరిస్థితికి డెట్బాల్ పెట్టి కడిగి బాగు చేసి, మెల్లమెల్లగా మెరుగుపరుస్తున్నాం. మీరు ఏడు ఏళ్ళలో పెద్దగా చేసింది ఏమీ లేదు;

ఉస్మానియాలో ఒక్క క్యాటలాగ్ పెట్టలేకపోయారు. 4 ఏళ్లలో మేము అధిక శ్రద్ధ తీసుకుని ఉస్మానియాలో 3 కోట్ల 25 లక్షలు, కెజిహెచ్‌లో 3 కోట్ల 25 లక్షలు పెట్టి, హైటెక్ ఇన్‌స్టాల్ చేస్తున్నాము. మెరుగుపర్చడానికి చేస్తున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 'నిమ్స్'ను తగలబెట్టారు. ఆల్ ఇండియా లెవెల్‌లో వస్తే, యీ రోజు దాన్ని మామూలు ఆసుపత్రిగా మార్చారు. మేము చెప్పడం కాదు, మీ వారే చెప్పుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అప్పుడే తొందరపడితే ఎలా? వివరంగా చెప్పవద్దు అంటున్నారు. మళ్లీ నిమ్స్ గురించి - చంద్రగిరి హాస్పిటల్ గురించి, నిమ్స్ గురించి కావాలంటూ, అన్ని చెప్పాలి. నేను చెప్పుతుంటే, మీకు విని ఓపిక లేదు. కూర్చో ... నీకు ఏమైనా పని వుంటే బయటకు వెళ్లి చూసుకో ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను వెళ్లిపోతే అనర్గళంగా ఉపన్యాసం యివ్వ వచ్చునని, అడ్డం వుండదు అని రోశయ్య నన్ను బయటకు వెళ్లమంటున్నారు. నేను ఎట్టి పరిస్థితుల్లోను బయటకు వెళ్లే పరిస్థితి లేదు. రోశయ్యగారు బాధపడక తప్పదు.

శ్రీ కె. రోశయ్య:- నా సలహా వినడు. యీ రోజు ఎన్ని వాకౌట్లు, చేయాలి? అక్కడే ఒట్టు పెట్టుకుని, మొత్తం మూడా, నాలుగా లెక్క వేసుకోవడం, ఆయన పోవడం, రండిరండి అంటూ, వెంకటేశ్వరరావుగారు వెళ్లలేక, కూర్చోలేక నానా అవస్థ పడుతుంటే ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మిమ్మల్ని నేను గుంజిళ్లు తీయించడానికి, 20 30 గుంజిళ్లు పెట్టించాలని, ఎన్నిసార్లు గోడ కుర్చీ వేయించాలి? అని లెక్క .....

శ్రీ కె. రోశయ్య:- నీవు గుంజిళ్లు తియ్య ..... ఆరోగ్యానికి మంచిది. నీవు తియ్యమంటె తియ్యను. నా ఆరోగ్యం బాగా వున్నది. నీలాగా కాళ్ళు మీదికి తల క్రిందికి శీర్షాసనం చేసే ప్రయత్నం చేయను. జనరల్‌గా వున్న పరిస్థితులను వివరించాను. ప్రత్యేకంగా ఉస్మానియాగాని, గాంధీ ఆసుపత్రికి గాని అలాగే, విజయలక్ష్మి, కెజిహెచ్ గురించి గాని, జానీగారు గుంటూరు హాస్పిటల్ గురించి గాని, బాగుచేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. కావలసినంత ఎక్విప్‌మెంటును శాంక్షన్ చేశాము. 50 లక్షలు పెట్టి త్రెడ్ మిల్ కూడా మంజూరు చేయడం జరిగింది. బహుశ: యీ వారం వాటిని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారనే మాట మనవిచేస్తున్నాను. జనరల్‌గా కానేకాదు, ప్రతి హాస్పిటల్ టీచింగు హాస్పిటల్స్ ఫస్టు ఫేజ్‌లో ఇంప్రూవ్ చేద్దామని సకల ప్రయత్నం చేస్తున్నాము. వాటికి కావలసినంత బడ్జెట్ అదనంగా మేము పెట్టడం

జరిగింది. మందులకు సంబంధించి ఒక మాట చెప్పాలి. గత 10 సంవత్సరాలలో, ఓంకార్‌గారు, మిగతా సభ్యులు కూడా చెప్పారు. ధరలు విపరీతంగా పెరిగాయి. మనకు, మందులు ఏడాదికి ఎంత పెరిగిందోగాని, ఆవరేజ్‌గా లాస్టు 10 సంవత్సరాలు తీసుకుంటె ధరలు 10 రెట్లు పెరుగుతున్నాయి. ఒక రూపాయి వున్న మందు 10 రూపాయలు అయింది. ఏ ధరలు ఏ రకంగా పెరుగుతున్నాయో, పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెటరీ ప్రొవిజన్ ఏర్పాటు చేయలేకపోతున్నమాట వాస్తవమే. మనకు వున్న ప్రియారిటీ సెక్టార్స్ చూసుకుంటూ, అప్పటికి కూడా మెడికల్ డిపార్టుమెంటుకు తోడ్పాటు చేస్తున్నాము. 1994-95 ప్లాన్, నాన్‌ప్లాన్‌లో గాని, ప్రత్యేకంగా ఒక 5, 6 టీచింగు హాస్పిటల్స్ వీటిని దృష్టిలో పెట్టుకుని 16 కోట్ల చిల్లర అదనంగా కూడా పెట్టాము. కొన్ని హాస్పిటల్స్, వైజాగ్, గుంటూరు, హైదరాబాదు, మరియు తిరుపతిలో వున్న హాస్పిటల్ డెవలప్‌మెంటు గురించి శ్రీ చెంగారెడ్డిగారు, డి. కె. సమరసింహారెడ్డిగారు చెప్పారు. వీటన్నిటిని ప్రధాన మైన హాస్పిటల్స్ కింద యీ సంవత్సరం వీటికి బలాన్ని చేకూర్చాలని ప్రయత్నం చేస్తున్నాను. వున్న పరిస్థితులల్లో మెరుగుపరచే ప్రయత్నం చేస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్లు లేరనే మాట చెప్పారు. రిక్రూట్‌మెంటు చేస్తున్నారు. గత 4 సంవత్సరాలలో 1200 పోస్టింగ్సు రిక్రూట్‌మెంటు చేసి యిచ్చాము. 381 వెకెన్సీస్ ఫిలప్ చేయడానికి అడ్వర్టయిజ్ చేశాము. అప్లికేషన్స్ ప్రాసెస్ చేసి, ఇంటర్వ్యూ కూడా యీ మధ్య రెండు, మూడు రోజులలో మొదలు అయి, యీ ప్రాసెస్ కంప్లీట్ అయితే వారిని కూడా అపాయింటుచేసి, వారిని ఎక్కడెక్కడ డాక్టర్సు లేరో అక్కడ పోస్టింగు చేయడం జరుగుతుంది. మీ అందరి సలహాలు కోరుతూ, పోస్టింగు యిస్తున్నాము. ప్రాథమికంగా గ్రామీణప్రాంతాలలో సేవ చేయడానికి వారు తయారు కావాలి. వారికి కూడా నచ్చచెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాము. అందరూ గ్రామాల్లో వెళ్లి సేవచేయడానికి మీ సహకారం కూడా కావాలి. మీ అందరి సూచనలు దృష్టిలో పెట్టుకుని హాస్పిటల్స్‌లో పరిస్థితులను మెరుగు పర్చడానికి ప్రయత్నం చేస్తామనే మాట మనవిచేస్తున్నాను.

1.00 ను. శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, క్లారిఫికేషన్.

శ్రీ మహమ్మద్ విరాసత్ రసూల్ ఖాన్:- అధ్యక్షా, ...

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, మేము కూడా మాట్లాడతాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- అధ్యక్షా, ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి ఏమీ బాగా లేదు.

శ్రీ కె. రోశయ్య:- నేనూ, మీరూ కలిసి హాస్పిటల్స్‌కు వెళ్లి పరిస్థితి చూద్దాము.

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:- రూలింగ్ పార్టీ సభ్యునిగా, జానీగారూ, మీరు కోఆపరేట్ చేయాలి.

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, నేను యిందాక మాట్లాడినప్పుడు రెండు ప్రధాన విషయాలు ప్రస్తావించాను. 1. వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ క్రింద కార్యక్రమం తీసుకుంటున్నాము. ఆ డబ్బు టీచింగ్ హాస్పిటల్స్‌కు తరలించే ప్రయత్నం చేస్తారా? 2. ఎడ్వయిజరీ కమిటీలు వేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- ఎడ్వయిజరీ కమిటీలు ఎక్కడెక్కడ వున్నాయో అవి పని చేయకపోతే చేయించడానికి, లేనిచోట వేయించడానికి ప్రయత్నం చేస్తాము. వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ ఫైనల్ స్టేజ్‌లో వుంది. గత నాలుగు సంవత్సరాలుగా వివిధ మార్పులు, చేర్పులు వస్తున్నాయి. అవి ఫస్ట్ సెకండ్ రేట్ హాస్పిటల్స్ ఏర్పాటు చేయడానికి వెసులుబాటు వుంటుంది. తప్పక ఆ రకంగా డైవర్ట్ చేసుకోవచ్చు.

శ్రీ యం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో శవాలను భద్రపరచే భవనాలను గురించి అడిగాను. ఈ రెండింటిని బాగు చేయించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- ఉస్మానియా ఆసుపత్రిలో పురాతనమైన మార్చురీ చాలడం లేదనే భావంతో క్రొత్త దానికి మంజూరు యిచ్చాము. ఈ సంవత్సరం పని ప్రారంభించడానికి డబ్బు మంజూరు యిచ్చాము. Roughly about Rs. 80-85 lakhs were sanctioned for the new martury. దారిలో కాకుండా ఒక ప్రక్క నిర్మాణం చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంది.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, రాష్ట్రంలో వున్న హాస్పిటల్స్‌లో ఎన్ని ఎక్స్‌రే ప్లాంట్స్ వున్నాయి. స్కానింగ్ ఫెసిలిటీ లేకుండా ఎన్ని హాస్పిటల్స్ వున్నాయి? ఎన్ని హాస్పిటల్స్‌కు ఎక్స్‌రే సౌకర్యం కల్పిస్తారు? ముఖ్యమైన మెడిసిన్స్ కూడా హాస్పిటల్స్‌లో లేవు. మందులను కొనడానికి బడ్జెట్‌లో ఎంత కేటాయించారు? పాలకొల్లు గవర్నమెంట్ హాస్పిటల్‌లో కంటి విభాగం ప్రారంభించారు. కానీ యింతవరకు సంబంధించిన యిన్‌స్ట్రుమెంట్ రాలేదు. ఎప్పటిలోగా హాస్పిటల్‌కు పంపుతారు?

శ్రీ కె. రోశయ్య:- హాస్పిటల్ ఎక్విప్‌మెంట్ గురించి సంబంధిత వ్యక్తికి చెప్పాను. కంప్రెసర్ రాలేదని అన్నారు. పంపించండని డైరెక్షన్ ఇచ్చాను. ఎక్స్‌రే ప్లాంట్స్ ఎన్ని వున్నాయో, రెడీగా సమాచారం లేదు.

శ్రీ డి. రాజగోపాల్:- ఆస్పత్రులలో మందులు లేవు, బడ్జెట్ ఎంత? మందులు లేక ప్రజలు యిబ్బందులు పడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:- చర్చ అంతా దాని గురించె కదా రాజగోపాల్.

శ్రీ పి. కనకసుందరరావు:- నా నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం గవర్నమెంట్ హాస్పిటల్‌లో లేడీ డాక్టర్ లేదు. ఒక లేడీ డాక్టర్ వస్తానని అప్లికేషన్ కూడా పెట్టుకున్నారు. ఎపాయింట్ చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- తప్పనిసరిగా యిప్పుడు రిక్రూట్ అయ్యే వారిలో వున్నా, లేక ఎవరయినా విల్లింగ్‌గా వున్నా పంపుతాము.

Sri Mohammed Virasat Rasul Khan:- Speaker Sir, one very important point. The martury is Osmania Hospital is full of unclaimed bodies and the fresh bodies are lying in the varandahs and the unclaimed bodies are lying in the Air Condition plant. The police is not clearing the bodies for months and months. This is a very important matter. Secondly, for a postmartem the Professor comes from Osmania Medical College at 11.00'0 clock and he leaves the martury at 03.00 PM. So the bodies which have come from the districts they have to stay in the city for three days for just postmartem. Suppose if it is a Saturday ...

Mr. Speaker:- Saying half second, you have taken more than a minute.

Sri Md. Virasat Rasul Khan:- Sir, this is very important matter. The Professor should stay right from 10.00'0 clock till 07.00'0 clock in the evening.

Sri K. Rosqiah:- Sir, about the working hours of the doctors, I have to verify and see why there is delay. About the unclaimed bodies that are kept in the martury; Yes I am also aware. Some time ago i.e., in 1992 I had discussion

with the Commissioner of Police. Unfortunately, in the accidents so many people are dieing. Those dead bodies are brought to the martury. Similarly, police will be picking up dead bodies from some place or other. They are also brought there. Quite for a long time because of lack of identification. But any way when once the new martury comes all these problems will be solved. Once again I will ask the Police Commissioner to see that the dead bodies which are according to police unclaimed, they must take them away and provide enough place.

Dr.T. Rajeswar Rao:- Many Teaching Hospitals including Warangal are not having regular Superintendents. రెగ్యులర్ సూపరింటెండెంట్స్ లేక యిబ్బంది కలుగుతోంది. ఎప్పటిలోగా రెగ్యులర్ సూపరింటెండెంట్స్‌ను పంపుతారు?

శ్రీ కె. రోశయ్య:- ప్రమోషన్స్ విషయంలో కొన్ని కోర్టు వివాదాల్లో వున్నాయి. లీగల్ కాంప్లికేషన్స్ రాకుండా వుండేట్లయితే వెంటనే వేయిస్తాను.

శ్రీ టి. సీతారాం (ఆమదాలవలస):- అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌కు గుండె జబ్బు నయం చేయించుకునేందుకు, డాక్టర్స్ సలహా మేరకు ప్రభుత్వం నేరుగా డబ్బు ఎలాట్ చేసే విధానం వుండేది. అప్పటి గ్రీన్ కార్డు యిప్పుడు వైట్ కార్డు అయింది. ఆ స్కీమును యిప్పుడు కూడా అమలు చేస్తున్నారా? ఇంతకు ముందు హాస్పిటల్ కమిటీలు వుండి వాటికి ఎంఎల్‌ఏలు అధ్యక్షులుగా ఉండే వారు. ఆ కమిటీలు యిప్పుడు వున్నాయా లేదా? మారు మూల గ్రామాలకు డాక్టర్లను నియామకం చేస్తే వారు వెళ్ళడానికి నిరాకరిస్తున్నారు. మారు మూల గ్రామాలకు కూడా డాక్టర్లు వెళ్ళి పని చేయడానికి ఖచ్చితమైన ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. అల్ పార్టీ ఎంఎల్‌ఏలతో రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులను పర్యటిద్దాము. ఎక్కడయితే ఆసుపత్రులు అధ్వాన్నంగా వున్నాయో - ఫ్లోర్ లీడర్స్‌తో ఉస్మానియాకు పోదామని అన్నారు - వాటికి కూడా ఈ పర్యటన ఎక్స్‌టెండ్ చేయండని అడుగుతున్నాను. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్‌ను అల్ పార్టీ ఎంఎల్‌ఏస్‌తో విజిట్ చేయడం కోసం, ఒక కమిటీ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అభ్యంతరకరమైనది ఏమీ లేదు. ఇక్కడి ఆసుపత్రులను గురించి అమానుల్లాఖాన్‌గారు చెబితే వెళ్ళి చూసి, చేద్దాము అన్నాను. అల్ పార్టీ

ఎం.ఎల్.ఏ.స్.తో కమిటీ వేసి చూద్దామని నేను అనలేదు. వారు చూసి కావలసిన సలహా చెబితే ప్రభుత్వానికి అంగీకారమే తప్ప అనంగీకారం ఏమీ లేదు. రూ. 30 వేలు గ్రీన్ కార్డ్ హోల్డర్‌కు, ఇప్పటి వైట్ కార్డ్ హోల్డర్‌కు యిచ్చే ఫెసిలిటీ కొనసాగుతోంది. నాకు తెలిసినంతవరకు తెలుగుదేశం హయాంలో కూడా స్పెషల్ ఎవే గవర్నమెంట్ డబ్బు కాదు, చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ నుండి అనాది నుండి యిస్తున్నారు. ఆ ప్రొసీజర్ యిప్పుడు కూడా కంటిన్యూ అవుతోంది. నిమ్స్, ఉస్మానియా కాకుండా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు హైటెక్ మెషినరీ యింపోర్ట్ చేసుకోవడానికి కస్టమ్స్ డ్యూటీ ఎగ్జమ్షన్ యిప్పిస్తున్న వాటికి, మేజర్ కేసుల విషయంలో పేషెంట్స్‌కు కొంత పర్సెంటేజీ యిప్పిస్తున్నాము. సి.టి. స్కాన్ ఉస్మానియాలో లేని మాట వాస్తవమే. దానికి రూ. 3 కోట్ల పై చిలుకు ఖర్చవుతుంది. క్యాన్సర్ హాస్పిటల్, నిమ్స్‌లో అది వుంది. ఎక్స్‌రే ఎక్విప్‌మెంట్ ప్రతి హాస్పిటల్‌లో పెట్టాము. కమిటీలు వున్న చోట పని చేయిస్తాము. లేని చోట పెడతాము.

శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు (భీమునిపట్నం):- అధ్యక్షా, భీముని పట్నంలోని 16 పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా చేశారు. బిల్డింగ్ కూడా కట్టారు. కాని స్టాఫ్ పేట్రన్ శాంక్షన్ చేయలేదు. సుమారు 40 మంది గత సంవత్సరం
1.10 చనిపోయారు. ఆ స్టాఫ్ పేట్రన్ శాంక్షన్ చేస్తారా? ఫిషర్‌మెన్ ఏరియా వద్ద వైద్య
మ. సౌకర్యం చాలా అధ్వాన్నంగా ఉంది. మొబైల్ వ్యాన్ సదుపాయం కల్పిస్తారా?

శ్రీ కె. రోశయ్య:- హాస్పిటల్ గురించి చూస్తాను. స్టాఫ్ విషయంలో వెంటనే చర్య తీసుకుంటాను. మొబైల్ వ్యాన్స్ 22, 23 వరకూ ఉన్నాయి. ప్రతి నూక్ అండ్ కార్నర్‌కు వెళ్ళేందుకు రోడ్స్ లేవు. కొన్ని వెహికిల్స్ కూడా పని చెయ్యడం లేదు.

శ్రీమతి పి. రత్నకుమారి:- విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్‌లో డాగ్ బైట్‌కు యాంటి రాబీస్ వేక్సిన్ వంటి ముఖ్యమైన మందులు కొరతగా ఉన్నాయి. గత కొన్ని రోజులలోనే విజయవాడలో ఎక్కువగా చనిపోతున్నారు. అటువంటివి బయట కొనుక్కునే అవకాశం లేదు. ఇటువంటి ప్రాణాంతకమైన వాటికి అవసరమైన ప్రాణావసరం మందులు తక్షణమే సప్లయ్ చెయ్యాలి. తెలంగాణాలో నర్సుల కొరత ఉందన్నారు. డైరెక్ట్‌గా ఎవరయినా ముందుకు వస్తే నియామకం చేసుకుంటారా?

శ్రీ కె. రోశయ్య:- నర్సుల, డాక్టర్ల రిక్రూట్‌మెంట్‌కు ప్రొసీజర ఒకటి ఉంది. దాని ప్రకారం వస్తే రిక్రూట్ చేసుకుంటాము. యాంటీ రాబిస్ వేక్సిన్ లేదన్నారు. ఈ రోజే కనుక్కొని మన రాష్ట్రంలో ఉంటే వెంటనే పంపమని చెబుతాను. లేకపోతే బయట నుంచి తెప్పించి ఇచ్చే ప్రయత్నం చేస్తాను.

శ్రీ కె. నూకరాజు (పాయకరావుపేట):- పాయకరావుపేట ఎన్.హెచ్.కి ఆనుకుని మూడు మండలాలు ఉన్నాయి. ఏదయినా యాక్సిడెంట్ జరిగి, మరణాలు సంభవిస్తే, 50, 60 కిలోమీటర్ల దూరం వెడితే కాని పోస్ట్‌మార్టం జరిగే వీలు లేదు. కనుక పోస్ట్‌మార్టం సెంటర్‌ను నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- అది పాలసీ మేటర్. ఎగ్జామిన్ చెయ్యాలి. స్ట్రెయిట్‌గా చెప్పలేను.

సభా కార్యక్రమము

శ్రీ పి. నాగేశ్వరరావు:- సెకెండ్ 304 నోటీసు కాకుండా మూడవది పార్లమెంటు లెక్చరర్స్ మీద వచ్చింది ముందు పూర్తి చేద్దాము. రెండవది రేపటికి వాయిదా వెయ్యండి.

శ్రీ కె. రాంరెడ్డి:- జీరో అవర్‌లో సెకెండ్ 304కి సంబంధించి వివరాలు ఇచ్చారు. ఇప్పుడు నాకు 281 క్రింద నోటీసు ఇచ్చారు. దాని ప్రకారం, ఈ 304 విషయంలో వారికి పబ్లిక్ ఇంటెరెస్ట్ ఉన్నట్లు కనిపించడం లేదు. ఏదో మోటివేషన్‌తో పబ్లిక్ ముందు పెయ్యాలని ఉన్నట్లు కనిపిస్తోంది. నేను ప్రకటన చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ ఇష్యూకి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. టైం అయిపోతుందని అంటే కాదు.

శ్రీ కె. రాంరెడ్డి:- ఇందులో గంటల తరబడి మాట్లాడేదేం లేదు. స్పెసిఫిక్ పాయింట్స్ చెబితే చాలు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అట్లా కాదు. మూడు గంటల వరకూ పడుతుంది. నేనొక సజెషన్ ఇస్తాను. ముందు పార్లమెంటు లెక్చరర్స్‌ది తీసుకుందాము. గంటలో అయిపోతుంది మంత్రిగారిని, ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- టైం చాలదు, నిజమే. ఎజెండాలో బిజినెస్ తెలిసిందే. ఏ అంశానికి ఎట్లా ప్రాధాన్యత ఇవ్వాలన్నది చూడాలి. జీరో అవర్ రెండు నిమిషాలని, గంటన్నర తీసుకున్నారు. నేను పర్సనల్‌గా ఎవరినీ అనడం లేదు. ఒకటి తరువాత ఒకటి వస్తూనే ఉంటుంది. రోజూ అధికారులు వచ్చి, ఇక్కడ బాక్స్‌లో కూర్చోవడం, ఆ ఇష్యూ రాకపోవడం, వారికి అటు ఆఫీస్ పనీ కాకుండా, ఇక్కడ పనీ కాకుండా ఐడిల్‌గా బెటాలియన్ ఆఫ్ ఆఫీసర్స్ వచ్చి కూర్చోవడం మంచిది కాదు. ఇది మనసులో పెట్టుకోవాలి. అంతా కోఆపరేట్ చేస్తే పూర్తవుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారు చెప్పింది నిజమే. ఈ రోజే ఇది పోస్ట్ అయింది కనుక రేపటికి తీసుకోండి. రోశయ్యగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. పార్లమెంట్ లెక్చరర్స్‌ది ఈ రోజు తీసుకుందాము. ఇదయితే గంటలోగా అయిపోతుంది. దానికి కొంత టైం పడు తుంది.

శ్రీ కె. రాంరెడ్డి:- నేను చెప్పాను. డెసిషన్ మీకే వదిలేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- అబ్జార్బ్షన్ ఆఫ్ పార్టటైం లెక్చరర్స్. ముందు డిమాండ్స్ కొన్ని మూవ్ చేసి, పార్ట్ టైం లెక్చెరర్స్‌ది తీసుకుందాము.

1994-95 సంవత్సరమునకు బడ్జెటు - గ్రాంట్ల కొరకు అభ్యర్థన

Sri Kudupudi Prabhakara Rao:- Sir, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs. 83,65,40,000/- under Demand No. VIII - Commercial Taxes Administration."

Sri K. Rami Reddy:- Sir, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs. 169,52,76,000/- under Demand No. V - Revenue and District Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 17,63,13,000/- under Demand No. VI - Stamps and Registration."

"That the Government be granted a sum not exceeding Rs. 79,04,000/- under Demand NO. XXVIII - Relief and Renabilitation."

"That the Government be granted a sum not exceeding Rs. 71,09,23,000/- under Demand No. XXIX - Relief on Account of Natural Calamities."

Sri K. Rosaiah:- Sir, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs. 10,44,26,000/- under Demand No. XLVI - Survey and Statistics."

Sri Gade Venkata Reddy:- Sir, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs. 42,65,25,000/- under Demand No. VII - Excise Administration."

Sri K. Rami Reddy:- With the permission on behalf of Minister fpr Endowments, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs. 4,11,71,000/- under Demand No. XXX - Administration of Religious Endowments.

Mr. Speaker:- All the Demands are moved all the cut motions are deemed to have been moved.

DEMAND NO. V - REVENUE AND DISTRICT ADMINISTRATION - Rs. 169,52,76,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

భూసంస్కరణములు అమలు జరిపి, మిగులు భూములను భూమి లేని వారికి పంచేందుకు ప్రయత్నించని ప్రభుత్వ విధానానికి నిరసనగా;

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

అటవి బంజరు భూములను నిరుపేద ప్రజలకు వారు సాగు చేసుకుంటున్న గిరిజనులకు, వారికి దక్కకుండా చేయుచున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా;

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

భూసంస్కరణలు అమలు జరిపి మిగులు భూములను తేల్చి పంపిణీ చేయుటక్కు శ్రద్ధ తీసుకోవటంలో అలక్ష్యం చూపుతున్న విధానానికి నిరసనగా;

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలో మండల రెవిన్యూ అధికారుల్ల పోస్టులు భర్తీ చేయుమని కోరినను యింత వరకు భర్తీ చేయనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలో విలేజి అసిస్టెంటు ఆఫీసర్ల నియామకాల్లో యస్.సి. కులమునకు చెందిన వారికి అన్యాయం జరిగినదని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

పెనుగొండ మండలము (ప.గో. జిల్లా) దేవగ్రామ పరిధిలోని కోథాలపూరు డ్రైను త్రవ్వి మట్టిలో పూడ్చిన పంటభోదిని తిరిగి స్థలము ఎక్వైర్ చేసి పంట బోదిని కల్పించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

పట్టాదార్ పాస్ పుస్తకాలలో సాగును తెలియజేసే కాలంను యేర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ సేవకులకు కేవలం రూ. 405/-, జీతం యిస్తున్నందున, పెరుగుతున్న ధరల కనుగుణంగా తమకు జీతాలు యివ్వమని అనేక విజ్ఞప్తులు చెసి, ఆందోళనలు చెస్తున్నప్పటికి, వారికి జీతాలు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలో 10-14 జిల్లాలు కరువుతో ఇబ్బంది సాగుతున్న కరువు ప్రకటించి రైతాంగాన్ని, వ్యవసాయ కూలీలను ఆదుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

భూ సంస్కరణలు సుప్రింకోర్టు ఉత్తర్వుననుసరించి సవరణ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలో భూసంస్కరణల చట్టాన్ని అమలు జరిపి భూమిలేని నిరుపేదలకు మిగులు భూములను సక్రమంగా పంపిణీ చేయనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

In protest against the encroachments taking place in the Municipal lands of the State.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

To protest against the back-log of cases pending in the Land-Grabbing court at Hyderabad.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

బలహీనవర్గాల వారికి కేటాయించుచున్న పట్టాలు సక్రమంగా పంపిణీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హిమాయత్‌నగర్ నియోజకవర్గంలో పేదవాళ్ళకు యిండ్లు కట్టించే కార్యక్రమము వెంటనే సత్వరంగా చేయనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హయత్‌నగర్ మండల రంగారెడ్డి జిల్లాలోని కొహెడ గ్రామంలోని ప్రభుత్వం కట్టించిన హరిజనుల ఇండ్లను సంఘ యజమాన్యము వారు తీసుకొని కూలగొట్టినందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులో రోడ్డు మరియు ఫుట్‌పాత్‌లు దురాక్రమణ చేసి కట్టడములు కట్టినా, ఆక్రమించుకొని దుకాణాలు పెట్టిన తొలిగించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా హయత్నగర్ మండలం కొహెడ్ గ్రామంలోని ఉమర్ఖాన్ గూడ స్మశానవాటికకు సంఘి యాజమాన్యం ముండ్ల కంచె వేసి అడ్డంకులు పెట్టినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హయత్నగర్ మండలంలోని కొహెడ్ గ్రామం ఉమర్ఖాన్ గూడ చెరువు మరియు చెరువు కట్టపై ముండ్ల కంచె వేసి ప్రభుత్వ భూమిని సంఘి యాజమాన్యం కబ్జా చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

In protest against the growing number of notary - registration of land-sale transactions in the State and particularly in Old City of Hyderabad.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హయత్నగర్ మండలం అనాజ్పూర్ గ్రామంలో సర్వే నెం. 304లో మిగులు భూములను సంఘి యాజమాన్యం వారు కబ్జా చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

To protest against the inability of the Government to check benami dealings in lands of the State.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హయత్నగర్ మండలం కొహెడ గ్రామంలో హరిజనులు వెనుకబడిన తరగతుల వారిని కోర్టు కేసులతో ఇరికించి బలవంతముగా సంఘి యాజమాన్యం వారు భూములు తీసుకున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హయత్నగర్ మండలం కొహెడ్ గ్రామంలో సంఘి యాజమాన్యం వారు సర్వే నెం. 40 లో 5 ఎకరముల 11 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

In protest against the incidents of land-grabbing in Metropolitan and Suburban areas of the State such as Hyderabad, Visakhapatnam and Vijayawada.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

In protest against the inability of the Government to prevent registration of irregular land-sale and Conveyance-deeds.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

For failing to issue Pass Books in the State.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీకి సంబంధించిన భూమి ప్రభుత్వానికి చెందినది హైకోర్టు తీర్పు చెప్పినప్పటికీ ప్రభుత్వం సదరు భూమిని స్వాధీన పర్చుకోనడంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రములో సర్వేయర్ల కొరత వల్ల భూములు సర్వే సక్రమముగా వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గంలో లావని సర్టిఫికెట్స్ 1993సం. లో యిచ్చి 1994 సంవత్సరము నాటికి కూడ లబ్ధిదారులకు భూమిని స్వాధీనపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలము రామాలుర్ గ్రామ నివాసి. గుర్జల నారాయణ పి.టి. గార్కి కౌలు భూమిని స్వాధీన పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలము నాగిరెడ్డి పల్లిలో సీలింగ్ భూమి ప్రభుత్వము స్వాధీనము చేసుకొని భూమి లేని నిరుపేదలకు పంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలములో 1990 సంవత్సరము గౌరవనీయులైన గవర్నరుగారు పంచిన సర్టిఫికేట్స్, లబ్ధిదారులకు 1994 సం॥ నాటికి కూడ భూమిని స్వాధీన పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలము రామలూర్ గ్రామంలో సర్వే నెం.525 గల దానిలో లావని సర్టిఫికెట్స్ యిచ్చి భూమిని, లబ్ధిదారులకు స్వాధీనపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండలము ఆర్సీగూడెం రైతులకు రైత్వారి పట్టాలు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములో బినామి పేర్ల మీద ఉన్న భూమిని అనగా సీలింగులోకి రాకుండ భూస్వాములు మోసగించి పేద ప్రజలకు దక్కకుండా చేస్తున్నదానికి ప్రభుత్వము ఏ చర్య చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లా కంది గ్రామంలో ఎ 149-20 ఎకరముల భూమిని భూసంస్కరణ చట్టము క్రింద మిగులు భూమి సరెండర్ చేసినప్పటికిని యిట్టి భూములను కొంతమంది

అక్రమణ చేసినారు. అక్రమణదారులకు తొలగించి పేదదారులకు పంపిణీ చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లా గడ్డపోతారం వాయిలాల మొదలగు గ్రామముల భూసంస్కరణముల క్రిందట మిగులు భూములు లభించినవి. ఇంతవరకు పేదవారలకు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించుచున్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లా భూసంస్కరణముల చట్టము క్రిందట మిగులు వేల ఎకరములు భూములు ఎలాంటి జాప్యము చేయ్యకుండ భూస్వాముల ఒత్తుడులకు లొంగకుండ, బయ పడకుండా పేదవారలకు పంపిణీ చేయనందుకు జిల్లా అధికారులకు, ఆదేశాలు ఇవ్వకుండా జాప్యము చేస్తున్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లాలో 20 వేల ఎకరముల భూములు భూసంస్కరణముల చట్టము మిగులు భూముల, పేదలకు లభించవలసినది జిల్లా న్యాయ కోర్టులలో పెండింగ్‌లో వున్నప్పటికిని అటు పెండింగ్ కేసుల పరిష్కారము చేయుటకు ప్రత్యేకంగా పూనుకొనందుకు, మౌనం వహించుటకు కారణం తెల్పనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లా లక్ష్మాపురం సర్వే నెం. 1 నుండి 50 ఎ. 1000 ఎకరముల భూములు సంబంధించిన భూస్వాములు సీలింగు డిక్లరేషన్‌లో చూపించనందుకు యింత వరకు రెవెన్యూ అధికారులు ఏమీ చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లా అన్నారము భూస్వాములు తమ సీలింగ్ డిక్లరేషన్‌లో సర్వే నెం.261 భూములు చూయించనందుకు మరియు అన్యక్రాంతములు చేసినప్పటికని ఇంతవరకు పై వ్యక్తుల పైన చర్యలు తీసుకొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లాలో అయిలపురంలో సర్వే నెం: 119, 121, 208, 156, 165, 177, 180, 182, 183, 185, 186, 198, 208, 211, 218, 219 మొత్తము 1000 ఎకరాల భూములప్పై అనాదిగా పేద గిరిజన బలహీనవర్గాల ఆదీనములో వున్నప్పటికిని ఇంతవరకు ఆర్.ఓ.ఆర్ క్రిందట పట్టాలు మరియు రైతువారి పట్టాలు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా దుండిగల్ శ్రీ మిర్జా సర్దార్ అలీ యొక్క ఇనాము భూములు సర్వే నెం. 600 నుండి 700 ఎ. 327 భూములప్పై ఖదీం కాస్తుకారులు గిరిజనులు పేద వారుల ఆదీనంలో ఉన్నప్పటికిని తెలంగాణా ఇనాము భూముల చట్టము క్రింద ఇంతవరకు రైతువారి పట్టాలు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని గోల్కొండ మండలములోని గుడిమల్కాపూర్ 335/1 సర్వే నెంబర్ గల 3 1/2 ఎకరముల భూమిని హరిజన సేవా సంఘం వార్కి యింతవరకు పట్టాలను పంపిణి చేయనందులకు నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని గోల్కొండా మండలంలోని గుడిమాల్కపూర్ 191 సర్వే నెంబర్ సుమారు రెండు ఎకరముల భూమిని జీమ్‌సింగ్ దేవాలయము స్థలములోని పేద ప్రజలకు యింతవరకు పట్టాలను ఇవ్వనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజకవర్గములోని గోల్కొండ మండలములోని వంద లాది ఎకరాలా మిగులు భూములను పేద ప్రజలకు పట్టాలు పంపిణి చేయనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హయత్‌నగర్ మండలం కోహెడ్ గ్రామంలో తలారి రాజయ్య అను ముదిరాజ్ వ్యక్తి యొక్క సర్వే నెంబరు 378లో 30 గుంటలు సంఘీ యాజమాన్యం వారు కబ్జా చేయటానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

In protest against the non-takeover by the Government of all such land-areas declared and/or determined as 'surplus-land' or 'excessland' in Urban areas of the State.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హయత్‌నగర్ మండలం రంగారెడ్డి జిల్లాలో సంఘీ ఇండస్ట్రీస్ వారు ఇనాక్‌పూర్, కోహెడ్ గ్రామ పంచాయితీల అనుమతి లేకుండానే కార్మాగారాలు నిర్మించి పన్ను ఎగవేస్తున్న అధికారులు యాజమాన్యంపై చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలంలోని కోహెడ్ గ్రామంలో హరిజనులకు బలహీన వర్గాల వారికి ఇచ్చిన ప్రభుత్వ భూములను సంఘీ యాజమాన్యం స్వాధీనం చేసుకున్న అధికారులు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని గోల్కొండా మండలములోని హకీంపేట విలేజ్ సర్వే నెం. 91, 102/1, 104, 109 మరియు 62 నెంబరులు గల ప్రభుత్వము భూమి సుమారు 300 ఎకరముల భూమిని భూఆక్రమణదారులు ఆక్రమించుకొని అమ్ముకొనుచున్నాను, దానిని కావలసిన పేద ప్రజలకు పట్టాలు ఇవ్వనందుకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

ఓటీ వైపు ద్రవ్యోల్బణం తగ్గుచున్న పెరుగుచున్న ధరలను అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

పెరుగుతున్న ధరలను అదుపుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

గణనీయంగా రెవిన్యూ లోటు ఏర్పడుతున్నందున రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రెవిన్యూ మిగులు సాధించడంలో వైఫల్యం చెందినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వాన్ని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభిశంకించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

ప్రణాళికేతర వ్యయం మితిమీరు పెరుగుతున్నందున తత్సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభిశంశించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలో మితిమీరు ఋణభారం పెరుగుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

ఈ నాలుగేళ్ళలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రాష్ట్రోద్యోగుల జీతాలు స్వంతం చెల్లించలేని దివాళా స్థితికి చేర్చినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని మూసీ నదిలో ఆక్రమణదారులు భూముల్ను ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు వేల సంఖ్యలో రోజు, రోజుకు కుక్క గొడుగులాగా పెరుగుదలను ఆప నందులకు మేము నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజకవర్గంలోని 66 ఎకరములు భూమి మిగులు భూమిని బోజగుట్ట గుడిమల్కాపూర్‌లోని గోల్కొండా మండలములో భూఆక్రమణదారులు ఆక్రమించుకొని అమ్ముకొనుచున్నారు కావున ఆక్రమణ జరుగకుండా భూమిని రక్షించ నందులకు యింతవరకు తెలుపనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని గుర్రం చెరువును పూర్తిగా ఆక్రమించుకొని కొంతమంది భూమిని ఆక్రమించుకోని అమ్ముకొనుచున్నారు. వారిని వెంబడె అరికట్టవలయును. పేద ప్రజలకు పట్టాలు ఇవ్వనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని మీరాలన్‌ట్యాంక్ చెఱువులో భూఆక్రమణదారులు మట్టిని నింపి భూఆక్రమణ చేయుచున్నారు. యింతవరకు వారిప్పైన చర్య తీసుకొక పోగా వారి యుద్ధ ప్రాతిపాధకమున ఆక్రమణను ఆపనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని ఫలక్‌నుమా ప్యాలేసు క్రింద వున్న వందలాది ప్రభుత్వ భూమి భూఆక్రమణధారులు ఆక్రమించుకొనుచున్నారు వాటిని పేద ప్రజలకు పట్టాలను యింత వరకు ఇవ్వనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

మాండలి వ్యవస్థను ప్రవేశ పెట్టిన గత ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రెవిన్యూ భవన సముదాయాల నిర్మాణానికి పూనుకుంటే దాన్ని కొనసాగించని ఈ ప్రభుత్వ పాలసీకి నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లాలో భూసంస్కరణ చట్టము క్రింద మిగులు భూములు పంపిణీ చేయుటకు విఫలమైనందుకు నిరసనగా. -

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

ప్రభుత్వానికి గల ఒక హెలికాప్టర్‌కు తోడుగా మరియొక హెలికాప్టరును కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించబడటం ద్వారా ప్రభుత్వం ధనం దుర్వినియోగం జరుగుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాయలసీమ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం తగు చర్యలు గైకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

Regret for not allocating sufficient grants to provide infrastructure like buildings etc., for the remaining mandals.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

కర్షక పరిషత్‌కై ఉద్దేశించిన 650 ఎకరములు యస్.ఆర్.ఐ. పేరుతో ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

ఆంధ్ర మరియు తెలంగాణాలో సర్వే ప్లానులు ఒకే పద్ధతిన నిర్వహించబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

కరీంనగరము జిల్లా అనేక గ్రామాలలో తాటి, ఈత చెట్లకు హక్కుమాలిషను గవర్నమెంటు రకాలు తీసుకొంటున్న అటు ప్రభుత్వము ఇటు పట్టాదారులు సరి అయిన రక్షణ కలిగించకపోగా నష్టపడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

గ్రామాలలో సేత్ సంధి సుంకరులు వేతనాలు నామమాత్రముగా ఇస్తూ సరిపడ పెంచ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హుస్నాబాద్ ఎమ్.ఆర్.ఓ. గారు మిగులు భూముల పంపిణిలో అక్కన్నపేట గౌరవెల్లి, పొట్లపల్లి తదితర గ్రామాలలో డబ్బును ఆశించి అవకతవకలకు పాల్పడి ఎం.ఎల్.ఏ.గారిని కాదని సర్టిఫికేటు పంపించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

ఇందుర్తి గ్రామములోని ప్రభుత్వ భూమిలో తాటి, ఈత చెట్లు వందలాదిగా ఉన్న బాసరు సొసైటీకి అయిదు ఎకరాల పట్టా ఇవ్వకపోగా ఇతరులకు రూల్సుకు భిన్నముగా పట్టాలిచ్చి ప్రభుత్వ భూములలోని చెట్లకు హక్కుమాలిక ఇవ్వలేదనే నెపములో కోర్టులో కెల్లి ఎక్కకుండా స్టే తెచ్చుకొనడానికి అవకాశము కలిగించిన ఎమ్.ఆర్.ఓ., ఆర్.డి.ఓ., జిల్లా కలెక్టరు చర్యలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

హుస్నాబాదు గ్రామములోని కస్తూరిబా కాలనీ నివాస హరిజనులకు కూలి పోయిన ఇండ్ల చోట పక్కా ఇండ్లు మంజూరి అయిన వాటి నిర్మాణమునకు సర్టిఫికేటు ఇవ్వనందు వలన కూలిపోయిన వారి ఇండ్లు మంజూరి కోల్పోయినందుకు ఎమ్.ఆర్.ఓ. చర్యకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రెవెన్యూ సంస్థలో అవినీతి విపరీతముగా పెరిగిపోతున్నందున అరికట్టబడలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

ఎం.ఓ.ఆర్.లు పూర్తిచేసి పాస్ బుక్స్ యివ్వకుండా రైతులను యిబ్బందుల పాల్జేస్తున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

For failing to enhance the ex-gratia payments to active toddy tappers who suffer injury resulting in incapacitation of death in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 169,52,76,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రములో రెవెన్యూ డిపార్టుమెంటులో పనిచేయుచున్న గ్రామసేవకుల జీతము 400/- లకు పెంచుటకు బడ్జెటులో నిధులు కేటాయించనందున ప్రభుత్వమునకు నిరసనగా.

DEMAND NO. VI STAMPS AND REGISTRATION - Rs. 17,63,13,000/-

To reduce the allotment of Rs. 17,63,13,000/- for Stamps and Registration by Rs. 100/-

రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల ఇన్స్పెక్టరు జనరల్‌గా పనిచేయుచున్న శ్రీ కె.గోపాల్ రెడ్డి అనేక అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్నందున అవినీతి నిరోధక శాఖవారు 1987వ సంవత్సరములో ప్రధానమైన ఏ శాఖకు అధిపతిగా నియమించకూడదని నివేదిక సమర్పించి నప్పటికి, అతనిపై ఏ విధమైన చర్య తీసుకోకుండా రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ అధిపతిగా కొనసాగిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,63,13,000/- for Stamps and Registration by Rs. 100/-

రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు స్థాపించమని కోరినను యింతవరకు చర్య తీసి కొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,63,13,000/- for Stamps and Registration by Rs. 100/-

చిన్నకారు, సన్నకారు, హరిజన గిరిజన రైతులకు భూముల క్రయ విక్రయాలలో రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీ తగ్గించబడుట లేనందుకు నిరసనగా.

DEMAND NO. VII - EXCISE ADMINISTRATION - Rs. 42,65,25,000/-

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

గీత కార్మికులు చెట్ల పైనుండి పడి మరణించి వికలాంగులైన వారికి పారితోషికము చెల్లించుట జాప్యం జరుగుచున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

గీత కార్మికులకు చెట్టు పన్ను పెంచి లైసెన్సు ఐదు సంవత్సరాల నుండి సంవత్సరానికి తగ్గించిన దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

సారా నిషేధ ఉద్యమం సందర్భంగా అనేకమంది మహిళలపై అక్రమకేసులు పెట్టించి ఉద్యమానికి తలొగ్గి సారా నిషేధం అమలు జరుపుతూ, వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

ఒకవైపు మహిళలు చేపట్టిన సారా నిషేధ ఉద్యమానికి తలొగ్గి నిషేధాన్ని అమలు జరుపుతూ మరోవైపు ఎమ్.ఎఫ్.ఎమ్. పేరుతో ఫ్రెష్ లిక్కర్ సరఫరాకు అనేక వేల షాపులకు లైసెన్సులు మంజూరు చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For allowing un-social elements a thriving livelihood by openly selling cheap liquors (Intoxicats) in the State.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For not effectively preventing consumption of poisons Liquor resulting in hoock deaths in the state.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For failing to arrest the production of Narcotics like Ganja etc., in the State.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For not implementing prohibition in the State.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

నారాయణఖేడ్‌లో శాసనసభ్యుడు కిష్టారెడ్డికి చెందిన భూములలో అక్రమ గంజాయి సాగు జరుగుతున్నట్లు నిర్ధారణ అయినను ప్రభుత్వం తగు చర్యలు గైకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

సారా నిషేధం ఉద్యమంలో పాల్గొన్న మహిళలపై బనాయించిన అక్రమ కేసులను ప్రభుత్వం ఉపసంహరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

హిందుపూరం - తాడిపత్రి - పిఠాపురం - టెక్కలి - శెట్టివారి పల్లెలలో అక్రమ సారా కల్తీ, మద్యం పట్టివేతలో కాంగ్రెసు నాయకుల ప్రచ్ఛన్న హస్తం ఉందని నిర్ధారణ కాబడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దోషులపై తగు చర్యలు గైకొననందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

మైదుకూరులో కల్తీ మద్యం త్రాగి 31 మంది మరణానికి బాధ్యులైన వారిని శిక్షించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

శాశ్వత, మద్యపాన నిషేధం కోసం సిబ్బందిని నియమించుట కోసం వనరులు కేటాయించనందులకు

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For not checking illicit transporation of arrack from the Karnataka State.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For not effectively implementing the Arrack law.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For not implementing total prohibition.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

కల్లును మద్యనిషేధపు లిస్టు నుండి తీసివేయబడనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

కల్లుగీత వృత్తిని అధునాతనము చేయబడనందుకు ఈ వృత్తిని కుటీర పరిశ్రమలో చేర్చి సరియైన ఆర్థిక సహకారము అందించబడనందువలన నిరుద్యోగ యువకులకు ఉద్యోగ వసతులు కల్పించబడనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

మున్సిపల్ పరిధి మేజర్ గ్రామ పంచాయితీల పరిధి మరియు గ్రామాల లేవల్‌లో సొసైటీలపై తాటి ఈత చెట్ల మీద పన్నులు పెంచినందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

కల్లుగీత వృత్తిలోని ముడి సరుకుల ద్వారా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య నిర్మూలించబడనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

60 సంవత్సరాలు దాటిన గీత కార్మికులకు పెన్షను పద్ధతి ప్రవేశపెట్టబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

కల్లు గీత సొసైటీలకు అయిదు సంవత్సరాలకు లైసెన్సు రినివలైజేషనును ఒక సంవత్సరానికి కుదించబడినందున శాశ్వత లైసెన్సు చేయబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

తాటి, ఈత చెట్లపై నుండి పడి ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు నష్టపరిహారము రూ. 50,000/-, రూ. 25,000/- పెంచబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

కల్లు గీత పారిశ్రామిక ఫేడరేషన్ ఎన్నికలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For not constituting a Toddy Rappers Welfare Fund on the lines of the Government of Kerala.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

We protest against the continuance of unauthorised sachet machines in the State.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

మధ్యపానం నిషేధం అమలు చేస్తామని ఓ వైపు చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం మరో వైపు ఛీప్ లిక్కరు తయారీకి అనుమతులనిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

మధ్యపాన నిషేదం అమలుచేస్తామని ఓ వైపు చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం మరో వైపు క్రొత్తగా బ్రాందీ షాపులు ప్రారంభించడానికి అనుమతులనిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For non-utilisation of the pollution cess levied on Arrack for which it is collected in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

As a protest against the illegal transporation of molasses in the State to other States of India.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

In protest for not constituting a Toddy Tappers Welfare Fund on the lines of the Government of Kerala.

To reduce the allotment of Rs. 42,65,25,000/- for Excise Administration by Rs. 100/-

For not paying incapacitated tappers or those who are the next of him of tappers who have suffered death while tapping within reasonable time.

DEMAND NO. VIII - COMMERCIAL TAXES ADMINISTRATION

Rs. 83,65,40,000/-

To reduce the allotment of Rs. 83,65,40,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

పన్నుల వసూళ్ల తగ్గినా జీరో బిజినెస్లు జరుగుచున్నా పట్టించుకోనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 83,65,40,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

For implementing a Multi Point Turn-over Tax in the State resulting in a unbearable rise in prices.

To reduce the allotment of Rs. 83,65,40,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

For issuing stays of tax under various Legislations for which the power of stay has not been envisaged by certain authorities under the act.

To reduce the allotment of Rs. 83,65,40,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

సైకిలుపై పన్ను విధించినందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 83,65,40,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

కోడి మాంసంపై పన్ను విధించినందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 83,65,40,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

గోధుమ పిండిపై పన్ను విధించినందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 83,65,40,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

టర్నోవరు, మల్టీపుల్ టాక్స్ పెంచి తద్వారా నిత్యావసర ధరలు పెంపుకు అస్కారమిచ్చినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,65,40,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

We express our regret for huge amounts of arrears for States exchequer are uncovered, they are like entertainment tax and sales tax.

To reduce the allotment of Rs. 83,65,40,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

టర్నోవర్ టాక్సు విధించినందుకు, పెంచబడినందుకు నిరసనగా;

<u>DEMAND NO. XXVIII - RELIEF AND REHABILITATION - Rs.79,04,000/-</u>

To reduce the allotment of Rs. 79,04,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

For not providing infrastructure to the rehabilitated village of Srisailam project in Alampur Constituency.

To reduce the allotment of Rs. 79,04,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

నెల్లూరు జిల్లాలో తుఫాన్ సహాయ కార్యక్రమాలు అమలులో టెండర్లు నామినేషను పద్ధతిపై కేటాయించి కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం కావించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 79,04,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

కోస్తా తుఫాను పునర్నిర్మాణ పథకం అమలులో టెండర్లు నామినేషను పద్ధతిపై కేటాయించి కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కావించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 79,04,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా మురుగు కాలువల పూడ్చివేత పనులలో టెండర్లు నామినేషను పద్ధతిపై కేటాయించి కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం కావించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 79,04,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

సింగూరు ప్రాజెక్టు ముంపుకు గురయిన భూముల నష్ట పరిహారం చెల్లింపులో జరిగిన అక్రమాలపై కమీషనర్ ల్యాండు రెవిన్యూ ఇచ్చిన నివేదికలను శాసనసభలో ప్రవేశ పెట్టనందుకు దోషులపై చర్యలు గైకొననందుకు నిరసనగా.

DEMAND NO. XXIX - RELIEF ON ACCOUNT OF NATURAL CALAMITIES

Rs. 71,09,23,000/-

To reduce the allotment of Rs. 71,09,23,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

కరువు సహాయక చర్యలను చేపట్టి రాష్ట్రంలో 10 జిల్లాలో గల ప్రజలను ఆదుకోవటంలో విఫలమైన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 71,09,23,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

In protest for not declaring the district of Vijayanagaram as affected by drought.

To reduce the allotment of Rs. 71,09,23,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

For not taking relief measures to the people who have been affected by flash floods during the month of October, 1992, in Alampur Constituency.

DEMAND NO. XXX - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS - 4,11,71,000/-

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

పాలకొల్లు మండలము చింతపర్రు పంచాయితీ అనర్హుడైన రామమూర్తి రాజును టెంపుల్స్ ట్రస్టు బోర్డు చైర్మన్‌గా నామినేట్ చేయడంపై ఎంక్వైరీ చేసి చర్య తీసికోమని కోరినను యింతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

Protesting the Currupt practices that have been allowed to creep into the Administration of Religious Endowments in Andhra Pradesh.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గములోని దేవాదాయ భూములను భూమి కలిగి ఉన్న భూస్వాములు అనుభవిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలము, కొంగర రావిర్యాల గ్రామంలో దేవాదాయ భూములు అక్రమంగా స్టోన్ కట్టింగ్ చేస్తూ తరలిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజకవర్గములోని కార్వాన్‌లోని అన్నపూర్ణ దేవాలయము తుల్జాభవాని మందిరములోని రెండు ఎకరముల స్థలములో తిరుమల తిరుపతి దేవస్థానము మరియు హుడ ద్వారా కళ్యాణ మండపము యింతవరకు నిర్మించబడనందులకు నిరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజకవర్గంలోని ఉప్పుగుట్ట, నబిరాజనగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయం పునర్ నిర్మాణము పనిని యింతవరకు చేపట్టనందులకు మరియు ముఖ్యమంత్రి కామన్‌గుడ్ ఫండు విడుదల చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

హైదరాబాదులోని యాకుత్‌పూరా నియోజకవర్గములోని రైన్ బజార్ కాలనీలోని అమ్మవారి దేవాలయాన్ని పున:నిర్మాణము చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజకవర్గములోని జెక్‌పురి మైసమ్మ దేవాలయ పున:నిర్మాణానికి ముఖ్యమంత్రి కామన్ గుడ్ ఫండ్‌ను యింతవరకు మంజూరు చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

For not Constructing temples in the rehabilitated villages of Srisailam project in Alampur Constituency.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

హైదరాబాదులోని చెన్నకేశవ స్వామి భూమిని కొంతమంది భూఆక్రమణదారులు ఆక్రమించుకొని అమ్ముకొనుచున్నారు. వాటిని వెంబడే అరికట్టనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 4,11,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

విశాఖ జిల్లా మాడుగుల నియోజకవర్గములో మాడుగుల దేవరాపల్లి గ్రామములలో తిరుమల తిరుపతి దేవస్థానము కళ్యాణమండపములకు 50 వేలు రూపాయలు మేచింగ్ గ్రాంటు చెల్లించినను ఇప్పటివరకును మంజూరి చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XLVI - SURVEY AND STATISTICS - Rs. 10,44,26,000/-

To reduce the allotment of Rs. 10,44,26,000/- for Survey and Statistics by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహీమ్‌పటన్ నియోజకవర్గంలో పేదలకు పట్టా సర్టిఫికేట్స్ ఇచ్చి భూమి సర్వే చేయనందుకు నిరుపేదలైన లబ్ధిదారులకు భూమి స్వాధీనం చేయనందుకు నిరసనగా.

రూలు-304 క్రింద సభ దృష్టికి తీసుకొనివచ్చిన విషయం: కళాశాలల్లో పార్ట్ టైం లెక్చరర్లను విలీనం చేయడం గూర్చి.

1·20 మ· శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ళ):- అధ్యక్షా, జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో ఉన్నత విద్యారంగంలో అనేక అంశాలను బోధించే కళాశాల ఉపాధ్యాయుల నియామకాలలో విపరీతమైన జాప్యం జరుగుతున్న సందర్భంగా ఈ నోటీసు ఇవ్వడం జరిగింది. అనేక సంవత్సరాల నుంచి జూనియర్, డిగ్రీ కళాశాలల్లో వివిధ అంశాలను బోధిస్తున్న పార్ట్‌టైం లెక్చరర్లను ఇంతవరకూ కూడా వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయకుండా ఉన్న విషయం మనకు తెలిసినదే. ఉన్నత విద్యారంగంలో విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దే అధ్యాపకులు గనులలోనూ ఇతర ఫ్యాక్టరీలలో రోజు వారి వేతనం మీద పని చేసే తాత్కాలిక ఉద్యోగుల మాదిరిగా ఈ రోజు రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్నారు. సుమారు 570 మంది నియామకం గురించి జాప్యం జరుగుతున్నది. శాసనసభలో ఈనాడు 304 నిబంధన క్రింద చర్చకు వచ్చింది. 6.3.94న పార్ట్‌టైం లెక్చరర్ల లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ కోసం కాలేజ్ సర్వీస్ కమీషన్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 271 ప్రకారం 106 జూనియర్ లెక్చరర్లకు, 110 లెక్చరర్ పోస్టులకు ప్రకటించడం జరిగింది. ఈ నోటిఫికేషన్ జారీ చేసిన తరువాత కొత్త నియమ నిబంధనలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ మంత్రిగారు రంగారావుగారు కూడా శాసనసభలో ఈ కళాశాలల్లో పని చేస్తున్న వారిని పార్ట్ టైం లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయడానికి ఒక ప్రకటన కూడా చేశారు. తరువాత 6.3.94న లెక్చరర్ల నియామకం గురించి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. జూనియర్ మరియు డిగ్రీ కాలేజీల్లో సుమారుగా 570 మంది పార్ట్‌టైం లెక్చరర్లుగా పనిచేస్తున్నారు. వీరిలో కనీసం 5 సంవత్సరాల కనీస సర్వీసు కాగా మరి కొంత మంది 12 సంవత్సరాల గరిష్ఠ సర్వీసు కలిగి ఉన్నారు. సుమారు 570 మంది ఈ యొక్క జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులు ఎన్నో ఆశలు వారి రెగ్యులరైజేషన్ కోసం పెట్టుకుని ఉన్నారు. ఈ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో ఎన్నో అంశాలను బోధిస్తూ ఉన్నత విద్యారంగంలో తమ సేవలను అందిస్తున్నారు. వాళ్ళ భవిష్యత్తు అంధకారంలో ఉన్న పరిస్థితి. గతంలో కూడా జి.ఓ.ఎం.ఎస్.నెం.278, 30.7.1991, జీ.ఓ.ఎం.ఎస్. నెం.45 తేది 25.2.93న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. జూనియర్

లెక్చరర్ల పోస్టులు మొత్తం 216 ఖాళీలను మాత్రం నోటిఫికేషన్ చేస్తూ వచ్చిన సందర్భంగా మిగిలిన 350 మంది కళాశాలల్లో పని చేస్తున్న వారు తీవ్రమయిన ఆందోళనతో ఉన్నారు.

12.3.94న రంగారావుగారు ఇదే అసెంబ్లీలో 700 లెక్చరర్ల పోస్టులు 908 జూనియర్ లెక్చరర్ల పోస్టులు మొత్తం 1608 ఖాళీలున్నట్లు ప్రకటించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక మీద నియామకాలను చేపడుతుందని ఈ శాసనసభ లోనే మంత్రిగారు ప్రకటించారు. దీని ప్రకారంగా జూనియర్ కళాశాల, డిగ్రీకళాశాలల్లో 567 పార్ట్‌టైం లెక్చరర్లు మాత్రమే పని చేస్తున్నారు. కనీస సర్వీసు 5 సంవత్సరాలు కాగా 12 సంవత్సరాల గరిష్ట సర్వీసును కలిగి ఉన్నారు. అందరూ కూడా ఏజ్ లిమిట్ దాటి 34 సంవత్సరాలు దాటి ఉన్నారు. మొత్తం 1608 ఖాళీలను ప్రకటించి నియమించడం జరుగుతుందని చెప్పి ఈ రోజు కేవలం 216 ఖాళీలను మాత్రమే నోటిఫికేషన్ చేయడం జరిగింది. మంత్రిగారు విశాల దృక్పథంతో ఉన్నత విద్యారంగంలో ఉన్న విద్యార్థుల భవిష్యత్తు కోసం వారిని తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులను నియమించడం కోసం గతంలో గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు, జనార్ధనరెడ్డిగారు వెనుకంజ వేయమని చెప్పారు.

(శ్రీ మహమ్మద్ రజాబ్ అలీగారు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

క్లియర్ వేకెంట్ పోస్టులలో పని చేస్తున్న వారు పార్ట్‌టైం లెక్చరర్లు ఉన్నారు. కళాశాల అధ్యాపకులు బోధనా సిబ్బంది సెలవుపై వెళ్లడం మూలంగా ఏర్పడిన కొన్ని యాధృచ్ఛిక ఖాళీలను భర్తీ చేయడానికి పార్ట్‌టైం లెక్చరర్లను నియమించడం జరుగుతుందని చెప్పడం వాస్తవం కాదు. నేను ఎడ్యుకేషన్ మినిష్టరుగా ఉన్న కాలంలో రామారావుగారి నాయకత్వంలో పార్ట్‌టైం లెక్చరర్‌కు రు. 10 లు ఉన్న పరిస్థితిలో రు. 20 లు చేశాము. వారిని రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నం చేశాము. కాలేజ్ సర్వీస్ కమీషనర్‌ను పెట్టాము. 2/94 యాక్ట్ 25.11.93 నుండి అమలులోకి తీసుకురావడం జరిగింది. కాని జీ.ఓ.ఎం.ఎస్.నెం. 271ను 27.11.1993న జీ.ఓ.ఎం.ఎస్.నెం. 45, 25.2.93న విడుదల చేసి తాత్కాలికంగా పని చేస్తున్న ఉద్యోగ సోదరులను రెగ్యులరైజ్ చేయడానికి నిర్దేశించగా నోటిఫికేషన్ 6.3.94న విడుదల చేసి 216 మందిని మాత్రమే లిమిటెడ్ రిక్రూట్ మెంట్ చేయమంటే ఎలా? మిగిలిన 570 మంది పార్ట్‌టైం లెక్చరర్లుగా పని చేస్తున్న వారికి కూడా రక్షణ ఇవ్వాలని వారిని కూడా రెగ్యులరైజ్ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సర్. పార్ట్‌టైం లెక్చరర్ల సమస్య మళ్లీ చర్చకు వస్తుందని నేను ఊహించలేదు. కాని దురదృష్టవశాత్తు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ నుంచే వెనుకకు పోయే పరిస్థితి వల్ల మళ్లీ చర్చించవలసిన పరిస్థితి వచ్చింది. ఏది

ఏమయినా మీ ద్వారా మంత్రిగారిని కోరేది గతాన్ని ఒక్కసారి ఏ పరిస్థితులో, పార్ట్‌టైం లెక్చరర్ల విషయం వచ్చింది ఒక అంగీకారానికి వచ్చారో గుర్తు చేయదలచుకున్నాను. 6, 7 సంవత్సరాల నుంచి బాండెడ్ లేబర్‌గా పని చేస్తున్నారు. 34 సంవత్సరాల వయసు దాటిన వారు ఎయిడెడ్ రిక్రూట్‌మెంట్ వస్తే సమస్య లేదు. జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చాలా చాలా చర్చించిన తరువాతనే ఒక నిర్ణయానికి వచ్చాము. వాళ్ళను రిక్రూట్ చేయాలనే ఆలోచనలో జి.ఓ.ల ద్వారా వారు రిప్లయి ఇచ్చారు. కాని ఆచరణకు వచ్చేసరికి దాని లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ పేరుతో 106 జూనియర్ లెక్చరర్లకు, 110 డిగ్రీ కాలేజి లెక్చరర్లకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. నోటిఫికేషన్‌ను చట్టం ద్వారా అమలు
12-20 ము. జరపవలయునా, అమలుజరపకూడదా అనే ఆలోచన వున్నట్లు వారు ఇచ్చిన రిప్లయిలో చివరి భాగంలో చూస్తున్నాం. ప్రస్తుతం ఈ చట్టం అమలులో వుండగా లిమిటెడ్ రిక్రూట్‌మెంట్‌ను చేపట్టవచ్చునా అనే విషయం పరిశీలనలో వున్నది, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని చెప్పారు. మొన్ననే మంత్రివర్యులు రంగారావుగారు ఒక ప్రశ్నకు ఆన్సర్ చేస్తూ 908 జూనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా వున్నాయని చెప్పారు. అలాగే 700 లెక్చరర్ పోస్టులు ఖాళీగా వున్నాయని చెప్పారు. మొత్తం 1608 పోస్టులు ఖాళీగా వున్నాయి. లిమిటెడ్ దానికి నోటిఫికేషన్ ఇచ్చారు. చట్టం అడ్డు అంటున్నారు. నేను మంత్రిగారిని అడగదలచుకున్నాను. వారు చెప్పిన దాని ప్రకారం 25-11-93వ తేది నుంచి ఈ చట్టం అమలులోకి వచ్చింది. 27-11-93న లిమిటెడ్ రిక్రూట్‌మెంట్‌కు ఆదేశాలు జారీ చేశారు. అంటే 25వ తేది తరువాత జారి చేసిన ఈ జి.ఓ. చట్టం పరిధిలోకి రాదు. గతంలో పని చేస్తున్న వాళ్ళను తీసి వేయమని, వాళ్ళకు అన్యాయం చేయమని, పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌ను రెగ్యులర్జైజ్ చేస్తామని గతంలో మంత్రివర్యులు రోశయ్యగారు ప్రామిస్ చేశారు. రెగ్యులర్జైజ్ చేస్తాము, వాళ్ళ జీవితాలను బాగు చేస్తామని ఆనాడు ముఖ్యమంత్రిగారు రంగారావుగారు చెప్పారు. మేమంతా కలిసి పెద్ద, పెద్ద ఆందోళనలు జరిపాము. దాని తరువాత సభలో ఒక డెసిషన్ ఇచ్చారు. దానిని మనం గౌరవించాలి. చట్టం రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ చేసే పరిస్థితి లేదు. ప్రాస్పెక్టివ్‌గానే చేయాలి. 27వ తారీఖున జి.ఓ. ఇచ్చారు. 25వ తారీఖు నుంచి చట్టం అమలులోకి వచ్చినా నేను అనేది ఏమిటంటే మన దగ్గర 1608 ఖాళీలు వున్నాయి. ఇక్కడ పార్ట్ టైమ్ లెక్చరర్స్ అంతా కలసి 567 మంది వున్నారు. అందుకని రంగారావుగారు వారికి న్యాయం చేయవచ్చు. తద్వారా మంచి పేరు సంపాదించవచ్చు. వారు నా స్నేహితులు కూడా. మంత్రిగారు కమిట్‌మెంట్ అయితే సాధారణంగా వెనక్కు పోరు. పార్ట్‌టైమ్ లెక్చరర్స్ విషయంలో కమిట్‌మెంట్ అమలుజరపడం కోసం మమ్మల్లను కూడా చాలా సార్లు పిలిచి మాట్లాడారు. రంగారావుగారు విశాల భావాలతో ఆలోచించి మరల, మరల ఆందోళనలు కొనసాగకుండా నిర్ణయం చేయాలి. ఎన్నికలు వస్తూ వున్నవి. టెంట్‌లు వేసుకుని దీక్షలు చేస్తున్న వారినందరిని మేము లేపుతాము. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మంచి నిర్ణయాలు చేయాలి. అధ్యాపకులకు న్యాయం చేయాలి. చట్టం ఏ రకంగాను మనకు అడ్డురాదు. ప్రొహిబిషన్ విషయం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, రాష్ట్రంలో ఈ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ తాలుకూ సమస్య గత 12 సంవత్సరాల నుంచి వున్నది. ఈ రోజు వరకు 567 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్స్ పని చేస్తున్నారు. గౌరవ మంత్రివర్యులు ఈ శాసనసభలో 12-3-94న కాటగారికల్‌గా 903 జూనియర్ లెక్చరర్స్, 705 లెక్చరర్ పోస్టులు మొత్తం 1608 పోస్టులు ఈనాటి వరకు వున్న ఖాళీలని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ 567 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌ను రెగ్యులర్ చేయమని నేను అనేక పర్యాయాలు అడిగినప్పుడు ఈ శాసనసభలో 21.3.1991 నాడు ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్స్ ఇచ్చారు. ఎస్యూరెన్స్‌ను ఆధారం చేసుకుని ప్రభుత్వం జి.ఓ.నెం.278 మరియు 302ను ఇష్యూ చేసింది. 567 మంది ఇప్పుడు పని చేస్తున్నారు. 1600 పై చిలుకు ఖాళీలు వున్నవి. ఈ 567 మంది సుమారు 5 సంవత్సరాలు, 6 సంవత్సరాలు, 8 సంవత్సరాలు, 10 సంవత్సరాలు టీచింగ్‌లో అనుభవం వున్న వాళ్ళు. కాబట్టి వీళ్ళను తీసుకోవడంలో అభ్యంతరం ఏమిటి? ఎలాగు క్రొత్తగా రిక్రూట్‌మెంట్ చేసుకుంటారు. ఈ 567 పోస్టులను పోను మిగతా ఖాళీలకు రిక్రూట్‌మెంట్ చేసుకోండి. ఇది మొదటిసారి అని వారు భావిస్తున్నారేమో. అలాంటిదేమీ లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం 1979-1981వ సంవత్సరాలలో రెండు మాసాలు టెంపరరీగా పని చేసిన లెక్చరర్స్‌ను కూడా పర్మనెంట్ చేశారు. ఎలాంటి టెస్ట్‌లు లేకుండా జి.ఓ. నెంబర్లు 409, 413, 122,557 ద్వారా పర్మనెంట్ చేశారు. ఇలా నియమించిన లెక్చరర్స్‌ను చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ జి.ఓ.ల ద్వారా పర్మనెంట్‌గా రిక్రూట్ చేశారు. ఎ.పి.పి.ఎస్.సి.తో సంబంధం లేకుండా చేశారు. అంటే ఈ ప్రభుత్వంలో ఇంతకు ముందు కూడా కొన్ని జి.ఓ.లు, ఆదేశాలు వున్నాయని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. ఇందులో 34 సంవత్సరాల వయస్సు దాటిన వాళ్ళు చాలా మంది వున్నారు. ఇప్పుడు నాగేశ్వరరావుగారు కూడా చెప్పారు. మొన్న మనం లెజిస్లేషన్ పాస్ చేసుకున్న దాని ప్రకారం యాక్ట్‌కు దీనికి సంబంధాలు వున్నాయి కాబట్టి మేము ఆలోచిస్తున్నాం అని మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. 25-11-93 నుంచి ఇది ప్రాస్పెక్టివ్‌గా మనకు వస్తుంది అని మనం ఈ లెజిస్లేషను పాస్ చేశాం. ప్రాస్పెక్టివ్ అయినా సరే ఈ లెజిస్లేషన్ క్రింద వచ్చేటప్పుడు ఏ విధంగా 27-11-93న లిమిటెడ్ రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ ఇచ్చారు? ఒకవేళ యాక్ట్ క్రింద వచ్చిందని అనుకుంటే ఈ నోటిఫికేషన్ ఇల్లీగల్ అవుతుంది. ఈ ప్రభుత్వం తాలూకు ఉద్దేశ్యం ఏమిటి? లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ ఎందుకు ఇచ్చారంటే ఇది యాక్ట్ పర్వ్యూ లోనికి రాదు. కాబట్టి లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ ఇచ్చారు. 267 మందికి లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ పోస్టులు అని ఇచ్చారు. కాబట్టి 1994వ సంవత్సరం వరకు ఖాళీలు ఈ శాసనసభలో ప్రకటించి లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ 1991వ సంవత్సరం ఖాళీలు ప్రకటించారు. 226 ఖాళీలు జోనల్ వైజ్ ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ ఇవన్నీ తీసుకుంటే 150 మందికి తప్ప ఇక ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ చేయలేదు. ప్రభుత్వం 567 మందికిగాను 150 మందికే రిక్రూట్‌మెంట్ ఇవ్వగలిగితే మిగతా వాళ్ళ తాలూకు పరిస్థితి ఏమిటి? 302 జి.ఓ. ప్రకారం ప్రయివేట్ కాలేజీలలో నోటిఫికేషన్ జారీ చేశారు కానీ ఇంతవరకు పోస్టింగ్స్ యివ్వలేదు. బ్యాక్‌లాగ్ ప్రయివేట్ కాలేజీల విషయంలో

రూలు-304 క్రింద సభ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం : కళాశాలల్లో పార్ట్‌టైం లెక్చరర్లను విలీనం చేయడం గూర్చి.

ప్రస్తుత్ జి.ఓ.ఎం.ఎస్. 278 ప్రకారం సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం డైరెక్టర్‌గారి ప్రొసీడింగ్స్ ప్రకారం లాస్ట్ వర్కింగ్‌డే అంటే ఇది సాధ్యం అవుతుందా? రెగ్యులర్ లెక్చరర్స్‌ని నేను అనుకుంటే స్కూల్ రీ ఓపెన్ నాడు వెళ్ళి సంతకం పెడతాను. స్కూల్ క్లోజింగ్ నాడు సంతకం వుంటుంది. పార్ట్‌టైమ్ లెక్చరర్స్ ఎప్పుడు అవసరం వుంటుందో అప్పుడు ప్రిన్సిపాల్‌గారిని వేసుకోవాలని చెప్పారు. స్కూల్ రీ ఓపెన్ నాడు, క్లోజింగ్ నాడు సంతకం వుండాలి అంటే అది సాధ్యం అయ్యేది కాదు. సిలబస్ అయిపోతుంది. డబ్బులు ఎక్కువ అయిపోతాయని సంపిస్తున్నారు. కాబట్టి ఆ రెండు తేదీలకు ఇది అప్లయ్ కావాలంటే సాధ్యం అయ్యే పని కాదు. కాబట్టి ఇవన్నీ ప్రక్కకు పెట్టండి. నేను మనవి చేసేది ఏమిటంటే 1600 పై చిలుకు ఖాళీలు వున్నాయి. పని చేస్తున్న పార్ట్‌టైమ్ లెక్చరర్స్ 567 మంది వున్నారు. వీళ్ళందరిని కూడా ప్రభుత్వం ఒక విధానంతో రిక్రూట్ చేసింది. కాబట్టి ఈ సాధ్యా, సాధ్యాలన్నీ ప్రక్కకు పెట్టి ఈ రోజు మనకు వున్న 1600 ఖాళీలలో 567 ఖాళీలను యథాతథంగా భర్తీ చేయండి. దీని వలన నష్టం లేదు. ఎడ్యుకేషన్‌లో ఎఫిషియెన్సీ పెరుగుతుంది. 12 సంవత్సరాల నుంచి టీచింగ్‌లో అనుభవం వుండి ఈ రోజు 30 సంవత్సరాల వయస్సు అయిపోయిందని వారిని రోడ్డు మీద వేయడం అనేది మంచిది కాదు. మంత్రివర్యులు న్యాయబద్ధంగా ఆలోచించాలి. కామన్ జస్టిస్‌తో చూడాలి. కామన్

1-40 జస్టిస్, నేచరల్ జస్టిస్ చేయాలంటే, చట్టాలన్నింటిని ప్రక్కన పెట్టండి. ఏ ప్రభుత్వం

మ. కాని, ఏ కోర్టు కాని అడ్డుపడదు. మీరు 567 మందిని రెగ్యులరైజ్ చేయండి. భవిష్యత్తులో మీరు రూపొందించిన చట్టాన్ని అమలుపరుస్తూ, పార్ట్‌టైం లెక్చరర్ల విధానానికి స్వస్తి చెప్పండి. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీకు తెలుసు మహిళా ఉద్యోగులు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఇటువంటి లీగల్ అబ్జెక్షన్స్ వచ్చాయి. ఆ రోజున రంగారావుగారు మంత్రిగా ఉన్నారు. మీరు అప్పుడు ఊరేగింపులో కూడ పాల్గొన్నారు. సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తే ఈ రిక్రూట్‌మెంట్ జరగదు కాబట్టి, నేషర్లన్నీ ప్రక్కనపెట్టి, చెన్నారెడ్డిగారు వీరందర్ని రెగ్యులరైజ్ చేశారు. ఈ రావణకాష్టానికి, ఈ సమస్యకు ఇంతటితో ఫుల్‌స్టాప్ పెట్టండి. భవిష్యత్తులో ఇటువంటి విధానానికి స్వస్తి చెప్పండి. గంటకు 20 రూ.లు ఇచ్చే విధానానికి మీరు స్వస్తి పలికి ఇప్పుడు తెచ్చిన చట్టం ప్రకారం రిక్రూట్‌మెంట్ చేయండి. 567 మందిని రెగ్యులరైజ్ చేయండి. ప్రభుత్వానికి కూడ మంచి పేరు ప్రతిష్టలు వస్తాయి. వారిలో ఎఫిషెన్సీ కూడ బాగుంటుంది అని చెప్పి మీ ద్వారా మంత్రివర్యులకు మనవిచేస్తున్నాను. గంటకు 20 రూ.లు తెచ్చుకొనే జీతగాళ్ళు ఈ రోజు ఇక్కడ టెంట్ వేసుకొని ఉన్నారంటే, వారి బాధలను అర్థం చేసుకోండి. న్యాయాన్యాయాలను పరిశీలించండి. మీకు అన్ని విషయాలు తెలుసు కనుక, సూ-మోటోగా నేను రెగ్యులరైజ్ చేస్తున్నానని చెప్పి, ఒక మంచి ప్రకటన చేయండి అని చెప్పి మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. ఈ విషయంపై మాట్లాడేందుకు ఎక్కువ కాలం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ (అచంట) :- స్పీకర్ సార్ ..... ఈ సమస్య చాలా ఆందోళన కలిగించే సమస్య. 1987వ సం॥ నుండి ఈ పార్ట్‌టైమ్ లెక్చరర్లు పనిచేస్తున్నారు.

వీరిలో ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సి. వర్గాల వారు కూడ ఉన్నారు. వీరి అందరికీ ఎం.ఫిల్., పి.హెచ్.డి.లాంటి ఎలిజిబుల్ క్వాలిఫికేషన్లు ఉన్నాయి. పది సంవత్సరాల టీచింగ్ అనుభవం ఉంది. వయోపరిమితి దాటిపోవడం వల్ల ఇతర ఉద్యోగాలకు అవకాశం పోగొట్టుకొన్నారు. చాలా మందికి పెళ్ళిళ్ళు కూడ అయ్యాయి. ఈ పార్ట్‌టైం లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయకపోతే, చాల మంది ప్రాణాలు పోయే అవకాశం ఉంది. ఈ విషయం మంత్రిగారికి కూడ తెలుసు. మీ నిబంధనల మేరకు వారందరికీ 10 సంవత్సరాల టీచింగ్ అనుభవం ఉంది కాబట్టి, వారందర్నీ రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది.

ఇక రెండవది, 1991వ సంవత్సరంలో ఉన్న ఖాళీలను బట్టి రిక్రూట్‌మెంట్‌కు మీరు నోటిఫై చేశారు. దాని ప్రకారం 267 పోస్టులున్నాయి. కాని 1994వ సంవత్సరంలో వచ్చిన ఖాళీలను, మా లెక్కల ప్రకారం చూసినట్లయితే, 3000 పోస్టుల దాకా ఖాళీగా ఉన్నాయి. కాని మన రాష్ట్రంలో 600 మంది పార్ట్-టైమ్ లెక్చరర్లుగా పనిచేస్తున్నారని గవర్నమెంట్ చెప్పుతున్నది. ఈ 600 పోస్టులు కూడా శాంక్షన్డ్ పోస్టులే. లీవ్-వేకెన్సీస్ కావు. ప్రయివేట్-ఎయిడెడ్ డిగ్రీ, జూనియర్ కాలేజీలు, గవర్నమెంట్ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో 600 ఖాళీలు ఉన్నాయి. కాబట్టి వాటిని ఫిల్-అప్ చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, లెక్చరర్లకు అన్యాయం జరగకుండా, కనీసం వారికి రక్షణ కల్పించాలనే ఉద్దేశం ఉంటే, 94వ సంవత్సరంలో ఏర్పడిన ఖాళీలను మీరు భర్తీ చేసినట్లయితే ఈ మొత్తం 600 మంది అబ్జార్బ్ అయ్యే అవకాశం ఉంది. ఇందాక మంత్రిగారు చెప్పారు - యాక్ట్ పెట్టాం కాబట్టి అప్పుడు అవుతుందని. కాని యాక్ట్ పెట్టిన తరువాత పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు 267 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. కాబట్టి మరొకసారి మంత్రిగారు, ఆలోచించి, ఈ లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ వల్ల పార్ట్-టైమ్ లెక్చరర్లకు అన్యాయం జరుగుతుంది కాబట్టి, జి.ఓ.లను ఉపసంహరించుకొని, 600 మంది పార్ట్-టైమ్ లెక్చరర్లను అబ్జార్బ్ చేయడానికి, ఈ సమస్య ఈ హౌస్‌లోనే పరిష్కారం కావడానికి మంత్రిగారు చెప్పాలండి. ఏదో కప్పలతడక సమాధానం చెప్పకుండా, ముఖ్యమంత్రిగారు లేరని చెప్పకుండా, శాశ్వతంగా ఈ సమస్య ఇక్కడితో ముగిసిపోయే విధంగా 600 మంది పార్ట్-టైమ్ లెక్చరర్లను అబ్జార్బ్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. నాలుగేళ్ళ నుండి ఈ సమస్య అసెంబ్లీలో ప్రస్తావన వస్తున్నప్పటికీ, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, అసమర్థత వల్ల ఇప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు. కాబట్టి ఇప్పటికైనా ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టి, 600 మందిని అబ్జార్బ్ చేయండి, వాళ్ళ కుటుంబాలను ఆదుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

شری سید سجاد (آصف نگر) :- پارٹ ٹائم لکچررس جو ایک مہینہ سے کیمپ ڈال کر بیٹھے ہوئے ہیں۔ ہمارے ایجوکیشن منسٹر صاحب کو توفیق نہیں ہوتی کہ ان غریب لوگوں کے پاس جاکر بات چیت کریں۔ انکے مسائل کو حل کرنے کیلئے سنجیدگی سے غور کریں۔

مسٹر چیرمن :- آپ تقریر نہ کریں بلکہ آپکا مقصد کیا ہے کہیں۔

شری سید سجاد :- آپ کے ذریعہ میں منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں۔ منسٹر صاحب [illegible] ہیں۔ ان کی [illegible]
اس کا نمبر ۲۷۸ بتاریخ ۳۰-۷-۱۹۹۱ء۔ دوسرا جی او نمبر ۴۸۸ بتاریخ ۲۵-۱-۱۹۹۲ء اور تیسرا جی او [illegible] بتاریخ
۲۷-۱۱-۱۹۹۳ء سلسلہ نشان ۳ کے تحت کالج سروس کمیشن والے ایک [illegible] تقررات [illegible] اخبار میں اشتہار
۱۲ مارچ ۱۹۹۴ء کو جاری کیا گیا ہے اور اس کے تحت ایسے لوگ جو [illegible] ۹۰-۱۹۹۱ [illegible] اندر جو لکچرر [illegible]
ہیں وہی لوگ درخواست دینے کے قابل ہیں۔ اخبارات میں جو کہا گیا ہے وہ بالکل غلط ہے [illegible] پارٹ ٹائم لکچرر میں
ہیں کیونکہ کالج کے [illegible] میں اور [illegible] میں نصاب ختم ہو [illegible] نکال دیا [illegible]۔ پارٹ ٹائم لکچرر کو [illegible]
گیا ہے۔ انہیں [illegible] ماہانہ [illegible] ہیں [illegible] تقریباً ۲۲ روپئے لگ جاتے [illegible]
ڈی پڑھکر ایم ایس سی پڑھکر بھی بیکار ہے ان [illegible] فرق کیا [illegible] زندگی گذار رہے ہیں۔
ان لوگوں کے تعلق سے حکومت اور بالخصوص منسٹر صاحب توجہ دیں۔ پارٹ ٹائم لکچرر کی تقریباً [illegible] جائدادیں خالی پڑی ہوئی ہیں۔
ان لوگوں کو کیوں مستقل نہیں کیا جا رہا ہے۔ رنگاراؤ صاحب نے اعلان کیا کہ ڈگری کالج میں [illegible] جونیر کالج میں [illegible]
جائدادیں خالی ہیں۔ پارٹ ٹائم لکچرر تقریباً ۱۲ سال، ۱۰ سال اور ۵ سال سے [illegible] کام کر رہے ہیں۔ ان لوگوں کو [illegible]
نہیں کیا جا رہا ہے۔ ان لوگوں پر کوئی قانون لاگو نہیں ہوسکتا۔ یہ لکچرار ۱۰، ۱۲ سال سے کام کر رہے ہیں۔ [illegible]
تجربہ کار لوگ ہیں۔ سابقہ چیف منسٹر مسٹر این جناردھن ریڈی صاحب نے [illegible] دیئے تھے کہ انہیں مستقل کر دیا جائے گا [illegible]
مطالبہ کرتا ہوں کہ فوری ان لوگوں کی طرف توجہ کی جائے۔ میں دوسرے تعلیمی اداروں کی طرف جانا نہیں چاہتا۔ مجلس اتحاد المسلمین
پارٹ ٹائم لکچرار کے ساتھ پوری ہمدردی رکھتی ہے اور دوسرے تمام پارٹیاں بھی [illegible] پارٹ ٹائم لکچرار کے ساتھ ہیں۔ [illegible]
عوام کے سامنے لائینگے۔ ان لوگوں کے مسائل کے تعلق سے ہم خاموش بیٹھنے والے نہیں ہیں۔ میں حکومت سے [illegible]
کہ فوری ان کے مسائل کی طرف غور کریں اور انہیں فوری طور پر مستقل کریں۔

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):- అధ్యక్షా, ఈ హౌస్‌లో మినిస్టర్‌లు ఇచ్చే కమిట్‌మెంట్స్ కాని, ఛీఫ్ మినిస్టర్ ఇచ్చే కమిట్‌మెంట్స్ కాని ఏమీ కూడ ఇంప్లిమెంట్ చేసే పరిస్థితి లేదు. జి.వో.లు ఇష్యూ చేస్తున్నారు, వాటిని ఇంప్లిమెంట్ చేయడం లేదు. ఈ విధంగా ఈ హౌస్ మీద బయటి ప్రజలకు, ఇక్కడ ఈ సభ్యులకు నమ్మకం పోయే అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యమంత్రిగా జనార్ధన్‌రెడ్డిగారు ఉన్నప్పుడు ఒక
1.50 కమిట్‌మెంట్ చేశారు. పార్ట్‌టైమ్ లెక్చరర్ల పోస్టులు త్వరలో భర్తీ చేయడానికి చర్యలు
మ. తీసుకుంటామన్నారు. తదుపరి 3 జి.ఓ.లు జారీ చేశారు. 1991లో, ఒకటి, 1993లో రెండు మొత్తం 3 జారీ చేశారు. కాని ఈ మూడింటినీ మూడు సంవత్సరాలుగా పెండింగులో ఉంచారు. డాక్టర్ రంగారావుగారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ విద్యాప్రమాణాలు

పడిపోతున్నాయని అంటే, స్కూలు ద్వారం వరకూ సిమెంటు రోడ్లున్నాయని, లైబ్రరీలు, టీచర్లు, లెక్చరర్లు ఉన్నారని, విద్యాప్రమాణాలు ఎలా పడిపోయాయో ఆశ్చర్యంగా వుందన్నారు. మీ స్టేటుమెంటు ప్రకారం వున్న ఖాళీలు లెక్చరర్లు, జూనియరు లెక్చరర్లవి కలిపి మొత్తం 1608. వీటితో స్టాండర్డ్సు ఏ విధంగా మెయింటెయిన్ చేస్తారు? ఎటువంటి స్టూడెంట్స్ కాలేజీ నుంచి బయటకు వస్తుంది? భావిభారతపౌరులుగా ఎలా తీర్చిదిద్దుతారు. ఒకసారి ఆలోచించండి. శ్రమ దోపిడీ లాగా మేధా సంపత్తి దోపిడీ అవుతోంది. ఈ స్టేట్ ఎందరు గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్సు వున్నారు? వారందరూ ఉద్యోగాలు దొరకక బయటకు పోతే బ్రెయిన్‌డ్రెయిన్ అవుతోందని బాధపడుతున్నాం. అలాకాకుండా దేశసేవ చేయమని ఉపన్యాసాలు చెబుతున్నాం. జరుగుతున్నదేమిటి? పార్టుటైమ్ లెక్చరర్లుగా వారికి గంటకు 20 రూపాయలు తీసుకుంటూ వుద్యోగాలు చేస్తోంటే వారి మీద కనీసం సానుభూతి ప్రదర్శించడానికి కూడా ముందుకు రాకుండా, ఎంప్లాయిమెంటు ఎక్సేంజీలలో ఎంతోమంది రోల్సులో వున్నారని, వాళ్ళందరికీ ఉద్యోగాలు చూపించడానికి, రెగ్యులర్జెజు చేయడానికి వీరికివ్వడం లేదని చిన్న కారణం చూపుతున్నారు. అది పద్ధతి కాదు. క్యాజువల్ వేకన్సీలలో పార్టుటైమ్ లెక్చరర్సును క్లెయిము చేస్తున్నారని చెబుతున్నారు. అది నిజం కాదు. ఇవన్నీ క్లియర్ వేకన్సీలు. ఎవరైనా లీవులో వెడితే, ఆ స్థానంలో కాజువల్ లెక్చరర్లుగా, తీసుకుంటారు. వీరిని క్లియర్ వేకన్సీలలోనే తీసుకోవడం జరిగింది. లెక్చరర్ల మేధా సంపత్తి దోస్తున్నాము. కనుక ప్రభుత్వం తక్షణమే దానిని విరమించాలి. రిక్రూట్ చేయాల్సిన అవసరం వుంది. మొదటి జి.ఓ. డిఫెక్టివ్‌గా వుందని రెండవ జి.ఓ. రెండవది డిఫెక్టివ్ అని మూడవది, దానికి మళ్ళీ 271 అని మరో జి.ఓ. యిలా తప్పులతడకగా యిష్యూ చేశారు. లెక్చరర్లు ఫస్టుడే మరియు లాస్టు డే విధంగా వుంటారు? 1989-90 ఎకడమిక్ సంవత్సరంలో అటెండు కావాలన్నారు. అదే మళ్ళీ ఆగస్టు 91లో అటెండు అయి వుండాలన్నారు. అందుకని, ఆ డిఫెక్టివ్ జి.ఓ.లు ఎమెండు చేయాల్సిన అవసరం వుంది. లెక్చరర్ల విషయంలో గత సంవత్సరం కొన్ని యింటర్వ్యూలు అయ్యాయి కాని అపాయింటుమెంట్సు లేవు. ఇటువంటి విధానాలు అవలంభిస్తూ, వారిని ఉద్ధరిస్తున్నామని, మేలు చేస్తున్నామని అంటే మనల్ని మోసం చేసుకోవడం అవుతుంది. డా. రంగారావుగారు సరళ శరీరులు, సరళ హృదయులు. వారు ఖచ్చితంగా పోజిటివ్‌గా రియాక్టు అయ్యి, వీళ్ళందరూ రిక్రూట్ అయ్యేలా చూడాలి. యాక్టు 2/94 అడ్డం వస్తుందని అంటున్నారు. It is coming in way of implementation. Already you have started the process. You have issued the notification. అది పొరబాటు. అది మధ్యలో రాదు. ఇంప్లిమెంటు చేయండి. టోటల్‌గా 567 మంది మాత్రమే. వేకన్సీలు వెయ్యి వున్నాయి. I request Dr.Ranga Rao to recruit all the lecturers who are in part-time.

శ్రీ ఎం. ఓంకార్:- నేను చాలా క్లుప్తంగా ముగిస్తాను. మొదటిగా, వీరిని కాజువల్ లేబర్‌గా, కాజువల్ వేకన్సీలలో పరిగణించడం న్యాయం కాదు. మనకు అవసరాలు

వున్నాయి. తీసుకున్నాం. వాళ్ళకు గంటకు 20 రూపాయలు యిస్తున్నారు. మాసానికి 440 రూపాయలకు తగ్గకుండా, ఒకరకంగా చెప్పాలంటే వాళ్ళు కన్‌సాలిడేటెడ్ పే మీద తీసుకోబడ్డ లెక్చరర్లుగా భావించడం తప్ప మరేమీ కాదు. ఇటువంటి వారిని రెగ్యులర్ చేయడానికి మొన్న పాస్ చేసిన చట్టం అడ్డం వస్తుందని కారణం చెబుతున్నారు. Where there is a will there is a way. తీసుకోవాలని మనసు వుంటే చట్టం అడ్డురాదు. చట్టంలోని ఇంట్రికసీస్ చర్చించడం మన ఉద్దేశం కాదు. మనం నిజంగా తగాదా పెట్టుకోవాలంటే తప్ప మనకు ఆ ఇంట్రికసీస్ అవసరం లేదు. వాళ్ళను రెగ్యులర్ చేయాలంటే గవర్నమెంటు ఎగ్జంప్షన్ యిచ్చి చేయవచ్చు. ఛీఫ్ సెక్రటరీ మీవాడు, క్యాబినెట్ మీది, ముఖ్యమంత్రి మీ వాడు. మీరు చేయాలంటే చట్టం అడ్డు రాదు. చట్టం గాని, డైరెక్టరు గాని ఎవరూ అడ్డు రారు. కాబట్టి దీనిని పొడిగించడం బాగుండదు. దాని ప్రాధాన్యత సభ్యులు వివరంగా చెప్పారు. గవర్నమెంటు వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలి. వీరితోబాటు వొకేషనల్ కోర్సుల్లో పని చేస్తున్న పార్టుటైమ్ లెక్చరర్లను కూడా ఈ పార్ట్‌టైము లెక్చరర్లుగానే భావించి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, 278, 45, 271 అని మూడు జి.ఓ.లు యిచ్చారు. ఈ 271 జి.ఓ. ఆర్డినెన్సు తర్వాత యిచ్చారు కాబట్టి వీలు పడదని సమాధానంలో చెప్పారు. 278 జి.ఓ.లో 55 శాతం మార్కులు వుండాలని, రెండున్నర సంవత్సరాల సర్వీసు వుండాలని అన్నారు. 1989-90లో ఆఖరి వర్కింగుడే నాడు పని చేసి వుండాలని అదే విధంగా డైరెక్టరు హయ్యరు ఎడ్యుకేషన్ కాల్‌ఫర్ చేసేనాటికి లెక్చరరుగా వుండాలని అన్నారు. 45 నెం జి.వో.లో 3 సంవత్సరాల సర్వీసు వుండాలని, కంటిన్యువస్‌గా బ్రేక్ లేకుండా చేసి వుండాలని అన్నారు. సుప్రీం కోర్టుకు కొంతమంది పోతే 278ను అమలు చేయమన్నారు. 45 నెం.జి.ఓ.ను క్వాష్ చేయలేదు. ఇప్పుడు 278, 45 రెండిటినీ అమలుపరిస్తే అందరూ లాభపడే అవకాశం వుంది. రెండున్నర, మూడు సంవత్సరాల సర్వీసు వున్నవాళ్ళు లాభం పొందుతారు. జి.ఓ. 271 ప్రకారం ఎడ్వర్టయిజు చేశారు సర్వీసు కమీషను వాళ్ళు. దీని వల్ల కొద్దిమందికి లాభం వుంది. మా రిక్వెస్టు ఏమిటంటే 278, 45 రెండు జి.వో.లున్నాయి. సుప్రీంకోర్టు యిచ్చిన దానిలో 45 జి.ఓ.ను క్వాష్ చేయలేదు. 278ని యింప్లిమెంటు చేయమని, కన్సిడర్ చేయమని వుంది. ఈ రెండిటినీ యింప్లిమెంటు చేస్తే అందరు పార్టుటైము లెక్చరర్లు రిక్రూట్ కావడానికి వీలు కలుగుతుంది. అదే విధంగా వొకేషనల్ జూనియర్ కళాశాలల్లో పార్టుటైము లెక్చరర్లను కూడా రిక్రూటు చేయాలి. అదే విధంగా హైస్కూళ్ళలో వొకేషనల్ టీచర్లను కూడా రిక్రూట్ చేయడానికి ప్రయత్నం చేయాలి.

రోశయ్యగారు ఎప్పుడూ ప్రతిపక్షాన్ని నిందిస్తూ వుంటారు. వారికి సబ్జెక్టుల మీద ఇంటెరెస్టు లేదని. చర్చించరని. మేము యిప్పుడు 35 మందిమి వుంటే మీరు 10 మంది కూడా లేరు. అదీ మీ యింటెరెస్టు. మంత్రులు తీసి వేస్తే 5 మంది కూడా లేరు. మీరు

180 మంది వుండాలి. మాకు ఇంట్రెస్టు వుండబట్టే ప్రజాసమస్యల మీద చర్చించేటప్పుడు అసెంబ్లీలో కావాలని ప్రజా సమస్యలు ఫోకస్ చేయాలని వున్నాం. రోశయ్యగారు అర్థం చేసుకుంటే మంచిది.

శ్రీ కె. రోశయ్య:- మీరు మంచి సంఖ్యలో వున్నందుకు ధన్యవాదాలు. తేడా ఏమిటంటే మీరు భోజనం చేసి వచ్చారు, మా వాళ్ళు భోజనానికి వెళ్ళారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు ఒక్కుమ్మడిగా లేచి తమ అభ్యంతరాలు తెలిపారు.)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మేము భోజనాలు చేయలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రులు తప్ప ఒక్క ఎం.ఎల్.ఏ. లేడు. మొన్న కూడా హౌసులో కోరం లేకుండా అడ్జర్న్ అయిపోయింది. ఇప్పుడు కూడా మేము లేకుంటే అడ్జర్న్ అయిపోతుంది. ప్రజాసమస్యల మీద మీకు ఇంట్రెస్టు లేదు. రియల్గా ఇంట్రెస్టు కావాలి.

శ్రీ కె. రోశయ్య:- పెద్దమనసుతో మీకు థ్యాంక్స్ చెబుతాను. మీరు చాలా మంది వున్నారు. ఎప్పుడూ వుండండి. సాయంత్రం కూడా వుండండి. మీరు ఎప్పుడూ అక్కడే కూర్చుంటే బాగుంటుంది.   2.00 మ.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీ వాళ్ళు ప్రైవేట్లకు పోవడంతోనే సరిపోతుంది మేము ఎప్పుడూ వుంటాము.

మిస్టర్ ఛైర్మన్:- ఈ సభ తిరిగి సాయంత్రం 4.30 లకు సమావేశమయేందుకు వాయిదా వేస్తున్నాను.

2.01 లకు సమావేశం ముగిసింది.

(సభ తిరిగి సాయంత్రం 4.31 గం.లకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

Mr. Speaker:- Let us take up the reply from the Minister.

(Interruptions)

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అది తరువాత కావాలంటే ఆఖరున పెట్టుకుందాము. First, let us take up the Bills. సాయంకాలాలు బిల్స్ కోసమే పెట్టుకోవడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు నలుగురు లేచి నిలుచోకుండా ఒక్కరే సామ్యంగా మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము బిల్స్ పాస్ చేయడానికి కోపరేట్ చేస్తామని చెప్పాము. సాయంకాలం సిటింగ్స్‌కు మా ప్రపోజల్స్ చెప్పాము. గవర్నమెంటు బిల్స్ మీద, పద్దుల మీద డిస్కషన్ చేస్తామని చెప్పాము. మేము కోపరేట్ చేస్తాము. కాని ఉదయం పార్ట్‌టైమ్ లెక్చరర్ల ఇస్యూని మంత్రిగారు ఆన్సర్ చేయలేదు. అది కంప్లీట్ చేసి దానిలోకి వెళదాం. ఒక పావు గంట ఎక్కువ ఉండి అయినా మేము ఇది పూర్తి చేసి మీకు కోపరేట్ చేస్తాము.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- డాక్టర్ రంగారావుగారికి ఎక్కువ టైమ్ కావాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఆయన చాలా విశాల భావంతో ఉన్నారు, చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- అది ఇంపార్టెంట్ అనుకున్నా, లేదని అనుకున్నా ఆయన 4.35 కు కంప్లీట్ చేస్తే, బిల్స్ మొదలు పెట్టుకుందాము. రిప్లయి పూర్తి కాలేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రిప్లయి తరువాత పెట్టుకుందాము. బిల్లు రెండూ కూడా త్వరగా పూర్తి చేసేసుకుందాము.

మిస్టర్ స్పీకర్:- ఎలాగైనా ఫరవాలేదు. మీ ఇష్టం.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రోశయ్యగారిని నేను కోరుతున్నాను, బిల్స్ పాస్ చేద్దాము We will co-operate with you in passing Bills. పార్ట్‌టైమ్ లెక్చరర్ల ఇస్యూ కంటిన్యుయేషన్‌లో ఉన్నాము. అది పూర్తయిన తరువాత ....

Sri K. Rosaiah:- Sir, we will go by your advice. ప్రతిరోజూ రెండు నిమిషాలలో జీరో అవర్ అయిపోతుందని చెబుతూనే ఉన్నారు. మీరు దయచేసి గుర్తు తెచ్చుకోండి. నిన్న, ఈ రోజు కూడా రెండు నిమిషాలే కానివ్వండి అంటున్నారు, కూర్చుంటున్నాము. ఎన్ని గంటలు అవుతుంది? నా రిక్వెస్టు ఒకటే, దీంట్లో మీకు

ఇబ్బంది ఏమిటి? బిల్స్ ఇంపార్టెంట్ బిల్స్ కాదు. సింపుల్ బిల్స్. రెండూ రెండు పది నిమిషాల్లో, రెండు పావు గంటలో తీసుకుని కంప్లీట్ చేసెయ్యండి. Then we will go to the reply.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీకు తప్పకుండా కోపరేట్ చేస్తాము Please bear with us Sir. అసలు ఈవినింగ్ సెషన్‌కు మేమే ప్రపోజ్ చేశాము.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- 5.00, 5.15 కల్లా రెండు బిల్లులు కంప్లీట్ చేసేద్దాము.

మిస్టర్ స్పీకర్:- అట్లాగే కానివ్వండి. బిల్స్ అయిన తరువాత పెట్టుకుంటే, షార్ట్ టైమ్ లెక్చరర్ల డిస్కషన్, మీ క్లారిఫికేషన్స్‌కు ఒక 10 నిమిషాలు ఎక్కువ అయినా ఏమీ కాదు.

ప్రభుత్వ బిల్లులు

1994, రాష్ట్ర స్థాయి ఆంధ్రప్రదేశ్ సింగిల్ విండో సహకార పరపతి స్వరూప బిల్లు.

Sri R. Chenga Reddy (Minister for Cooperation):- Sir, with your permission I beg to move.

"That the Andhra Pradesh Single Window Cooperative Credit structure at State Level Bill 1994 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

Now the Hon'ble Minister will explain the salient features of the Bill.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, మనకు సహకార సంస్థలలో సింగిల్ విండో సొసైటీలు జిల్లా స్థాయిలో 1987 లోనే పూర్తయినది రాష్ట్ర స్థాయిలో ఈ రెండు బ్యాంకులూ విలీనం జరిగితే, ఒకే ఒక వ్యవస్థ ద్వారా స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ఋణాలు రైతులకు ఒకే చోట సింగిల్ కాంటాక్ట్ పాయింట్ ద్వారా ఇచ్చే వీలు కలుగుతుంది. అందుకని ఈ నూతన చట్టం ప్రవేశ పెట్టబడింది. This Act may be called "The Andhra Pradesh Single Window Co-operative Credit Structure at State Level (Bill 1994 (L.A. Bill No. 1 of 1994)ఇందులో ఎ.పి.సి. సి.ఎ.డి. బ్యాంకు ఎ.పి. స్టేట్ కోపరేటివ్ బ్యాంకులో విలీనం అవుతుంది. ఆస్తులు, అప్పులు, సిబ్బంది, ఎ.పి. స్టేట్ కోపరేటివ్ బ్యాంకు వారికి ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుంది. ఈ సింగిల్ విండోస్ పెట్టడం గురించి నేను కొంత ఉపోద్ఘాతం చెప్పాలని అనుకుని

మీ ద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను. 1975లో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ హాజారీ అనే డిప్యూటీ గవర్నర్‌గారిని ... ఈ ఎస్.టి.ఎల్.టి. వ్యవస్థ ఒకటిగా విలీనం అయితే రైతులకు చాలా ఉపయోగం ఉంటుందని, ఎందుకంటే, బ్యాంకుకు, ఆ బ్యాంకుకు వెళ్లి అక్కడ అప్పులు తీసుకునే ఇబ్బందులు లేకుండా వారికి ఒకటే సింగిల్ పాయింట్ దగ్గర అప్పులు పొందడానికి పరపతి సౌకర్యం పొందడానికి బాగుంటుందని డాక్టర్ హాజారీగారు చెప్పారు. 1983 సంవత్సరంలో రాష్ట్ర సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి ఈ విలీనానికి సిఫార్సు చేశారు 15-3-83న దీని గురించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగింది. ఆగస్టు, 1985లో శ్రీ అర్థనారీశ్వరన్ కమిటీ జిల్లా స్థాయి వరకు విలీనం చేపట్టాలని, అది ఫేజ్ నెం. 1, దీని ఫలితాలు చూసిన తరువాత రాష్ట్రంలో మెర్జర్ చేపట్టవచ్చునని వారు సిఫార్సు చేయడం జరిగింది. 5-12-86న కేంద్ర ప్రభుత్వం వారు సింగిల్ విండో విధానం ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం లేదని అన్నారు. పి.ఎ.డి.బి.లో ఏమైనా నష్టాలు కానీ, బ్యాడ్ డెట్స్ కానీ ఉంటే, రు. 54 కోట్లు డి.సి.సి. బ్యాంకుకు ఇవ్వాలని అప్పుడు నాబార్డు వారు తెలియజేయడం జరిగింది. 1-4-1987న ఈ సింగిల్ విండో మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టబడింది. ఏప్రిల్ 1990లో శ్రీ సి.ఎస్. శాస్త్రిగారి కమిటీ నియామకం జరిగింది. వారి సిఫార్సు మేరకు సింగిల్ విండోను పటిష్టపరచాలి. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో ఈ రెండు బ్యాంకులు విలీనం జరగాలి. అప్పుడే ఈ సింగిల్ విండోకు మంచి ఆర్థిక పరిపుష్టి ఏర్పడడమే కాకుండా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని వారు సిఫార్సు చేశారు. మే, 1993లో మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అనుమతి కొరకు వ్రాయడం జరిగింది. 6-11-93న నాబార్డు కేంద్రం నుంచి, ఆర్.బి.ఐ. నుంచి అనుమతి పొందింది. మనకు వారు అనుమతి ఇచ్చారు. మార్చిలో ఈ బిల్లు కూడా ప్రవేశ
4-40 పెట్టడం జరిగింది. అధ్యక్షా, రాష్ట్ర స్థాయిలో విలీనం జరిగినప్పుడు రు. 14
సా. కోట్ల, 80 లక్షలు డి.సి.సి. బ్యాంకులకు, బి.ఏ.సి.లకు ఇవ్వాలని ఒక నిబంధన పెట్టారన్న మాట ఇంతకుముందు చెప్పాను. రు. 55 కోట్లది. దానికి అనుగుణంగా మరొక ఇ.ఆర్.డి.ఎల్.కి 1987లో రు. 54 కోట్లు ఇవ్వమని కేంద్రం చెప్పింది. దరిమిలా రు. 355 కోట్లు ఇ.ఆర్.డి.ఎల్ క్రింద రు. 174 కోట్లు వడ్డీ రిబేట్ క్రింద ఇచ్చినందువల్ల, రు. 14 కోట్ల 80 లక్షలు ఇస్తే, సరిపోతుంది. నాబార్డువారు, ఆర్.బి.ఐ. వారు అంచనా వేసి రాష్ట్రానికి చెప్పడం జరిగింది. అదేవిధంగా 1993-94లో రు. 6 కోట్ల 67 లక్షలు, 94-95లో రు. 6 కోట్ల 78 లక్షలు, 1995-96లో రు. 1 కోటి 35 లక్షలు మూడు సార్లు అంచెలుగా పే చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ బడ్జెట్ రు. 6 కోట్ల 67 లక్షలు పెట్టడం జరిగింది. కాబట్టి సింగిల్ విండోలు స్ట్రెంగ్తెన్ చేయడానికి గాని లేక రైతులకు సరయిన న్యాయం చేకూర్చాలంటే జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ఈ రెండు బ్యాంకులు విలీనం అయితేనే బాగుంటుందని అనుభవజ్ఞులు, నిపుణులు చెప్పడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం భావించింది. గౌరవసభ్యులూ అదే విధంగా భావించి ఈ బిల్లును సమర్థించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. యతిరాజారావు (చెన్నూర్):- అధ్యక్షా, ఇది చాలా ఆలస్యమయినా వచ్చినందుకు సంతోషం.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఆలస్యం లేదు. ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిందని కూడా చెప్పాను, అయినా ఆలస్యం అంటారేం.

శ్రీ ఎస్. యతిరాజారావు:- ఇది తెలుగుదేశ ప్రభుత్వం తన ఎన్నికల మానిఫెస్టోలో పెట్టుకున్నది. పార్టీ 1982లో స్థాపించినప్పుడు ఈ ఎన్నికల ప్రణాళికలో చేర్చబడింది. ఫుడ్ ఎండ్ ఎగ్రికల్చర్ సెక్రటరీగా ఉన్న మోహన్‌కందాగారు సభ్యులుగా ఉన్నారు. 4 గురు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లతో కమిటీ ఏర్పాటు చేయబడింది. దానిలో సభ్యులుగా ఉన్నారని అనుకుంటాను. మొత్తం మీద చాలా రోజుల తర్వాత ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఈ సింగిల్ విండో విధానం రద్దు చేద్దామనే ఆలోచనకి వచ్చారు. అందుకొరకు సి.ఎస్. శాస్త్రిగారితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో ఉన్న లోటు సర్దు చేయడానికి కాదు, దానిలో ఉన్నదే పాత పద్ధతిలో కొనసాగించాలనే ఉద్దేశ్యంతో, లోటుపాట్లు సవరించాలనే వారు చెప్పారు. వీలయితే ఈ విధానాన్ని రద్దు చేద్దామన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని రద్దు చేద్దామనుకున్నారు. కానీ సక్సెస్ కాలేదు. మేము పెట్టిన విధానం ఈనాటికి కూడా హర్షదాయకంగా ఉంది. మొత్తం ఆంధ్రప్రజలు గమనించారు. దాని ప్రకారం ఎన్నికలు జరిపాము. న్యాయ సమ్మతంగా జరిపాము. డైరెక్టు ఎన్నికలు జరిపాము. దానిని మార్చే ప్రయత్నం చేశారు. యాక్టుని మార్చారు. సింగిల్ విండో విధానాన్ని మార్చి రాష్ట్రంలో ఉండే మొత్తం బ్యాంకులను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. ఇది పెడగొట్టే విధానం కాదా అని మనవిచేస్తున్నాను మేము చేసే న్యాయమయిన విధానాన్ని తప్పుదారి పట్టించడానికి ప్రయత్నం చేశారు. సి.ఎస్.శాస్త్రిగారు కేంద్రంలో వ్యవసాయ శాఖాకార్యదర్శిగా ఉన్నారు కాబట్టి వారు దానిని బాగా పరిశీలించి మార్చడానికి వీలులేదని. గ్రామాలలో బాగా లోతుగా వెళ్ళిపోయిందనీ. జిల్లాలలో అమలుజరిగిందనీ, అన్ని స్థాయిలలోనూ అమలుజరిగిందనే. ఇక్కడ మాత్రమే అమలు జరపాలనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. మంత్రిగారితో కోరేదేమంటే, రు.14 కోట్లు యివ్వాలని చెప్పారు. 7 జిల్లాలలో అని అన్నారు. అవి ఏమి, మెన్షన్ చేయాలి. 7 జిల్లాల్లో బ్యాంకులు దివాలా తీసాయి అన్నారు, సక్రమంగా పని చేయడం లేదన్నారు. వాటిని మెన్షన్ చేయాలని కోరుతున్నాను. మొత్తానికి మా విధానాలను బలపరచి పటిష్టం చేసే ప్రయత్నంలో భాగంగా దీనిని కూడా అమలుపరచేవారమే. కానీ అప్పుడు అర్ధనారీశ్వర కమిటీ ఫస్టు ఫేజ్‌లో దీన్ని జిల్లా స్థాయి వరకూ చేయండి, తరువాత రాష్ట్ర స్థాయి వరకూ చేయండని చెప్పడం జరిగింది. దీనిలో పనిచేసే ఉద్యోగస్థులకు సంబంధించినది. చాలా రోజులు ఆప్కాబ్‌లో పనిచేసే ఉద్యోగస్థుల మధ్యన అమాల్గమేషన్ ఆఫ్ సర్వీసెస్, పేస్కేల్స్ ఈ విధానంవల్ల కొంత మందికి నష్టం అయ్యిందని దీనిని చాలా రోజులవరకూ ఆపు కోవడం జరిగింది. ఆప్కాబ్ ఉద్యోగస్థులు అడ్డుపుల్ల వేయడం జరిగింది. మొత్తం మీద

సుందరేశన్ కమిటీ పెట్టడం జరిగింది. ఈ అనామలీస్ లేకుండా ఆ విధంగా చేయడం అది కూడా మా ప్రభుత్వం చేసినదే. వారు చేసినది ఏమీ కాదు. మేము చేసిన దానిని ఈ రోజు అసెంబ్లీలో ముద్ర వేయిస్తున్నారు తప్ప కొత్తగా చేసినది ఏమీ లేదని మనవిచేస్తున్నాను. దీనిని ప్రెసిడెంటుగారికి పంపవలసిన అవసరం లేదని అనుకుంటాను, అయినా వారిని ఆలోచించమనండి. సబ్జెక్ట్ టు కనెక్షన్ ఇదివరకూ బిల్లు పాస్ అయ్యింది, రాష్ట్రపతి ఆమోదం పొందింది. దీనిని తిరిగి రాష్ట్రపతికి పంపవలసిన అవసరం లేకుండా గవర్నర్‌కి పంపవలసిన అవసరం ఉంటే పరిశీలించండి. క్వశ్చన్ చేయడం లేదు. ఇదివరకూ యాక్ట్‌లో వుంది. నాబార్డ్, రిజర్వ్‌బ్యాంక్ పర్మిషన్ ఇచ్చినప్పుడు ఫెడ్ మ్యానర్‌గా ఇప్పుడు వస్తోంది పెద్దగా చేసింది లేదు. పాత పద్ధతే. పాత యాక్ట్, దీనిని ఇప్పుడు అమలుపరుస్తున్నాము కాబట్టి ఈ రోజు నుండి చేస్తున్నామని అసెట్స్, లయబిలిటీస్ చెప్పడం తప్ప వేరేది కాదు. ఎంత మాత్రం అవకాశమున్నా పరిశీలించండని చెప్తున్నాను. దీనిని క్వశ్చన్ చేయడం లేదు. నీకి అధికారం లేదని చెప్పడం లేదు. ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):- అధ్యక్షా, రెండు బ్యాంకుల విలీనం సమర్థింపదగినదే. అందులో సందేహం లేదు. కాని ఇక్కడ సమస్య అంతా యతిరాజారావు చెప్పినట్లు ఇన్నిరోజులూ, క్రింది లెవెల్‌లో ఒకటే చేసి దీని ప్రొసీడ్యూర్ దానికీ, దాని ప్రొసీడ్యూర్ దీనికి, దేనిదిదానికి పెద్దదం వల్ల ప్రాథమిక సొసైటీలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ప్రొసీడ్యూర్ అనేది సరళతరం చేయవలసిన అవసరం ఉంది. మంత్రిగారు గుర్తించవలసిన అవసరం ఉంది. ఈ అప్పులు దొరకడానికి సామాన్యుడికి సులభతరమయిన ప్రొసీడ్యూర్ ఉండేట్లు అయితే తొందరగా పొందడానికి అవకాశం ఉంటుంది. అయితే సి.సి. బ్యాంక్ ద్వారా మధ్య తరహా అప్పు తీసుకోవాలంటే సులభంగా ఉంది. దీని ద్వారా తీసుకోవాలంటే దీని ప్రొసీడ్యూర్ కొంచెం కష్టతరంగా ఉంది. దీనివల్ల ఆలస్యం కాకుండా నష్టం కూడా జరుగుతోంది రైతులకు. రెండవది ఈ బ్యాంకులు ఏకగవాక్షమయినా రెండంచెల పద్ధతయినా వచ్చిన ఇబ్బందులు ఏమయినాకానీ, అక్కడ మాత్రం ఆయన మామూలు ఆయనకు ముట్టేదాకా డబ్బులు వచ్చే పరిస్థితి లేదు. దానిని పోగొట్టడానికి
4.50 అక్కడ ఈ ప్రభుత్వానికీ, ఏ ప్రభుత్వానికీ వల్ల కాలేదు. మనకు డబ్బులు ఇచ్చిన వారికి
సా. అప్పులు యిచ్చే పద్ధతులు సిద్ధం అవుతున్నాయి. నిజంగా రైతు అవసరాన్ని బట్టి డబ్బులు యివ్వకుండా ఎవరికో యివ్వడం జరుగుతోంది. ఉదాహరణకు శాసనసభా ప్రతినిధులు వస్తే డి.ఆర్.డి.ఏ. నుంచి సబ్సిడీ యిచ్చిన వాళ్లను వదలి పెట్టి యివ్వని వాళ్లకు, అంటే వారి వారి అనుయాయులకు యిస్తున్నారు. కారణం అడిగితే డబ్బులు రాలేదు అంటున్నారు. కావాలంటే నల్గొండ సెంట్రల్ బ్యాంక్ ఉదాహరణగా చెప్పవచ్చు. అదే కాదు దాదాపు అన్ని సెంట్రల్ బ్యాంకులు కూడా యిదే తారుమారు పద్ధతిలో వున్నాయి. దీని వల్ల సహకార బ్యాంకులు ఏ పద్ధతిలో వుండాలని ఆశించారో ఆ పద్ధతి లేకుండా దెబ్బ తింటున్నాయని, ఎన్నికలు రాజకీయాలూ ....

మిస్టర్—స్పీకర్:— సింగిల్ విండో పద్ధతి వచ్చి -అక్కడిదిక్కడ, యిక్కడిదక్కడ ట్రాన్స్ఫర్ చేయాలనా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— రెండూ ఒకటి కావాలి; అయితే యిందులో పర్సెంటేజీలు తీసుకోవడం, అవసరం వున్న వాళ్ళకు లోన్స్ యివ్వకపోవడం లేని వాళ్ళకు రాజకీయం చేయడం పెట్టకండి; అలాంటి పద్ధతి వద్దంటున్నాను తప్ప రెండు బ్యాంకులూ విలీనం కావడానికి అభ్యంతరం ఏమీ లేదు; అందుకు మేము హర్షిస్తున్నాము;

మిస్టర్ స్పీకర్:— మీకు బాగా అర్థం కావాలని, అచ్చతెలుగులో రోశయ్యగారు చెప్పారు; మూవ్ చేశారు;

శ్రీ ఎన్: రాఘవరెడ్డి:— నేను తెలుగులోనే చెపుతున్నాను; ఈ పద్ధతిలో లొసుగులు మీరు నిర్మూలించాలి; ఈ సొసైటీలు తన కాళ్ళమీద తాను నిలబడేలా చేయాలి; అసలు సహకారోద్యమ ఉద్దేశ్యం ఏమిటండీ; ఈ వేళ మీ దగ్గర అప్పు తీసుకుని తన కాళ్ళ మీద తాను నిలబడాలనే, అప్పు తీర్చివేయాలని కదా? అట్టి పరిస్థితిలో ఎన్ని ఈ వేళ వున్నాయి చెప్పండి; ఈ రోజు సొసైటీకి ఇద్దరు కార్యదర్శులు వున్నారు; సొసైటీ నుండి యిది అప్పు తీసుకుంటుంది, అప్పు చెల్లిస్తుంది; ఆ లెక్కలు, కమీషనూ, దాని ఆదాయం లెక్కలు చూడకుండా మీరు అప్పులు యిస్తున్నారు, దానివల్ల కొన్నాళ్ళకు అప్పులు చెల్లించబడకుండా అది దివాళా తీసే పరిస్థితి ఏర్పడుతుంది; దానికి మీరు కారణం అవుతారు మీ జిల్లా సహకార బ్యాంకు కారణం అవుతారు; ఇలాంటి పద్ధతుల నిర్మూలన చేయకుండా నష్టాల్లోనే వేతనాన్ని కార్యదర్శులకు యిస్తున్నారు; అసలు అతని అప్పు కెపాసిటీ ఎంత? అతనికి కమీషను ఎంత? అతను 12 నెలలకూ చెల్లించవలసింది ఎంత? ఎంతవరకూ యిది సరిపోతుంది? అన్న విషయాలను మీరు చూడాలి; సొసైటీలన్నీ స్వతంత్ర ప్రతిపత్తి గలవి అంటూ వాటి మీద బలవంతంగా ఉద్యోగులను రుద్ది వాటిని దివాలా తీసే పరిస్థితి మీరు కల్పిస్తున్నారు; ఆ పద్ధతి మార్చాల్సివుంది; మరొక సంగతి రెండు బ్యాంకులను కలుపుతున్నారు; అసలు విషయం 14 కోట్ల 80 లక్షల రూపాయలు వుందనీ దానిని ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందనీ అంటున్నారు; అసలు గ్రాంటా? లేకపోతే ఏమిటన్నది కావాలి; ఈ సహకార బ్యాంకు అపెక్స్ బ్యాంకు దగ్గరనుండి వసూలు చేసే పద్ధతి ఏమైనా వుందా? మొత్తం గ్రాంటుగా వుండాలి; అదివదలి వేసిన దానిని దీనికి తగిలిస్తే రెండూ దివాలా తీసే పద్ధతి వస్తుంది; లేకపోతే రేపు గొడవవచ్చే అవకాశం వుంది; వాళ్ళనూ వీళ్ళనూ సమన్వయం చేసి, సీనియారిటీలను సమన్వయం చేసి ఉద్యోగుల పరిస్థితి సరైన పద్ధతిలో రూపొందించాలి; లేకపోతే గొడవలు వచ్చే అవకాశం ఉంది; ప్రాథమిక స్థాయిలో ఈ అప్పులు యిచ్చే పద్ధతిని సులభతరం చేయాలి; ఈ బిల్లును సమర్థిస్తూ నేను కూర్చుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- యతిరాజారావుగారూ, మీరు కోఆపరేటివ్ మినిష్టరుగా చేశారు కదా, ఈ విషయం వచ్చినప్పుడు మీరు విలీనానికి దూరం మీద పోతున్నారు. విలీనానికి కావలసిన విషయాలు తీసుకోవాలిగానీ అప్పుల మాఫీలు, రూల్స్, రెగ్యులేషన్స్ చూస్తే తెల్లవారుతుంది.

శ్రీ ఎస్. యతిరాజారావు:- దాని గూర్చిన సర్వీసు మాటర్స్ గూర్చి ఏదైనా యిబ్బంది వస్తే పరిశీలించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేశాము.

మిస్టర్ స్పీకర్:- విలీనం గూరించి కావాలి. అప్పుల గూర్చి వద్దు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, యిది కోఆపరేటివ్ డిమాండు మీద ఒకటిన్నర గంటలు సమాధానం. వాళ్ళడిగిన వాటన్నిటికీ యిచ్చాను. రూల్స్ గూర్చి, కరప్షన్ గూర్చి, లోనింగ్ ఎలా, వయబిలిటీ ఎలా అని అన్నీ చెప్పాను. I have already answered. This is only a matter of merger.

మిస్టర్ స్పీకర్:- సర్వీసు మాటర్స్ యిదివరకే వచ్చింది. ఒక విలీనం గూర్చి తప్ప మిగతా దేనికి వెళ్ళకూడదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- డిమాండు మీద చెప్పండి అంటున్నారు. డిమాండు పాస్ అయ్యేప్పుడు ఈ రెండింటి ప్రొసీజరు గూర్చి చెప్పాను. ఆ ప్రొసీజరు సులభతరం చేయకపోతే ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని చెపుతున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- ఈ సవరణలో రెండు విషయాలు వున్నాయి. గతంలో ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకుల రద్దుచేసి జిల్లా సహకార బ్యాంకుకు అప్పగించారు. ఇది సింగిల్ విండో పద్ధతి. రిజర్వుబ్యాంకుకు పంపి అనుమతి తీసుకున్నారు. అది మొదటి దశ పద్ధతి. ఇప్పుడు రెండోదశగా రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని సహకార బ్యాంకులు వున్నాయో వాటినన్నిటినీ కలపడమే దీని ప్రధానోద్దేశ్యం. రిజర్వుబ్యాంకు అనుమతి కూడా వుంది. అంతే ఇందులో అభిప్రాయభేదాలు ఏమీ లేవు. సింగిల్‌విండో యాక్టు ప్రకారం జిల్లా కేంద్రంలో, కేంద్ర బ్యాంకు, రాష్ట్రంలో కేంద్ర బ్యాంకు అన్నారు. ప్రభుత్వ బ్యాంకులు సింగిల్ విండో సిస్టం గూర్చి ప్రభుత్వం ఆలోచించాలి. ఎందుకంటే ప్రాథమిక వ్యవసాయాభివృద్ధి శాఖా బ్యాంకు వున్నప్పుడు నేరుగా ప్రజలకు సిబ్బంది వుండేది. వెంటనే లోను లభించేది. ఇప్పుడు లోను లభించడంలో జాప్యం, జాగు జరుగుతున్నది. జిల్లా కేంద్రం, కేంద్ర స్థాయి నుంచే గ్రామీణ ప్రాంతాలకు ఆపరేట్ చేయవలసి రావడంతో మీరు ఈ జాప్యం లేకుండా చేయాలన్నదే నా అభిప్రాయం. జిల్లా కేంద్రం నుంచి యిక్కడ ఆపరేషన్ జరుగుతున్నది. మండల స్థాయిలో గానీ

బ్యాంకులు పెట్టారు - కానీ సిబ్బంది అంటే సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్లు వగైరా. గ్రామీణ ప్రాంతాలలో సకాలంలో పని చేసి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ యిచ్చేందుకు, అభివృద్ధి కార్య క్రమాలకు అప్పులు యిప్పించాలి. ఆ ఇప్పించడంలో జాప్యం జరగకుండా చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన వుంది. దీనిని రిజర్వు బ్యాంకు కూడా అంగీకరించింది కాబట్టి మేము కూడ ఈ బిల్లును బలపరుస్తూ ముగిస్తున్నాను.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్స్, అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంక్స్ ఈ రెంటిని కలిపి విలీనం చేసి ఒకే పద్ధతిగా, ఒకే బ్యాంక క్రింద సేవా వ్యవస్థ క్రింద నడపాలనే ఆలోచన మా పార్టీ పక్షాన మేము స్వాగతిస్తున్నాము. అయితే సమర్ధించేముందు ఈ వ్యవస్థలో వున్న లోపాలను ప్రభుత్వపక్షంగా తీసుకొని తప్పుడు నిర్ణయాలను మీ ద్వారా సభ దృష్టికి తేవలసిన బాధ్యత మా మీద వుంది. మరు అప్పులు ఇచ్చే విధానంలో కొన్ని మార్పులు తేవాలి. గతంలో రూపొందించిన విధానాలే, 12 ఏండ్ల సర్టిఫికేట్లు కావాలని చెప్పారు. భూమి తనఖా పెట్టడానికి సంబంధమయిన ఎన్‌కంబ్రాన్స్ సర్టిఫికెట్లు, రకరకాల సర్టిఫికేట్లు కావాలని అడుగుతున్నారు. ఇంతకుముందు ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్ అని పిలిచేవారు, అప్పుడు ఏ తనఖా అంటే బాగుండదు కనుక భూమి అభివృద్ధి బ్యాంకు అని పేరు మార్చారు తప్ప విధానాలు మార్చలేదు. ఒక పట్టాదారు ఉంటే అతను అప్పు తీసుకునేప్పుడు 12, 13 సంవత్సరాలకు కూడా భూమి మార్పిడి కాకపోతే పట్టాదారు నుండి సంతకం కావాలని అంటున్నారు. రికార్డ్స్ ఆఫ్ రైట్స్ సరిగా మార్చే పరిస్థితి లేదు. కానీ స్థానిక ఎంఆర్‌ఓ ఇచ్చిన రికార్డు ఆధారంగా సర్టిఫికెట్ల ఆధారంగా పట్టాదారు సంతకం లేకుండా ఋణం ఇచ్చే విధానాన్ని ప్రవేశ పెట్టాలని మా పార్టీ తరఫున కోరుతున్నాను. గతంలో ఉన్న పరిస్థితిలో మార్పు తెచ్చి, రైతులు ఇబ్బంది పడకుండా ఉండే వ్యవస్థ తీసుకురండి. మంచి విధానం ప్రవేశపెడు తున్నారు కాబట్టి మరొకసారి మీ ద్వారా మంత్రిగారిని బలవంతపు వసూళ్లు నిలుపు చేయాలని మనవిచేస్తున్నాను. తమ్ముడు బాకీ ఉంటే అన్న మోటారు వేలం వేసే పరిస్థితి ఉంది. ఇది మంచిది కాదని ప్రభుత్వానికి మనవిచేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):- ఈ బిల్లును సమర్థిస్తున్నాను అంటే కూర్చోండి అంటారు అలా అనవద్దని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- విలీనానికి సంబంధించి మాత్రమే మాట్లాడండి.

శ్రీ కె. సాయిరెడ్డి:- పొద్దున్న గందరగోళంగా వుంటుంది కాబట్టి కోపంగా వుండాలి. ఇప్పుడెందుకు సార్? క్రిందిస్థాయిలో కొన్ని విషయాలలో సవరణ అవసరం. వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు అధ్యక్షులుగా కూడా తమరు పనిచేశారు. కోఆపరేటివ్ సొసైటీలలో ఉండే క్రిందిస్థాయి ఉద్యోగులలో క్లార్కులు గానీ, పెయిడ్ సెక్రటరీలకు గానీ అదుపు లేకుండా పోతోంది. వారి సర్వీస్ రూల్స్ పకడ్బందీగా చేయవలసిన అవసరం ఉంది.

మా జిల్లాలో పెయిడ్ సెక్రటరీలు డబ్బువాడుకొని, వాడుకొన్న డబ్బు తిరిగి చెల్లిస్తే వారిని రీ ఇన్‌స్టేట్ చేస్తున్నారు. సొసైటీ ప్రెసిడెంట్ మీద 3,4 సంవత్సరాల ఆడిట్ అయి 2, 3 వేలు తేలితే ప్రొసిక్యూట్ చేస్తున్నారు. కాబట్టి మాజీలను ప్రాసిక్యూట్ చేసే పద్ధతి మానుకోవాలని కోరుతున్నాను. క్రింది స్థాయి ఉద్యోగులను నియంత్రించాలని కోరుతూ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):- పార్ట్‌టెరం లోన్లు, లాంగ్‌టెరం లోన్లు యిచ్చే బ్యాంకుల విలీనానికి మద్దతు తెలుపుతూ, ఈ సందర్భంగా డిఆర్‌డిఏ గానీ ఎస్‌సి కార్పొరేషన్ గానీ మార్జిన్‌మనీ యిచ్చినా గ్రౌండ్‌కామని పరిస్థితి ఉంది. మన సింగిల్ విండో వ్యవస్థ పటిష్టంగా వుంది కాబట్టి కనీసం 50 శాతం ఎస్.సి. కార్పొరేషన్‌కు, డిఆర్‌డిఏ కు ఫండ్స్ పంపితే త్వరగా గ్రౌండ్ చేయడానికి అవకాశం ఉంటుంది. స్మాల్ ఫార్మర్స్‌కు, మార్జినల్ ఫార్మర్స్‌కు బాగుంటుంది. అన్ని పార్మాలిటీలు పూర్తిచేసుకొని బ్యాంకుకు వెళితే మార్చి ఐపోయింది అని ల్యాప్స్‌టైంలో చెబుతున్నారు. కాబట్టి వీటిని మనం కోఆపరేటివ్స్ ద్వారా ఎందుకు ఇంప్లిమెంట్ చేయకూడదు? దీనిని ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- సింగిల్ విండో సిస్టంను మా శిక్షణ్‌రెడ్డిగారు బలపరిచారు కనుక నేను వ్యతిరేకించే మాట లేదు. సింగిల్ విండో ఏర్పడిన తరువాత దీర్ఘ కాలిక, స్వల్పకాలిక రుణాలు ఒకేచోట నుండి ఇవ్వడం జరిగినప్పటికీ అనివార్య కారణాల వలన తెలంగాణాలో ఆ ప్రాంతం ఈ ప్రాంతం అనకుండా డ్రౌంట్‌కు గురయిన ప్రాంతాలలో విపరీతంగా వసూలు చేస్తున్నారు. అల్లాగే ఆంధ్రలో త్వరత్వరగా జరుగుతున్నాయని, 40 శాతం, 60 శాతం జరుగుతోందని కేంద్రప్రభుత్వం ఇస్తున్న 2,500 ఆంధ్ర ప్రాంతానికి ఎక్కువ ఇస్తున్నారు. అట్లా కాకుండా కరువు వున్న ప్రాంతాలలో ఇవ్వవలసి ఉంటుంది. మెట్ట ప్రాంతాలలో, కరువు ప్రాంతాలలో కట్టలేని ప్రాంతాలలో అవకాశం కలిగించి ఆ డబ్బును ఉపయోగించేలా చూడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మెట్టప్రాంతం, విలీనం మీద ఎఫెక్ట్ పడదు, రూల్స్ మీద ఎఫెక్ట్ పడదు.

శ్రీ డి. రాజగోపాల్:- ఈ బిల్లును సపోర్ట్ చేస్తున్నాను. విషయం ఏమిటంటే, సింగిల్ విండో సిస్టం చాలా మంచిదే. దీని మీద ఎమెండ్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఏదయినా బ్యాంకుకు లాస్ వచ్చినప్పుడు ఆ బ్యాంకును లాస్‌లేని బ్యాంకులో కలపడం వలన లాస్ వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి కొంత డబ్బు కేటాయించారు. మిగిలిన 7 బ్యాంకులు కూడా లాస్‌లో వున్నాయి. వాటిని కూడా కవర్ చేయడానికి కొంత డబ్బు కేటాయిస్తే బాగుంటుంది.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- అధ్యక్షా, చాలా సంతోషం. గౌరవసభ్యులు మాట్లాడిన వాళ్లంతా ఈ బిల్లును సమర్థిస్తూ మాట్లాడినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అధ్యక్షా, యతిరాజారావుగారు మాట్లాడుతూ, మరి 14 కోట్ల, 80 లక్షలు ఈ ప్రభుత్వం తరఫున ఇచ్చారు అన్నారు. ఏ ఏ జిల్లాలకు ఇచ్చారని అడిగారు. దాని డీటెయిల్స్ విజయనగరం, డిసిసిబి కి - వారికి కావాలంటే వివరాలు పంపుతాను. Reorganisation of Nalgonda and Khammam DCCB, training of personnel of PACs, managerial subsidy to DCCBS and PACs Srikakulam, Vizianagaram Visakhapatnam .....

మిస్టర్ స్పీకర్:- లిస్టు పంపండి.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- నల్గొండ, ఖమ్మం డిసిసిబిలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా మొత్తం 22 జిల్లాలకు కలిసి ఉంది కాబట్టి ఆ డిసిసిబిలకు పంపడం జరిగింది. అధ్యక్షా, ఎందుకు ప్రెసిడెంట్ అస్సెన్మెంట్‌కు పంపాలి అని అన్నారు. అధ్యక్షా, ప్రాపర్టీ విషయం ఉంది 5.10 కాబట్టి ఇది కంకరెన్సు లిస్టులో కూడా ఉంది అందువల్ల దీనిని ప్రెసిడెంటు అసెంటుకు సా. పంపించాలి. లీగల్ ఇంప్లికేషన్సు ఫర్దర్ కాంప్లికేషన్సు ఉండదనే ఉద్దేశ్యంతోనే దీనిని లీగల్ డిపార్టుమెంటుకు పంపించడం జరిగింది పరిశీలించడం జరిగింది. As the Bill deals with the Transfer of the Property Act falling under the Concurrent List it is therefore, necessary to reserve the Bill for the consideration and assent of the President under article 254 (2) of the Constitution of India. అందువల్ల ఇవి అన్నీ ఆలోచన చేసి పగడ్బందిగా జరగాలనే ఉద్దేశ్యంతోనే దీనిని ప్రెసిడెంటు అసెంటుకు పంపిస్తున్నాము.

Mr. Speaker:- Now the question is:

"That the Andhra Pradesh Single Window Cooperative Credit Structure at State Level Bill, 1994 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Clause 2:

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That add the following proviso to sub-clause (2) (a) of Clause 2. 'provided, the Government reimburses an amount equivalent to the over-all liability over and above the assets as on the date of the abolition of the Andhra Pradesh Central Co-operative Agrilcultural Development Bank to the successor Bank".

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That add the following proviso to sub-clause (2) (a) of Clause 2. 'Provided, the Government reimburses an amount equivalent to the over all liability over and above the assests as on the date of the abolition of the Andhra Pradesh Central Co-operative Agricultural Development Bank to the Successor Bank.".

(Pause)

The amendment was negatived.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, వ్యవసాయ అభివృద్ధి కేంద్ర బ్యాంకు దానీ అప్పులు ఆస్తులు ఏమిటి? లోటు ఉందా? ఆ లోటు వచ్చి దీని మీద పడుతుందా?

Sri R. Chenga Reddy:- Assets are more than liabilities. దాని ఆస్తులు ఉన్నాయి. దానికి ప్రాఫిట్సు కూడా వచ్చినాయి. 5 కోట్ల రూపాయల ప్రాఫిట్సు వచ్చినాయి. కాబట్టి ఇబ్బంది ఏమీ లేదు.

Mr. Speaker:- Now the question is:

"That Clause (2) do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause (2) was added to the Bill.

<u>Clause 3, Clause 4, Enacting Formula and Long Title</u>

Mr. Speaker:- The question is:

"Clause 3, Clause 4, Enacting Formula and Long Title to stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3, Clause 4, Enacting Formula and Long Title were added to the Bill.

Sri R. Chenga Reddy:- Sir, I beg to move.

"That the Andhra Pradesh Single Window Co-operative Credit Structure at State Level Bill, 1994 be passed.'

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Single Window Co-operative Credit Structure at State Level Bill, 1994 be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

(2) 1994, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు:

Sri R. Chenga Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1994 be taken into consideration.

Mr. Speaker:- Motion moved. Now, discussion.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, దీంట్లో చాలా క్లియర్‌గా ఉంది. కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ నాన్‌కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు బదిలీ చేస్తామని అంటున్నారు. దీనిని ఫండ మెంటల్‌గా వ్యతిరేకిస్తున్నాము. కోపరేటివ్ యాక్టులోని ఆస్తులను తీసుకొని నూలు

మిల్లులు, చెక్కర మిల్లులు తీసుకువెళ్లి మీరు దానిని ప్రైవేటు వారికి ఇద్దామని ఉద్దేశ్యంతోనే చేస్తున్న అంశం తప్ప ఇది మీరు కాకపోతే బలపరచడానికి స్ట్రెంధన్ చేయడానికి అదనంగా ఇతర సంస్థలు చాలా ఉన్నాయి. సుగర్ ఫెడరేషన్సు ఉన్నాయి. మార్కెటు ఫెడరేషన్సు ఉన్నాయి. వీటి అన్నిటిని తీసుకొచ్చి మీరు ఖాయిలా పరిశ్రమలను ఉద్ధరించడం కాని మీరు ఏ విధంగా చేస్తామని చెప్పకుండా ఉండడం సరి అయినది కాదు. మేము దీనికి వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము. ఇప్పుడు మన రాష్ట్రంలో చెక్కర మిల్లులు, నూలు మిల్లులు సహకార రంగంలో ఉన్నాయి. నూలు మిల్లులు కూడా సహకార రంగంలో పరిశ్రమలు ఉన్నాయి. మీ దురుద్దేశ్యం స్పష్టంగా అర్థం అవుతుంది. మీరు మేనేజ్‌మెంటు చేసే పరిస్థితులలో లేరు. మీరు అన్ని పరిశ్రమలు ప్రైవేటు వాళ్లకి అప్పచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. అందుకనే మీరు ఎమెండుమెంటు తెస్తున్నారు. సహకార రంగంలో చక్కెర ఫ్యాక్టరీలు ఉన్నాయి. పరిశ్రమలు ఖాయిలా పడితే మీ మేనేజ్‌మెంటు సక్రమంగా పనిచేయలేదు. పర్యవసానంగా మీరు వీటి అన్నిటిని ప్రైవేటు వాళ్ళకు అమ్మేందుకు స్పష్టంగా కనిపిస్తుంది. ఖాయిలా పడిన సంస్థల ఆస్తులను బాధ్యతలను సహకారేతర సంస్థలకు బదిలీ చేసేందుకు వీలు కల్పించాలని ప్రభుత్వ నిర్ణయం పట్ల మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, సహకార రంగం అంటే ఆ ఏరియా రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సహకార ముఖ్య ఉద్దేశ్యం. ఈ బిల్లును చూస్తూ ఉంటే సహకార రంగంలో చక్కెర కర్మాగారాలు, నూలు మిల్లులు ప్రైవేటు వ్యక్తులకు బడా బడా పెట్టుబడిదారులకు అమ్మడం ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా కనిపిస్తుంది. ఈ బిల్లును మా పార్టీ వ్యతిరేకిస్తున్నది. ఎందుకు నష్టం వస్తుందో మీరు పరిశీలించండి. రాజకీయపరంగా మీరు చైర్మన్‌లను వేసి రాజకీయమైనటువంటి అనేక ఫ్యాక్టరీలు మూతపడి ఉన్నాయి. దీనికి కారణం పరిశీలించకుండా మీరు డైరెక్టుగా ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. కోట్లాది రూపాయలు నష్టం వచ్చినా అక్కడ ఉన్నటువంటి వర్కర్సుకు రైతులకు చాలా బకాయిలు ఉన్నాయి. వాళ్లకు సెక్యూరిటీ లేదు. కోపరేటివ్ రంగాన్ని గండి కొట్టడం, ఆస్తులు అప్పచెప్పడం. బకాయిలు ఎవరు ఇస్తారు. బకాయిలు చెల్లించడానికి ఈ ప్రభుత్వం గ్యారంటీ ఇస్తున్నారా? బకాయిలు ఎట్లా ఇస్తారు, రైతులు ఎట్లాగ కార్మికులు ఎట్లా ఈ బిల్లులో చెప్పలేదు. మంత్రిగారి సమాధానంలో ఈ బకాయిలు ఎట్లా చెల్లిస్తారో చెప్పాలి. ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ తరఫున ఈ రోజు ముఖ్యంగా ప్రభుత్వ రంగం సంస్థల యొక్క చక్కెర మిల్లులు కానియండి, స్పినింగు మిల్లులకు

సంబంధించినటువంటి ఈ రోజు తీసుకొచ్చిన అటువంటి సహకార రంగం చట్టానికి, దానికి ఎమెండుమెంటు కోరుతున్నాను. మంత్రివర్యులకు మనవిచేస్తున్నాను. దానికి ఒక అమెండు 5·20 మెండు తీసుకొని దయ్యని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ విధంగా కోఆపరేటివ్ సా. సెక్టారులో మౌలికమైన మార్పులు తీసుకొని వచ్చి ప్రభుత్వ రంగం నుంచి ప్రయివేటు రంగానికి క్రమేణా బదిలీ చేయడం మూలాన ఆ ఆస్థులకు కార్మికుల ఉపాధికి విపరీతమైన నష్టం జరిగి ప్రభుత్వానికి నష్టం జరిగే ప్రమాదం ఉంది కనుక మేము దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. మంత్రిగారు దానికి ఒక అమెండుమెంటు తీసుకొని వస్తే బాగుంటుంది. ఈనాడు స్టేట్‌గవర్నమెంటు స్కేలుప ఉండి ప్రభుత్వ వాటాధనంతో నిర్వహిస్తున్నటువంటి స్పిన్నింగు మిల్లులలో కాని చెక్కర మిల్లులలో కాని వాటి ఆస్థులకు, ఈవేళ ఉన్నటువంటి ఉపాధి అవకాశాలు ఏ మాత్రం భంగం వాటిల్లకుండా చట్టంలో మార్పు తీసుకొని వస్తే బాగుంటుందని నా సూచన. ఈ అమెండుమెంటుకు గౌరవనీయులైన మంత్రిగారు ఒప్పుకుంటే బాగుంటుంది. భవిష్యత్తులో ప్రభుత్వ పెట్టుబడులకు, ప్రజల మూల ధనానికి గ్యారంటీ ఉంటుందని మనవిచేస్తున్నాను.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– అధ్యక్షా, ఇప్పటివరకు ప్రభుత్వం సహకార రంగాన్ని ఒక ముద్దు బిడ్డలాగ పెంచి 45 సంవత్సరాల తరువాత ఇది ముద్దు బిడ్డ కాదు, ఇది చెడిపోయిన బిడ్డ అని క్రిందకు ఎత్తివేసినట్లు ఉంది. ఇంతవరకు సహకార వ్యవస్థ ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యం అని నెహ్రూగారు చెప్పారని చెప్పి ఈనాడు ఇవన్నీ నష్టాలలో ఉన్నాయని, వాటిని వదలించుకుందామని ఇది తీసుకొని వస్తున్నారు. అవి వదలించుకునేప్పుడు అక్కడ రైతుల సమస్య కాని, కార్మికుల సమస్య కాని పట్టించుకున్నట్లు ప్రభుత్వానికి లేదని స్పష్టం అవుతున్నది. ఇది సరళీకృత ఆర్థిక విధానంలో భాగంగా అని చెప్పవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని నేను మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీవారు ఈ ఆస్థులన్నీ అధికారంలో ఉన్నవారికి కట్టబెట్టాలనే దురుద్దేశంతో ఈ బిల్లు తెచ్చినట్లు నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈనాడు ఆజంజాహీ మిల్లు ఉంది. దానిలో నష్టాలు వస్తున్నాయని దానిని మూతవేయించి దానిని ఒక ప్రయివేటు పార్టీ ద్వారా ఒక ఎమ్.పి.గారు, కేంద్ర మంత్రిగారు సర్వే చేయించారు. ఈ సహకార సంస్థల యొక్క ఆస్థులను స్వాధీనం చేసుకోవాలని, వాటన్నింటినీ అన్యాక్రాంతం చేయాలని ఈ బిల్లును తీసుకొని వస్తున్నారని మనవిచేస్తున్నాను. మేము దీనిని వ్యతిరేకిస్తున్నాము. ఇది తిరోగమన చర్యే కాకుండా స్వార్థపూరితమైన చర్య అని కూడా నేను తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మంత్రిగారు ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అధ్యక్షా, మేము ఏదైతే అమెండుమెంటు తీసుకొని వస్తున్నామో దానికి గౌరవసభ్యులు అంత పెద్ద ఆందోళన చెందవలసిన అవసరం లేదు, వారికి కూడా తెలుసు. వారు కూడా చూస్తున్నారు.

మిస్టరు స్పీకరు:- వారు బిల్లును వ్యతిరేకించి ఇంద్రారెడ్డిగారు అమెండుమెంటు అడిగారు. దానిని గురించి చెబితే చాలు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- సెక్షన్ 12 ప్రకారం ఒక సొసైటీనుంచి మరొక సొసైటీకి ఆస్తులు, అప్పులు బదిలీ చెయవచ్చు కాని అవి సహకార సంస్థలు కాకపోతే బదిలీ చేసే వీలు లేదు.

Mr. Speaker:- Now, the question is:

"That the Andhra Pradesh Co-operative Socities (Amendment) Bill, 1994 be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was considered.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, వారు ఆస్తులు ఎవరికి పడితే వారికి ఇవ్వడానికి చట్టం చెసుకున్నారు. ఆ కార్మికులను ఏమి చేస్తారు. అదేవిధంగా అక్కడ రైతులకు ఇవ్వవలసిన బకాయిలను ఏమి చేస్తారు?

శ్రీ ఆర్. చెంగా రెడ్డి:- అధ్యక్షా, వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. రైతులకు ఇవ్వవలసిన బకాయీలు కాని ఉపాధి కోల్పోకుండా చూసే బాధ్యత కాని ప్రభుత్వానికి ఉంది. వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

Mr. Speaker:- There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title. Now, the question is:

"That Clause 2, Clause 1, Enancting Formula and Long Title do stand part of the Bill.'

(pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- ఆ కార్మికులకు ఈవేళ ఏ వేతనాలు ఇస్తున్నారో అవి ఇస్తూ వారికి ఉద్యోగ భద్రత ఇస్తారా? అస్తులు పోతే రైతులకు చెల్లించవలసినవి చెల్లిస్తారా?

శ్రీ ఆర్. చెంగా రెడ్డి:- అవన్నీ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుంటుంది. లేకపోతే ఎట్లాగ? వీరందరినీ వీధిలో పెడతారా.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- మేము ఇందులో పాల్గొనవలసిన అవసరం లేదు. మేము మా పార్టీతరపును దీనిని వ్యతిరేకిస్తూ వాక్అవుట్ చేసున్నాము.

(సి.పి.ఎమ్. సభ్యులు సభనుంచి నిష్క్రమించిరి)

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, ఇందులో నాన్‌కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సు అనే దానికి డెఫినిషను ఇవ్వలేదు. బిల్లులో డెఫినిషను ముందే పెట్టాలి. నాన్‌కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సు అంటే ఏమిటి? ప్రయివేటు వ్యక్తులే నాన్‌కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సా? లేకపోతే ఇంకేమైనా బాడీసా, మీరు చెప్పలేదు. కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సును నాన్ కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సుకు బదలాయించే ఈ బిల్లును వ్యతిరేకిస్తూ మా పార్టీ తరఫున మేము వాకవుట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, కోఆపరేటివ్స్ నుంచి తీసివేస్తే నాన్‌కోఆపరేటివ్ అవుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సహకార రంగంలో ఉన్నటువంటి ఆస్తులను ప్రయివేటు వారికి అప్పగించదలచుకున్నారు. కనుక మేము దీనిని వ్యతిరేకిస్తూ మా పార్టీ తరఫున మేము వాకవుట్ చేస్తున్నాము.

(సిపిఐ సభ్యులు సభనుంచి నిష్క్రమించిరి)

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- రైతులకు న్యాయం చేయాలని అనుకుంటే దీనిని సమర్థించాలి.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఇప్పుడు నాన్‌కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సు అంటే ప్రయివేట్ వ్యక్తులా లేకపోతే ఏమిటి? ఇది చెప్పకుండా కావాలని అధికారాన్ని దుర్వినియోగంచేసి అధికారంలో ఉన్నప్పుడు ఇవన్నీ సంపాదించుకోవాలనే దురుద్దేశంతో చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. దీనిలో చైర్మన్‌లను, ఎమ్.డి.లను పెట్టి దివాళా తీయించి, ఈ ప్రభుత్వాన్ని దివాళా తీయించి హస్తగతం చేసుకునే విధానం మంచిది కాదు. దానికి నిరసన తెలియచేస్తూ మా పార్టీ తరఫున మేము వాకవుట్ చేస్తున్నాము.

(బిజెపి సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, ఈ బిల్లు రూపకల్పన చేయకముందు అన్ని పార్టీలవారిని కూర్చోబెట్టి క్షుణ్ణంగా చర్చించడం జరిగింది· తరువాతే ఈ బిల్లును రూపకల్పన చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను·

Sri R. Chenga Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 1994 be passed.

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 1994 be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన అంశం· కళాశాలల్లో పార్ట్‌టైం లెక్చరర్లను భర్తీ చేయడం గూర్చి·

శ్రీ పి·వి· రంగారావు:- అధ్యక్షా, ఈ రోజు మధ్యాహ్నం 304 క్రింద చాలా సుదీర్ఘమైన చర్చలలో ప్రతిపక్ష సభ్యులందరు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు· ప్రతిపక్ష సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు· ముఖ్యంగా అనేక సంవత్సరాల నుండి
5·30 సా· పెండింగుగా వున్న పార్ట్‌టైం లెక్చరర్ల సమస్యల మీద ఇంద్రారెడ్డిగారు, పి· నాగేశ్వరరావుగారు, యర్రం నాయుడుగారు, రాజగోపాల్‌గారు, సజ్జాద్‌గారు, డా· రవీంద్రా రెడ్డిగారు, ఓంకార్‌గారు, ముద్దుకృష్ణమనాయుడుగారు వీరందరు చాలా చక్కని సూచనలు చేశారు· అయితే వారి ఆవేదనను ప్రభుత్వము అర్థం చేసుకొన్నది· వారితోపాటు, సానుభూతిని ప్రభుత్వము వారిపట్ల చూపిస్తున్నది· అదే కొన్ని పరిమితులకు లోబడి కొన్ని విషయాలపట్ల కొన్ని సాధ్యాసాధ్యాలు ఇవ్వవలసిన బాధ్యత వుందని భావించాను· ఇంద్రారెడ్డి రెడ్డిగారు మాట్లాడుతూ, అందరినీ రెగులరైజ్ చేయమని డిమాండు చేశారు· 216 ఖాళీలు మాత్రమే వున్నాయి· 216 భర్తీ చేస్తామని నిర్ణయం తీసుకొన్నారు· మొత్తం 540 భర్తీ చేయాలని వారు అభ్యర్థించారు· అదేవిధంగా నాగేశ్వరరావుగారు 35 ఏండ్లు దాటిపోయిన వారికి మరొకచోట--ఉద్యోగము దొరికే అవకాశము లేదు· కనుక ఈ సమస్యను సానుభూతితో పరిశీలన చేయవలసిన అవసరముందని వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు· యర్రంనాయుడుగారు యాక్టు 1994 వుండగా లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ ఎందుకు

ప్రశ్నించారు. అదేవిధంగా, వయస్సుకు పరిమితి వీరికి లేకుండా పోతున్నది. కనుక టెంట్ వారు ఎక్కువ కాలం వేసి వుంటున్నారు. వారి సమస్యలను సానుభూతితో పరిశీలన చేయ వలసిన అవసరం వుందని యర్రంనాయుడుగారు అభ్యర్థించారు.

డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డిగారు, రాజగోపాల్‌గారు, సజ్జాద్‌గారు, ఓంకార్‌గారు ముద్దు కృష్ణమనాయుడుగారు మాట్లాడుతూ, జి.ఓ.నెం.278, జి.ఓ.నెం. 45 ను కలిపి వీలైనంత ఎక్కువ మందికి ఉపయోగమయ్యేట్లు నియమాలను రూపొందిస్తే బాగుంటుందని వారన్నారు. పార్ట్‌టైం లెక్చరర్ల ఉద్యోగాలు 1982 లో అప్పటి ప్రభుత్వము ఆదేశాల ప్రకారం, సంవత్సరం మధ్యలో ఎవరయిన లెక్చరర్ గాని, జూనియర్ లెక్చరర్ గాని రిటైర్ అయినప్పుడు గాని, ప్రమోషన్ ఇచ్చినప్పుడు, చనిపోయి నప్పుడు గాని, క్యాజువల్ లీవులో వెళ్ళినప్పుడు ఈ నాలుగు సందర్భాలలో వారిని నింపాలని ప్రిన్సిపాల్స్‌కి ఆదేశాలు - అదీ తాత్కాలికంగా పార్ట్‌టైం లెక్చరర్ల కోసము ఏర్పాటు చేసిన ఒక వర్కింగ్ అరేంజిమెంట్స్ - కొద్ది వివరాల్లోకి ఎందుకు వెళ్ళుతున్నానంటే, జి.వో. 1645 తేదీ 28.8.82 ఆ రోజు ఇచ్చిన దానిలో "The Principals of Colleges-Degree as well as Junior shall, therefore, avoid these words that they are appointed to give lectures on hourly basis, in the communication sent to the individuals". The Principals were scrupulously advised not to use the words that they were appointed. వారికి అవర్లీ బేసిస్ మీద-క్లాసెస్ తీసుకొనడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. 'అపాయింట్‌మెంట్' అనే వర్డు జూనియర్ లెక్చరర్స్ కాజ్యువల్ బేసిస్పైన అపాయింట్‌మెంట్ అనే వర్డు యూజ్ చేయటానికి అవకాశం లేదు. అదేవిధంగా అవర్లీ బేసిస్ మీద 1440 కి మించకుండా, గంటకు రు.20ల చొప్పున వీరిని అపాయింట్ చేయడం జరిగింది. పాపం వాళ్ళు 10 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. అందులో ప్రభుత్వానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. చాలా చక్కగా, సమర్థవంతంగా పని చేస్తున్నారు. విద్యార్థుల పట్ల వారి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ప్రశంశలను పొందుతున్నారు. ఇందులో ప్రభుత్వానికి రెండవ అభిప్రాయం లేదు.

లెక్చరర్ల పోస్టులు మొత్తం 700 ఖాళీలున్నాయి. ఇందులో పార్ట్‌టైం లెక్చరర్లు 433, మంది పని చేస్తున్నారు. 700 ఖాళీలను రిక్రూట్ చేసే పద్ధతిలో 3:1 ముగ్గురిని ప్రమోషన్ ద్వారా, ఒకరిని డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా ఈ రోజు పాల్గొన్న ప్రతిపక్ష నాయకులు గాని, సభ్యులు గానీ దయచేసి వారు ఎందుకు గమనించలేదు? The most important aspect was overlooked. I do not say it was intentional, but the most important factor was not taken into consideration, i.e., ... 700 పోస్టులలో 3:1 ముగ్గురిని ప్రమోట్ చేయడం జరిగితే, ఒకరిని డైరెక్టు రిక్రూట్‌మెంట్ చేయవచ్చు.

రిజర్వేషన్ పద్ధతి కూడా చాలా స్పష్టంగా అనేక జి.ఓ.లలో స్పష్టం చేయడం జరిగింది. అదేవిధంగా పార్ట్‌టైం జూనియర్ లెక్చరర్లు 908 పోస్టులు ఖాళీగా వుంటే, 540 ఇప్పటికీ పని చేస్తున్నారు. అప్పుడు కూడా ఇందులో 378 మందిని డైరెక్టు అపాయింట్‌మెంట్ చేయవచ్చు. నాగేశ్వరరావు పెద్దలు వినాలి. 530 మందిని ప్రమోషన్ ద్వారా మాత్రమే భర్తీ చేయవలసిన అవసరం వుంటుంది. అదేవిధంగా రెగ్యులర్ ఖాళీలలో పార్ట్‌టైం లెక్చరర్లని పర్ పిరియడ్, పర్ వీక్ 221 మంది ఇప్పుడు పని చేస్తున్నారు. పార్ట్‌టైం జూనియర్ లెక్చరర్లు 16 గంటలు వారానికి పని చేస్తున్న వారు 300 మంది వున్నారు. ఇందులో 1982 నుండి చేస్తున్నవారున్నారు. 30-7-1991 నాడు అప్పటి ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు ఈ పార్ట్‌టైం లెక్చరర్లని సానుభూతితో పరిశీలన చేసి, వారిని ఏ విధంగా, ఎంతమందిని వేస్తే అంత మందిని డైరెక్టు రిక్రూట్‌మెంట్ క్రింద ఎంత మందికి వీలుంటుందో – ఎందుకంటే ప్రమోషన్ ద్వారా రిక్రూట్ చేయవలసిన పోస్టులు అవి ఇతరులు యూజ్ చేయడానికి వీలు లేదు. అవి స్కూలు అసిస్టెంట్స్ ద్వారా మాత్రమే వాళ్ళు ప్రమోషన్‌కు వెళ్ళాలి. డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా ఎంత మందికి అవకాశం వుంటుందో ఆలోచన చేసి, జనార్ధనరెడ్డిగారు ఒక జి.ఓ. 278 ఇష్యూ చేశారు. ఈ 278 ద్వారా ఇచ్చిన జి.ఓ.కు 50 శాతం జూనియర్ లెక్చరర్స్ అయితే, 55 శాతం పి.జి. లెక్చరర్స్ అయితే, వారికి పి.జి.లో 58 శాతం వుండాలని జూనియర్ లెక్చరర్స్‌కు 50 శాతం వుండాలని with 2 1/2 years of service and continuing in service on the last date of instruction of the academic year 1989-90 .... ఈ కండిషన్ మీద జి.ఓ. 278 వారికి ఇష్యూ చేయడం జరిగింది. అయితే అధ్యక్షా Some Lecturers have gone to the Andhra Pradesh
5.40 Administrative Tribunal ఎ.పి. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఒక ఇన్‌టెరిమ్ ఆర్డర్
సా. పాస్ చేసింది 7-2-92న. 30-7-91న అప్పటి ముఖ్యమంత్రిగారి ఆదేశం ప్రకారం 278 జి.వో. ఇష్యూ చేసి పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌కి సహాయం చేద్దాము అనుకుంటే 7-2-92న కొంతమంది లెక్చరర్స ఎ.పి. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్ళారు. ఎ.పి. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఇన్‌టెరిమ్ ఆర్డర్ పాస్ చేసింది directing the Government that direct recruitment should not take place for any posts of Lecturers or Junior Lecturers. జూనియర్ లెక్చరర్స్ పోస్టులు కాని, లెక్చరర్స్ పోస్టులు కాని డైరక్టు రిక్రూట్‌మెంట్ ఏ విధంగా తీసుకోడానికి అవకాశం లేని ఒక ఆర్డర్ ఇచ్చింది. అయితే According to the Court Orders again G.O.No. 45, dt. 25.2.93 was issued based on the scheme of limited recruitment envisaged in the judgement delivered by the A.P. Administrative Tribunal on 16-10-1992. 16-2-92లో జడ్జిమెంట్ ఇచ్చిన దాని ప్రకారం We have again issued a G.O.No.271, for

those who are continuing in service on the date of proceedings issued by the Director of Collegiate Education to the Principals. ఆ తరువాత ఈ జీ·వో 271 ద్వారా In pursuance of the Court Order again an S.L.P. was filed in the Supreme Court. శ్రీ సమీయుద్దీన్ అనే ఆయన సుప్రీం కోర్టుకి వెళ్ళాడు· Again under the Supreme Court instructions all the provisions incorporated in the G.O.s. except the original G.O.Sl.No.1 based on the directions of either A.P. Administrative Tribunal or Supreme Court of India, the vacancies of 700 Lecturers and also 908 Junior Lecturers vacancies in the Government Junior and Degree Colleges have to be split into two categories. The category-1 is promotion posts and the second category is recruitment posts. The ration of promotion and recruitment as I have earlier stated, should be 3:1. Promotion posts available are 390 and the direct recruitment posts are 310. మొన్న అక్కడ 4 ఇచ్చిన తరువాత కూడా ఈ 94 అక్కడ ప్రమోషన్స్‌కి అడ్డురాదన్న ఉద్దేశముతో డైరెక్టు రిక్రూట్ మెంట్‌కి మాత్రమే ఇది అడ్డుగా వస్తుంది ఎస్·ఎమ్·ఆర్·లకు పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌కి కాని ఇది వర్తిస్తుంది కాని ప్రమోషన్స్‌కి వర్తించదు అన్న ఉద్దేశముతో 313 మంది ప్రమోషన్ ద్వారా ఫిలప్ చేయడం జరిగింది that too after being permitted by the A.P. Administrative Tribunal. Even the ratio of Junior Lecturers is 1:1. The Government is very serious and sincere. We would certainly like to do justice, but in the limited circumstances we have and the constraints we face we definitely intend to recruit to the number of posts which are to be directly filled up. We cannot touch those posts which reserved for the promotion category. ఇప్పుడు మాకు 94 ఆర్డినెన్స్ తరువాత ఇవి నిజముగా మేము రిక్రూట్ చేయడానికి అవకాశం ఉంటుందా, లేదా, ఎస్·ఎమ్·ఆర్‌లు మన దగ్గర ···

(ఇంటరప్షన్స్)

Dr. R. Ravindranath Reddy:- You have issued the notification. You have started the process of recruiting ...

Dr. P.V. Ranga Rao:- That is what I am saying ... We started the selection process by issuing an advertisement because it is to be cleared again whether this direct recruitment

will be possible or limited only to the limited extent of 216 posts .... ఎంతవరకు మేము వీరికి వెళ్ళడానికి మేము సిద్ధముగా ఉన్నాము. అయితే పూర్తిగా మేము ఈ రిక్రూట్‌మెంటు లేకుండా పోవడానికి ముఖ్యమైన కారణం ఏమిటంటే ఈ 540 మందిని ఏ విధంగాను మేము ఉద్యోగాలు ఇవ్వడానికి అవకాశం ఉండదు. But the process of selection has started. Only a couple of days ago notification was issued for 216 posts and within the time frame work I am confident that these people will certainly be ... or many of them would be recruited by the College Service Commission. 548 మందికి ఉద్యోగాలు ఇవ్వాలంటే అది ప్రమోషన్ లిస్టులో ఉన్న వారు, ప్రమోషన్ కేటగిరిలో ఉన్న వారు ప్రాబ్లమ్స్ క్రియేట్ చేసే అవకాశం ఉంది. ఇది దయచేసి గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలని, వారందరు పెద్దలు అనుభవజ్ఞులు, సానుభూతి ఉన్నా కూడా కొన్ని చట్టాలకు, కోర్టు ఆర్డర్లకు పరిధిలో ఉండి మనము పని చేయవలసిన అవసరం ఉంటుంది. ఇది సమస్య సానుభూతితో మేము అర్థం చేసుకున్నాము. సానుభూతితో వారు అర్థం చేసుకొన్నారు. అయితే 1982 నుంచి 1989 దాకా ఉన్న సమస్య 1989లో నవంబరు, డిశెంబరులో మన ప్రభుత్వం వచ్చిన తరువాత 1991లో ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకున్నారు. 1992లో నిర్ణయానికి వ్యతిరేకంగా కోర్టుకి వెళ్ళారు. 1993లో మరొకరు సుప్రీంకోర్టుకి వెళ్ళారు. ఈ నాలుగు సంవత్సరాల నుంచి మనము కారణం కాదు. కాని 1982 నుంచి 1989కి కారణం మనము జాప్యానికి కారణం కాదు. అయినా ఒకరిని బాధ్యులని కాకుండా This is a continuous process going on. We have all sympathy.. ఇంకొకటి రిగార్డింగ్ రిలాక్సేషన్ ఆఫ్ ఏజ్. పెద్దలు నాగేశ్వరరావుగారు, ఎర్రంనాయుడుగారు ఇంద్రారెడ్డిగారు, చాలా మంది చెప్పారు. If they are eligible on the day of their first appointment the same relaxation will continue. వారికి రెండు సంవత్సరాల తరువాత, రెండు వారాల తరువాత, మూడు వారాల తరువాత, నాలుగు వారాల తరువాత ఎప్పుడు ఉద్యోగం వచ్చినా కూడా వారికి తప్పకుండా ఏజ్ రిలాక్సేషన్ If they were eligible on the date of their appointment they are eligible for the recruitment posts also. This is my very humble submission. I hope all the respected Members will certainly understand.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు మనస్సు ఉంటే మార్గం ఉంటుంది అనే పద్ధతి ఒకటి మొదలు ఆలోచించవలసి ఉంటుంది. ఇప్పుడు వారు చెపుతున్నారు 900 పోస్టులు ఉన్నాయి 500 మంది వీరు ఉన్నారు. ఒక కేటగిరిలో 700 పోస్టులు ఉన్నాయి 300 మంది ఉన్నారు. అటువంటి సందర్భములో 3:1 అనేది ఒకటి పెట్టారు. ఏది పెట్టినా

భగవద్గీతలు కాదు. మనము పెట్టుకొన్న కొన్ని చట్టాలను మార్చుకోడానికి స్కోప్ ఉంది. రాజ్యాంగాన్నే ఎన్నోసార్లు మార్చినవారము. చట్టమే కదా, మార్చలేమా? ఇప్పుడు పదేళ్ళు వారు సర్వీస్ చేసినాక వారికి ఏజ్ రిలాక్సేషన్ ఇస్తాము అంటున్నారు. సగము ఈడు పోయినాక సమత్త కట్నం అడిగినట్లుగా ఉంది ఈ కథ. అసలు ఇది ఏమి పద్ధతి? 10 ఏళ్ళు పనిచేశాడు. మీ దగ్గర 10 ఏళ్ళు చేసిన తరువాత వారికి ఈ రూలు, ఆ రూలు అడ్డం అంటె మీరు రూల్స్ అడ్డం పెడుతూ ఉంటే వారు కోర్టులకు పోయారు. అసలు కోర్టులు కూడా ఇవ్వడానికి మీరు పదే పదే అనుసరించిన విధానాల వల్లనే కోర్టులు కూడా ఇట్లాంటి తీర్పులు ఇచ్చాయి. దాని మీద వాదము కూడా సక్రమంగా లేదు. ఈ పద్ధతిలో ఇవి వస్తున్నాయి తప్ప, మీరు కనుక ఆ నిబంధనలు మార్చుకొని వారిని అబ్‌సార్బ్ చేసు కోడానికి అవకాశం ఉంది. చట్టం అయినా భగవద్గీత కాదు మీకు వసతులు ఉన్నాయి. వారంతా చక్కగా పని చేస్తున్నారు. అందరూ మెచ్చుకుంటున్నారు. అంత బాగా పని చేసే 5.50 వారికి ఇదేమి శిక్ష? అవతల ఆయనకు ఆ తేడా ఈయనకు ఈ తేడా అని అన్నారు. సా. ఒక్కమాట అపాయింట్‌మెంట్ అని వాడకూ అన్నారు. ఈ టెక్నికల్ పదాలతో కొంత మంది జీవితాలను బలి తీసుకుంటామనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఎందుకు ఉంది? చిల్లరవారి దగ్గర ఎందుకు ఈ గొడవపడుతున్నారు. అవసరమయితే ఉన్న నిబంధనలు మార్చవచ్చు. ప్రభుత్వం అనుకుంటే యాక్ట్‌లే మారుతున్నాయి ఈ నిబంధనలు అడ్డమని మార్చయినా వారిని అబ్‌సార్బ్ చేయడానికి ఎందుకు ప్రయత్నం చేయకూడదు. మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- నేను ఇంతకుముందు మాట్లాడేటప్పుడు డిటైల్స్ ఇచ్చాను. అపాయింట్‌మెంట్ అనే పదం ఉపయోగించకపోవడం, ఇంతకుముందు 1981లో ఉపయోగించకుండా పర్మనెంట్ చేయడం ఇవన్నీ చెప్పాను. ఈ రోజు రూల్స్ రెగ్యులేషన్స్ అని చెప్తున్నారు. నేను రెండు ప్రశ్నలు సూటిగా వేస్తాను. ఏ.పి.ఏ.టి. ప్రభుత్వానికి ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. 1993 స్కేల్స్, అలవెన్సస్ ఇవ్వమని చెప్పింది. ఈ ప్రభుత్వం జి.వో ఇచ్చిందా? ఈ రోజు సుప్రీమ్ కోర్ట్ సంగతులు చెప్తున్నారు. ఏ.పి.ఏ.టి. 93 వరకూ అలవెన్సస్ ఇవ్వమని చెప్పినప్పుడు మీరు జి.వో. ఎందుకు ఇవ్వలేదు. ఈ రోజు ఆ జి.వో ఎందుకు చెప్తున్నారు? ఇంతకు ముందు వీరు 300 ప్రైవేటుకు పోస్ట్లు ప్రమోషన్ ఇచ్చారు. అందులో ఎంత మంది జాయిన్ అయ్యారు? లెక్కలు ఇవ్వండి. వీరి రేషియోకి ఎవ్వరూ జాయిన్ అవ్వరు. ఈ రోజు డిగ్రీ కాలేజీలో సిలబస్‌లో కావలసినన్ని ఉన్నాయి. ప్రమోషన్ ఇచ్చే పరిస్థితిలో లేరు. 313 పోస్టులలో ఇప్పుడు ఎన్ని ఖాళీలు భర్తీ అయ్యేట్లు ఉన్నాయో చెప్పండి. రాబోయే ఖాళీలకు ఎన్ని ఇచ్చేదో చెప్పండి. ఒక అష్యూరెన్స్ ఇవ్వండి. వీరు ఇచ్చిన నిష్పత్తి మార్చకపోయినా ఈ రోజు అకామడేట్ చేయ గలరు, నా సొల్యూషన్ ఫాలో అవ్వండి, అకామడేట్ చేయాలంటే రాఘవరెడ్డి అన్నట్లు మార్గాలు ఉన్నాయి. వీరు నిబంధనలు మార్చుకోవాలి. ఇంతవరకు ముందు 313 లెక్చరర్స్‌కి ప్రమోషన్స్ ఇచ్చారు. ఎంత మంది జాయిన్ అవ్వలేదనే, విషయం తెలియ జేయండి. లీవ్‌లో ఉన్న 700 ఖాళీలలో ఈ రేషియోలో తీసుకుంటే అందులో ప్రమోషన్స్

ఇస్తే, ఎంత మంది జాయిన్ అయ్యారో చూడండి. రాబోయే మూడు సంవత్సరాలలో ఉన్న వేకెన్సీస్ లెక్కలో తీసుకోండి. అవన్నీ అయ్యేసరికి సరిపోతాయి. ధ్యేయాలనుంటే మార్గాలు ఉన్నాయి, చెయ్యము అని అంటే లేదు, అన్నీ ఆలోచించండి.

శ్రీ పి.వి. రంగారావు:- ఎర్రన్నాయుడు, రాఘవరెడ్డి చాలా చక్కగా చెప్పారు. క్యాజువల్ వెకెన్సీస్ 1982 నుండి ఎందుకు ఏర్పడ్డాయి అంటే మధ్యలో లెక్చరర్ చనిపోయినా, ప్రమోషన్ వచ్చినా లేక క్యాజువల్ లీవ్ పెట్టినా ....

(అంతరాయం)

minimum of pay scales as ordered by the A.P. Administrative Tribunal, it is now the subject matter of contempt petition in the A.P. Administrative Tribunal itself. It is sub-judice and it cannot be discussed.

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సభలో మంత్రిగారిని హామీ ఇవ్వమనండి. వారిని అపాయింట్ చేసుకుంటాము, అబ్సార్బ్ చేసుకుంటామని చెప్పమనండి తప్పనిసరిగా వారు రేపే ఉపసంహరించుకుంటారు. కోర్ట్ ఏమీ అడ్డం రాదు. రూల్స్ వీరు చేసినవే తప్ప పై నుండి వచ్చి అప్లై అయ్యేట్లు చెబితే ఎలా? రూల్స్ కానీ యాక్ట్ కానీ సవరిస్తే సవరించ బడ్డాయి. ఉంచితే ఉంచబడ్డాయి. క్యాటగారికల్‌గా చెప్పమనండి. వారిని ఈ పోస్టులలో అబ్సార్బ్ చేస్తామని. వారి దగ్గర ఉన్న కేసులన్నీ వారు వాయిదావేసుకుంటారు.

శ్రీ పి.వి. రంగారావు:- రాఘవరెడ్డిగారు పెద్దలూ, అనుభవజ్ఞులు. ఒక సెక్షన్‌ని చేయాలని నిర్ణయం చేసుకున్నాము. 1:3 అని మనము మానివేసి మొత్తం అందరికీ ఇవ్వండి, విత్‌డ్రా చేసుకుంటారని అంటే, ప్రమోషన్స్‌కి రావలసి సెక్షన్ అంతా మనము ...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఒట్టిగా అడగడం లేదు. వారంతా 10 ఏళ్ళ సర్వీస్ చేశారు కాబట్టి వారిని ఇన్‌సర్వీస్ క్యాండిడేట్స్‌గా తీసుకొని వారికే ప్రమోషన్స్ ఇస్తున్నామని చెప్పండి, ఇందులో ఏముంది? ఇంకో జి.వో. ఇష్యూ చేస్తే పోతుంది. అది జరగని పనిగా చెబితే ఎలా?

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- 313 ప్రమోషన్‌లో ఎంత మంది జాయిన్ అయ్యారు. ఆ విషయం చెప్పలేదు. వీరు ఇచ్చిన రేషియోకి క్లారిఫికేషన్ చెప్పాము. 313 ప్రమోషన్స్ ఇచ్చినా ఈ రోజు అప్‌టుడేట్‌గా నా వద్ద లెక్కలు ఉన్నాయి. ఎంత మంది జాయిన్

అయ్యారో ఆ లెక్కలను చెప్పమనండి. దానినిబట్టి సొల్యూషన్ ఇస్తాము. 313 ప్రమోషన్స్‌లో ఈ రోజుకి ఎన్ని ఖాళీలు ఉన్నాయి, అది చెబితే సొల్యూషన్ వస్తుంది. అదే చెప్పడం లేదు.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, జీ.ఓ.లో ఇచ్చారు. అనేక సందర్భాలలో అనేక జి.వో.లు ఇష్యూ చేశారు. పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌ని సేవ్ చేయడానికి జీ.ఓ. ఇష్యూ చేయండి. ఎవరయితే 10 సంవత్సరాలు సర్వీస్ చేశారో వారిని ఇన్‌సర్వీస్ క్యాండిడేట్స్‌గా ఇస్తామని జి.వో. ఇస్తే సెటిల్ అవుతుంది. పోమ్ ఇస్తామని పోమ్ ఇవ్వకుండా పాతవన్నీ చెబితే ఎలా? ఎవరయితే 10 ఏళ్ళు సర్వీస్ చేశారో వారికి ఒక జి.వో. ద్వారా ఇన్‌సర్వీస్ క్యాండిడేట్స్‌గా ఇస్తామని చెబితే ఇష్యూ అయిపోతుంది, దాని మీద ఇవ్వమనండి. ఇప్పుడు ఎంత మంది జాయిన్ అయ్యారు? ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రమోషన్ ఇచ్చిన తర్వాత చాలా మంది జాయిన్ కాలేదు. 94 వేకెన్సీస్ ప్రకారం ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రమోషన్ ఇచ్చినప్పటికీ జాయిన్ అవ్వకుండా ఉన్న పోస్టులు ఎన్నో చెప్ప మనండి, లేదా వారిని ఇన్‌సర్వీస్ క్యాండిడేట్స్‌గా చేస్తామని ఒక జి.వో. ఇస్తే సెటిల్ అవుతుంది. అలా చెప్పమనండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– రంగారావుగారికి మనవిచేసేదేమంటే, చర్చలకు, వాగ్వివాదాలకు అవకాశం ఇవ్వకుండా చూడండి. ఈ జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో పని చేసే 575 మంది ఉపాధ్యాయులు ఉద్యమాలకూ, లాఠీలకు, పోలీస్ స్టేషన్లకు గురికావడం జరిగింది. మానవతా దృక్పథంతో సానుభూతితో కూడుకున్న విశాల దృక్పథంతో వీరి సమస్యను అర్థం చేసుకొని ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే వారి వయస్సు కూడా మితిమీరిపోతోంది. వారంతా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గతంలో రంగారావుగారు ఈ సభలో ఎంతో పొందాగా 1000 మంది ఉపాధ్యాయుల పోస్టులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించారు. ఈ రోజు జి.వో 2/94 తీసుకొచ్చి తాత్కాలికమయిన ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని ప్రక్కకునెట్టివేసి వీరి సమస్యను మానవతా దృక్పథంతో ఆలోచించి ఒక ప్రకటన చేయాలన్ వీరి భవిష్యత్తులో నూతన ఆశా కిరణాలను కల్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.వి. రంగారావు:– అధ్యక్షా, నేను పదే పదే స్పష్టంచేయడం నాకు సంతోషంగా లేదు. నాకు తెలుసు. గంటకు రు. 20/– చొప్పున రు.1,440/–తో ఏ విధంగా జీవితం వెళ్ళబుచ్చుతున్నారో అనేది కష్టము. కానీ సానుభూతి చూపించాలన్నా పరిమితులను దృష్టిలో పెట్టుకొని చూపించవలసి ఉంటుంది. నాకు అబ్జక్షన్ లేదు. 313 మందికి ప్రమోషన్ ద్వారా ఇచ్చిన పోస్టులు. వారు జాయిన్ అయినా కాకపోయినా నా ప్రమోషన్ లిస్ట్‌లో ఉన్న వారిని పోస్ట్ చేయాల్సి వస్తుంది. కాబట్టి ముఖ్యంగా రాజగోపాల్ చాలా ఆవేదనతో చెప్పారు. ఈ 313 పోస్టులు ప్రమోషన్ ద్వారా ఇచ్చారు కాబట్టి ప్రమోషన్ లిస్ట్‌లో ఉన్న వారికి మాత్రమే చేయాల్సి ఉంటుంది. ఒక ప్రాబ్లమ్ సాల్వ్

చేయబోతూ 100 ప్రాబ్లమ్స్ క్రియేట్ చేసుకోవడం అనేది విజ్‌డమ్ అనిపించుకోదు. ఇది కంటిన్యూయస్ ప్రాబ్లమ్. తొందరగా సాల్వ్ చేయలేము. ఇది 1982 నుండి వస్తున్న ప్రాబ్లమ్. ఇప్పుడు 106 మంది ప్లస్ 110 మొత్తం 216 మందికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఆ ప్రాసెస్ కానివ్వండి దటీజ్ ఆల్ వికెన హెల్ప్ ఇందులో చాలా వచ్చారు. క్యాజువల్‌గా తీసుకోమని చెబితే లీవ్‌లో రెండు మూడు నెలలు వెళితే అందులో పని చేసే వారు లీవ్ అయిపోయి జాయిన్ అయినా అనేకచోట్ల ఇద్దరు పనిచేస్తున్న సందర్భాలు ఉన్నాయి.
6.00 సా. లీవ్పైన వెళ్లిన వారు వుంటారు. ఒకరిద్దరు ఎడ్జస్టు చేసుకోవడం, పంచుకోవడం అనేక రకాలుగా వున్నది. కానీ, వీరిపట్ల ప్రత్యేకమైన సానుభూతి వున్నది. ప్రమోషన్ సెక్షన్‌కు అన్యాయం చేయడం కూడా న్యాయం కాదు. అదేవిధంగా, వున్న పోస్టులకంటె ఎక్కువ వాగ్దానం చేయడం కూడా మంచిది కాదు. అధ్యక్షా, 700 పోస్టులు వెకెన్సీస్ వుంటే, నిజానికి డైరెక్టుగా 310 మాత్రమే డైరెక్టుగా ఉద్యోగాలు రావాలి. కానీ, 433 మంది పనిచేస్తున్నారు. ఒకవేళ మీరు చెప్పినట్లు అందరికీ ఉద్యోగాలు యిచ్చినా అది సాధ్యం కాదు. అయినా, యిచ్చినా కూడా ఉదాహరణకు ఇంకా 133 మంది అలా, నాలుగు, అయిదు రెండు ఏళ్ల నుంచి పని చేస్తున్న వారు వున్నారు. 310 పోస్టులు డైరెక్టుగా మాత్రమే వున్నాయి. 390 పోస్టులు ప్రమోషన్‌కు సంబంధించి వున్నాయి. 540 మొత్తం పని చేస్తున్నారు. 980 ఖాళీగా వుంటే, 540 పని చేస్తున్నారు. అందులో 378 మాత్రమే నిజానికి డైరెక్టు రిక్రూట్‌మెంటుకు అర్హులు. 540 మంది పనిచేస్తున్నారు. 375 మందికి డైరెక్టు రిక్రూట్‌మెంటు యిచ్చినా కూడా, యివ్వడానికి అనేక ప్రతిబంధకాలు వున్నాయి యిచ్చినా కూడా 540 మంది యిప్పటికే పనిచేస్తున్నారు. 530 మందికి యిచ్చినా ప్రమోషన్ పొందే వారికి అన్యాయం చేసిన వారమవుతాము. ఒక సెక్షన్‌కు న్యాయం చేయబోతూ, చేయబోతూ మరొక మేజర్ సెక్షన్‌కు అన్యాయం చేయడం న్యాయ సమ్మతం కాదని చెప్పుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ విరాసత్ రసూల్‌ఖాన్:- దె ఆర్ ఆన్ హంగర్ స్ట్రయిక్ They are lying in the Secretariat.

శ్రీ కె. యర్రన్నాయుడు:- అధ్యక్షా, ...

శ్రీ పి.వి. రంగారావు:- శ్రీ కె. యర్రన్నాయుడుగారు చెప్పినది, Shall I explain to him in English? He has agreed with the truth I told. We should not be afraid of telling truth. I am very happy that he is agreeing with me to the extent of telling

truth, nothing but truth. We have absolutely noting to hide. If there is anything we can do within our limitations it is our pleasure and it is our privilege to help the part time Lecturers ... I know the hardship they are undergoing ...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. వేణుగోపాలాచారి:- అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన రిప్లయి ప్రకారం.

Dr. P.V. Ranga Rao:- Absolutely I have no objection to call the floor leaders to my chamber. There is nothing to hide. మాకు ఏ విధంగా గానీ, హైడ్ చేయాల్సిన అవసరం లేదు. ఏ విధమైన రహస్యాలు లేవు. It is an open secret. Let us discuss the matter with all the floor leaders. We will take your advice. Absolutely I have no objection. శ్రీ నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఇంద్రారెడ్డిగారు ఎవరెవరికి ఇంటరెస్టు వున్నదో - Let all of them come. It is an open secret. You Please try to understand the situation under which the Government is working. There are High Court orders, Supreme Court orders and Tribunal orders. Then you please advise us. ఒక సెక్షన్‌కు న్యాయం చేయబోతూ, చేయబోతూ మరొక మేజర్ సెక్షన్‌కు అన్యాయం చేయకూడదు. దిస్ యీజ్ అవర్ స్టాండు. మీరు, నాగేశ్వరరావుగారు, పెద్దలు అనుభవజ్ఞులు వున్నారు; ఒక సెక్షన్‌కు, ఒక వర్గానికి న్యాయం చేయబోతూ, చేయబోతూ మరొక పెద్ద వర్గానికి అన్యాయం చేయడం న్యాయం కాదు. సానుభూతితో మేము పరిశీలిస్తున్నామని చెప్పుతున్నాము. నా ఛాంబర్‌లో మీటింగు పెట్టుకుందాము; మిమ్మల్ని అందరిని నా ఛాంబరుకు ఆహ్వానిస్తున్నాను. ఇంకోవారం రోజుల తరువాత, మీకు ఎప్పుడు వీలుంటే అప్పుడు మనం డిస్కస్ చేద్దాము. వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తాము. We are all with you.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు ఎట్లా తెలుసో - మీకు కూడా తెలుసు. బహుశ: ఇటు, అటు పార్టీస్ వుంటాయి. Cutting across the party lines every body is sympathising with the cause of the Lecturers including the Minister. How to do justice to them - is only the problem. But he has gone on record just now, Sir...... ఇప్పుడు మంత్రిగారు చెప్పినదాన్ని మేము ఇష్యూ చేయడంలేదు; ఎవరికి అన్యాయం చేయడం లేదు అన్నారు. యిట్ యీజ్ ఆన్ రికార్డు. 400 పోస్టులు డైరెక్టుగా చేసినా అంటే 133

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన అంశం . కళాశాలల్లో పార్ట్‌టైం లెక్చరర్లను భర్తీ చేయడం గూర్చి.

చేయలేమనీ, మిగతా వారికి చేయలేమని అన్నారు. ఇవాళ 400 పోస్టులను రిక్రూట్ చేయమనండి? We will hail it ......

Dr. P.V. Ranga Rao:- It is only hypothetical thing .... Even if I have placed any observation on record, it is only a hypothetical one. It is not an assurance on record. My submission it that there is a difference between a hypothetical assurance and a real assurance.

శ్రీ పి నాగేశ్వరరావు.- జనార్ధనరెడ్డిగారు చీఫ్ మినిష్టరుగా వున్నప్పుడు ఎస్యూరెన్సు ఇచ్చారు. అంటే, బేసింగ్ ఆన్ దిస్ జీవోలు యిష్యూ చేశారు. ఆనాడే ఎంప్లి మెంటు చేస్తే బహుశ: యీ దశకు వచ్చేది కాదు. యీ పోసుకు అవకాశం వుంది. We can pass the legislation if you want it and if you are so sincere. సార్, గవర్నమెంటు ఆర్డర్సును విత్‌డ్రా చేసుకోవమ్చు అండి? వాట్ యీజ్ దట్? యిప్పుడు కూడా, మంత్రిగారు చాంబరుకు పిలిచారు. సలహాలు అక్కరలేదు; ఇప్పుడు ఉన్నమటుకు రిక్రూట్‌మెంటు చేయమనండి డైరెక్టుగా, వారం రోజుల్లో మీటింగు పెట్టమనండి? సిన్సియారిటీ వుండాలి కదా? We will come and give our suggestions.

శ్రీ పి.వి. రంగారావు.- వర్సులకు ముందు ఎవరిని రిక్రూట్‌మెంటు చేయము. మీరు రండి – యు అడ్వయిజ్ అజ్? దీన్ని లీగల్ అడ్వయిజ్ తీసుకుని, ఎడ్వకేట్ జనరల్‌ను పిలవాలి. లీగల్ పండిట్స్ You can discuss with us. You advise us ..... Let us thrash it out .....

Sri P. Nageswara Rao:- Other things we can discuss.

Dr. P.V. Ranga Rao:- Let us all discuss. Absolutely I have nothing to hide. You give your advice. Whether that advice is legally tenable in a Court of Law or not- let us examine. Absolutely we have no objection. We will invite all the floor leaders and others whoever is interested in the welfare of part time Lecturers or in the case of education. Absolutely we have no objection.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- తమరు, విద్యాశాఖమంత్రిగారు యీ హౌసులో వున్నారు; జనార్ధనరెడ్డిగారి హయాంలో చాలా స్పష్టమైన హామీ ఇచ్చారు. వేజెస్ కూడా యిస్తామని చెప్పారు. కాని, ఆనాడు జీవో వచ్చిన తరువాత కూడా మీరు యివ్వలేదు. మీరు కోర్టు అంటున్నారు. నాగేశ్వరరావుగారు చెప్పారు. 400 పోస్టులలో యిస్తే ఇంకా 137 మిగులుతాయి కదా అని - దానికి మళ్లీ ఏదో చెప్పారు మీరు. మేము ఏమో అటు వైపు నుంచి తీసుకున్న హామీ, మేము తీసుకుంటాము. మీరు చెప్పండి దయచేసి? బాండెడ్ లేబరుగా చేశారు. ఇప్పటిదాకా 400 ఉద్యోగాలు వున్నాయి అని అన్నారు. తతిమ్మావి మీరు తొందరగా పెట్టుకోండి, చీఫ్ మినిష్టరుగారు వస్తారు ఆలోచించండి? ఆలోచిస్తామని చెప్పండి? వెంటనే నిర్ణయానికి రండి? ఎందుకంటె, యిది రావణాసురిడి కాష్టంలాగా - ఎన్ని రోజులు బాండెడ్ లేబర్‌గా చేయిస్తారు? వారిపట్ల మీరు యిచ్చిన హామీని మీరు ఉల్లంఘించడం సర్కైంది కాదు. 400 మంది మీరు అన్నారు - యివ్వండి వారికైనా; తతిమ్మావి చూస్తాము. మిగతావి వున్నాయి అంటున్నారు. వాటికి తరువాత తీసుకుందాము. మీరు కన్‌సిడర్ చేయండి? కోర్టు ఆర్డర్ - కోర్టులున్నాయి అంటున్నారు. వారి తరఫున బాధ్యత తీసుకుంటాము. మీరు హామీ యివ్వండి? మేము విత్‌డ్రా చేసుకుంటాము.

డాక్టర్ పి.వి. రంగారావు:- కోర్టులో ఉన్నా; ప్రమోషన్స్ పొందేవారికి అన్యాయం చేస్తే వారు కూడా కోర్టుకు పోతారు. నా ఉద్దేశ్యం ఏమిటంటే, ఒక సెక్షన్‌కు న్యాయం చేస్తూ, చేస్తూ సెక్షన్‌కు అన్యాయం చేయకూడదు అని. మీరు రండి? ఇప్పుడె ఏ నిర్ణయం తీసుకోలేము. On the floor of the House former Chief Minister has given an assurance. But within just four months ముఖ్యమంత్రిగారు ఫ్లోర్‌ఆఫ్‌ది అసెంబ్లీలో యిచ్చిన ఎస్యూరెన్స్‌కు హామీకి అనుగుణంగా చర్యలు తీసుకున్నారు సుమారు 3, 4 నెలల్లో వెంటనే ఎ.పి.ఎ.టి. కు వెళ్లి స్టే తెచ్చుకుంటె ఏమి చేయమంటారు అధ్యక్షా, అందుకే యిది, మేమూ, మీరూ, మా అధికారులూ, లీగల్ అడ్వయిజర్స్ కూర్చొని, ఏ సెక్షన్‌కు అన్యాయం జరుగకుండా వుండాలి. మా దగ్గర వున్న ప్రమోషన్స్, మొత్తం రికార్డ్సు మీ ముందు పెడతాము. ప్రమోషన్స్ సెక్షన్‌కు గాని, రిక్రూట్‌మెంటు సెక్షన్‌కు గాని, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్‌లో ఉన్నవారికి గాని, Best brains available in the market .... గాని, అందరికి న్యాయం జరిగేటట్లు మీ అడ్వయిజ్ తీసుకుంటాం. తప్పకుండా ఆ అడ్వయిజెస్‌ను ప్రభుత్వం చేత పరిశీలింపచేస్తాము. అవసరం అయితే ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లి, వారిని కలిసి అనుమతి కూడా తీసుకుంటాము. పార్ట్ టైం లెక్చరర్స్ వారి శ్రమ, వారి కష్టం, వారి 6.10
శక్తి యుక్తులు విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయి. సా.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నా రిక్వెస్ట్ ఒక్కటె సర్. మంత్రిగారిని రౌండ్ టేబుల కాన్ఫరెన్స్ పెట్టమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు ఓపన్‌గా అందరు ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి రికార్డులు మీ ముందు పెట్టి మీ వాల్యూయబుల్ సజెషన్స్ తీసుకుంటాను అని అంటున్నారు గదా?

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, 310 జూనియర్ లెక్చరర్ పోస్టులు డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కు సిద్ధంగా వున్నాయి. అలాగే 378 లెక్చరర్ పోస్టులు డైరెక్టు రిక్రూట్ మెంట్‌కు సిద్ధంగా వున్నాయి. ఇప్పుడు ఒక వేళ మీటింగ్ పెడితే మరల ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత వారిని కూడా కన్‌సల్టు చేయవచ్చు. ఒక వారం రోజులలో నిర్ణయం తీసుకోవచ్చు. మేము లెక్చరర్స్ వైపు నుంచి హామీ ఇస్తున్నాము. వారి ఛేంబర్‌లో సమావేశము ఏర్పాటు చేస్తే నేను సిద్ధంగా వున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, కురువృద్ధులు అయిన వెంకటేశ్వరరావుగారు ఇక మిగతా సభ్యులు నాగేశ్వరరావుగారు, ముద్దు కృష్ణమనాయుడుగారు, ఇంద్రారెడ్డిగారు డాక్టర్ పి. రాజేశ్వరరావు, ఎర్రన్నాయుడుగారు అందరం చర్చిద్దాము. ఇప్పటికిప్పుడే నిర్ణయం అనేది గాకుండా అందరం కలిసి మా ఛేంబర్‌లో డిస్కస్ చేద్దాము. వారు ఎంత సేపు చర్చించినా వారితోబాటు చర్చించడానికి నేను సిద్ధంగా వున్నాను. ఇది అయ్యే వరకు ఇది తప్ప నాకు వేరే కార్యక్రమం ఏమీ లేదు.

శ్రీ డి. రాజగోపాల్:– ఎస్యూరెన్స్ ఇవ్వండి.

డాక్టర్ పి.వి. రంగారావు:– ఎస్యూరెన్స్ అంటే ఎలా? డిస్కషన్ అయిన తరువాత సాధ్యా సాధ్యాలను దృష్టిలో పెట్టుకుని హామీలు యివ్వాలి తప్ప ఊరిక హామీలు యివ్వడం నాకు అలవాటు లేదు, మా ప్రభుత్వానికి అంతకంటే అలవాటు లేదు. ప్రతిపక్ష సభ్యుల సలహాలు తప్పకుండా తీసుకుంటాము ఇందులో రహస్యం ఏమీ లేదు. అనేక సమస్యల పరిష్కారంలో అనుభవజ్ఞులు అయిన వారి సలహాలు ఇంతకు ముందు కూడా చాలా రకాలుగా మాకు ఉపయోగపడ్డాయి. ఇప్పుడు కూడా వారి సలహాలు మాకు తప్పకుండా ఉపయోగపడుతుందనే నమ్మకం నాకు వున్నది. ఈ హౌస్ అయిపోయే లోపల మనం తప్పకుండా చర్చిద్దాము. కానీ ఇంతకుముందే, ఇప్పుడే హామీ యివ్వాలి, ఈ నిమిషంలోనే యివ్వాలి, ఈ సెకెండ్‌లోనే యివ్వాలని పట్టుబట్టడం న్యాయం కాదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు హామీ ఇచ్చారు. జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా అందరిని రిక్రూట్ చేస్తామని జి.ఓ.నెం. 278ని ఇష్యూ చేయడం జరిగింది, ఇప్పుడేమో మంత్రిగారు ప్రమోషన్స్‌కు నష్టం రాకూడదని అంటున్నారు. నష్టం ఏమీ లేదు. భవిష్యత్తులో వేకెన్సీలు వస్తాయి. దాదాపు 2000 వేకెన్సీలు వున్నాయి. ఇప్పుడు ఈ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ 1000 మంది కూడా లేరు. మొత్తం మందిని రిక్రూట్ చేసుకున్నా ప్రమోషన్ వాళ్ళకు ఎలాంటి నష్టం వుండదు.

ఒకవేళ ఏదయినా కొద్దిగా వుంటే భవిష్యత్తులో అడ్జస్ట్ చేసి ఫిలప్ చేసుకోవచ్చు. మంత్రిగారు అందరితో సమావేశం ఏర్పాటు చేస్తామని అంటున్నారు. దయచేసి ముఖ్యమంత్రిగారు కూడా వుంటే బాగుంటుంది. ఎందుకంటె సబ్జక్ట్ ముఖ్యమంత్రిగారిది. ఇప్పుడు మంత్రిగారు చూస్తున్నారంటే ఆఫీసర్లు ఏమి ఇస్తే అది చదువుతున్నారు. ఇది వారి సబ్జక్ట్ కాదు. వారి డిపార్ట్‌మెంట్ కాదు. కాబట్టి హైయ్యర్ ఎడ్యుకేషన్ ముఖ్యమంత్రిగారు చూస్తున్నారు కాబట్టి ఆయన తరఫున సమాధానం ఇస్తున్నారు, అంతకన్నా మించి చెప్పలేరు. మాకు కూడా ఆ పరిమితులు తెలుసు. కాబట్టి ముఖ్య మంత్రిగారి సమక్షంలోనే ఆల్‌పార్టీ లీడర్స్ సమావేశం ఏర్పాటు చేసి, మంత్రి రంగా రావుగారు కూడా వుంటే అన్నీ సెటిల్ అవుతాయి. ఇది పాలసీ డిసిషన్. వారు ఒక్కరే వుండి చేయలేరు. ఊరికే మనం ఇక్కడ కూర్చుంటే లాభం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన ఆన్సర్ కూడా మంత్రిగారు చెబుతున్నారు.

(అంతరాయం)

Sri Mohammed Virasat Rasul Khan:- Speaker Sir, Part Time Lecturers are given Rs. 20/- per lecture. Where as the cost on one litre petrol is Rs. 21/- and they are lying in the hot sun near Secretariat. The Minister never thought of going to the tent and talking with them. They have repeatedly requested the Hon'ble Minister to vist their camps. They have come to submit a memorandum to the Minister Garu but he has rufused Sir. Since last one hour he is talaing here and he has not given any assurance and from last four years I am asking him to visit one Government School in Old City. Till date he has not visited Sir. He will never commit anything, he will never do any thing. This is the Floor record of our Hon'ble Minister. He says roads are bad, I cannot come to the Old City. He will go to the Private Schools and he will inaugurate, he will give ... Sir, you please ask him to call the Teachers, their President, and Secretary and have a meeting in his Chamber along with the Floor Leaders.

Dr. P.V. Ranga Rao:- Speaker Sir, we have heard of hard lies, we have heard of black lies. Now, we are hearing white lies.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ శాఖ ముఖ్యమంత్రిగారు చూస్తున్నారు గదా?

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, ముద్దు కృష్ణమనాయుడు చెప్పినది నాకు అర్థం అయింది. మరల విఠల్‌రెడ్డిగారు అదే రిపీట్ చేస్తున్నారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక సూచన. ఇప్పుడు ఈ శాఖను ముఖ్య మంత్రిగారు చేపట్టారు. వారి ఆధీనంలో వున్నది. మంత్రిగారేమో ప్రతిపక్షనాయకులు అందరితోను, అధికారులతోను ఈ సమస్యను పరిష్కరించడానికి సమావేశం ఏర్పాటు చేస్తామని అంటున్నారు. దీనికి మేమందరం అంగీకరించాము. ఇది ముఖ్యమంత్రి శాఖ కాబట్టి ముఖ్యమంత్రిగారు, విద్యామంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, అధికారులు అందరు ఈ సభ సమావేశాల లోపలనే సమావేశమగుటకుగాను అంగీకరిస్తారా?

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, విఠల్‌రెడ్డిగారు, ముద్దు కృష్ణమ నాయుడుగారు ఇద్దరు చెప్పారు.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- అధ్యక్షా .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీనికి అంతులేదు. మంత్రిగారు క్లియర్‌గా సమాధానం చెప్పారు.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- మంచి సలహా చెబుతున్నాను సర్. ఈ శాఖను ముఖ్యమంత్రిగారు చూస్తున్నారు కాబట్టి వారు వుంటే మంచిది. ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఏర్పాటు చేస్తామని చెప్పండి.

డాక్టర్ పి.వి. రంగారావు:- నేను అదే చెబుతున్నాను. నేను చెప్పే మాటను వారు వినడం లేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఇందులో లీగల్ కాంప్లికేషన్స్ వున్నాయని మంత్రిగారు అన్నారు. టీచర్స్ సెలక్షన్ సమయంలో ఎక్స్‌పర్ట్ కమిటీలో నన్ను కూడా ఒక మెంబర్‌గా వేశారు. ఒక సెక్షన్‌కు నష్టం జరుగుతుందని మంత్రిగారు అన్నారు. మేము దాని జోలికి పోవడం లేదు. ప్రమోషన్ జోలికి పోవడం లేదు. వారికి నష్టం కల్పించాలనే ఉద్దేశ్యం కాదు. మేము పార్ట్ టైము లెక్చరర్స్ తరఫున కోర్టులో వున్న కేసులన్నిటి విషయంలో బాధ్యత వహిస్తాము. ఈ రోజు వున్న డైరెక్ట్ కోటాలోనే వారిని నియమించి భవిష్యత్తులో వేకెన్సీలు వచ్చినప్పుడు వారికి ఇస్తామనే హామీ ఇస్తే సరిపోతుంది. అది

చెప్పకుండా లిప్ సింపతితో బాగా కష్టపడుతున్నారు, బాగా చదువులు చెబుతున్నారు, అనేది... అంతా ఎందుకు?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- నేను సూచన చేసిన దానికి సమాధానమే రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి విఠల్‌రెడ్డిగారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- హామీ ఇస్తే అయిపోతుంది గదా?

డాక్టర్ పి.వి. రంగారావు:- ప్రతిపక్ష నాయకులు చెప్పమంటున్నారు. ఏమి చేయాలో వారే తేల్చుకుని చెబితే నేను మాట్లాడడానికి సిద్ధంగా వున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విఠల్‌రెడ్డిగారు, మీ సూచన విన్నారు. సమాధానం చెబుతారు. కూర్చోండి.

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, మీరు చెప్పిన అభిప్రాయాలను ముఖ్య 6.20 మంత్రిగారితో కూడా చర్చించి, వారికి కూడా అనువైన సమయంలో వారి సలహా తీసుకుని సా. తగిన నిర్ణయం తీసుకుంటాము. కాని సామాన్యంగా ఏ మంత్రి కూడా తన ఛాంబర్‌లో ఏ నిర్ణయం జరిగినా ప్రతిపక్ష నాయకులతో సహా కొన్నిసార్లు అవసరం అయితే ముఖ్య మంత్రిగారిని కలుసుకుని ఆ నిర్ణయాన్ని అమలుపరచడానికి ముఖ్యమంత్రిగారికి చెప్పి ఆయన సలహా తీసుకోవడం, ఆయన ఆదేశాలను అనుసరించడం ఆనవాయితీ. అదే విధంగా ఇప్పుడు మీరు ప్రిలిమినరీ చర్చలు నాతోబాటు చర్చిస్తారా? మీ ఇష్టం. ముఖ్యమంత్రిగారికి 3, 4 గంటలు మనతో చర్చించడానికి టైం ఉంటుందో, లేదో? మనం ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ప్రిలిమినరీ డిస్కషన్ చేసి ఒక డెసిషన్‌కు వద్దాము. ప్రాథమికంగా అనేక మయిన చర్చలకు ముఖ్యమంత్రిగారికి సమయం ఉండవచ్చు, ఉండకపోవచ్చు. కాని ఏ మంత్రి ఏకపక్ష నిర్ణయం చేయడు. తన శాఖకు సంబంధించినా, సంబంధించక పోయినా కూడా ప్రతిపక్ష నాయకులతో చర్చించిన తరువాతనే ఆ చర్చల సారాంశాన్ని ముఖ్య మంత్రిగారికి విన్నవించి ఆయన ఆదేశానుసారం మాత్రమే నిర్ణయం తీసుకుంటారు. ఇది ఆనవాయితీ. ఇది ప్రభుత్వంలో ఉన్న ప్రతి వారికి తెలుసు. కొన్ని సంవత్సరాలు మీరు కూడా పాలనలో ఉన్నారు. అదే విధంగా ఇక్కడ కూడా నాకు ఏ విధమయిన అభ్యంతరం లేదు. ప్రతిపక్ష నాయకులు కాని, ప్రతిపక్ష సభ్యులు కాని, మా స్వపక్ష సభ్యులు కాని పార్ట్‌టైం లెక్చరర్ల పట్లే కాదు విద్యా రంగం పట్ల ఎవరికి ఆశక్తి ఉన్నా వారికి మా అధికారులతో సహా న్యాయ నిర్ణేతల సలహా తీసుకుని, న్యాయ నిపుణుల సలహా తీసుకుని వారికి ఇబ్బంది కలగకుండా మేము తగిన నిర్ణయం తీసుకుంటాము. అది ముఖ్య మంత్రిగారి నిర్ణయానికి వదిలేస్తాము. అంతకంటే ఎక్కువ హామీ ఈ నిముషం, ఈ సెకండ్ కావాలని అంటే హామీ ఇవ్వడం న్యాయం కాదు. మంచి పద్ధతి కాదు. అది మంచి సాంప్రదాయం కాదని కూడా మనవిచేస్తున్నాను.

డెప్యూటీ స్పీకర్:- ఈ సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ మరుసటి రోజు ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకు గాను సా. 6.22 గంటలకు వాయిదా పడినది.)